# రెండవ భాగము

# (1944 1955)

## గురువర్యుల  కుటుంబ సంక్షిప్త చరిత్ర

**11-5-1944:**నేను స్నానం చేస్తున్నప్పుడు, పూజ్యులైన నా గురుదేవులు లాలాజీగారిని కొంతైనా నేను తప్పక అనుకరించా లనే ఆలోచన నాకు కలిగిందిపెటనే పూజ్య లాలాజీగారు నేను నాకు తెలియకుండగనే వారి ఆంతరంగిక స్థితిని అనుకరించే . వున్నా నని మరెవ్వరికీ సామర్థ్యము లేదని తెలిపినారు. నాకు ఒక భావన వచ్చిందిఅది ఫతేఘడ్ లోస .మాధివద్ద పాటలు పాడ రాదను భజన ) అని ! దానిని అనుసరించే తీరనలేనా .నియమమున్నది (చేయరాదను, దానికి పూజ లాలాజీ ఇట్లా అన్నారు. "ఒకడు ఒక ప్రదే శానికి వెళ్ళినపుడు, అచటి గురువు లేక ఆ ప్రదేశముయొక్క పర్య వేక్షకునిఆదేశాలను, అవి సరియైనవి అయినా కాక పోయినా, పాటించి తీరవలెనునీవు వుండే ప్రదేశంలో సత్సంగము .యందుఈ పద్ధతి ని షేధింపబడలేదు.  నీలో ఉన్నతతర విషయాలు వ్యక్తమయ్యే కొలది ప్రజలు నీకు విధేయులై తీరుతారు.(దీనిని) హృదయం దానికదే అంగీకరిస్తుంది. నీవుసత్సంగులలో ప్రవేశ పెట్టే భావాలను అనుసరించి, వారి ప్రవర్తన వుంటుంది". తరువాత పూజ్య లాలాజీ నన్ను కాన్పూర్ కు వెళ్ళవద్ద న్నారు ఒక వేళ ., ఏ పరిస్థితులలోనైనా అక్కడకు వెళ్ళవలసి వచ్చినా, ఫలానా వ్యక్తివద్దకు వెళ్ళవద్దన్నారు నేను కోరిక .లు లేని వాడనే నాననీ, అందువలన నేను జాగ్రతగా మాట్లాడవలెననీ నాకు చెప్పబడినదిఇతరులతో మాట్లాడునప్పుడు మంచిగాని ., చెడుగాని పలుక కూడదునా బంధములన్నీ తెగిపోయినవి కాబట్టి నేను ఇత రులపట్ల చాల జాగ్రత్తగా వ్యవహరించవలసి వుంటుందని నాకు  .  ఇతరులకు ప్రాణాహుతి .చెప్పబడినదిప్రసారం చేస్తున్నప్పుడు, నేను పూర్తి సంకల్ప బలాన్ని ఉపయోగింప రాదని హెచ్చరిక చేయబడి నదిఇతరులు మంచి మాట్లాడినప్పుడు పొంగిపోవడం ., చెడు మాట్లాడినప్పుడు కృంగిపోవడం వంటివి సంభవింపని విధంగా, నా భావ ములను పెంపొందించుకొనుటను అలవాటు చేసికొనవలసినదిగా సలహా యివ్వబడినది.

**18-5-1944:** (సమయం: ఉదయం 10-12 గం మధ్య).

నేనొక సంస్థ ను ఏర్పరుపవలసి యున్నదని, నా భావన లే తమ భావనలసి పూజ్య లాలాజీ తెలియ జేసినారు. వారిలోని అణకువ (వినయము) గుణాన్ని నేను నాలో పొందుపరచుకొని, ఎటు వంటి పరిస్థితులలోనూ దానిని విడువరాదని సలహా ఇచ్చినారు. అదే సమయంలో నేను దీవిని విడనాడరాదని (సత్సంగులపట్ల) ఖచ్చిత వైఖరి అవల బింపవలెనని, అత్యంత నమ్రతాభావాన్ని కలిగి వుండే పద్ధతిని వదలి వేయవలెనని సలహా ఇవ్వబడినది. వారి సూచనలను నేను తప్పక అనుసరింపవలెను. "ఎక్స్ ' అనే వ్యక్తిని తన పుత్రునిగా తాను భావిస్తున్నా నని, తన ఆ భావనతో అతను పని చేసినచో ఆ వ్యక్తికి తప్పక ధైర్యం కలుగుతుందని పూజ్య లాలాజీ అన్నారు. "పులిపిల్ల కు పులి లక్షణాలే అలవడతాయినా పుత్రునిగా నేను భావించేవాడు కూడ పులే. మిగిలిన పిల్లలు  . కేవలం పిల్లలు మాత్ర మే" అనిఅన్నారు  "శిష్యుడు తన గురుదేవులను అనంతంగా ప్రేమించే మార్గ మేది?" అనే ప్రశ్నకు బదులిస్తూ, పూజ్య లాలాజీ, "గురు దేవులపై ధ్యానం చేయడం ద్వారా" అని సమాధానమిచ్చినారు.

**19-5-1944:**అక్కడి కార్యమును ఆరోజే చేసి, ఇతర పను లను చేపట్టవలసినదిగా ఆదేశమైనది. 'ఎక్స్' పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపే బాధ్యతను నేను నా పైన వేసుకుంటే తనకు బరువు తగ్గుతుందని పూజ్య లాలాజీ అన్నారు. తొందర పడి అభ్యాసులకు ఉన్నతోన్నత స్థితులు లభింపచేయ వద్దని నాకు హెచ్చరిక చేయడమైనది వారిలో ముందుగా కల్పించ బడిన స్థితులను వారు జీర్ణము చేసుకున్నదీ లేనిది నేను గమనింప వలసి వున్నది . "నీవు శలవు పెట్టి నాతోవున్న పక్షం రోజులలోనే నేను నీకు పరిపూర్ణ త్వాన్ని ప్రసాదించినాను, ఆ పనికోసమే నిన్ను (శలవు పెట్టి) రమ్మన్నది. ఈ విషయం నీకు ముందే వ్రాసివుంటే అది ప్రచారమై అందరికి తెలిసి వుండేది అత్యంత శక్తి యుతుడై న వ్యక్తి నీకు (గురువుగా) లభించినపుడు, వారితో ప్రత్యక్ష సంబం ధము నీవు తప్పక కల్పించుకోవలసి వున్నది". అని పూజ్య లాలాజీ అన్నారు.

నా ప్రశ్నకు బదులిస్తూ పూజ్య లాలాజీ ఇలా అన్నారు. "దివ్య కానుక లోనున్నంతటి బలం మరి యే యితర శక్తులలోనూ లేదు. ఇందులోనే పరిపూర్ణ బలం ఇవ్వబడుతుంది. నీకు అచేతన పదార్థాల పై ఆధిపత్యం ఇస్తున్నాను. ఈ తయారీ ఈనాటిది. నీవు ఈ పనిని పూర్తి చేయవలెను. ఇంకా నీకు ఇవ్వవలసినది ఏమై నా మిగిలి వున్న దేమోనని నేను ఆలోచిస్తున్నాను. భక్తి శ్రద్ధలను పెంపొందించుకోదలచువారు నీవద్ద నుండి విధిగా నేర్చుకోవలసి వున్నది. ఈ క్రింది సూచనలను అనుసరించుము.

(1) జల పక్షివలె నీ జీవితాన్ని మలచుకొనుము.అది నీటి నుండి బయటకు రాగానే దాని రెక్కల తడి ఆరిపోతుంది .
(2) సత్సంగ సోదరులపట్ల ప్రేమను పెంపొందించుకొనుముదైనందిన ప్రవర్తనలోను, మాటలలోను తియ్యదనాన్ని, గాంభీర్యాన్ని పెంపొందించుకొనుము.
(3) నీ మిత్రుని మరియు శత్రువుని సమానంగా ఆదరించుము. అంటే, వీరిరువురికి శుభం కలగాలనే కోరుకొనుము".

వారు నాకు తగిన బలమివ్వనిదే నేను ఆయనను అనుస రించుట ఎట్లు సాధ్యమగునని నేను వారిని ప్రశ్నించాను. పూజ్య లాలాజీ సమాధానమిస్తూ నాకు ఆ శక్తులన్నీ ఇదివరకే ఇవ్వడమైన దనీ, కాలక్రమేణా అవన్నీ ఆవిష్కరింపబడతాయనీ అన్నారు.

**21-5-1944:**సెప్టెంబరు తరువాత శలవు పొడిగించవలదని పూజ్య లాలాజీ సలహా యిచ్చినారు. నేను ఆయనకు చాల ఇష్టుడ ననీ, నేను చేసే ప్రతి పనీ నేనేది కోరినా తిరస్కరించ లేనంతగా ఆయ నకు ఇష్టమనీ అన్నారు. నా కష్టాలను చూచి తాను వ్యధచెందు చున్నానని అన్నారు. "నీవు నీ జీవితాన్ని నాదానివలె మలచు కొనుము. కోపం వచ్చినపుడు నీ హృదయాన్ని నిరాశపడనీయకు, భయపడకు, నిన్ను ఎవరైనా దుర్భాషలాడినా భరించుము. అన్ని పరిస్థితులలోనూ, అన్ని వేళలా నేను నీతోనే వుంటాను. దౌర్జన్యానికి గురయిన వారిని దౌర్జన్యంనుంచి రక్షించడం మన విధి" అన్నారు.

**22-5-1944:**నాలోని కోపతాపములను తక్షణమే తొల గించుకోమని, కొద్దిగా బాధను అనుభవించడానికి సిద్ధముగా వుండ వలసినదనీ పూజ్య లాలాజీ అన్నారు. "పవిత్రతపట్ల శ్రద్ధ చూపుము. రాత్రిళ్ళు తక్కువగా భుజించుము, కాని ఉపవసించవద్దు. ఈ సూచనలన్నీ నీ మంచికొరకే. నా ఆశలు నేర వేరినవి. నీవు చాల అదృష్టవంతుడవు. నేను నీతోనే యుండి అన్ని పనులూ చేస్తాను. ఎవరూ ఎవరికీ చేయని సేవ నీవు నాకు చేసినావు. ఏపని చేయడాని నా సిద్ధంగా ఉండేవాడివి.
ఎందరో గురువులకు నీపై న అను రాగ దృష్టి పడింది. వారి కృప నీపైన ప్రసరించి వుంది. వారు కూడ నీకు కావలసినంత ఇచ్చే వున్నారు. భవిష్యత్తులో ఇంకా ఇవ్వాలనే ఆకాంక్షతో వున్నారు వారేదై నా ఇవ్వడానికి ఉద్యుక్తులై నప్పుడు కావలసినంత కోరు

కొనుము. వారిని కలుసుకొనుము. ఈ ఆగస్టులో నే వారిని కలిసే అవకాశాన్ని వినియోగించుకొనుము. నీవు చేయవలసిన పనులు చాల వున్నాయి. నీ స్థితి క్రమ క్ర మేణ వ్యక్తమౌతుంది. షాజహాన్ పూర్ కేంద్రమౌతుంది. ఇక్కడి నుండే అందరూ వెలుగును పొందుతారు. నిన్ను నాకంటే మిన్నగా విశ్వమునకు ప్రదర్శిస్తాను. అన్ని కష్టాలు కరగిపోతాయి. నీవు అత్యున్నత స్థితికి చేరుకున్నావు. నేను నీలో సంపూర్తిగా లీనమై వున్నాను. నీలో ఇప్పుడు ఏలోటూ లేదు". అని పూజ్య లాలాజీ అన్నారు. పూజ్యులు ఖలీఫాజీ వచ్చి తాను నాకు పూర్ణత్వం ప్రసా దించినానని, నా గురు దేవుల పేరు ప్రఖ్యాతులు నేను వ్యాప్తి చేస్తా ననీ అన్నారు.

మాష్టరుగారి ప్రశ్నలు - సమాధానాలు

మాస్టరుగారి ప్రశ్న: క్రొత్తఅభ్యాసికి ప్రాణాహుతి ప్రసారం చేయుటఎట్లా ?

సమాధానం : మొదట ఆ శక్తిని పలుచబరచి, సముద్ర కెరటంవలెఅంతా ఒక్కసారిగా కాకుండా, ఒక బిందువువద్ద ఆ వ్యక్తిలోనికి తగినంతగా ప్రవేశ పెట్టవలెను. తరువాత ఆ శక్తి ని గట్టిపరచి, అతని ప్రగతికి తగినంతగా అందివ్వవ లేను.

ప్రశ్న :అనుభవించనిదే ఎవరికైనా ఏ విధముగా ఇది తెలుస్తుంది ?

సమాధానం : అనుభవమే అన్నీ నేర్పుతుంది. నా అనుభవాలన్నింటినీ నీకు ఇచ్చేవున్నా ను. ఇక మిగిలిందల్లా అవన్నీ నీలోవిచ్చుకోవడమే. ఆశీర్వచనములు తప్ప నీ కొరకు నా వద్ద ఇంక ఏమియు లేవు. అవి ఎల్లప్పుడూ నీతో వుంటాయి. నీ కివ్వకుండా మిగిల్చుకున్న దేమీ లేదు. "అందరూ మహాత్ముల దృష్టి ఇప్పుడు నీ వైపు కే మరల్చబడి వున్న ది. మహామహులకు కూడా అను భవములోనికి రాని స్థితియందు నిన్ను ఈరోజు ముంచి వేసినాను. ఏ బలహీనతలూ నీలో ఉండడానికి నేను అంగీకరించను. ఈ రోజు నీవు "కాలచకాన్ని" ప్రార్థించుము. అది నల్లని వృత్తాకృతిలో వుంటుంది. ఆ పనిని ఈ రోజే పూర్తి చేయవలెను. సుదర్శన చక్రం తాను చేయవలసిన పని చేసింది". అని పూజ్యలాలాజీ అన్నారు. గురువులో నే అందరు మహాత్ముల సంబంధములు కలసి యున్నా యని ఈ సాయంత్రము పూజ్య లాలాజీ సూచించినారు.

**26-5-1944**:పని పూర్తియైన తరువాత నా పూర్వపు యధాస్థితికి వచ్చేయమని పూజ్య లాలాజీ సూచించినారు. ఆ దేశాల ననుసరించి నాకు ఈ రోజు శ క్తి యివ్వబడిందని కూడ తెల్పినారు.

**27-8-1944**:నా స్వభావములో కొంత కాఠిన్య ముండుట వలన, నా ఆలోచనలు ఆ వైపున కే ప్రసరిస్తున్నందువలన, ఆలోచ నలు అటు వైపుకు వెళ్ళని విధముగా వాటిని నిరోధిం చవలెననే ఆదేశాలు యివ్వబడినవి. ఇది నెర వేర్చబడినది. ఆధ్యాత్మిక శిక్షణ కార్యక్రమము ప్రారంభమైనది. నా స్వభావంలో ఇంకా కొంత కాఠిన్యముండుట వలన, ఆ రోజంతయూ ఏ పనిచేయకుండా నిద్రించ మని నాకు సలహా యివ్వబడినది. చెప్పిన ప్రకార మే నిద్రించినాను. గతరాత్రి తెల్లవారు ఝామున ఒంటిగంట సమయములో ఎవరో నా యెడమ ప్రక్క దిండుదగ్గరకు వచ్చి కూర్చున్నారు. వెంటనే లేచి తొందర తొందరగా పరుగెత్తినారు. నాకు భయము కలిగింది. సూచనల మేరకు మంత్రోచ్చారణ చేసినాను. ఆ వచ్చిన వాడు నీచుడనీ, నేను అతని శక్తిని హరించి, వానిని సర్వనాశనం చేయ వలెననీ పూజ్య లాలాజీ ఆదేశించినారు.

**30-5-1944**:పూజ్య లాలాజీ ఈ విధముగా అన్నారు. "సంస్థను ప్రారంభించి ప్రజలను ఆకట్టుకొనుము. ఆలోచనలకు ఒక అంశాన్ని ఏర్పరచుకొనుము. ప్రజలను నైతికంగా, ఆధ్యాత్మికంగా ఉద్ధరించడానికి ప్రయత్నించుము. ఆకాశ శక్తి (తత్వం) అంతా బ్రహ్మాస్త్రంలో యిమిడి ఉన్నది. కాలచక్రం శివుని ప్రత్యేక ఆయుధం. భావనాణువులు 'గాండీవ ధనస్సులో కూర్చబడి యుండేవి. బ్రహ్మర్షి వశిష్టుని బ్రహ్మదండం భావనా బలంతో శ క్తి యుక్తమై యున్నది. బాణాలను కూడ శ క్తియుక్తము చేయ వచ్చును. ఈ రహస్యములన్నీ కొందరు ప్రత్యేక వ్యక్తు లకుమాత్రమే విశదీకరింపబడతాయి."

"నీలోని చక్రాలు క్రమక్రమంగా ఒక్కటొక్కటిగా విచ్చు కుంటూపోతాయి. నీ స్థితి దానంతట అదే విశదమౌతూపోతుంది. ఆ ఆధారానికి ఆవల ఊహమాత్రమే మిగిలి వుంటుంది, దాని తర్వాతఅదికూడ పోతుంది. నీకు అనుభవానికి యివ్వబడిన ఈ స్థితిలో లయమైపోవడం అనేది మాస్టర్ యొక్క స్థితికి ప్రారంభము, దానిపై 'బక (లయ) స్థితి వున్నది. అది కూడ నీకు యివ్వబడినది. దాని తరువాత తెలుసుకొనవలసిన అనేక విషయాలున్నాయి. నీవు వాటి నన్నింటినీ దాటేవున్నావు. నీకు ఆ విషయాలను తదుపరి వివ రిస్తాను"..

**31-5-1944**:అంతఃశుద్ధీకరణము అందరికీ తప్పనిసరియని, తనవద్ద శిక్షణ పొందినవారిపుడు తమలో స్థౌల్యతను పెంచుకొని తమ స్థితిని తాము నాశనము చేసుకున్నారని, నేను వారందరినీ శుద్ధి చేయవలెననీ పూజ్య లాలాజీ ఆజ్ఞాపించినారు.

**1-8-1944**:నేను నిద్రించునపుడు, నాలో కలుగచేయ గోరిన దుష్టశక్తుల ప్రభావములను ప్రక్షాళన చేయుచున్నానని పూజ్య లాలాజీ అన్నారు.

**3-6-1944**:సంస్థకు సంబంధించిన విషయాలలోను ప్రశిక్ష కులను రూపొందించే విషయాలలోను, పూజ్య లా లాజీ నాకు కొన్ని సూచనలను చేసినారు. ప్రతి పట్టణంలోనూ సత్సంగ నిర్వ హణకు ఎవరో ఒకరుండవలెననీ పూజ్య లాలాజీ వారి అభి ప్రాయము.

**4-6-1944**: మెదడులో రక్తహీనత కారణముగా నిరాశ నిస్పృహలు ఏర్పడుతాయని అటువంటి పరిస్థితుల్లో పాలు తాగడం ఉప యోగకారిగా ఉంటుందని పూజ్య లాలాజీ అన్నారు. వ్యక్తి తన ఆలోచనాశక్తితో కూడ ఆ స్థితిని తొలగించుకోవచ్చును. పూజ్య లాలాజీ తాను శరీరాన్ని వదిలేటప్పుడు తన శక్తులన్నీ ఏ విధంగా నాకు బదిలీ చేసినది. ఇతరులు వాటిని బలవంతంగా గ్రహించ డానికి ఏవిధముగా ప్రయత్నించినదీ విశదీకరించినారు. ఈ దృశ్యం నాకు గోచరమైనది. ఎవరో సూర్యునివైపు తన దీపపు నీడను ప్రసరింపచేస్తూ సూర్యునే తన వైపునకు లాగడానికి ప్రయత్నిస్తున్నాడు. కాని సూర్యుడు ఆ దీపపు కాంతినే తనలోనికి యిముడ్చుకొని దీపంలోని కాంతి నే తీసి వేసినాడు. లాలాజీ మహరాజ్ నా వైపు వస్తున్నట్లుగా చూచుట జరిగినది.

**5-6-1944**:ఇతరుల సంస్కారాలు నేను తీసుకొని అనుభవించుట మూలంగానే నాకు బాధలు కలుగుచున్నవని పూజ్య లాలాజీ అన్నారు. నా దేహమును తన గృహంగా చేసుకున్నాననీ, నన్ను వదలి వారు ఎక్కడకూ వేళ్ళననీ హామీ ఇచ్చినారు. నాలో వారు పూర్తిగా లయమై ఉన్నారు కాబట్టి వారు నాతో సతతము ఉన్నారనే భావించవలసి వున్నది. నన్ను వారు అహర్నిశలూ రక్షిస్తూనే వున్నారు. ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పూజ్య లాలాజీ మహర్షులకు కూడ జన్మ వుందనీ, అవతారాలుకూడ శరీరాన్ని ధరించే వస్తాయని అన్నారు. తన సర్వశక్తులతో తాను నాలో పూర్తి గా లయమై యున్నాననీ, ఆ శక్తులు కాలక్రమేణా వ్యక్త మౌతాయని తెలియ జేస్తూ, నాలో బాధ ఎక్కువైనప్పుడెల్లా తన వలేసే పాటలు పాడుతూ వుండమని సలహా యిచ్చినారు.

**6-6-1944**: ప్రాణాహుతి అన్ని అడ్డంకులను అధిగమించి వెళుతుంది. కనుక నేను సత్సంగముకొరకై మరెక్కడకూ వెళ్ళ నవసరము లేదని, నేనున్న స్థలం నుండే ప్రసారం చేయవలెనని పూజ్య లాలాజీ అన్నారు. ప్రశిక్షకులుగా పని చేయడానికి అనుమతినిచ్చే విషయంలో కొన్ని సూచనలను వారు నాకు యిచ్చినారు.

కొందరి విషయంలో ఇచ్చిన దీక్షను త్రుంచివేయమని నాకు ఆజ్ఞ యివ్వడమై నది. నేనెవరెవరికి దీక్ష (Initiation) ప్రారంభం చేయడం జరిగిందో వారందరి పూర్తి బాధ్యత తానే వహిస్తానని పూజ్య లాలాజీ నాకు హామీ యిస్తూ, తగిన వారికి (సమర్థులకు) దీక్ష ప్రారంభించడానికి నేను వెనుకాడరాదని సలహా యిచ్చినారు. పూజ్య లాలాజీ దీక్ష పద్ధతిని వివరించి, కొన్ని సందేహాలను తొల గించినారు. ఈ సమయంలో నా బాధ్యత పెరిగిందన్నారు.

**8-6-1944**: సమయం రాత్రి గం॥ 8-30 ని॥: యుద్ధంలో నేను సంబంధం కలిగి వుండవలేనని చెప్పబడినది. ఈ విషయంలో నేను చేయవలసిన పనికి సంబంధించిన సూచనలు యివ్వబడినవి.

**10-6-1944**: నేను చేసే ప్రతి పనికి తనవద్దనుండి " అవును" అనిపించుకోవలసిన అవసరం లేదని, తనకు నాకు ఇసుమంతైనా భేదం లేదని పూజ్య లాలాజీ అన్నారు.

**16-6-1944**: పూజ్య లాలాజీ : "ఒకరిలో ఒక లోపాన్ని తొలగించవలెనన్నా , ఒక స్థితిని కలిగించవలెనన్నా, ఆ విషయం ఆ వ్యక్తికి తెలియనీయరాదు. ముందుగా విషయం తెలిసినచో ఆ వ్యక్తి మనసు ఎదురు తిరిగే అవకాశం వున్నది".

**17-6-1944:** " ప్రేమ రెండు రకాలు : భగవంతునితో ప్రత్యక్ష ప్రేమ, మధ్యవర్తి ద్వారా ప్రేమ. మధ్యవర్తి ద్వారా ప్రేమించుట అనుదానికి నేను నిదర్శనము. ఈ విధానమే ఉపయోగకరమైనది. వ్యక్తుల శక్తి నిబట్టి వారికి ఆయా పద్ధతులను తెలుపవలెను" అని పూజ్య లాలాజీ వివరించినారు.

**22-6-1944 (సాయంత్రము)** : పూజ్య లాలాజీ వారి సూచనలు : "ప్రస్తుతము నీది 'కుతుబ్-ఉల్-కితాబ్' స్థితి. ఇదేదో సాధారణ స్థితి కాదు. చాలమంది "కుతుబ్ 'లు నీక్రింద పనిచేస్తున్నారు. వారు ఆదేశాలను నీనుండే పొందుతారు. వారు చేయలేని పెద్ద పనులను నీ ద్వారా మాత్రమే చేయబడవలసి వుంటుంది".

**23-6-1944**: పూజ్య లాలాజీ : "నీవు కలిగియున్న, అణకువ "కుతుబ్ - ఉల్ -కి తాబ్" తరు వాత స్థితికి చెందినది. ఇంత ఎక్కువ అణకువను కలిగివుంటే ధైర్యం తగ్గుతుంది. చివరికి ఈ స్థితికి రాక తప్పదు. అందులో అనుమానం లేదు. నీవలే వివృతమై న హృదయం గలవారు, ధైర్యం కల వారు, నీకంటే ఎక్కువగా నన్ను ప్రేమించే వారు నాకు లభించ లేదు. అహంకారం అణగిన తర్వాత నే 'కుతుబ్ - ఉల్ -కితాబ్' స్థితి యేర్పడుతుంది. నీవు నాకు అప్పగించే పను అన్నింటికి నేను బాధ్యత వహిస్తాను".

"నన్ను నేను మీకు సంపూర్ణంగా సమర్పణం చేసుకొని యున్నప్పుడు, నా పనులన్నీ మీకు అప్పగించిన ట్టేకదా ?" అని నేను వారికి విన్నవించుకోగా మాస్టర్ , "అట్లా అవుతే నీవు ధైర్యంగా వుండుము. కాని ఆలోచన చేయడం మాత్రం నీవు చేయవలసిన పనే, నీవు నా పరికరము కాబట్టి. విశ్వాసము కల వారి కందరకు ఇది వర్తిస్తుంది. పరిపూర్ణ విశ్వాసమున్నపుడు ఇక చేయవలసినది ఏమీవుండదు. మరోవిధంగా చెప్పాలంటే పరిపూర్ణత్వం సిద్ధించేవరకు అందరి శ్రద్ధలోను ఏదో కొంత లోటు వుందన్న మాట" అని అన్నారు.

**28-6-1944**:

ఆదేశాలు :

1. ఇతరుల హృదయాలను గాయపరచే విషయాలు మాట్లాడరాదు.

2. తనకంటే ఇతరులు తక్కువ అని భావించరాదు.

3. నీకంటే ఎవరైనా పెద్ద అనిగాని, చిన్న అనిగాని భావించకుము. ప్రాపంచిక గౌరవ మర్యాదలు పాటించుట అవ సరము.

**30-6-1944**: పూజ్య లాలాజీ : "ఆదర్శవంతుడైనవాడే మాస్టర్ . ఆ మాస్టర్ యొక్క సహాభ్యాసి ఆ ఆదర్శాన్ని బలపర చే వాడుగా వుండవలెను. కుతుబ్ స్థితిని చేరిన వారితో సత్సంగము కలిగి యున్న ప్పుడు ప్రాపంచిక బాధలనుండి మన హృదయాన్నిరక్షించుకోగలము".

**1-7-1944**: నా మనస్సులో మెదులుతున్న ఆధ్యాత్మిక తత్త్వాన్ని గ్రంథస్థం చేయమని పూజ్య లాలాజీ ఆజ్ఞాపించినారు. భావాలు తరువాత సవరించుకోవచ్చునని ఆయన అన్నారు. నాలో ఏర్పడే భావాలను విశదీకరించ లేనని నేను విన్నవించుకోగా, "నీవు చక్కని వాక్యాలు వ్రాయగలవు. అల వాటుచేస్తే ఈ నేర్పు ఏర్పడుతుంది. నీవు దినచర్య వ్రాసే కాలంలో పుట తర్వాత పుట చక్కగా వ్రాస్తూవుండే వాడివి జ్ఞాపకం వుందా ? కాబట్టి వ్రాయడం ప్రారంభించుము" అని అన్నారు పూజ్య లాలాజీ.

"హృదయంలో శూన్యస్థితి అంటే ఆలోచనలు వస్తూనే వుంటాయి కాని తనను తాను మరచిపోయిన స్థితి (ఎఱుక లేని స్థితి) శాశ్వతంగా వుంటుంది ఆలోచనలు – అవి ఏమైనప్పటికినీ - వాటి పట్ల విముఖత వుంటుంద తనను తాను మరచిపోవడం అనే స్థితి అనేకరకాలు. ప్రతి స్థితివద్ద తనను తాను మరచుట అనే స్థితి వుంటుంది కాని ఒక దానికొకటి భిన్నంగా వుంటుంది. మొదటి స్థితిని 'హృదయ శుద్ధత' అంటాము ఈ స్థితిలో భావము వుండదు. కామనలు అన్నీ శుద్ధమై వుంటాయి కాబట్టి విచక్షణాశక్తి పెరుగు తుంది. మనస్సు చాల దుష్ట మైనది అంటారు. (నోసలు వైపు చూపుతూ) ఇది ఆలోచనల భాండాగారము. దీన్నే 'త్రికుటి' అంటారు. అదే మూడు రేకుల పద్మం - లేక ఆజ్ఞాచక్రం అని విశదీకరించినారు పూజ్య లాలాజీ.

**2-7-1944**: పూజ్య లాలాజీ ఈ విధముగా అన్నారు. పూజ్య లాలాజీ వారి వ్యక్తి త్వము నాలో సంపూర్ణంగా మిళితమైనది కనుక రాను రాను వారికి నాకు ప్రవర్తనలో పూర్తిగా పోలికలు పెరుగుతూవుంటాయి. ప్రజలు (జిజ్ఞాసులు) అధికాధికంగా నావద్దకు వస్తారు. నా జీవితం గూర్చి ఈ ప్రపంచంలో చాల కాలం మాట్లాడుకోవడం జరుగుతుంది.

**3-7-1944**: తన శిష్యులలో కొందరు తన ఛాయాచిత్రా లను (ఫోటోలను) పూజించడం ప్రారంభించడంపట్ల పూజ్య లాలాజీ ఆందోళన వ్యక్తంచేసినారు.

**4-7-1944**: అభ్యాసీలను నేను ముందుకు తీసుకు వెళుతున్న వేగాన్ని వారు తమలోనికి గ్రహించలేక పోతున్నారు గాన వారి గ్రహణశక్తిని కూడ ఎక్కువ చేయమని పూజ్య లాలాజీ ఆదే శించినారు.

**5-7-1944**: తాను నాతో ఎప్పుడూ వుంటానని, కాబట్టి నేను ధైర్యాన్ని విడనాడరాదని పూజ్య లాలాజీ అన్నారు. కొంద రికి శక్తి ప్రసారం (Transmission) నిలిపి వేయవలసినదిగా ఆదే శించినారు.

**8-7-1944**: కొందరికి వ్యక్తిగత ప్రత్యక్ష సమావేశాలు (Individual sittings) కల్పించమని, పరోక్షంగా (Inabsentia) కూడ ప్రాణాహుతి ఇవ్వమని పూజ్య లాలాజీ ఆదేశించినారు. చాలనుంది అభ్యాసులు, కొందరు ముఖ్యులతో సహా, పూజ్య లాలాజీ మరణించినారని భావించినారని, తమకు పూజ్య బాలాజీ గారితో పని లేదని అనుకుంటున్నారని విన్నప్పుడు నాకు ఇంచు మించు స్పృహ కోల్పోయినంత పని అయినది.

**9-7-1944**: పరమ పూజ్య గురుదేవుల ఆదేశానుసారం సోదరుడు 'x' కు ప్రశిక్షకుడుగా పనిచేయుటకు లాంఛనంగా అనుమతి యివ్వబడినది.

**10-7-1944**: నా పై న ఎక్కువగా బాధ్యతల భారం పడింది కాబట్టి నేను ప్రతిదినం షికారు వెళ్ళవలెనని, మంచిపుస్తకాలు చదువ వలెనని, సాంసారిక పనులపట్ల శ్రద్ధ తీసుకోవలెనని పరమ పూజ్య లాలాజీ వారి సలహా. నేను వార్తాపత్రికలు చదువవచ్చునా ? అన్న ప్రశ్నకు పూజ్య లాలాజీ ఇట్లా అన్నారు. తప్పక , కాని ఇతరుల వలె కాదు. వార్తలన్నీ నీలోనే వున్నాయి. నీకు కావాలనుకున్నప్పుడు వార్తలు నీ ఎఱుక లోనికి వస్తాయి. నేను నీకు అందించేదాని కంటే మించిన వార్తలను పత్రికలు యివ్వవు. కాని వార్తాపత్రి కలు చదువరాదనే ఆంక్ష ఏమీ లేదు. అవి నీపై ఏవిధమైన ముద్ర వేయని విధంగా, కాలక్షేపమునకు, విశ్రాంతిగా చదువవచ్చును. విమర్శకుడుగా అవవలేను అనుకునేవాడు పత్రికలు చదువవలెను. ఇది నీ పనికాదు. నీవు ఇందుకోసం జన్మించలేదు. ఏదో ఒక దానిపై శ్రద్ధను కేంద్రీకరించడం ఆధ్యాత్మికతకు ప్రమాదం".
కొందరు అభ్యాసి సోదరులను గూర్చి గురుదేవులు విమర్శ చేసినారు.

**11-7-1944**: సత్సంగంలో నానావిధములై న తక్కువ స్థాయికి చెందిన వారు, పనికి రానివారు అక్కర లేదని పూజ్య గురు దేవుల అభిప్రాయం. ఇప్పటికే అనుమతింపబడిన వారు నాకు తెలియకుండగనే అనుమతింపబడి నారని, చేసిన తప్పులు మరల చేయకుండ వారికి నచ్చచెప్పవచ్చునని నే విన్న వించగా, ప్రశిక్షకులు తమ అజాగ్రత్తవలన, గుణ గ్రహణశక్తిని వినియోగించక, చేసిన తప్పులనే చేయుట చేత, ఇక మీదట ఎవరినైనా సత్సంగములోనికి అనుమతించే ముందు నన్ను సంప్రదించుట యోగ్యము అని పూజ్య లాలాజీ అన్నారు. ఇంకా కొన్ని విశేషాలు తెలియ జేస్తూ లాలాజీ ప్రశిక్షకులు కొందరు తమ వ్యక్తిగత ప్రాధాన్యత పెంచుకునేందుకు సత్సం గాన్ని ప్రోత్సహిస్తున్నారని, మరికొందరు అత్యంత తెలివితక్కువతో పనిచేస్తున్నా రనీ అన్నారు. ఈ విషయంలో వారిని హెచ్చరించవలసి నదిగా పూజ్య లాలాజీ నన్ను ఆదేశించినారు, మరియు ఆ విధమైన అసమ్మతి, ఆయన కోపమునకు దారితీయగలదని చెప్పినారు.
నిజమైన ప్రేమను గురించి పేర్కొంటూ, నిజమైన ప్రేమ యందు తాను గురువుగారిని ప్రేమిస్తున్నా న నే విషయం కాని, తాను గురువుగారిచేత ప్రేమింపబడుతున్నాననే విషయం కాని ఎఱుక వుండదు, అని గురుదేవులు వ్యాఖ్యానించినారు. “ఇటువంటిది” ఏ ఒకరియందు మాత్రమే యేర్పడుతుందిఇది ఎవరియందు ఉద్భవించినదో అతడు మొదటి గెంతులోనే ఆ అనంత త్వముతో సంబంధ మేర్పరచుకొన్నట్లే. ఈ ప్రపంచంలో అటువంటి వారు చాల అరుదు అని పూజ్య లాలాజీ అన్నారు.

**12-7-1944**: ఇప్పటివరకు సోదరులకు సహాయపడవలెననే ఆకాంక్షయేగాని, వారినుండి సహాయం పొందాలని లేక పోవడం గూర్చి ఒక ఆలోచన కలిగింది. ఇక భవిష్యత్తు గురించి, ఆ పరమాత్ముని కే తెలియును.

ఒక ప్రశ్నకు పూజ్య లాలాజీ ఈ విధముగా సమాధాన మిచ్చారు. "ఎల్లప్పుడూ శిష్యుని శక్తి సామర్థ్యము లే గురు దేవులను తన పై పునకు ఆకర్షిస్తాయిఇట్టి పరిస్థితులలో గురుదేవులు .మొదటిస్థాయిలు అనేకం దాటిన వారికి మాత్రమే ఇట్టి శక్తి లభిస్తుంది . అతనిని పట్టించుకోకుండా, తాను కావాలని యితరులకు ఆధ్యాత్మిక ప్రగతిని ఇవ్వాలనుకున్నా ఇవ్వలేడుఇది .ఇది తప్పనిసరి . దివ్య వరం, దానిపై మనకు అదుపు లేదు".
పూజ్య లాలాజీగారిని గురు దేవులుగా పొందుట నా భాగ్యమని నేను విన్నవించుకోగా, "అహః ! కాదు, అటువంటి అదృష్ట వంతుడిని నేను. ఒక తండ్రి తనకు మంచి సంతానమున్న ప్పుడు, ఆ తండ్రియే తాను అదృష్టవంతుడుగా భావించుకొంటాడు అన్నారు గురు దేవులు. "మిత్రుడు ... ఇప్పుడున్న స్థితిని దాటడానికి ఇంకా వ్యవధి వుంది, దీనికి కారణం వుంది. ఈ స్థితియందు ఆయన కొంత ఆనందాన్ని పొందుతాడు. ఆ తరువాత ముందుకు సాగడానికి కావలసిన వెలుగు లభిస్తుంది. ఇప్పుడతడున్న స్థితి సాధారణమైనది కాదు . అతనికి స్థితులన్నీ ఆవిష్కరింపబడి తే, యాత్ర పూర్తి అయి తే, భవి ష్యత్తుకు సంబంధించిన అనేక విషయాలు అతనికి సులభంగా గ్రహింపులోనికి వస్తాయి. నేను నీ విషయంలో కూడ ఇట్లే చేసి నాను. అందువల్ల నే నీకు అన్నింటి పై న ఆధిపత్యం లభించింది. నీవు పొందినంత త్వరలో ఈ ఆధిపత్యాన్ని ఇతరులు పొందడం అసాధ్యం అనేది ముమ్మాటికి సత్యం, ఈ విషయమే అటువంటిది. చాలమంది ఋషులు ఈ స్థితిని ఇంకా దాటనే లేదు. అయినా వారంతా పరిపూర్ణతను పొందినట్లే భావింపబడుచున్నారు. ఈ స్థితి దాటిన తర్వాత సూక్ష్మత 'పెరుగుతుంది. దీని తర్వాత కూడ అనేక స్థాయి లున్నాయి. నీతో పోలిస్తే మరెవరికీ ఏ స్థితిమీదా అట్టి ఆధిపత్యం లేదు" అని అన్నారు పూజ్య లాలాజీ.

**13-7-1944**: పూజ్య లాలాజీ ఆదేశాలు :"ఎప్పుడైనాసరే ఒ కే భావనను ఏర్పరచుకొని, (ఉదాహరణకు గురువును గూర్చిన భావన) దానిని బలపడేట్లు చేసుకోవలెను. నిరుపయోగకరమైన మాటలు మాట్లాడరాదు. తెలివితక్కువ ప్రసంగాలు చేయరాదు. నవలలు చదువుట మానివేయవలెను. నిరుపయోగకరమైన వాటి పట్ల అభిమానంతో హృదయాన్ని మలినపరచరాదు. స్నేహము అనే వ్యామోహమును వదలి వేయవలెను. భగవంతుని మాత్రమే నిజమైన స్నేహితునిగా భావింపవలెను. భగవంతుని పై ప్రేమను పెంపొందింపచేసే గ్రంథములను చదువవచ్చును. సూక్ష్మమైన తత్త్వ శాస్త్రాన్ని పరిశోధించవలసిన అవసరము లేదు. సోదర భావం, దయ, కష్టములలో యితరులను ఆదుకోవడం మొదలైన సుగుణములతో ప్రవర్తించవలెను (నడచుకొనవలెను) . మనోహర మైన మనస్తత్వం మన స్థితిలోని సారాంశము. ఈ సంస్థ నియమ నిబంధనలు అందరూ తప్పక అనుసరించవలసిన అవసరం ఎంతైనా వుంది. వేకువనే మేల్కొనుట, ధ్యానం, గృహకృత్యాలు శుభ్రంగా, చక్కగా చేయుట మొదలైన బాహ్య నియమాలు అనుసరించుట అందరి విధి కావలెను".

**14-7-1944**: (ప్రస్తుతం) జరుగుచున్న కొన్ని సంఘటన లను గూర్చి వ్యాఖ్యానిస్తూ పూజ్య లాలాజీ ఈ విధముగా అన్నారు: "అన్ని సంఘటనలు నాకు కనిపిస్తూనేవున్నవి. నేను ఏదో కాల యాపన చేస్తున్నాను. మిత్రుడు .. కు ఇంకా జ్ఞానభాస్కరుని చూడ లేదని (son) వ్రాయి. జ్ఞానోదయమైనపుడు ఆతని కళ్ళు ఆ కాంతికి తట్టుకోలేవు. ఇతరులను గూర్చి అసభ్యకరంగా మాట్లాడడం నాకు నచ్చదు. నీలోని ప్రతి నరము, కణము నాతో తాదాత్మ్యము చెందేంతగా నీవు నిన్ను పూర్తిగా తొలగించుకున్నావు, నిన్ను ఎవరైనా దూషిస్తే నేను సహించను. నీవు జాగరూకత కలిగి వుండవలేను. నీ బాహ్య దృక్పథాన్ని మార్చుకోవలెను".

మధ్యాహ్నము వూరకే పడుకొని వున్నాను. అలసటవల్ల నిద్ర పట్టినది . నిద్రలో ఒక కల వచ్చినది, ఒక వ్యక్తి నా దగ్గరకు వచ్చి తల ప్రక్కన కూర్చున్నాడు. ఒక కత్తిని తీసుకుని, దానితో నా తల కిరు ప్రక్కలా, తల వెంట్రుకలకు దగ్గరగా త్రిప్పినాడు. నన్ను గాయపరచాలని అతని వుద్దేశము. కానీ కత్తి నాలోనికి చొచ్చుకొని పోవుట లేదు. అప్పుడు అతడు నా కంఠానికి గురి పెట్టి పొడవబోయినాడు. నేను లేచి అతనిని క్రిందకు గడప పైకి పడేట్లు త్రోసి వాని కత్తినే వాని కంఠానికి గురి పెట్టినాను. అతడు నన్ను పొగుడుతూ, క్షమించమని వేడుకున్నాడు. తాను ఏ వ్యక్తి నైతే చంపదలచుకొనినాడో, ఆ వ్యక్తిని నేనే అనుకొని పొరపాటుపడినా నని అన్నాడు. నేను అతణ్ణి పేరు అడిగినాను ప్రాణభయంతో చెప్పేవాడే, కాని ఇంతలోనే నాకు మెలకువ వచ్చినది.

ఆ సాయంత్రం ఆ వ్యక్తిలోని యితరులను గాయపర చేశక్తిని తొలగించమని పూజ్య లాలాజీ ఆదేశించినారు. ఆ శక్తి తొలగించబడి నది. మిత్రుడు —పట్ల నీకు అసంతృప్తి కలిగిన యెడల అతనిని కూడా నాశనము చేయబడే వారియందుచేర్చుము అని అన్నారు. వెంటనే నేను నాకు అటువంటి ఆలోచన లేదని, గురు దేవులు ఆజ్ఞాపిస్తే అది వేరే విషయమనే విన్న వించుకున్నా ను. నాకు అప్పగించిన పనిని నేను ముగించగ నే పూజ్య గురూజీ ఈ విధముగా అన్నారు. "ప్రశాంత మనస్కునికి మాత్రమే ఇటువంటి శక్తులు ఇవ్వబడ తాయి. నావ లెనే నీ మనస్తత్వాన్ని నీవు తీర్చి దిద్దుకున్నావు. మరొకరికి ఈ శక్తులే ఇచ్చివుంటే అతను వినాశనము చేసెడి వాడు. అప్పుడు అతణ్ణి నేను అదుపులో వుంచాల్సి వచ్చేది". "నా మనఃస్థితి మీవంటి దే అయింది కాని అప్పుడప్పుడు కోపపు అల వెంటనే లేస్తూ వుంటుంది" అని నేను విన్నవించుకోగా, "ఇది వంశానుగత ప్రభావము" అని అన్నారు గురుదేవులు.

**15-7-1944**: నా ముందున్న విపరీత పనిభారం దృష్ట్యా, నిరుపయోగకరమై నవారినందరినీ సత్సంగమునకు అనుమతింపవల దని పూజ్య లాలాజీ ఆదేశించినారు. మంచి ఔషధాలు తీసుకోవడం, వ్యాయామం చేయడం - వీటిద్వారా నా ఆరోగ్యాన్ని కాపాడు కోమన్నారు. ఉదయం వ్యాహ్యాళికి వెళ్ళడం సాధ్యం కాక పోతే సాయంత్రమైనా ఆ పని చేయమని వారి సలహా. ఏమిచేయక కాల యాపన చేయడాన్ని నిరసిస్తూ, పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవలసినదిగా సూచించినారు.

నా విన్నపము : "నా ఆరోగ్య స్థితి, కొంతవరకు నా సోమరితనము నన్ను పనిచేయనిచ్చుటలేదు. ఈ విధమైన తప్పిదమునకు నేనే బాధ్యుడను". పూజ్య లాలాజీ, "ఇది నా తప్పు. నీ తప్పులన్ని నావే. నీ ఆరోగ్య పరిస్థితి చూసి విచారిస్తున్నాను" అని అన్నారు. నాకూ బాధ కలిగింది. "ఆహార విరామములకు నిర్దిష్ట సమయములు ఏర్పాటుచేసికొనుము. నీవు పాలు తీసుకొనుట మంచిది. నీవు రెండు విషయాలను నీ మనసులో వుంచుకోవాలి. అవి : ఒకటి నీ ఆరోగ్యం , రెండవది ఆత్మగౌరవం" అని పూజ్య లాలాజీ సలహా యిచ్చినారు. నాకు అర్థమైనంతవరకు ఆత్మగౌరవం అం టే తనపట్ల ఇతరులు ఏ విధంగా ప్రవర్తించిన తనకు బాధ కలుగుతుందో, తాను ఇతరుల పట్ల ఆ విధంగా ప్రవర్తించకుండుట - అని నేను విన్నవించుకున్నాను. పూజ్య గురుదేవులు ఇట్లా అన్నారు. "ఇది ప్రాచీన కాలమండలి సత్యయుగానికి చెందిన భావం. ప్రస్తుతం దాని అర్థం మారి పోయింది. ప్రతి వారు ఇతరులపట్ల మితముగా ప్రవర్తించుట ఇప్పటి స్థితి, సందర్భోచితముగా మాట్లాడాలి. విషయాన్ని దాటి మాట్లాడరాదు.తనవ్యక్తిగత జీవిత రహస్యాలను ఇతరులకు తెలియచేయరాదు. తాను బలహీనుడనని భావించరాదు. ఇతరులు అమర్యాదగా ప్రవర్తించేట్లుపురికొల్పే మాటలను ఉపయోగించరాదు . ఇవన్నీ ఆత్మ గౌరవపు నిర్వచనం క్రిందకు వస్తాయి".

**16-7-1944**:పూజ్య లాలాజీ ఉపదేశం : "గురువు తన శిష్యుని కారణ శరీరాన్ని తనలో లయం చేసుకుంటాడు. ఆ విధంగా కారణ శరీరం గురు దేవునిలో మిళితమై పోయినపుడు సంస్కారాలు ఏర్పడడం ఆగిపోతుంది. (ఆ దృశ్యం నా కళ్ళకు కనిపించింది). పిండాండమునకు బ్రహ్మాండము మూల కారణము. దానికి కారణము పర బ్రహ్మాండము. పర బ్రహ్మాండ మండలంలో సంభవించే

వన్నీ బ్రహ్మాండ మండలంకు దిగి వస్తాయి, అక్కడినుండి పిండ ప్రదేశం లోనికి వస్తాయి. అక్కడ 'భోగము' రూపాన్ని పొందుతాయి. అంటే పిండ ప్రదేశంలో ఏర్పడిన 'భోగముల'కు మూలం పర బ్రహ్మాండ మండలంలో వుందన్న మాట. ఇది చాల జటిలమై నసమస్య. ఈరోజు నీ మనస్సు నీ అదుపులో లేదు కాబట్టి, దీనిని గూర్చి మరొక నాడు, నీ మనసు తేలికగా వున్నపుడు వివరిస్తాను. నీవు మరికొందరి ప్రాణాహుతి బంధాన్ని తెంపివేయవలసి వున్నది. ఆ విషయాన్ని ప్రకటింపవలసి వుంది. ఏ ఆధ్యాత్మిక సంస్థకు సంబంధించిన శక్తి ప్రదాన బంధాలనే నా నీవు ఛేదించగలవు. కాని అ పని నీవు చేయ కుము. నీవు ఎవరిని గురించి మంచి చెడులలో – ఏది మాట్లాడినా అది వారిపై ప్రభావం చూపుతుంది. ఒక వేళ అటువంటివి సంభ వించినా, దాని ప్రభావాన్ని ఉపసంహరించుము. దాన్ని శక్తిహీనం చేయుము. నీవల్ల సంభవించే ఏ పొరపాటు విషయంలోనైనా నీవు ఈ పద్ధతిని అనుసరించవచ్చును. ఎవరి విషయంలోనైనా ఒక వేళ ప్రభావం అప్పటికి లోపలి పొరలలోనికి ప్రవేశించి యుండిన యెడల "స్వచ్ఛ మండలం"లోనికి ప్రవేశించి, దాని ప్రభావాన్ని బయటకు తీసి, దానిని నిర్వీర్యం చేయవచ్చు. ఈ మండలంతో పోల్చగలది మరేది లేదు. ఈ స్థాయికి ఎదిగిన వారు చాల తక్కువ సంఖ్యలో వుంటారు. నీవు ఈ స్థితిని దాటియున్నావు. నీతో ఎవరూ పోటీపడ లేరు. నిన్ను నీవు బలహీనుడవని భావించకుండ ఉండుటకే ఇవన్నీ నీకు వివరిస్తున్నాను. నీ పూర్వపు జీవితంలో నీకు ఆధ్యాత్మిక తపట్ల చాల మక్కువ వుండేది. నీకు ఆకాంక్ష కూడ చాల ఎక్కువగా వుండేది. ఈ ఆకాంక్షతో నే నీవు నీ గత జీవితాన్ని చాలించినావు. నీకు అప్పుడు గురువు లభించలేదు. ఈ గాఢ ఆకాంక్షవల్ల నీకు చాల బాధకూడ కలిగింది. నీకు చాలమంది పిల్ల లుండేవారు. నీవు చాల బీదరికాన్ని అనుభవించి నావు. నీ భార్య దైవభక్తి కలదిగా, నిరాడంబరంగా వుండేది. ఆ దృశ్యం నాకు కనిపించింది. గతజన్మకు సంబంధించినవి నీవు,ఏవేవి తెచ్చుకొని వున్నావో, అవన్నీ ఈనాటికీ కొనసాగుతున్నాయి.

**17-7-1944**: పూజ్య లాలాజీ, "నీకు తప్ప మరెవ్వరికీ 'కుద్స్' కేంద్రం నుండి ప్రాణాహుతి నేను ఇవ్వలేదు. అది కూడ నీకు నేను ఒక కలలో ఇచ్చాను. నన్ను పిసినారి అనడం న్యాయం కాదు. నీవలే ఏదైనా, ఎంతైనా గ్రహించగల మనస్సు (Open mind) తో ఎవరూ నా వద్దకు రాలేదు. నీవిషయంలో అది పై నుండి వచ్చిన ఆజ్ఞ . పైగా నీ బలవంతంవల్ల ఇవ్వబడింది. నా సర్వస్వము నీకు నాచే యివ్వబడింది. నీ నుండి కూడ నీ సర్వస్వము పొందగల వాడు ఉద్భవిస్తాడనే భావన నీవు కూడ కలిగి ఉంటావు. ఇది నీలో వ్యక్తమైన నా స్వభావ ఫలితము. దీనిని గ్రహించే వారు చాల అరుదు. తమలోని తీవ్ర భావాలన్నీ అణగారి పోయినపుడు ఈ స్థితిని ఎవరైనా పొందవచ్చును. నీలో ఈ (తీవ్ర) భావాలన్నీ జన్మతః అణగారి ఉన్నవి. దారి నిరాటంకంగా వున్నది. కాని వంశానుగత ప్రభావాలూ నీలో లేక పోలేదు. నీలో బాల్యం నుండేఆధ్యాత్మికత పట్ల తీవ్ర ఆ కాంక్ష వుం డేది.నీలో శృతిమించిన మెత్తని స్వభావము వుంది. దాన్ని అదుపులో వుంచుకొనుము. నీలో కొంత తొందర పడే స్వభావమున్నది. ప్రజలు దీనికి తట్టుకో లేరు. వారి వారి గ్రహణ శక్తి నిబట్టి వారికి లభించవలసినంత లభి స్తుంది. తొందరపడితే వారి నరాలు చిట్లిపోయే ప్రమాదం ఉంది. మెదడుపై ప్రాణాహుతి ప్రసారంచేయుటలో ప్రత్యేక శ్రద్ధ వహించ వలెను. ఏ కేంద్రాన్ని త్వరగా ఆవిష్కరింపచేయాలను కుంటామో, దానికి మాత్రమే ప్రాణాహుతి ఈయవలెను. "పొగడ్తలకు ప్రభావితులు కారాదు. దురదృష్టవశాత్తు ఈ లోపము లేని వారెవరూ లేరు. ఇతరులలో లోపాలను వెదికే అలవాటున్న వానిలో ఆ లోపాలే బీజప్రాయంగా వున్నాయని అర్థం. వాటి పై తన ఆలోచనలు ప్రసరించినపుడు ఇతరుల లోపాలు అతనికి కనిపిస్తాయి. ఇతరులలో లోపాలను గమనించినపుడు అతనికి కలిగే బాధే దానికి గుర్తు . దీనిని పరిశుద్ధం చేయవలెను. ఇతరులలోని లోపాలు గమనించినా తనలో దాని ప్రభావము కలుగనప్పుడు అది ఆహ్లాదకరమైన అనుభవం".

**18-7-1944** : పూజ్య లాలాజీ : "ఇంద్రియ సంబంధ వాంఛలకు నాభి కేంద్ర స్థానము. మన పద్ధతిలో ఈ కేంద్రము పై ఒత్తిడి యివ్వబడదు. ఎందుకంటే ఈ శక్తి ఎక్కువ అవకుండ వుండుట మన ఉద్దేశము. ఈ శక్తులపై పూర్తి అదుపు వున్న వాడు, ఆ కేంద్రాన్ని శుభ్రపరచుకున్న వాడు, ఈ కేంద్రాన్ని సరి యైన పద్ధతిలో వికసింపచేస్తాడు". "మంచి చెడులు ఒక దాని కొకటి వ్యతిరేకాలు. చెడు వున్న అప్పుడే దానితో పోల్చి మంచిని గమనించడానికి వీలవుతుంది. ఇవన్నీ మానవునికి ఆహ్లాదము కలిగించడానికి ప్రకృతి సమకూర్చిన వినోద కాలక్షేపాలు. వీటి విలువ ఇంతే (ఇవి ఇందుకు మాత్రమే) నని భావించే వానికి వీటి బాధ వుండదు.

ఈ దృశ్యం నా కళ్ళకు కనపడింది : ఒక పెద్ద దాని నుండి మంచి మరియు చెడుల నే రెండు వెల్లువలు క్రిందకు దిగివస్తున్నాయి. వాటిని త్రిప్పి వేస్తే అవి తమ ప్రభావాలను కోల్పోయి దేనినుండి ఉద్భవించినవో అందులోని కే చేరిపోతాయి.

ఎడమవైపుకుడివైపుచెడు; ఇంద్రియ వాంఛలుమంచి; దైవభావనలు

మానవుడు దైవ భావనలలో నిమగ్నమై యున్న పుడు —అర్థం కావడానికి, దానిని దైవభావన వెల్లువ అనిన, అది వెను దిరిగి తన జన్మస్థలాన్ని చేరుతుంది. అదే ప్రభావము ఆ రెండవ వెల్లువపై కూడ ప్రసరించి, ఆ విషయ వాంఛలను శుద్ధం చేస్తుంది. అప్పుడు వాటిలోని అంద చందాలు, ఆకర్షణలు తమ తీవ్రతను కోల్పోవును "మన సంస్థలోని అనేక ప్రశికుకులు సాధనలో అనేక పద్ధతులు చొప్పించినారు. అవన్నీ వారి వారి మనస్సులలో నుండి పుట్టినవే. వాటిని ఎవరూ అనుసరించరాదు. తమ పూజ్య గురు దేవునిలో పూర్తిగా లయమైపోయిన వారికి మాత్రమే ఆ నిజమైన వెలుగు వస్తుంది. అట్టి వ్యక్తి సూచించిన పద్ధతులే సరియైనవి. ఎవరి మన సుకు తోచిన పద్ధతులు వారు అనుసరిస్తే మానసిక శక్తి క్షీణిస్తుంది.ఎవరైనా ఏదైనా చెప్పితే లేదా తమ అనుభవాలు తెలియ జే స్తే, వెంటనే వారికి అనుకూలమైన ధ్యానపద్ధతులు అనుసరించుడని సలహా యిచ్చే పని ఇప్పుడు సర్వ సాధారణంగా కనిపిస్తుంది. సత్యమైన ఆ మూలం నుండి రాని ఈ పద్ధతులు, సరిదిద్దు విధానాలు పనికి రానివి. యాదృచ్ఛికంగా ఒక్కో సారి అవి ఫలితమివ్వడం అనేది మరో విషయం.తమపై ప్రజలకు గొప్ప అభిప్రాయం కలగడానికి, తమకు ప్రాముఖ్యత సంపాదించు కొనుటకు కొందరు ఈ పద్ధతులు ప్రయోగిస్తుంటారు.

"నీ మనస్సులో దేన్ని గురించిన కోరిక ఉద్భవించుట లేదు కాబట్టి నిజమైన పరి త్యాగమంటే నీదే. (ఆ దృశ్యం నా మనస్సులో మెదిలింది. అది ఇది : కొన్ని సజీవ వస్తువులు వాటి వాటి స్థానాల్లో వుంచబడినవి. అందులో సగము నిర్జీవమై యున్నవి. వాటిలో చలన శక్తి లేదు). ఈ విధమైన పరిత్యాగం అందరిలోనూ కలిగేది కాదు. అంటే దీనికోసం ఎవరూ ప్రయత్నించరాదని కాదు. ఈ స్థితి నీలో బాల్యావస్థ నుండే వున్నది. ఇది మనస్సు యందలి భావ కెరటాలు ఆపి వేయబడినపుడు కలిగేటటువంటి స్థితి"..

**19-7-1944**:పూజ్య లాలాజీ: "బ్రాహ్మణుడిగా జన్మించినంత మాత్రాన ఆ పుట్టుక చిట్ట చివరి స్థితికి చేర్చదు. బ్రహ్మాండ మండల స్థాయిలో విహరిస్తూ, అంతకంటే ఉన్నతతర స్థితికి చేర లేని వ్యక్తిని బ్రాహ్మణుడు అంటారు. దీని కంటే మహా బ్రాహ్మణ స్థితి ఉన్నతతర మైనది. వీరి ఆరోహణ పర బ్రహ్మాండ మండల స్థితివరకు మాత్రమే. దీనిని కూడ అధిగమించిన వాడు నాలుగు వర్ణాలను అధిగమిస్తాడు. కాని అది కూడ చివరి స్థితి కాదు. మహా బ్రాహ్మణునకు తన ఆలోచనల పై మంచి అదుపు వుంటుది. ఆచార కర్మలకు అతడు కట్టుబడి వుండడు. (ఈ దృశ్యంపూర్తిగా నా కళ్ళకు కనపడింది). ఇంకా ముందుకు పోతే ఋషి త్వం ప్రారంభమౌతుంది. ఈ స్థితిలో ఆ చివరి దశ వాతావరణాన్ని ఆతడు చాలవరకు అనుభవిస్తాడు. (ఈ దృశ్యం కూడ నాకు కన

బడింది). ఈ తారతమ్య రహిత స్థితి కూడ మనము స్థిరంగా వుండ దగినది కాదు. అదే చాలనుకోవడం వివేకం కాదు". (ఈ దృశ్యమూ నా కళ్ళకు సాక్షాత్కరించింది. ఈ దృశ్యాన్ని గమనించగా అది ఇంకా ప్రాథమిక స్థితేయని అర్థమైంది. ఇంకా గమనించగా అంతము కనబడ లేదు. భావితరాల వారు, నేను ఎంతవరకు నా గురు దేవునిలో లయమై నది అర్థమయేందుకు, ఈ స్థితిని గురించి నేను గుర్తు పెట్టుకోవలసినదిగా ఆజ్ఞ యైనది.)

**24-7-1944**: పూజ్య లాలాజీ : "శ క్తులొసగబడిన వ్యక్తి నుండి మొదట ఉపసంహరింపవలసినది అతని కోపము. నేను దుర్వాసులను సృష్టించాలని అనుకోవడం లేదు. నీతో పని సాధింపవలసి వున్నందువల్లనే నిన్నా స్థితికి తేలేదు. నీ వుద్దేశములన్నీ నిద్రా వస్థలో వుంచబడినవి. నీలోని భగవద్దతమైన దానిని నీవు పనిచేయని దానినిగా చేయుచున్నావు. నీకు తెలియకుండానే పండ్రెండు సంవత్సరాల కాలం ఈ పద్ధతిని అభ్యసించినావు. నీలోని అణువణువు ఇపుడు కాంతివంతమైనది. ఈ స్థితి నీలోన మరికొంతకాలం అభివృద్ధి యుండిన ఎడల నా ఉద్దేశమే నిరర్థక మైయుండేది". "ఏ ఉద్దేశము నిరర్థక మైయుండేది ?" అని నేను ప్రశ్నించగా, "పరమాత్ముడు ఏ కర్మనూ చేయడు. నీవు నీలోని అణువులను మరింత నిద్రావస్థకు తెచ్చియుండిన యెడల అటువంటి స్థితే నీలోనూ ఏర్పడగలదు. నీవు (సామాన్యార్థంలో )ఇప్పటికే మరణించియున్నా, (శారీరకంగా) నీవు మరణించిన తర్వాత నే నీలో ఈ స్థితి ఏర్పడవలెనని నా ఆకాంక్ష . నీ బాహ్యాకారము మాత్రమే ఇప్పుడి లోకములో వున్నది. ఇది నిరుపమానమైన దృష్టాంతము. ఎవరిలోనూ యిట్టి స్థితిని ఏర్పరుపవద్దు. ఇది జ్ఞాపకముంచుకో. నేను కూడ ఇట్టి స్థితిలో నే వుండేవాడిని, కాని కావలసినంతవరకే. నీవుమాత్రం అవధిని అతిక్రమించినావు. ఇంతకంటే ఇప్పుడు ఎక్కువ చెప్పదలచు కో లేదు. నీవు నీ ప్రగతిలో అత్యున్నత స్థితిని చేరినావు, కాని ఇంకా నీకు తృప్తి కలుగలేదు. పరమాత్ముడు నిన్నా శీర్వదించు గాక !" అని పూజ్య లాలాజీగారి సమాధానం.

**25-7-1944**: పూజ్య గురుదేవుల రూపం పై ధ్యానించడం చాల ప్రయోజనకారియని, అయితే ఆ గురు దేవులు మూలములో (Ultimate) పూర్తిగా లయమైయున్న వారై వుండాలని పూజ్య లాలాజీ దృఢంగా తెలియచేసినారు. నా కుటుంబమునకు సంబం ధించిన కొన్ని విషయములను కూడ తెలియ చెప్పినారు..

**26-7-1944**: పూజ్య లాలాజీ : "అర్హత కల వారికి రావలసిన ఫలితం లభిస్తుంది. సహచరుడు ఆ అర్హత సంపాదించవలెను. సద్బుద్ధి కలవాడుగా, నిర్మోహమాటస్థుడుగా వుండవలెను. అంత మాత్రంచేత నే అత్యున్నత స్థాయికి సంబంధించిన బ్రహ్మవిద్యను పొందడానికి అర్హుడని అర్థం కాదు. దానికి తగినవానిలో, నీవు సరిగా పేర్కొన్నట్లు, "వ్యాప్తి" అనే స్థితి ఏర్పడి వుంటుంది. ఈ వ్యాప్తిలో కూడ అ నేక దశలున్నవి. ఎవరెవరికి ఎం తెంత స్థితిలో ఈ వ్యాప్తి ఏర్పడి వుంటుందో దానికి తగినట్లుగా ఆధ్యాత్మికత లభిస్తుంది. ఇది నా స్వానుభవం. సమయానుకూలంగా దీనికి సంబం ధిం చిన ఇతర విశేషాలు తెలియజేస్తాను. కృషితో సంస్కారాలను కూడ మార్చవచ్చును".

"వేద- పశువులు కూడబుద్ధిహీనుల కోవకు చెందుతారు. గురు- పశుఅనేవాడు, గురువుతనను తాను "దేవుణ్ణి' అని అనుకోక పోయినా, అతడుమాత్రం తన అర్హత లేని గురువునే దేవునిగా భావి స్తాడు. తురీయ- పశుతన మనసునకు బానిస. ఇటువంటి

వారు చాల మంది కనిపిస్తారు. అహంకారం అతిస్థూలంగా ఎవరిలో ఉంటుందో అతడు నర-పశువు. ఇటువంటి పశువర్గాల్లో మరొకటి కూడ ఉంది. అది : తమకు లభించిన ఒకానొక ఆధ్యాత్మిక దశ ను అనుభవిస్తూ "ఆ దశ ను విడిచి రాము' అనేవారు. ఈ పై చెప్పిన వాటికంటే ఇంకా ఇతర తెగల పశువులున్నాయి. భావనలలోని మురికి కడిగి వేయబడినపుడు, శుద్ధమైన స్థితి ఏర్పడినపుడు-పశుత్వం నశిస్తుంది"..

"ఇక ఇప్పుడు నీ కార్యరంగాన్ని నీవు వేరుగా ఉంచుకో వలసి ఉంది. నా బరువును పంచుకోగలవా రెవ్వరూ లేరు. నీకోసం నీతో సంబంధం కల వారికోసం మాత్రమే నా కృప ఉంటుంది". సత్సంగీయులలో వ్యాపించియున్న స్థితిగతులను గూర్చి పూజ్య లాలాజీ విచారమును వ్యక్తపరిచారు. ఈ సంఘటన ద్వారా నేనొక పాఠం నేర్చుకోవాలని, నేనుకూడ అటువంటి తప్పిదమే చేయకుండుటకు అది అవసరమని అన్నారు. ప్రశిక్షకునిగా ఒకరిని నిర్ణయించే విషయంలో తనతో సంప్రదించమనీ వారు హెచ్చరిక చేసినారు. "నీవు వూరకే సంఖ్యను పెంచవద్దు. కాని అర్హత కల వారు వస్తే వారిని తిరస్కరించనూవద్దు" అన్నారు.

**27-7-1944**: నా ఆధ్యాత్మిక సోదరుల స్థితిగతులను గూర్చి పూజ్య లాలాజీ వ్యాఖ్యానించినారు. వారిలో కొందరు మరీ ప్రాపంచికంగా మారినారని, మరికొందరు స్థూల త్వాన్ని (ఆంత రంగిక స్థూలత్వం) పెంచుకున్నారని, పనికి రానివారుగా తయా రై నారనీ లాలాజీ ఆవేదన చెందినారు. మరికొందరు తమ ఉద్యోగపు మత్తులో పడివున్నారు. మంచి సహాధ్యాయులు కూడా కొంతమంది ఉన్నారు. తరువాత పూజ్య లాలాజీ నన్ను ఇలాఆశీర్వదించినారు. "నీకు నిరంతరమూ అభ్యుదయము కలుగుగాక ! నీవు నాకు చేసిన దానికి నేను బదులు తీర్చుకోలేననే అనుకుంటాను. నీవలె ఎవరినీ తయారుచేయకుము. ఎందుకంటే అతడు జీవితాంతం దిగులుపడ వలసి ఉంటుంది. ఇతరులు అహర్నిశలూ ఎంతగానో కోరే నా ప్రేమను కూడ నీవు కోరలేదు. గురుదేవుల ప్రేమకై యాచన మర్యాదకు వ్యతిరేకమని నేను భావిస్తాను".

నా స్థితి పట్ల పూజ్య లాలాజీ సంతృప్తిని వ్యక్తపరచినారు. వారు ఈ విధముగా అన్నారు. "నేను నిన్ను అమోఘంగా తయారు చేసినానని నన్ను అందరూ పొగడుచున్నారు. కాని నిన్ను ప్రజలు సరిగా అర్థంచేసుకోలేదనే నా బాధ. నీ స్థితి నాకు మాత్రమే అవ గతమైనది. నీ ప్రస్తుత స్థితి వర్ణించాలంటే ఈ విధంగా చెప్పవలసి ఉంటుంది : మహాఋషుల స్థితి నీ అతితక్కువ స్థితికి సమానము. ఈ విశ్వానికంతటికీ నీవు ఏకైక గురు దేవునిగా చేయబడినావు. ఈ విశ్వంలో ఏమేమి సంభవిస్తాయో అవన్నీ నీ ద్వారానే సంభవిస్తాయి. నీవే వాటి కాంతిని (వెలుగును) స్వీకరించుటలో ప్రథముడవు. అయితే ఇదే ఆఖరు స్థితి కాదు. ఆ అంతిమ స్థితి ఇంకా చాలదూరం ఉంది. నీ పాలన ఊర్ధ్వలోకాలకు కూడా విస్తరిస్తుంది. ఇక ఇప్పుడు నీకింత కంటే ఏమి చెప్పను ? నిన్ను గురించి ఏమేమి పొగడ గలనో అదంతా ఇప్పుడే బయటకు వెళ్ళగ్రక్కుదామని వుంది. నీలో ఆ ఉన్నతోన్నత దశల యధార్థ స్థితిని కలుగ జేసినపుడు ఈ విష యాన్ని గూర్చి మరింతగా తెలియ జేస్తాను. దానికి సంబంధించిన పునాది ఇప్పటికే వేయబడి ఉంది.

క్రింది స్థాయిలకు దిగడానికి నేను అల వాటు చేసుకొనక పోతే ఆధ్యాత్మిక శిక్షణ గరపడానికి వీలుండదు కాబట్టి, నేను ఆ అల వాటును చేసుకోవలెనని పూజ్య లాలాజీ సలహా యిచ్చినారు. భావనలు ప్రశాంత స్థితిలో నున్నప్పుడు విచక్షణ వృద్ధి మౌతుందని వారు సూచన చేసినారు."ఈ విషయాలు నేను అందరకూ తెల్పుతూ పోతే నీ ఘనత ఏ విధంగా స్థాపింపబడుతుంది ? క్రింది స్థాయికి దిగడమంటే పతనంకాదు.ఒక ధ్యేయాన్ని సాధించడానికి ఏ బిందువు (దశ / స్థాయిలో కావాలంటే అక్కడ నిలబడగలగడమే అది, ఒకణ్ణి సరైన మార్గంలో పురోగమింపచేయడానికి అనేక రకాల పద్ధతులు అవలంబించవలసి వుంటుంది".

“నీలో కాలరూప మరియు దయారూపములు రెండూ చేరి ఉన్నాయి. కాని ఆ రెండింటిలోను నిశితత్వము లేదు, ఇవి రెండు భగవద్దత్తములే. దయాళుశక్తి అంటే నఖశిఖ పర్యంతము ప్రే మయే. దానికి వ్యతిరేకమైనది కాలశక్తి. శ్రీకృష్ణ భగవానునికి ఈ రెండు శక్తులూ ఉండేవి.

“గురువులకు ఎవ రియందూ రాగ ద్వేషములు వుండవు. ఆ గురువును తనవానిగా చేసుకోవడమన్నది శిష్యుని శక్తి స్తోమతలపై ఆధారపడివుంటుంది. ఇది దైవిక మైన గుణం”.

**28-7-1944** : నేనేది మాట్లాడినా అది సంభవమౌతుంది కాబట్టి నేను చాలజాగ్రత్తగా మాట్లాడవలసి వుంటుందని గురుదేవులు సూచించినారు.

భోజనము తరువాత మధ్యాహ్నము 1.50 గం॥ లకు నేను విశ్రాంతగా పడుకొని వున్నా ను. పూజ్య లా లాజీ ఈ విధముగా అన్నారు : “పూజ్యులు… వచ్చి యున్నారు. త్వరగా దుస్తులు వేసుకొని (తయారై) వారి యెదుట సభ్యతగా కూర్చొనుము”. కొంత సేపటికి పూజ్యులు … వచ్చి, నాకు ప్రాణాహుతి యిచ్చి నన్నా శీర్వదించి వెళ్ళినారు. నా పనిని పర్యవేక్షించుటే వారి రాక లోని ఆంతర్యము. పూజ్య గురు దేవులు ఇలా అన్నారు. “నీ స్థితి మరింతగా పెంచబడింది. నేను కూడ పొగడ్తలందు కుంటున్నాను. ‘గౌస్’ స్థితి పొందిన తర్వాత ఈ మార్గము తెరువబడుతుంది. నిన్ను “గౌస్-ఉల్-ఆజం” స్థితికి పెంచవలసిందిగా పూజ్యులు…

సిఫారస్ చేసినారు. నేను నిన్ను ఇంకా పై స్థితులకు తీసుకొనిపోవా లనుకుంటున్నాను. దాని విషయమే ఉత్కంఠంతో వున్నా ను.(అది నీకు అందించే వరకు నాకు విశ్రాంతి లేదు). ఇప్పటి నీ స్థితి నీకు అవగతమయ్యేందుకు ఇక ఆలస్యం లేదు. అయితే “గౌస్-ఉల్ఆజం’ స్థితి నుండి ప్రసారం చెయ్యకుము. నేను నిన్ను చేర్చిన ఈ ఉన్నత స్థితిని అర్థము చేసుకొనగల అర్హత గలవారు నీకు లభింపక పోవచ్చును. నీ స్థితిని అర్థం చేసుకున్న ఋషులు, ప్రజలు నీ వైపు శలభాలవలె ఆకర్షింపబడతారు. ఇతరుల యెదుట నేను నిన్ను పట్టించుకోనట్టుగా వుండేవాడిని. ఇతరులు నిన్ను తెలుసుకోకుండా వుండడానికే నేను ఆ విధముగా ప్రవర్తించే వాడిని. ఎందుకంటే, ఈ రత్నం నా చేతినుండి జారిపోతుందేమోనని నా భయం. నేను నిన్ను ప్రేమిస్తున్నానసే అనుమానం కూడా యితరులకు కలుగ కుండ జాగ్రత్తపడే వాడిని. నీకంటే అర్హత కలవాడిని నేనింతవరకు చూడలేదు. నా వారసులు కావడానికి తాము తగియున్నామనే భ్రమతో చాలమంది వున్నారు. ప్రాపంచిక విషయాల వలయంలో ఇరుకున్న వాడు నా వారసుడు కాలేడు. వీరంతా నా ప్రత్యేక లక్షణాలైన  గుణగణాలు, మానసిక స్థితిగతులు తమకు వున్నవో లేవో గమనింపవలసి వుంది. అప్పుడే వారికి అర్థమౌతుంది. వారు నిజంగా నిన్ను సూత్మంగా పరిశీలింపగలిగితే నీ చర్యలలో, కదలిక లలో అన్నీ నా లక్షణాలే వున్నాయని గ్రహిస్తారు".

**29-7-1944** : పూజ్య లాలాజీ : “ఇప్పుడు నీవు ఇదమిత్థమని, చెప్ప లేని స్థితిని దాటి వున్నావు. ఈ స్థితిలో నీ మనస్సు వికలం కాకూడదు. అందుకని నీవు ప్రశాంతంగా వుండవలసి వుంది. తరువాత నీ ఆరోగ్య విషయం నేను చూసుకుంటాను” అన్నారు.

“మీ ఆనందమే నా ఆనందమని” నేను మనవిచేయగా నన్ను వారు వెంటనే సరిదిద్ది, "నా సంతోషములోనే మీ సంతోషము యిమిడి ఉంది అనుము" అన్నారు. నీవు త్వరగా గాని ఆలస్యంగా గాని చేర వలసిన అంతిమ స్థితిని (లక్ష్యాన్ని) నీకు చూపించినాను. అక్కడ అన్ని శ్రమలు అంతమౌతాయి. ఆ సత్య తత్వములోనికి విస్త రించడం మాత్రమే మిగిలి వుంటుంది. ఆ స్థితిని నీకు మరోసారి దర్శింపచేస్తాను. ఇప్పుడు చేతిలో వున్న పని పూర్తి కానీ. నీవింకా ప్రారంభదశలో ఉన్నావని అనుకోవద్దు”..

'గౌస్', 'గౌస్-ఉల్-ఆజం' స్థితులు శ క్తి దశలా, వాటిని పొందడానికి ఆధ్యాత్మిక త వుండితీరవలెననే నియమమున్న దా? అనే ప్రశ్న కు సమాధానమిస్తూ పూజ్య లాలాజీ అవి ఆధ్యాత్మి కతలో దశ లేనని, ఆ దశలలో అనుసంధానంగా శక్తికూడ వృద్ధి యాతూనే వుంటుందనీ అన్నా రు. తమ అహంకార మత్తులో పడి చెడిపోయిన సోదరులను బాగు చేయడానికి నా ఇచ్ఛాశక్తి ని ప్రత్యేకంగా ఉపయోగింపమని నన్ను వారు ఆదేశించినారు.

**31-7-1944** : పూజ్య లాలాజీ : "నీవేదో సాధారణ వ్యక్తి వని అనుకుంటున్నా వా ? నీలో ఒక చిన్న ఆలోచన ఏర్పడినా అది సర్వనాశనం కలుగ జేస్తుంది. ఆలోచన యందు బ్రహ్మాండమైన శక్తి వుంది. మనస్సు చెడు పై కి పోయినప్పుడు వెంటనే సమతూకం ఏర్పడడానికి మంచి భావనను కలుగ జేసుకొనుము. నీకు సంబంధిం చిన వారిని గురించి నీ కేదైనా చెడు తలంపు ఏర్పడినపుడు, (దాని ప్రభావం వారిపై పడకుండునట్లు దానిని పవిత్రీకరించడానికి వారి యోగ క్షేమాలను గురించి ప్రార్థించు. ప్రార్థన హృదయ పూర్వకమైనదిగా వుండవలెను. నీ 'గౌస్' స్థితి అంత మైనది. "గౌస్ –ఉల్-ఆజం" స్థితిలోనికి అడుగుపెట్టి యున్నా వు ఇంకా ప్రగతి వుంటుందనే ఆశిద్దాము. ఈ స్థితిని కూడ (నీలో) చాల కాలం వుండనీయను. నా ప్రేమలో నీవు మునిగి వున్నా వు. కాన నేనూ నీ ప్రేమలో మునిగే వున్నా ను. నీవు నన్ను ఎప్పుడూ ఏమరలేదు. నేను కూడ నిన్నెప్పటికీ వదలను. నా స్థితినంతా నీకు కలిగించిన తర్వాత నా పని పూ ర్తి అవుతుంది. ఇంతకు మునుపు నీకు హామీ యిచ్చినట్లుగా నీ జీవితాంతం నీతోనే వుంటాను". అన్నా రు.

భండారాలో ( ఆధ్యాత్మిక సమా వేశ ము) అనుసరిం చవలసిన ఈ విషయాలు గురు దేవులు నాకు తెలియ జేసినారు. అవి :

1) ప్రతియొక్కరు ఇతరులను గౌరవిం చవలెను.

2) ఎక్కువ తక్కువ అనే ప్రశ్న ఉదయించరాదు.

3) ఇతరులకు ఇష్టం లేని పని ఏది చేయరాదు.

4) సంస్కారము లేని నడతను నిరసించవలెను.

5) ప్రతి వ్యక్తి తన మనస్సును స్థిరంగా ఉంచుకోవలెను.

6) పనికిరాని వాదోప వాదాలకు, విమర్శలకు దిగరాదు. అవసరమైన ప్రశ్న లు మాత్రమే వేయవలెను.

7) భండారా చేయడంలో ఉద్దేశం: ఏ మహాత్ముని గూర్చి అదినిర్వహిస్తున్నా మో ఆ మహాత్ముని గూర్చిన మన జ్ఞాప కాలను పునరుజ్జీవింపచేయడమే.

8) తన సంస్థలోని గురు శిష్యుల మధ్యగాని, ఇతర సంస్థల గురుశిష్యుల మధ్యగాని తేడాలు పాటింపరాదు.

**1-8-1944**: శిక్షణ పద్ధతులను పూజ్య లాలాజీ వివరించి నారు. ఇది మొదట హృదయరంగము నుండి మొదలౌతుంది. ఈ రంగంలో అభ్యాసి వీలైనంత ఎక్కువకాలం ఉంచబడతాడు. తనకు తాను (గురువుగారి సహాయంతో) ఈ స్థితిని దాటనంతకాలము అభ్యాసికి ముందుకుపో యే స్థితిని ఇవ్వకుండుట శ్రేయస్కరము. ఆ విధంగా చేయుటవలన దాని వేళ్ళు బలపడి అభ్యాసి పడిపోయే ప్రమాదం లేకుండ ఉంటుంది. ఆ దివ్య కాంతియొక్క రుచి చాలవరకు ఇక్క డనే అతనికి అనుభవానికి వస్తుంది. అభ్యాసి మరింత సూత్మతర దశ లలోనికి పోవడానికి మొదలు పెట్టగ నే, అతనికి రెండవ దశను ఆవిష్కరించవలసి ఉంది. హృదయరంగము

సాధారణ స్థితికాదు. పెద్ద పెద్ద ఋషులే దీనిని దాట లేదు. దానిని పూర్తిగా దాటుట అసాధ్యం. ఇందులో యాత్ర పూర్తికానిదే ఆ రంగము పై పూర్తి ఆధిపత్యం లభించదు. ఇది పూర్తికావడానికి ఎక్కువ కాలం పడు తుంది. "కుతుబ్' స్థితి దీనికి సన్నిహితంగా వుంటుంది. ఇప్పుడు ఊహించు ఈ రంగము ఎంత విశాలమైనదో !

క్రిందిభాగంలో ఉండే మిగిలిన దశలు దీనంత విశాల మైనవి కావు. వాటిని అధిగమించడానికి అంత ఎక్కువ కాలం పట్టదు . కొద్దిగా ఆలోచిస్తే, హృదయరంగము మిగిలిన అన్ని దశలకు పరి శుద్ధత కలుగ చేయడానికి అనువైన స్థలమని తెలుస్తుంది. ఈ రంగాన్ని రాక కుండా వదిలేస్తే మిగిలిన దశ లన్నీ బలహీనమౌతాయి. కాబట్టే, మన సంస్థలో ఈ రంగానికే అధిక ప్రాధాన్యమివ్వబడినది. అభ్యాసి తనకు తానే ప్రగతి సాధించడానికి సహాయపడుట మంచిపద్దతి. ఇతర దశలను గూర్చి ఇప్పుడే వివరించనక్కర లేదు. 'హృదయం' అంటే మాంసపు ముద్దవలే ఉండే (భౌతిక పదార్ధం) గుండెకాదు. కాని ఇది మన హృదయాల్లోనికి మిశ్రమ రూపంలో ప్రవేశ పెట్టబడు దానిని సూచిస్తుంది. దీనిలో ఇతర అన్ని దశల సారమంతా యిమిడివుంది.

ఈ శిక్షణా పద్ధతిలో గురు దేవులపై సంపూర్ణ విశ్వాసము తప్పనిసరి. తన గురుదేవుల జీవితవిధానము పరమ పవిత్ర మైనది, అతి నిరాడంబర మై నదని గమనించినపుడు అభ్యాసికి తన గురు దేవుల పై విశ్వాసము బలపడుతుంది. తనను తాను మరచిపోవునట్లు చేయగల గురు దేవుల పై ప్రేమకి ప్రాధాన్యమివ్వబడింది. అది ఏర్పడినపుడు శక్తి అతనిలోనికి ప్రసరించడం ప్రారంభమౌతుంది. ముందుగ ఏర్ప రచుకున్న దురభిప్రాయాలు హృదయ బలహీనతకు మరొక పేరు. ఈ బలహీనత ఎవరిలో వుంటే వారు హృదయరం గంలో లేరని, వారి ప్రగతి పూర్తి గా నిలిచిపోయిందని అనుకోవచ్చును.

నా స్థితిని గూర్చి పూజ్య లాలాజీ ఇలా అన్నారు. "నీకు వాయుభూతం పై ఆధిపత్యమివ్వబడింది. తదుపరి అద్భుతాల రాక . నీకొఅకై నేను చాల అద్భుతాలు ప్రత్యేకించి ఉంచినాను. నన్ను ముందు నీ ఆరోగ్యం బాగు చేయని, తరు వాత వాటినన్నింటినీ పూర్తి గా నీకు బదిలీచేస్తాను. ఈ దినం నీవు 'మహాపరిషత్ " రంగంలో చాల భాగాన్ని అధిగమిం చినావు, రేపటికి పూర్తి గా దాటిపోగలవు. ఎల్లుండి నీకు ఆ అనంతత్వం తో సంబంధం కలిగిస్తాను. ఆ తరు వాత అక్కడే యాడుతూవుండు. ఇం కేమిటి ? ఇద్దరు పిచ్చి వాళ్ళు కలిస్తే ఎంత విచిత్రమైన మాధుర్యం ఉంటుందో !"

**2-8-1944**: నా గృహ సంబంధమైన బాధలను గూర్చి తనకు తెలుసునని పూజ్య లాలాజీ అన్నారు. వాటిని తపస్సుగా భావించి వాటిని ఎక్కువగా పట్టించుకోవలదని సలహా యిచ్చినారు . మిత్రులు ...హృదయాన్ని మేల్కొల్పవలసినదిగా ఆదేశించినారు. - అట్లే చేయబడింది. ఆ స్థితి అతనిలో ఎఱుక ను కలిగించింది.

**3-8-1944**: నిన్న నే నేను 'మహాపరిషత్' స్థితిని సంపూర్ణంగా అధిగమించినాననీ, ఆ అనంతత్వంతో బంధం ఏర్పరుపబడిం దనీ పూజ్య లాలాజీ తెలియ జేసినారు. ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ పూజ్య లాలాజీ, "ఆ మొట్టమొదటి స్థితిలో కూడ జీవ ముంది. అన్ని స్థితులూ అందులో లయమౌతాయి. స్థితులున్నంత వరకు లయ, సారూప్యతలు ఉంటాయి. తన్ను తాను లేకుండ చేసుకోవడమే లయావస్థ . ప్రతి దశలోను ఇది ఉంటుంది. ఈ స్థితిలో ఈ స్థితిని మరింత గాఢం చేస్తే, ఇది తరు వాత స్థితిలో లేని స్థితి అవు తుంది. ఇతర దశ ల్లో కూడ ఇదే పద్ధతే కొనసాగుతుంది" అన్నారు.

నాకు తీవ్ర ఆకాంక్ష కు కలుగ లేదని నేను విన్నవించుకున్నాను. పూజ్య లాలాజీ ఇట్లా అన్నారు. "ఏకమై (ఒక టై) ఉన్నప్పుడు తీవ్ర ఆకాంక్ష ఎందుకు? హృదయంలో రూపం తొలగిపోవుట ప్రారంభమైనపుడు నెమ్మది లేని స్థితి ఏర్పడుతుందన్నది నిజమే. అట్టి

స్థితిలో సంబంధం ప్రత్యక్షం  గా ఉంటుంది. కాని అట్టి అభ్యాసులు అరుదుగా కనిపిస్తారు". మరణ సమయంలో చేయవలసిన శక్తి ప్రసార పద్ధతిని వారు నాకు తెలియ చేసినారు.

**4-8-1944**: పూజ్య లాలాజీ : "ఆధ్యాత్మిక తకు వయస్సుతో పని లేదు. అతిచిన్న వాడు అత్యున్నతుడు కావచ్చును. కాని ఇవన్నీ నేనెవరికి చెప్పేది ? ప్రతి వాడు తన కోరికల పరంపర లో మునిగి ఉన్నాడు. కొందరు తమ తెలివి తేటల మత్తులో ఉంటే మరికొందరు తమ అధిక సంపదవల్ల కలిగిన గర్వపు మత్తులో ఉన్నారు. అందరూ ఆ నిజతత్వంపట్ల అనాసక్తులై యున్నారు. ఆ స్థితిని ఇంతవరకు ఎవరూ రుచి చూడ లేదు. చాలమంది ప్రశిక్ష కులను తమ ఆటబొమ్మ లతో ఆడుకుంటూ ఉండే పిల్లలతో పోల్చవచ్చు. ప్రతి వారు తమలో వీరక్తి, త్యాగాలను  పెంపొందించుకుంటున్నామనే అనుకుంటు న్నారు. కాని నిజానికి ఎవరూ ఆపని చేయ లేదు".

**5-8-1944**: నేను అన్ని మహిమాన్విత శక్తులను కలిగి వున్నా నని, కాని అవి ఇంకా ఆవిష్కరింపబడ లేదని, త్వరలో అవి బయట పడ తాయని లాలాజీ అన్నారు. నా విషయంలో అన్ని నియమనిబంధనలు తొలగింపబడినవి. కొన్ని క్షణాల లోనే ఎవరి నై నా అత్యున్నత దశకు చేర్చగల శక్తి నాకు లభించినదని అర్థ మైంది. కాని అది చాల అపాయకరము కాబట్టి ప్రస్తుతానికి ఆ పని చేయుటకు అనుమతి ఇవ్వబడ లేదు.

**6-8-1944**: "నేను (లాలాజీ) నిన్ను, షాజహాన్ పూర్ కు చెందిన రామచంద్రను, నా వారసుడుగా మరియు నా ప్రతినిధిగా నియమించినట్లు భండారాలో ప్రకటన చేయబడవలెను. నన్ను ప్రేమించే వారందరూ నిన్ను ఇక నుండి (నన్నువలె) ప్రేమించవలసినదిగా నేను ఆజ్ఞాపిస్తున్నాను. అందులోనే వారి క్షేమము ఉన్న ది. నిన్ను ప్రేమించే వారిపై నేను కరుణను, శుభములను వర్షిస్తాను. నిన్ను కాదనే వారు నానుండి ఏ లాభమును పొందరు" అని పూజ్య లాలాజీ ఆదేశించినారు.

**7-8-1944**: ఏ స్థితిలోనుండియైనా, ఏ బిందువుపై న అయినా ప్రాణాహుతి ఈయగల కొత్తరకపు పద్ధతి నాకు నేర్పబడింది. కాని (ఈ విషయంలో) సూచనలు మనస్సు నుండి రావలెను. అదే సమయంలో ఆ స్థితిని గమనిస్తూ కూడ ఉండవలెను. ఋషులు మరల దేవతలుగా జన్మనెత్తుతారనే విషయం పై చర్చ జరుగుతూంది. ఋషులు తిరిగి రారనీ పూజ్య లాలాజీ అన్నా రు.

**8-8-1944**: వ్యక్తిలో భౌతికత అంతము కానిదే అతడు ఆధ్యాత్మికత లో మునిగిపోడు. కాబట్టి దానిని ముందుగా అంతము చేయవలెను. అవతార పురుషుల కారణ శరీరాలు కూడ నశిస్తాయి. ఏదోఒక అవతార పురుషుని ఆకారాన్ని వారి జన్మకు ముందర ప్రజలు (తమ మనస్సులలో) సృష్టించుకుంటారు. వారికి దానిపై శ్రద్ధ స్థిరమయ్యేకొలది, తాము సృష్టించుకున్న ఆ రూపానికి జీవన శక్తి లభించడం ఆరంభిస్తుంది. వారి ప్రార్థనను సంతృప్తిపరచడానికి ఆ అనంతత్వంనుండి ఒక అల ప్రవహించి ఈ రూపంలోనికి ప్రవేశిస్తుంది. కాబట్టి ఇదంతా ప్రజల భావనా బల ఫలితం మాత్ర మే.

పూజ్య  లాలాజీ ఈ విధముగా అన్నారు. "నీ ముప్పయ్యవ ఏటనే నేను నీకు పరిపూర్ణతను ఇచ్చినాను. నీ నుండి లాభాన్ని (శక్తిని పొందే వారు ధన్యులు. లేనిచో ప్రజలు తరు వాత పశ్చాత్తాప పడవలసి వుంటుంది. నీ శక్తి నాకు తెలుసు. నీ స్థితిని అర్థం చేసుకో లేక ప్రజలు తప్పటడుగు వేసే అవకాశంవుంది. నీలో ఏ లోటునూ నేను వుంచలేదు. ఇప్పుడీ విషయాన్ని నమ్మని వారు భవిష్యత్తులో తెలుసుకుంటారు. నేను నిన్ను అర్థం చేసుకున్నంతగా నిన్నే వరూ అర్థం చేసుకునే ప్రయత్నం చేయ లేదు. కథలో చెప్పిన సింహపు పిల్ల వలె వుంది నీ పరిస్థితి. మరొక సింహం వచ్చి తన స్థితిని తెలియచేప్పే వరకు తన నిజస్థితిని గూర్చి దానికి

ఏమీ తెలియదు. నీ నిరాడంబరత చూసి నాకు “అయ్యో! పాపం !!" అనిపించేది. ఒక్కొక్కసారి చాల సంతోషము కలిగేది, నీవు చాల గొప్ప త్యాగం చేశావు. మరొక విశేషమేమంటే నీవు ఇతరులను నీ కంటే గొప్పగా భావిస్తావు, పెద్ద వారివద్ద నీ శక్తు లను ప్రదర్శించకుండ మర్యాద (సభ్యత) చూపి స్తావు. వారి యెదుట వినమ్రుడవై ఉంటావు.

“నిస్వార్థ స్నేహితులు ఈ లోకంలో చాల అరుదు. నా అభిప్రాయాన్ని ఎవరైనా అడిగితే, శిష్యునికి అతని గురువుగారి కంటే మించిన స్నేహితుడు లేడు అంటాను నేను.ఈ గుణం (నిస్వార్థత లేని గురువు ఆ పదానికే అర్హుడు కాడు. నా గురువు నా పై కురిపించిన ప్రేమ నిరుపమానము. ఇకనన్ను గురించి ఏమి చెప్పేది ? భవిష్యత్తే దానిని నిర్ధారిస్తుంది. నా ప్రేమ స్థితి ఆ అనంతునికే తెలుసు. కాని దానికి తగిన ప్రతిఫలం లభించ లేదు కదా !”

“నిండు హృదయంతో నన్ను ప్రేమించిన వారే లేరు. ఇది నా తప్పేననుకుంటాను. నీవు నా అనుభవంనుండి ఒక పాఠం నేర్చు కొనుటకై ఇదంతా తెలియ జేస్తున్నాను. కాని అదే సమయంలో, నీవు ఎవరికి బానిసవు కావనే విషయాన్ని మరచిపోకు. నీకు ధనం, సంపదలపట్ల మక్కువ లేదు. కాన నీ వెవరికీ బానిసవు కావు. భగ వంతుడు నీ కృషికి తగిన పేరు ప్రతిష్ఠలను ప్రసాదించే ఉన్నాడు. ఈ విషయంలో నీతో పోటీపడగల వారెవరూ లేరు. నీ వెవరికీ బద్ధుడవు కావు. ఇక మీదట కాబోవు. ఇంకేమీ చెప్పదలచుకోలేదు . ప్రజలు తమవద్ద గల పద్ధతులు, సాధనాలద్వారా తమ ఇష్టము వచ్చిన రీతియందు నిన్ను పరీక్షించి తమకు తామే నీలోని నిజ విషయాన్ని తెలుసుకుందురు గాక !”

నా ఆత్మీయ సోదరులపై తమకు గల అభిప్రాయాలను , ఒక్కొక్కరి వ్యక్తిగత గుణగణాలను లాలాజీ వివరంగా తెలియ చేసినారు. విశ్వమందలి సంపదనంతా కుప్పపోసినా, ఇంకా కావాలని కోరుకునేంతగా, సంపద అనే ఊబిలో ప్రజలు కూరుకొని పోయి ఉన్నారని పూజ్య లాలాజీ బాధను వ్యక్తంచేసినారు.

అమాయక స్థితివంటిది ఆవరించింది. ఇతరులలోని లోపాలను గమనించలేను. శత్రుమిత్రులమధ్య తేడా నాకు లేనే లేదు. లయా వస్థతోపాటు విశాలత్వము వున్న భావన కలుగుతుంది. ఈ మానవపంజరంనుండి ఎగిరిపోదామనే గాఢ ఆకాంక్ష వ్యక్తమౌతూవుంది ,కొలదికాలముతర్వాత ఈ పరిస్థితి అణచబడింది. శరీరాన్ని వదలాలనే భావనను పూజ్య లాలాజీ తొలగించినారు.

**10-8-1944:**పూజ్య గురూజీ “నీ కేమి కావాలన్నా నానుండి అడుగు అన్నారు. “నా గురువు, దైవమూ అయిన మీనుండి ఏమి అడగాలన్నా, నేను సందేహించను. కాని, మీరు నాకు ఇవ్వవలసినదంతా యిచ్చి, నాలోనే లీనమై నారు. నాకు ఇంకా కోరుకోవలసింది ఏముంటుంది ?” అన్నాను నేను. అప్పుడు పూజ్య లాలాజీ ఇట్లా అన్నారు. “భగవంతుడు నిన్ను కరుణించుగాక! నీలో నాకు సర్వస్వమూ లభించింది. నా జ్ఞాపకాన్ని నీవు పునరుజ్జీవింప చేస్తావు. అప్పుడు కలిగిన ప్రేమాధిక్యత ప్రభావంలో ఆ విధంగా అన్నా ను. నీకు నేను అంతా ఇచ్చి వేసినాను. నీవూ, నీకున్నదంతా నాకు ఇచ్చి వేసినావు. నీవిచ్చినదంతా నా వద్ద వుంది. నేనిచ్చినదంతా నీ పర మైంది. ఒక వ్యక్తి తన సర్వస్వమూ ఇచ్చినపుడు, ఇవ్వబడిన వానిలో అతడు తన సర్వస్వముతోసహా లయమౌతాడు - అనేది ఒక సిద్ధాంతం. తాను తన గురు దేవులకు ఇచ్చుటలో ఎంత లోపం చేస్తాడో, ఆ మేరకే (ఆ నిష్పత్తిలోనే) ఆయననుండి తాను పొందుతాడు—-అనేది ప్రసిద్ధమైన సూత్రం. ఒక చేత్తో ఇవ్వు, మరొక చేత్తో గ్రహించు. నాకు ఎవరెవరు ఎంతెంత ఇచ్చి వున్నారో వారికది పూర్తి స్థాయిలో తిరిగి ఇచ్చి వేసినాను. వారి ఋణం నేను ఏ మాత్రము వుంచుకోలేదు. ఎవరికీ ఏమీ ఋణము లేను. కాని నీ సంఘం (అభ్యా సులు)లో ఇచ్చేవారు తక్కువ, తీసుకునే వారు ఎక్కువ, నేను అందరిని

నావారనుకుంటాను, కాని వారు నన్ను తమవాడు అనుకోరు. కొందరు దానికి భిన్నంగా లేరా అనికాదు. వారిని మినహాయించే చెప్పుచున్నాను. నా సహాభ్యాసులు చాల మంది "పొగస్నేహితుల" వంటి వారు ఆ సత్యతత్త్వాన్ని వెదికే

వారు అరుదు. దారిలో వారికి ఇష్టమైన వాతావరణము లభిస్తే, వారు దాని వైపు జారిపోతారు. వారికి కావలసినదంతా నిషా, అంతకంటే మరేమీ అక్కర లేదు. [(బ్రహ్మవిద్య) లోని] సమాజంలోని ఈ స్థితి ఇప్పుడు మరీ దిగజారింది. కొందరి ఆధ్యాత్మిక తను [బ్రహ్మవిద్యను ] ధనంతో కొందామనుకుంటున్నారు. నిజస్థితిలో శిష్యులుగా కూడ ఉండడానికి అర్హత లేని వారు గురువులో దామనుకుంటున్నారు. ప్రతి వాడూ మంచిరు చికర వంటకాలు, తీపిపదార్థాలూ కోరుకున్నాడు. గంజి తాగడానికి ఎవరూసిద్ధ పడ లేదు. అభ్యాసులను క్షమించవచ్చు. కాని ఆధ్యాత్మికతకు మూలమైన వారు క్షమించబడటం సాధ్యం కానిది".

**11-8-1944**: సంఘటనలలో మార్పు రావాలంటే కొంత కాలం పడుతుంది. భగవంతుడు ఏదైనా చేయవలెనని అనుకున్న ప్పుడు, దానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడడం మొద లౌతుంది. ఆ తర్వాతే అసలు సంభవము జరుగుతుంది. తన వరం వల్ల , లేదా శాపంవల్ల ఒక మహనీయుడు ఏదైనా మార్పు చేయ గలిగాడంటే, దానికి తగిన పరిస్థితుల తయారీ ముందుగనే చేయ బడిందన్న మాట.

**12-8-1944**: పూజ్య లా లాజీ: "నా పేరును చిరస్థాయిగా నిల్పగల వాడు లభింపవలెననే గాఢమైన కోరిక నాకు ఉండేది. నా కోరిక నెర వేరింది. భగవంతుడు దీనిని (నీ ద్వారా నా కోరిక నెర వేరడం) ఈరోజు నాకు చూపించినాడు.

**13-8-1944**: నా మనోవైఖరిలోని పట్టుదల నా వ్యాకులతకు మూలకారణమైంది. దీనిని గురించి పూజ్య లాలాజీ ఇలా అన్నారు. "శరీరాన్ని నిలుపుకోనుటకు ఇది అవసరము. దీనిని గురించి నీవు దిగులు పడవలదు . ప్రతిదానికీ నేనే బాధ్యుణ్ణి. నీ ప్రగతికిపోలికే లేదు  ఋషులు కూడ నీ స్థితికి గర్విస్తున్నారు. కాని, నీ యీ ప్రగతికి నాకు నీతోగల సంబంధమే కారణము".

"ఇప్పుడు నీ స్థితి ఎంతవరకు తీసుకురాబడినదంటే - లోకం లోని ప్రతీదీ ఇప్పుడు నీ అదుపాజ్ఞ లలో ఉంది. తక్కువ ఇవ్వాలను కుంటే తక్కువ, ఎక్కువ అనుకుంటే ఎక్కువ నీవు ఇవ్వగలవు. ఇంతకుమునుపు ఈ శ క్తినీ అధీనంలో వుండేది కాదు. నీవు ఎవరికి ఇవ్వాలనుకున్నా వెంటనే అది అతనిలో నిండిపోతుంది. అంతకంటే మించితే అతని మెదడు చిట్లిపోతుంది".

"మొదటి నుండి ( పుట్టుక నుండి) నీ ధ్యాస ఆధ్యాత్మికతత్వంవైపే మొగ్గి వుండడం దైవ కృప. ధన సంపాదన మరిగిన వాడు ఆధ్యాత్మికత వైపు తొంగిచూడడు. ఈ కారణం వల్లనే ఆధ్యాత్మిక తను కోరే వారందరూ కష్టాల్లో (బాధల్లో) వుంటారు. వారు చాల పేదరికాన్ని కలిగి వుంటారనేది అందరికి తెలిసిన విషయం. నీ పరిస్థితి దీనికి మినహాయింపు. బాగా వున్న ఒకణ్ణి నేను చేరదీయగలిగానని నాకు చాల ఆనందంగా వుంది".

**14-8-1944**: అనుభవాలతో నా హృదయం విసిగిపోయింది. కలల ద్వారా నా సంస్కారాల్లో ఎక్కువ భాగం 'భోగం'గా అనుభ వించడం జరిగింది. చాల ముందుగనే నాలో క్రొత్త సంస్కారాలు ఏర్పడ్డం ఆగిపోవడం నేను గమనించినాను. నా జీవితం కొనసాగ డానికి, పేరుకు మాత్రం కొన్ని మిగిలిపోయినవి. నేను నాశరీరాన్ని వదలకుండ ఉండడానికి కొన్ని బంధనాలు ఏర్పరుచబడినవను కుంటాను . తన సంస్కారాల పైన ఒక బంధాన్ని ఏర్పరచుకొని ఎవరైనా అత్యున్నత స్థితినిపొందవచ్చు. దీనిని ఇంకా

ప్రయోగాత్మకంగా పరిశీలించవలసి ఉంది. ఇది పూర్తిగా కొత్తది కాబట్టి దీన్ని ప్రజలు అర్థం చేసుకోలేరు. పూజ్య లాలాజీ నాకీ కార్యసూక్ష్మతను గురించి తెలిపే ఉన్నారు. కాని దీన్ని ప్రయోగించడానికి అనుమతించలేదు.

**15-8-1944**: శిక్షణలోని కొన్ని మెళకువలను పూజ్య లాలాజీ తెలియ జేసినారు. ఈ పద్ధతులు మరెక్కడా లభించవనీ, వీటిని కనిపెట్టడానికి తన జీవితంలో చెప్పుకోదగ్గ విలువైన కాలాన్ని వినియోగించుకున్నాననీ వారు' అన్నారు.

**16-8-1944**: ఒకానొక సోదరునికి ఈ క్రింది విధంగా జవాబు వ్రాసినాను: - "లయావస్థ మొదలైనపుడు గురుదేవునిపై ప్రేమ అభ్యాసిలో మొదలౌతుంది. అది రానూ, రానూ వృద్ధియై తామిరువురూ ఒకటే ననే భావన ఇరువురిలోను ఏర్పడేంతంగా పెరుగుతుంది. నీవు జాగ్రత్తగా పరిశీలిస్తే మిత్రుడు... లో అతని దృష్టిని ఆకర్షించడానికి తగిన సంబంధం ఏర్పడి వుందని నీవు కనుగొంటావు. భావాలన్నీ చెల్లాచెదురుగా నున్నంత వరకు ఏమీ సాధించ లేమనే ప్రఖ్యాత నానుడి ఒకటున్నది... అన్ని రంగాల్లో చెల్లా చెదురుగా వున్న భావాలన్నింటినీ ఉపసంహరించి, ఒకే మార్గంలో వాటిని నియమించి, తద్వారానే అన్నింటికీ శ క్తి ప్రసారమయ్యేట్లు చేయడమే శిక్షణ వుద్ధ్యేశము. శిష్యునికి గురువుయొక్క స్థితి పర మోన్నతము, హెచ్చు తగ్గుల ఆలోచనలతో అతడు సంబంధము పెట్టుకొనరాదు. తన అన్ని భావనలు గురువులోనే కేంద్రీకరించవలెను. నీ మనస్సులో ఈ త్రిమూర్తుల భావన ఎందుకు ? నీ ధ్యేయము పైననే నీ దృష్టిని నిలుపు. నిజమైన ప్రేమ ఒకరిపై మాత్రమే సాధ్యము. మజ్ను హృదయంలో లైలాను గూర్చి ఆలోచన తప్ప మరేది వుండేది కాదనే కథ నీవు చదివే వుంటావు. ఆ రోజుల్లో లైలా కంటే అందగత్తెలు లేరా ? అయినా, మజ్నుకు, నల్లగా, వికారంగా వున్న ఆ లైలా భావనలోనే ఆనందోత్సాహాలు లభించేవి. ఒకరికంటే ఎక్కువ మందికి హృదయంలో చోటివ్వడం ప్రేమకు సంబంధించిన సభ్యతకు వ్యతిరేకం.

"మన గురుదేవులు పరిపూర్ణులు కారని నీ అభిప్రాయమా? ఆయన అన్ని బిందువులు, అన్ని స్థాయిలగుండా తీసుకొనిపోగల శక్తి లేని వారా ? మన గురుదేవుల గూర్చిన భావన గాక మరేదయినా నీకు తగినది కాదు. నీవే మేమి ఆశిస్తావో అవన్నీ నీవు అయననుండే పొందగలవు. నీకు లభించేవన్నీ వారి ద్వారా మాత్రమే లభిస్తాయి. శిష్యునకు గురువుకంటే మించిన సంపద లేదు. ఇది నా అనుభవం. మన హృదయాలను ఆకర్షించేవారు ఎందరున్నా, గురువుల ద్వారా మాత్రమే నిజమైన పని చేయబడుతుంది. ఆయన నే సర్వస్వంగా భావింపవలెను. ఇంతకంటే నేను చెప్పగలిగింది లేదు. నీ గురువును నీవు ప్రేమించగలిగితే నేను సంతోషిస్తాను. దీనిద్వారా నీకు అన్నీ లభిస్తాయి. గురువు ఆదేశాలు ఏమై నప్పటికి వాటిని అనుసరించుట నీ బాధ్యత. ఆయనతో లయమై పోవడానికే ప్రయత్నించు. అదే సమస్తమును సమకూర్చగలదు",

"అన్ని మనోభావాలు నిశ్శబ్దములై జ్ఞానేంద్రియ కర్మేంద్రి యాలు తమ తమ స్థానాల్లో ని సబ్దంగా మారిపోయి నిరుపయోగంగా కనబడినప్పటి స్థితే లయావస్థ. ఈ స్థితి సోమరితనపు ఫలితమైతే ఇంద్రియాలు నిరుపయోగాలుగా అగుపించవు. తనలో తాను సాలెగూడువంటి వలలో ఇరుక్కుపోయిన వాని స్థితి హుదీస్-ఇ-నఫ్స్  స్థితి. ఇందులోని సూక్ష్మ దారాలు హఠాత్సంచలనము (Jerk) వలన తప్ప తమకు తామే తెగిపోవు. ఈ బంధంనుండి బయటపడడానికి ఏకైక మార్గం – ఈ స్థితి ఏర్పడడము మొదలు కాగానే తన భావనలో - తన జీవిత సర్వస్వానికి చెందిన భావనలోమునిగిపోవలెను. ఈ బంధాలన్నీ తప్పక తెగిపోవాలనే భావనతో (క్షాళన) చేపట్టవలెను. తనకు తానుగా కూడ ఈ పని చేయవచ్చు. చాల గొప్పవాళ్ళు కూడ ఈ స్థితికి భక్ష్య మౌతారు (ఎర అవు తారు). దీనినుండి తప్పించుకొనుటకు మరొక మార్గం ఉంది. ఈ బంధాలన్నింటినీ గురు దేవుల లయం చేయడమే ఈ మార్గం. ఇది చాల శక్తివంతమైన మార్గం".

“మరొక విషయం : అభ్యాసి ఒక్కొక్కప్పుడు తన స్థితి దిగ జారిపోయిందని భావిస్తాడు. ఈ పరిస్థితిలో చాలమంది అభ్యాసాన్ని మాని వేస్తారు. దీనిని తొలగించుకోవడానికి సంబంధం ఏర్పరచుకొనే పద్ధతి చాల ప్రభావితమైనది. మన సంస్థలో అభ్యాసులు తమలో ఈ స్థితి మొదలు కాగా నే ధ్యానాభ్యాసాన్ని ఆపి వేస్తారు. హృదయస్థితి మెరుగుపడగ నే, ఆ అనంత త్వపు (Reality) ప్రభావాలు అనుభవం లోనికి రావడం ప్రారంభమౌతుంది. ఫలితంగా సూక్ష్మత పెరుగు తుంది. మత్తు తగ్గడం మొదలౌతుంది. అప్పుడే స్థితి పెరుగుతుంది. ఈ స్థితి ఏర్పడినప్పుడు, నిజానికి లేని బలహీనతను, అనుభవించ కుండ అభ్యాసిని నిరోధించడానికి, అతనిలో ఆనంద తన్మయతను , పెంపొందింపచేయవలెను”.

జీవన్మృత స్థితిని గురుదేవులు నాకు చూపించినారు. ఇది ప్రతి వారికి లభింపదనీ, మహాఋషులే ఈ స్థితికై పరితపించి చివరకు దానిని పొందక నే వెళ్ళిపోయినారని అన్నారు.

**17-8-1944**: 'కోపము' స్వతహాగా చెడ్డది కాదు. దాన్ని సక్రమంగా ఉపయోగించుకోవడమే మనము చేయవలసిన పని. మానవుని ప్రవర్తనలో పవిత్రత ప్రతిబింబించునట్లు అతని జీవిత సూత్రాలు మలచ బడవ లేను. పంచేంద్రియాలు సమత కలిగివుండే పరిస్థితి యేర్పడినా, కోపం ఇంకా మిగిలే వుంటుంది. అది మానవ మనుగడకు అత్యవసరము. అప్పుడప్పుడు అది పెల్లుబుకుతూ వుంటుంది.

పూజ్య లాలాజీ చెప్పిన సూత్రాలు :

1. పిల్లల పోషణ బాధ్యత విషయం లో తలిదండ్రులు అది తమ హృదయం పై ఏ విధముగానై నా ప్రభావము చూపని పద్ధతిలో, ఆ పిల్లల ప్రేమ తమకు ఆటంకం కాని విధంగా నిమగ్నము కావలెను...

2. భార్య తనకు సహాయకారియని, సంసారమనే బండికి ఇద్దరూ రెండు చక్రాలనీ భావించవలెను.

3. తన ఇరుగు పొరుగు వారు తన వారే ననేంతగా వారితో సంబంధ మేర్పరచుకోవలెను. వారు కూడ అతనిని అదే విధంగా భావింపవలెను. స్నేహితుల విషయంలో కూడ ఇదే పద్ధతి మంచిది.

4. బంధువులతో ఉండవలసిన సంబంధాల విషయం: అంతరంగ బంధం తొలగించుకొని యుండవలెను. కాని వారి సుఖ దుఃఖాలలో పాలు పంచుకొనవలెను. వారు కూడ ఇదే పద్ధతిలో నుండవలెను. డబ్బు సంబంధమైన లావాదేవీలు కలిగి ఉండవద్దు. వారు నిజంగా ఆర్థిక ఇబ్బందులలో ఉంటే, వారు తిరిగి ఇవ్వక పోయినా నీకు నష్టము (బాధ). కలుగనంత వరకు, సంబంధము తెగిపోని పద్ధతిలో వారికి సహాయపడవచ్చును.

5. పై అధికారులపట్ల మన ప్రవర్తన విషయంలో నీవు తమపట్లఅవిధేయతగా ప్రవర్తిస్తున్నావనే అభిప్రాయం వారికి కలుగ కుండ నడచుకోవలెను. వారి నుండి తాను పొందే ప్రతిఫలం ఏదైనా భగవద్దత్తముగా భావింపవలెను.

6. అడుగనప్పుడు, అవసరముగాని, విలువగాని లేనప్పుడు -- నీ సలహాలను ఇవ్వకు. నీవు వైద్యుడవై తే తప్ప, అపాయకర పరిస్థితుల్లో, మందులు సూచించవద్దు.

7. తనకు అవసరమైనంతవరకు మాత్రమే ఇతరుల సేవలు వినియోగించుకోవలెను. పరిస్థితుల వొత్తిడి వేరే విషయం. .

8. తన రహస్యాలను యితరులకు చెప్పరాదు. అదే సమయంలో నీవు రహస్యాలను దాస్తున్నట్లుగా ఎదుటి వారు అను మాన పడని విధంగా నడచుకోవలెను.

9. నిరాడంబరంగా, నిస్స్వార్ధంగా జీవింపవలెను.

10. సాధ్యమైనంత వరకు మనసును ఆందోళనకు దూరంగా వుంచవలెను. ఒక వేళ తప్పని సరియాతే దానిని భగవద్దత్తంగా భావించి కృతజ్ఞతా పూర్వకంగా స్వీకరించ వలెను.

11. తినడంలో, తాగడంలో మితముండవలెను. పవిత్రమైన ఆహారమే తీసుకు నేందుకు ప్రత్యేకంగా పూనుకొనవలెను.

12. గురువునకు సర్వస్వము నివేదించవలెను. ఈ సర్వస్వము అనే పదం ధనానికి చెప్పబడ లేదు. గురువు దై న సర్వస్వము తనదిగా భావింపవలెను.

13. సత్సంగీయుల పట్ల ప్రీతి పూర్వకమైన, వారి ఆధ్యాత్మికాభివృద్ధికి దోహదకరమైన ప్రవర్తన కలిగి యుండవలెను. ప్రత్యక్ష వ్యతిరేకత చాల చెడ్డది.

ఈ పై చెప్పిన సూత్రాలు అనుసరిస్తే, వ్యక్తి జీవితం మహోజ్వలంగా వుంటుంది; ఈ ప్రపంచం బాధాకరమైన ప్రదేశం కాదు. పూజ్య లాలాజీ : “ఒక సమయంలో ఒకే ఒక 'గౌస్ -ఉల్ -ఆజం' ఉంటాడు. అది అందరికీ అందించే స్థితి కాదు. అసలు 'గౌస్ స్థితే అరుదు. “కుతుబ్-ఉల్-క్వితాబ్'లు ఎక్కువ సంఖ్యలో వుంటారు. ఇక “కుతుబ్'ల సంఖ్య వీరికంటే ఎక్కువ. అయితే వీరిని కూడ చేతి వేళ్ళపై లెక్క పెట్టవచ్చు. ప్రకృతి పరిపాలన వీరి ద్వారానే జరుగు తుంది. ప్రాచీన కాలంలో, హిందూ ప్రాబల్యమున్న రోజుల్లో ఈ ఏర్పాట్లన్నీ ఈ విధంగానే వుం డేవి. కాని మార్గము వేరుగావుండేది. అవసర మొచ్చినప్పుడల్లా వారు (హిందూ మహాత్ములు) ఆ అనంతత్త్వం (ultimate) వైపు దృష్టి సారించి, ఆ స్థితికి ఒక కదలికను ఇచ్చేవారు. ఎప్పుడు ఏమి అవసరమో వారికి బాగా తెలిసివుండేది. దానికి తగినట్టుగా ప్రకృతి నుండి సహాయం పొందే వారు. శ క్తి ప్రత్యక్షంగానే పనిచేస్తుండేది. రాను రాను ఆ స్థితిదిగజారి, ఫలితంగా శక్తులు అదృశ్యమైనవి. ఆ స్థితితో పోలిస్తే సూఫీ తత్వస్థితి రెండవ స్థానాన్ని ఆక్రమిస్తుంది. అసలైనది లేనపుడు ఈ రెండవది ఆయినా ఆమోదయోగ్యమే కదా ? ప్రస్తుతం ప్రకృతి దీనిపైపు మళ్ళింది”.

**18-8-1944**: "వ్యక్తి తనను తాను భక్తునిగానూ, ఆతనిని ఆరాధ్య దైవంగానూ భావించడం మానవధర్మం. కాని ప్రజలు దీనిని మరచి, భగవంతుని తమ కోరికలు తీర్చే పరికరంగా భావిస్తున్నారు. ఇదే పద్ధతి దేవతల విషయంలోను, గురువుల విషయంలోనూ అనుసరింపబడుతుంది. వారి ఛాయాచిత్రాలను (Photos) ప్రజలు పూలతోను, మాలలతోను పూజిస్తారు. ఈవిధంగా చేసే వీరంతా జంతువుల కోవకు చెందిన వారు. నిజం చెప్పాలంటే ప్రతిబింబంలో ఆకర్షణ వుండదు. ఆ సత్యతత్వం దీని( ప్రతిబింబం) ద్వారా అవగతం కాదు” అని పూజ్య లాలాజీ అన్నారు.

**19-8-1944**: రూపాంతరము చెందిన వ్యక్తులంటే వీరేననే విధంగా, ఆదర్శప్రాయులైన వారిని కొందరిని నేను తయారు చేయాలని పూజ్య లాలాజీ తమ గాఢ కోరికను వెలిబుచ్చినారు. ఆ తరువాత పూజ్య లాలాజీ తమ గ్రంథాల ముద్రణ, ప్రకటనల గురించి కొన్ని

సలహాలనిచ్చినారు. ఈ గ్రంథాలు, వారి జీవిత కాలంలో ధనాభావంవల్ల ముద్రణ పొంద లేదు. నాకు తగిన భౌతిక, ఆధ్యా త్మిక సంపద పుష్కలంగా లభిస్తుందని వారు హామి యిచ్చినారు.

ఈ కాలపు విచిత్రాలను తెలియ జేస్తూ పూజ్య లాలాజీ ఈ విధముగా అన్నారు. "నీవు ప్రతి వారిని నీవారుగా గ్రహించినావు, కాని దానికి తగిన ప్రతిస్పందన నీకు లభించలేదు. నీకు ఎవరైనా ఏదైనా యిచ్చివున్నా, దాని వెనుక కొంత స్వార్థము ఉండ కుండా లేదు. సరియైన ఉద్దేశ్యముతో నిన్నెవరూ ప్రేమించ లేరు. వారి బరువులు మోసే జంతువుగా నిన్ను భావించినారు. నీవు వారికి అన్ని విధాల సేవచేయడానికి సిద్ధంగా వున్నా, నిన్నెవరూ అభినందించ లేరు. ఇందులో విశేషమేమంటే : వారు నిన్ను ఆ విధంగా చూస్తున్నా, నీవు వారిపట్ల వ్యతిరేక భావనలు కలిగి యుండకపోవుటే  కాకుండా, అది నీ బలహీనతే అనుకుంటున్నావు. సాంస్కృతికంగా అత్యున్నత దశలోనున్న అరుదైన వ్యక్తియొక్క లక్షణాలు ఇవేనని ప్రజలు అర్థం చేసుకొని, నిన్ను సరిగా అవగాహన చేసుకొని నీనుండి తగిన లాభం పొందవ లేను. నీలోని ప్రత్యేక విషయం, నీవు నీ ఇంద్రియములను వాటిని గురించిన ఎఱుకే లేనంతగా నిద్రాణితము చేసివున్నావు".

"శబ్దోత్పత్తి శాస్త్రరీత్యా 'ఖుదా' అంటే 'స్వయంభువు' అని అర్థం. ఆ ఖుదా తర్వాతే మిగిలినవి ఉత్పత్తియైనవి. ఆ అనంతుని తరువాత శక్తిని 'మాయ' అని, 'మహామాయ' అని హిందువులు పిలుస్తారు. మూలం అచేతనం అయినా ఆ అనంతత్వంలో కలిగిన కదలిక లో సంపూర్ణ చైతన్యం వుంది. ఆ కదలిక వ్యక్తమై న వెంటనే సూక్ష్మతర చలనములు ఏర్పడినవి. ఇది మాయయొక్క చివరిస్థితి. ఆ తరువాత నే పోషణశక్తులు ఉద్భవించి నవి. సృష్టి, లయల చక్రం ప్రారంభమైనది".

"మోసెస్ దివ్యకాంతిని దర్శించడం గురించి గొప్పగా చెప్ప బడింది. కాని నిశితంగా పరిశీలిస్తే ఆ స్థితి ' మాయ'లోని అత్యంత సూక్ష్మతర స్థితి మాత్రమే. మహామాయ రంగంలో ఆ అనంతత్వపు ప్రతిబింబం ఏర్పడే ఒక బిందువువద్ద గల కాంతియే అది. ఆ స్థితి నుండి ముందుకు కదిలితే అచట అన్ని స్థితులు అంతమౌతాయి. ఒక చైతన్య శక్తి (Current) మాత్రమే మిగిలి ఉంటుంది. ఇదే ఆ అనంతుని చేరడానికి ప్రవేశ ద్వారము. నీకు ఈ కాంతిని చూడాలని గాఢ ఆకాంక్ష  ఉండేది. నీవు ఆ స్థితిని అధిగమించి చాలదూరం పోయివున్నా, నీ కోరికను నెరవేర్చడానికి నీకు దానిని చూపవలసి వచ్చింది. నీకు ఇప్పుడు లభించినదానితో పోలిస్తే అవన్నీ లెక్క పెట్ట వలసినవి కావని తెలియచేయడానికే ఇదంతా నీకు చెప్పడంలోని ముఖ్యోద్దేశము".

**22-8-1944**: ఆ అనంతత్వంతో నా బంధము స్థిరపడి నదని లాలాజీ తెలియ జేసినారు. ఇతరులకు మంచి చేయాలనే తలంపు నాలో కలిగిన క్షణమే నేను దానిని చేసితీరాలని, తరువాత చేద్దాము లే అని కాలయాపన చేయరాదని ఆదేశించబడింది.

క్షీర సముద్రములో ఆది శేషునిపై విష్ణువు పవ్వళించి యుండుట, లక్ష్మీదేవి వారి పాదములొత్తుట-దీని అర్థ మేమని ప్రశ్నించగా పూజ్య లాలాజీ ఈ విధముగా సమాధానమిచ్చారు: "అదంతా అలంకారాత్మక వర్ణన మాత్రమే. క్షీరసముద్రం అంటే ఆధ్యాత్మిక సాగరము. ఆది శేషుడనే సర్పము విషయ వాసనలకు చిహ్నము. ఆ పరమాత్ముని పాదాలొత్తుచున్న లక్ష్మి మాయకు ప్రతీక . అం టే తన విషయ వాసనలను అదుపులో వుంచుకొన్న వారికి మాయ దాసి అవుతుంది అని దీని అర్థం. మిగిలిన విషయములు ప్రజలలో తమ పేరు ప్రఖ్యాతులు నిలుపుకునేందుకు కొందరు చేసిన వర్ణనాత్మక వ్యాఖ్యానాలు మాత్రమే. కాలక్రమేణా క్షీణదశ ఏర్పడగా స్థౌల్యత పెరిగింది. ప్రజల ప్రజ్ఞ శిలా సదృశమైంది. ఫలితంగా ఈ కథలన్నీ జరిగినవేనని నమ్మే స్థితి ఏర్పడింది. ఇది క్షీణదశకు చిహ్నం. మానవ మేధస్సుకు కాంతినిచ్చే విశ్వ మేధస్సునే కైలాసపర్వతం అంటారు. ఇక్కడ ఆత్మాధిక్యతకు అవకాశమే లేదు. నాకు అందరూ సమానులే. నేను అందర్నీ ప్రేమతోనే ఆదరిస్తాను".

**23-8-1944**: పూజ్య లాలాజీ: "జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. ప్రపంచం మోసంతో కూడుకొని ఉన్నది. నీవు అందరిని పవిత్ర హృదయులు అనుకుంటావు, కాని నిజానికి ఆ విధముగా లేరు. నేను ఆజ్ఞాపించనిదే ఎవరికీ శ క్తినివ్వవద్దు. ( నేను నివసించిన కాలం) మంచి కాలం; నీది అలా కాదు . సత్సంగ్ లో వూరకే సంఖ్యను పెంచినంత మాత్రాన సరికాదు. అర్హులైన వారిని మాత్రమే సంస్థలోనికి అనుమతింపవలెను. వాళ్ళు కనీసం నీకు చెడ్డ పేరు తేకుంటే చాలు. ప్రతిఒకరు సాధ్యమున్నంతవరకు చెడు సహ వాసాలు లేకుండ చేసుకోవడం అత్యవసరం".

"ఈ విశ్వమంతా నల్లని (చీకటి) సూక్ష్మకణాలతో నిండి వుంది. కాని సూక్ష్మకణాల మధ్య కూడ వెలుగు ఉంది. అంటే దీని అర్థం సృష్టి ప్రారంభంనుండి మాయ, పురుషులు కలసే వున్నాయన్న మాట. దూరదృష్టి, ధీశక్తి కలిగి , దివ్యతవైపు పురోగమించాలనే వారికి వెలుగు భాగం మాత్రం దృశ్యమానమౌతుంది. (కంటికి కనిపిస్తుం ది), వారి ప్రగతికి దోహదకారి అవుతుంది. కాని ప్రాపంచిక విషయాల్లో, నిరుపయోగకరమైన వ్యవహారాలలో పడి నలిగే వారికి చీకటి భాగంతో సంబంధ మేర్పడుతుంది. ఆ చీకటి ప్రభావాన్ని వారు క్రమేణ తమలో జీర్ణంచేసుకుంటారు, ఫలితంగా చీకటి వారిని నఖశిఖ పర్యంతం ముంచి వేస్తుంది. ఇది మరింతగా ఎక్కువయ్యే కొలది స్థూల్యత వారిలో పెరుగుతుంది. వారి వారి భావాల ననుసరించి వారు ఆయా భాగాల ప్రభావాన్ని గ్రహించి వాటికి ఆ మేరకు శక్తినిస్తూవుంటారు. ఫలితంగా వారు పూర్తిగా చీకటిలో మునిగిపోతారు. క్రమంగా మాయాసంబంధ ప్రభావాలు వారిలో పూర్తిగా చొచ్చుకొని పో తాయి. వారిలో తమకు అనుకూల వాతా వ ర ణము ఏర్పడగ నే, ఈ కణాలు వృద్ధిచెందడం ప్రారంభిస్తాయి, దీని ప్రభావం శారీరక కణాలపై ఏర్పడి, అక్కడనుండి మెదడు లోని పలుచని పొరలపై ప్రతిబింబిస్తుంది. ఈ పొరలలో ఏర్పడిన ప్రభావం పెద్ద మెదడు పై ప్రసరిస్తుంది, ఫలితంగా గాఢమైన (Imprints) ముద్రలు ఏర్పడుతాయి. ఇవి గాఢమైనపుడు, ఈ పద్ధతికి బానిసయైన వ్యక్తి బాహ్య ప్రభావాలకు తొందరగా గురి అవుతాడు. ఈ దశలో అవి సంస్కారాలు ఔతాయి. ఇవి ఎక్కువైపోయి, వాటి ప్రభావాలనుండి తప్పింపగల వ్యక్తుల తోడ్పాటు అతనికి తారసపడనప్పుడు, అతని పరిస్థితి మరీ అధ్వాన్నమౌతుంది. అదృష్టవశాత్తు అతనికి ఒక పరిపూర్ణ గురువు లభిస్తే, ఆ గురువు తన ప్రాణాహుతి ద్వారా అతనిలోనికి వెలుగును చొప్పించి అంత రంగంలో పేరుకొనిపోయిన గాఢాంధకారాన్ని తొలగిస్తాడు. అంధకారంలో మునిగివున్న అతని భావనలు వెలుగుతో (ఎఱుకతో) నింపబడి పరిపూర్ణ మార్పులు చెందుతాయి. దీనివల్ల కలిగే మొదటి ఫలితం : ఇంతవరకు చీకటిని మాత్రమే గ్రహించే శక్తి వెలుగు వైపు తిరిగి ఆ మార్గంలో సహకరిస్తుంది. ఇది ప్రకృతి రహస్యం".

**26-8-1944**:సంస్కారాల భోగము అత్యవసరము కాబట్టి ఈ ప్రపంచంలో జీవిస్తున్నప్పుడు కష్టాలు (బాధలు)తప్పనిసరిగా వస్తాయి. తాను చేయవలసిన కార్యములన్నీ నెరవేరుస్తూ, బంధాల్లో చిక్కుకొనక యుండేవాడే ఉన్నతుడు. అప్పుడు సమయం సాయంత్రం 2-15. నేను కళ్ళు మూసుకొని ధ్యానానికి కూర్చోవలసిందిగా సూచన యివ్వబడింది. ఆ సూచన అమలు జరుపబడింది. ఆ రాత్రికి భోజ నము అనుమతింపబడ లేదు. కాని పాలు, కలాఖండ్ తీసుకోవడానికి అనుమతింపబడినాను.

పూజ్య లాలాజీ ఈ విధముగా అన్నారు : "సమస్త శక్తులున్నప్పటికి నన్ను నేను చెప్పుకోదగ్గ అభ్యా సిగా భావించలేదు. ఆ పరమాత్ముని ఇచ్ఛకే నన్ను నేను అంకితం చేసుకొని, అన్ని పరిస్థితుల్లోనూ సంతృప్తిని కలిగి ఆయనపట్ల కృతజ్ఞత కలిగి ఉండే వాడిని.తత్ఫలితంగా నేను దేన్ని గురించి ఆలోచించవలసిన పని వుండేది కాదు. జరుగవలసిన కార్యాలు తమంతట అవే జరిగేవి. దైవేచ్ఛకు లొంగి వుండడం మానవ మర్యాద కూడ. అది భక్తికి పునాది. ఈ విధానం మీకు కూడ అనుసరణీయం కదా ?

"ఒక స్థితి నుండి మరొక పై స్థితికి ప్రగతి సాధించినపుడు నిలకడ (నిర్వ్యాపారత) అను భవంలోనికి వస్తుంది. దీనిని ఈ విధంగా అర్థం చేసుకోవచ్చును. ఒక వ్యక్తి నది వొడ్డున నిలుచున్నాడను కుందాం. ఆవలివొడ్డుకు చేరాలంటే నదిని దాటడం తప్పనిసరి.

దీనికి ఒక పడవ అవసర మౌతుంది. పడవలో కూర్చున్నప్పుడు, తాను నదివరకు వచ్చుచున్నప్పటి వేగం కలిగి వుండడు. మన సాధనలో ఇట్టిది, రెండు స్థాయిల మధ్య స్థితి. కొందరు సులభంగా నదిని దాటవచ్చు. దానిని గురించిన ఆలోచనే వారికి వుండదు. మరికొందరికి నదిని దాటడానికి కొంతకాలం పడుతుంది. ఏదిఏమైనా శ్రద్ధ స్థిరంగా వుంటే, పూజ్య గురుదేవుల పై ప్రేమ దినదినాభివృద్ధి అవుతే, ధ్యేయాన్ని ఎప్పుడో ఒకప్పుడు తప్పక చేరుతాడు. ఈ దారిలో అనేక రహస్యాలున్నాయి. నిజమైన అన్వేషికి దారిలో ఏది లభ్యమైనా అదంతయూ ప్రోత్సాహకరంగా వుంటుంది. గురుదేవుల పై నీకు గల భక్తి శ్రద్ధల నిష్పత్తిలో ప్రగతి లభిస్తుంది. ఆధ్యాత్మిక స్థాయిలలో కూడ ఇదే పద్ధతి వర్తిస్తుంది. ఒక వ్యక్తి 'ఏ' నుండి 'బి' కేంద్రాన్ని చేరినాడనుకుందాం. ఆ రెండు కేంద్రాలమధ్యనే ప్రయాణం చేసిన మరొక వ్యక్తి కి కలిగిన అనుభవాలే ఇతనికి కలుగవు. లక్ష్యాన్ని చేరడంలో ఇరువురికి తేడా లేదు. ఇరువురూ దరి చేరుతారు. సర్వాన్నీ గురు దేవులకు సమర్పణచేయడమే అత్యుత్తమ పద్ధతి. రెండవ పద్ధతి : తనకు మంచి చెడులలో ఏది సంభవించినా అదంతా గురు దేవుల అనుగ్రహమే అని భావించడం".

"నా విశిష్టమైన చిరునవ్వులోని రహస్యం: నేను ఎల్లప్పుడూ అతనినే ఎఱుక లో వుంచుకొని, నన్ను నేను అల్పునిగా భావించు కోవడమే. బయటి డాంబికాలతో నాకుపని లేదు. నా ఇంటితోసహా అన్నీ ఆయనవే నన్న భావంతో సర్వకాల సర్వావస్థలలోనూసంతోషంగా వుండే వాడిని, నీవూ అట్లే భావిస్తూ, కృతజ్ఞతతో వుండుము".

**22–9-1944**: పూజ్య లాలాజీ : "ఆధ్యాత్మికంగా ఉన్నతోన్నత స్థితులు పొందిన వారు వుండే ప్రదేశం 'ధృవలోకం'. ఈ లోకాన్ని కూడ నీ కార్యపరిధిలోనికి తీసుకొనుము. ఈ లోకవాసులకు శరీరం వుండదు. ఈ దినం నీను వాతావరణాన్ని అదుపు చేయగల పరిపూర్ణ స్థితిని ప్రసాదిస్తున్నాను (వాతావరణ ప్రాంతపు స్థితిగతులు తెలిపే దృశ్యం కనబడింది)".

"ఇప్పుడు నీవు చూచిన రంగం కంటే ఉన్నతరంగం సూక్ష్మతరమైనది. అది గాలికే చలనాన్ని యిస్తుంది. దీనిని 'గాలి యొక్క మెదడు" (The Brain of the air) అనవచ్చును. ఈ రంగం మానవ శరీరంలో కూడ వుంది".

'కాల', 'మహా కాల' స్థితుల నుండి అవతారాలు వస్తాయి. కొంత ఎక్కువ కాఠిన్యం కావాలన్నప్పుడు అవతారము 'మహాకాల' స్థితినుండి, అంత అవసరం తక్కువగా ఉన్నప్పుడు 'కాల' స్థితినుండియివి ఉద్భవిస్తాయి. వారికి అన్ని శక్తులూ వుంటాయి. ఆ శక్తులు వారి అదు పాజ్ఞలలో ఉంటాయి. ప్రేమస్వరూపులుగా(భగవద్రూపులుగా) నైనా, లేక ఒక చేత కత్తి మరొక చేత ధర్మంధరించి లయ(కాలరూప స్వరూపులుగా నైనా అవతారాలు రావచ్చును. సత్య పథం నుండి వచ్చే అవతారాలకు ఈ శక్తులుండవు".

"దుర్వాసుని రుద్రావతారమని ఎందుకంటారో తెలుసా? ఆయన తన ఆధ్యాత్మిక సాధనా మార్గంలోని నాశనకర శక్తులుద్భవించే రంగంతో తన సంబంధమును ఏర్పరచుకున్నారు. ఆ స్థితిలోనేఈదుతూ ఈదుతూ ఆ స్థితిలోని చాలా భాగమును తనలో జీర్ణించు కున్నారు. కాబట్టి ఆయన ఎక్కడ కాలు పెట్టినా అక్కడంతా ఆయనలో పూర్తిగా నిండివున్న ఆ శక్తి బయటకు వ్యాపించేది. ఇది వినాశకర శక్తి కాబట్టి ఇతరులను బాధించి, వారిని కష్టనష్టాలలో ముంచివేసేది. వారు బాధతో కన్నీరు కార్చునట్లు చేసేది. ఇది కూడ దైవశక్తే కాబట్టి, అధోస్థితుల్లో వుండే ఋషులు, ఇతరులు భయంవల్ల ఆయనను గౌరవించే వారు. ఆయన శక్తి అసమానము".

**14-10-1944**: శ్రీకృష్ణ భగవానుడు నాతో ఆంతరంగికంగా సంప్రదించి మహాభారత కథకు విచరణాత్మక మార్పు చేర్పులు జరగవలసి వున్నదని తెలిపినారు. అర్జునునకు ఆయన విరాట్ స్థితిని ప్రత్యక్షముగా చూపినారు. భౌతిక ప్రపంచంలో జరిగే సంభవాలన్నీ ఈ విరాట్ స్థితిలో ముందుగనే ఏర్పడుతాయి.

పూజ్య లాలాజీ : “నీకు ఇప్పుడు ఆయా విషయాలు ఏ విధంగా అవగతమౌతూ వస్తున్నవో, అదే విధముగా ఆ కాలంలో వేదాలు తెలియ జేయబడినవి. కాలానికి తగినట్లు రూపంలో తేడా వుం డేది. అప్పటి రూపంలో వలెనే ఇప్పుడు నీకు అవగాహనకు వచ్చి వుంటే అర్ధమయ్యుండేది కాదు. తరతరాలుగా బ్రహ్మచర్యాన్ని పాటించడంచేత భగవదాదేశాలకు అనుగుణ్యమైన స్వాభావిక మానసిక స్థితి (Disposition) ఆనాటి వారి కుండేది. వారిలో దానిని మేల్కొల్పడానికి స్పర్శ మాత్రమే చేయవలసి ఉండేది. అందువల్ల నే శృతులు వేరేస్థితిని కలిగివున్నవి.”

“వ్యక్తి చేసే ప్రతి కార్యము, కారణ శరీరంతో సంబంధం కలిగి యుండే మెదడు పై ముద్ర వేస్తుంది. ఆత్మ ఒక శరీరం నుండిమరొక శరీరానికి వెళ్ళినపుడు ఈ ము దలు దానిని అనుసరిస్తాయి. ఈ జన్మలో ఏ మంచి పనిని చేయక పోయినా, గతజన్మల సంస్కార ముద్రలు తమకు అనుకూల వాతావరణ మేర్పడిన వెంటనే భోగము నకు ఉపక్రమిస్తాయి. ప్రస్తుత జీవితానికి సంబంధించిన మంచి చెడుల ఫలితాలు (బహుమానాలు లేక శిక్షలు) కొన్ని వెంటనే ఫలిస్తాయి. మిగిలినవి రాబోయే జన్మలలో భోగానికై ముందుకు కొనసాగుతాయి. చివర ప్రళయం వరకు ఈ చక్రం కొనసాగుతుంది. ఏదో విధంగా ఈ శృంఖలాన్ని ఛేదించే మకు ఒక భోగం తరువాత మరొకటి అనుభవానికి వస్తుంది".

“ఈ భోగానుభవాల క్రమాన్ని ఛేదించడం ఎలా? అనే ప్రశ్న వస్తుంది. దీనికి అత్యుత్తమ పరిష్కా రం : మరొకరికి తన్ను తాను పూర్తిగా అర్పణ చేసుకొని వాటితో సంబంధం లేకుండ ఉండడమే. ప్రకృతికి చిట్టా పుస్తకం లేదు. వ్యక్తి తన కర్మ (fate) ని, తన భోగ స్వరూపాన్ని తానే సృష్టించు కుంటాడు. ఈ విషయంలో సామాన్య వడ్డీ, చక్రవడ్డీల ప్రసక్తే లేదు. ప్రతీది వేడి వల్ల పోషణ పొందుతుంది. నిజమైన ప్రేమ యొక్క వెచ్చదనంలో సంస్కారాలు ఎంత ఎక వగా సంబంధం కలిగించు కుంటాయో అంత త్వరగా అవి భోగానికి వస్తాయి. అభ్యాసికి వాటిని అనుభవించగల శక్తి స్తోమతలను బట్టి అంత తక్కువగా సంస్కారాలు తరువాతి జన్మలకు మిగిలి వుంటాయి. మన సంస్థలో, అభ్యాసికి నిజమైన ప్రేమ వుంటే ఈజన్మకు సంబంధించిన సంస్కారాలు ఏర్పడ్డం ఆగిపోతుంది. గత జన్మల సంస్కారాలను అనుభవించడం మాత్రమే మిగిలి వుంటుంది. ఈ వివరాలన్నీ ఒక తత్వశాస్త్రం అవుతుంది"..

**15-10-1944**: శ్రీకృష్ణ భగవానుడు: “ఆరోగ్యానికిమాంసాహారము అవసర మైనప్పటికీ, దివ్యత్వాన్వేషకులు మాంసాహారం తీసుకోరాదు. అది వారికి హానికరము”.

“రాధకంటే ఎక్కువగా నన్ను ప్రేమించినవారు లేరు. ఆమె తర్వాత చెప్పవలసినవారు గోపికలు. రాసలీల కథ తప్పుల తడక . భౌతిక సంబంధ కవులు ఈ విషయంలో తమ ఊహాగానాల పరం పర గుప్పించినారు. భీష్ముడు గంగానదికి జన్మించినాడన్నది సరి కాదు. గంగదేవత కాదు. ఔషధ సంబంధ లక్షణాలుగల ఒక నదీ ప్రవాహము మాత్రమే. ఆ నది ప్రఖ్యాతిని పెంచడంకోసం గంగను దేవత అన్నారు. భీష్ముడు పాండ్యదేశానికి చెందిన ఒక రాకుమార్తె కొమారుడు. ఆమె చాల ధైర్యస్థురాలు. ధైర్య సాహసాలలో అసమానుడైన పుత్రుని పొందడానికి ఆమె తపస్సు చేసింది. అదే భావనతో ఆమె భర్తతో కాపురం చేసింది. ఆమెను గురించి చెప్పిన మిగితా విషయాలన్నీ అతిశ యోక్తులే. మత్స్యకన్య చరిత్ర అస త్యము. ఆమె క్షత్రియ స్త్రీ. కొన్ని షరతుల పై శంతనుని వివాహ మాడింది”. “క్షత్రియ ధర్మాలను భీష్ముని కంటే మిన్నగా అనుసరించిన వారెవరు లేరు. దశరథ పుత్రుడు శ్రీరామచంద్రుని తర్వాత పేర్కొనతగిన వాడు భీష్ముడే. వేదాలలో కూడ చాల మార్పులు వున్నాయి.

**18-10-1944**: కాలం త్వర త్వరగా మారిపోతున్నది. బ్రిటిష్ వారి కీర్తి నక్షత్రం మట్టి కఱచింది. ఆ దేశంలో మార్పులు తేవడానికి వివిధ ప్రకృతి శక్తులకు పని కల్పింపబడింది.

సహజమార్గ జీవితానికి శ్రీకృష్ణ భగవానుని ఆదేశ సూత్రాలు : సత్యము నే పలుకుము. పిల్లలను ప్రేమించుము. పెద్దలను గౌరవించుము. తలిదండ్రులను సేవింపుము. చక్కని శీలం ఏర్పరచుకొనుము. పవిత్ర భావాలను కలిగియుండుము. ఇతరుల సంపదలను కాంక్షింపకుము. ఇతరులకు హాని కలిగించవద్దు. ఇతరులకు బాధకలిగించే మాటలు పలుక వద్దు. ఎల్లప్పుడూ ప్రశాంతంగా వుండుము. వీటితోపాటు శత్రు సంహారానికి కత్తిపట్టడం నిషేధం కాదు కాని ఇతరుల రక్షణకు మాత్రమే కత్తిపట్టడం మంచిది. .

వీటికి పూజ్య లాలాజీ మరికొన్ని సూత్రాలు జోడించినారు. అవి : "ఒకే భగవంతునిపట్ల భక్తి శ్రద్ధలు కలిగి యుండవలెను. పనికి రాని పూజా పద్ధతులను వదలి వేయవలెను. తగినవారిని, అంటే భగవంతుని మాత్రమే పూజించుము మత దురభిమానానికి దూరంగా వుండుము. గురువును గౌరవించుము. ఇతరులపట్ల మర్యాదగా నడచుకొనుము. ఇతరులు నీపట్ల పవిత్ర భావాలు కలిగి వుం డేటటుల నిరాడంబరంగా జీవించుము. విగ్రహారాధన స్థౌల్యతను ఎక్కువ చేస్తుంది, హృదయానికి హానిచేస్తుంది. నీ సంస్థకు 'సహజమార్గ 'మని పేరు పెట్టుము. దానితో ఏ మాయాప్రభావానికి సంబంధం లేకుండ చూడుము. తత్ఫలితంగా భవిష్యత్తులో ఆ సంస్థ నశించకుండ చూడుము"

**24-10-1944**: బ్రహ్మాండము, పర బ్రహ్మాండము, సత్య పథము - ఈ మండల స్థితిగతులను పూజ్య లాలాజీ విశదీకరించినారు. వారు ఇట్లా అన్నారు. ప్రతి వ్యక్తి మొదట తనకీ పద్ధతివలన ఫలితం కావాలా వద్దా అని నిశ్చయం చేసుకోవలెను. ఇది అనుభవం వల్ల నిరూపితమౌతుంది. తరువాత తన భక్తి శ్రద్ధలను పెంపొం దించుకోవలెను. తన శీలాన్ని వృద్ధి చేసుకోనుటయందు ప్రత్యేక శ్రద్ధ వహింపవలెను. బ్రహ్మచర్యం కూడా ముఖ్యమే".

**25-10-1944**: నేను అన్ని సంస్కారాలనుండి విముక్తి ని పొందినానని, మరొక స్థితి నాకు ఇవ్వబడిందని పూజ్య లాలాజీ అన్నారు.

**26-10-1944**: అభ్యాసులకు ఉన్న చోన్నత స్థితులు కల్పించే పద్ధతులు కనుగొన్నాను.

1. మొదట పిండ ప్రదేశములోని అన్ని కేంద్ర ములు శుభ్రపరచ వలెను. తరు వాత ఉన్నతతర ప్రదేశాలలో ఎంత స్థాయి వరకు అభ్యాసికి ప్రవేశము కల్పించదలచి యున్నామో అంత వరకు గల కేంద్రాలు కూడ శుభ్రపరచవలెను.

2. అభ్యాసి హృదయము, మెదడు ఎంతవరకు తట్టుకోగలదో అంతవరకు మాత్రమే వాటిని వికసింపచేయవలెను.

**28-10-1944**: మధుర నుండి నైమిశారణ్యానికి వెళ్ళవలసినదిగా నాకు ఆజ్ఞ అయినది.

శ్రీ కృష్ణ భగవానుడు నా అంతరంగంలో కలిసి కొన్ని విషయాలను విశదం చేసినారు. " నేను నిజంగా యమునానదిని గాఢంగా ప్రేమించినాను. దాని తీరంలో నేను విపరీతంగా ఆడుకున్నాను. అది మామూలు నదేమైనా అక్కడి దృశ్యాలు ఎంత వశీకరణమైనవంటే ఎవరైనా మధురలోనే వుండిపోదామను కుంటారు. ఆ నదీ ప్రవా హపు మార్గాన్ని మార్చెయ్యడానికి ప్రయత్నించుము. నీకు ఎదురుగా కనిపిస్తున్న ఆ ఎర్ర మసీదు సమీపంలో నా జన్మస్థలం వుంది. కంసుని కాలంలో అది

కారాగారము. నా తల్లి అక్కడ బంధింపబడివుండినది. నంద గ్రామంలో ఒక స్థలంలో ఇప్పుడు చాకిరేవు ఉంది. నీ మామగారి ఇంటివద్ద ఒక చిన్న కొండ వుంది. కుబ్జ పేరున గల నుయ్యి ఇప్పుడు పూడ్చి వేయబడి వుంది.

**30-10-1944**: ఈరోజు ఉదయం 9-45కు సోదరుడు కే... బ్రహ్మాండ మండలమంతా పయనించి పర బ్రహ్మాండ మండల స్థితికి తీసుకొని రాబడినారు. ఉదయం 10-30కు భగవాన్ శ్రీకృష్ణుడు ఏడు నిముషాలపాటు నాకు శక్తి ప్రసారము గావించినారు.

మధురలోని యమునానది తీరమును 4 నుండి 6 మైళ్ళ వరకు పవిత్రీకరించవలసిన దిగా ఆజ్ఞ యైనది. అట్లే బృందావనంలో కూడ ఈ కార్యక్రమమును చేపట్టవలసినదిగా ఆజ్ఞ యైనది.

పతన భయం అతితక్కువగా యుండి, అత్యున్నతస్థితికి చేర్చ డానికి పనికివచ్చే, హృదయము పై శక్తి ప్రసారము చేసే పద్ధతిని నేను కనుగొన్నా ను. శ క్తి ప్రసారం చేసేవారు ఫలానా సమయానికి ఫలానా వరకు వికసనము జరగాలని ఒక భావన చేయవలెను. అను కున్న దానికంటే ఆలస్యంగా ఆ వికసనము జరుగరాదు. శిక్షకునిలో గల ఆధ్యాత్మిక స్థాయినిబట్టి ఈ పద్ధతి పనిచేస్తుంది.

**31-10-1944**:పూజ్య లాలాజీ వారికి అన్ని చైతన్యస్థితు లపై పూర్తి ఆధిపత్యం ఉండేది. అందువల్ల వారు నిద్రలో కూడ కార్యాన్ని సాగిస్తుండేవారు. ఆ శక్తి ని వారు కరుణతో నాకు ప్రసాదించి, నా పనిని పరీక్షించినారు. వారి దయవల్ల నేనా పరీ క్ష లో నెగ్గడం జరిగింది. పైగా వారు నన్ను పరీక్షిస్తారనే విషయం కూడ నాకు తెలిసిపోయింది. “నీలాంటి వ్యక్తి నుండి రహస్యాలు దాచడం అసాధ్యం. నీ వెప్పుడూ నీ భావనా ప్రపంచంలో నాతో నేవుండడంవల్ల నీ దృష్టినుండి ఏది తప్పించుకో లేదు" అని అన్నారు పూజ్య లాలాజీ.

సాయంత్రము 5.35కు నా చివరి బంధం తెగిపోయింది. అదేమిటో నాకు ఎవరూ చెప్పకపోయినా నాకు అది తెలిసింది. నిర్ణయించిన కాలం కంటే ముందుగా నేను శరీరం వదలరాదని హెచ్చరిక చేయబడింది.

**1-11-1944**: ఉదయం గం. 11-35 ని.లకు నా పనికి అవసరమైన శక్తులన్నీ సంపూర్ణంగా నాకు బదిలీ చేసిన విషయం పూజ్య లాలాజీ తెలిపినారు. పూజ్య లాలాజీ “ప్రకృతిలో రెండు పద్ధతు లున్నాయి. ఒకటి అనుకూలము (Positive), మరొకటి ప్రతి కూలము (Negative). వదలి వేయడం, తొలగించడం - ప్రతికూల పద్ధతి అని అంటారు. విషయ సంబంధత వృద్ధి చెందితే ఈ శక్తి దాన్ని తొలగిస్తుంది. లోపాలను సరిదిద్దడం అనుకూల పద్ధతి. ఈ పద్ధతులు సృష్టి ప్రారంభంనుండి పనిచే స్తున్నాయి. ఏదైనా లోపాలుంటే భక్తుల ద్వారా వాటిని సరిదిద్దడం జరుగుతుంది. ఎప్పుడైనా ఏదైనా అవసర మై నదానికంటే అధిక మైవుంటే వీరి ద్వారానే అది సమస్థాయికి తేబడుతుంది. ప్రకృతికి కాళ్ళు చేతులు లేవు. అహర్ని శలూ చైతన్యం కలిగివుండే యంత్రం లాంటిది ప్రకృతి. ఈ ప్రకృతి యంత్రాన్ని బలపరచడానికిగాని, బలహీనపరచడా నికిగాని నీవే తగిన వ్యక్తి వి. ప్రకృతి యంత్రం బలంగా వున్నప్పుడు దానిని “మంచి కాలము' అంటాము. అది బలహీనంగా ఉం టే 'వినాశన కాలము' అంటాము. ఈ పద్ధతి ననుసరించే కృత, త్రేత, ద్వాపర, కలియుగాలు రూపుదిద్దుకున్నాయి. ప్రస్తుతం ఈ యంత్రం నిర్దుష్టంగా లేదు. దాని భాగాలు (అంగాలు ) బలహీనపడి వున్నాయి. కాబట్టి ప్రకృతి తన దృష్టిని ఈ విషయంవైపునకు మళ్ళి స్తున్న ది.దాని ఫలితం సువిదితమే. నిజానికి ప్రకృతిలో రహస్యమేమీ లేదు. ఇది చాల ముక్కుసూటియైనది (ఉన్నదున్నట్లు కనబడేది) నిరా డంబర మై నది”.

**2-11-1944**: మధురను ప్రకాశవంతం చేసి, యమునానదీ పరీవాహక రీతిని మార్చవలసినదిగా ఆజ్ఞ యైనది. యమునా నదిపై గల రైల్వే బ్రిడ్జికి సమీపంలో ఒక వేడినీటి బుగ్గ వుండే స్థలం నాకు చూపబడింది. నాకు శారీరక అస్వస్థత కలుగకుండునట్లు పని అంత టినీ ఒకేసారి చేపట్టవలదని సలహా యివ్వబడింది. .

వివిధ చక్రాల నుండేగాక , నాశరీరంలోని ఏ స్వేద రంధ్రము నుండియేనా నేను శక్తి ప్రసారం చేయగలనని నాకు తెలిసినది. లాలాజీ ఈ విషయాన్ని స్థిరపరుస్తూ, నేను దివ్యశక్తి కి స్థావర మైనా నని, నేను నా వేలితో సంజ్ఞ చేసినా దాని ద్వారా శక్తి ప్రసారం జరుగుతుందని తెలిపినారు.

**3-11-1944**: సాయంత్రం 8 గంllలు. మధురలో నా కార్యక్రమానికి తగిన ప్రాతిపదిక తయారై నదని, నేను నా కార్యాన్ని ఆలస్యం చేయరాదని తెలుపబడింది.

**4-11-1944**: మధురకు ప్రయాణమై వెళ్ళినాను.

**5-11-1944**: పూజ్య లాలాజీ: "బృందావనంలో ప్రతి స్థలాన్ని ప్రకాశవంతం చేయవలసి వుంది. బృందావనంలో 'రాధా కుండ'మని పిలువబడే ఒక స్థలం వుంది. తప్పక అక్కడకు వెళ్ళి ప్రవిత్రీక రించు".

పవిత్ర స్థలాల పరిశోధన విషయంలో, నా గురు దేవులుపూజ్య లాలాజీ వారి ఆజ్ఞను తప్పక నేను పాటించ వలసిందిగా శ్రీకృష్ణ పరమాత్మ సలహా యిచ్చినారు.

తను ఆజ్ఞాపిస్తే తప్ప, ఎవరికీ శ క్తి ప్రసారం చేయవలదని పూజ్య లాలాజీ మహరాజ్ ఆదేశించినారు. నేను 'కుబ్జానూతి' వద్ద అనుభవించిన స్థితి ఆ ప్రదేశపు ప్రభావమేనని తెలుపబడినది. (ఆ స్థితి : ఉద్రేక పూర్వక స్థితి ఏర్పడి, ఆలోచన కేంద్రీకృత మైనది. తరువాత హృదయం ప్రేమపూరిత మైనది. ఆ స్థలం ధ్యానానికి చాల మంచిదని తలంచినాను. ప్రజలకు తెలియని అట్లాంటి ప్రదేశాలు ఎన్నో వున్నాయి. ఇక్కడ అణువణువూ శ్రీ కృష్ణుని కరుణా దృష్టితో నిండివుంది. ఇక్కడి నేల కూడ దీనిని బహిర్గతం చేయడానికి ప్రారంభించింది (కుబ్జానూతి ప్రశదేపు రేఖా చిత్రం చూపబడింది).

**6-11-1944**: శ్రీ కృష్ణభగవానుడు: "ద్వారకాధీశ్ దేవాలయం క్రింద ఒక చూడవలసిన ప్రదేశం వుంది. నీవు ఇప్పుడు కూర్చొనివున్న స్థలానికి బారెడు దూరంలో పశ్చిమదిశలో నా నాభి సూత్రం పూడ్చబడి వున్నది. నీ గురుదేవులు నిన్ను సరియైన స్థలానికే తీసుకొని వచ్చినారు. నీవిప్పుడు సరియైనస్థలంలో కూర్చొని వున్నావు".

**7-11-1944**: బృందావనంలో, ఎన్ని వీలుంటే అన్ని దర్శనీయ స్థలాలు, దేవాలయాలు, నేను దర్శించవలసిందిగా ఆజ్ఞయైనది. ఇంచుమించు అన్ని దేవాలయాల్లోని వాతావరణం చాల శుభ్రంగా వుంది. నేను రేపు బృందావనం వదులుదామని నిర్ణయించుకున్నా ను.

**8-11-1944**: మధురకు తిరిగి వచ్చినాను. నా పనిపట్ల శ్రీకృష్ణ పరమాత్మ సంతృప్తిని వ్యక్త పరచినారు. మధుర అంతాబుషి వంటి స్థితిలో వున్నదన్నారు. మధురాభక్తుడు నన్ను,మూడు మాసాలు, నేనెక్కడున్నా సరే, కాపాడ వలసిందిగా ఆదేశింపబడినాడు.

నా ప్రాణానికి గల అపాయం దృష్ట్యా నన్ను మధురలో చాల ప్రదేశాలు చూడనివ్వలేదు. నేనున్న చోటనుండే అన్ని ప్రదేశాలు ప్రకాశవంతము చేయవలసిందిగా తెలియచేయబడింది.

**9-11-1944**: గోవర్ధనం వెళ్ళినాను. నేను వెళ్ళు మార్గంలోని అన్ని ప్రదేశాలను శక్తి వంతములుగా చేయమని ఆదేశమైనది . నేను పవిత్రీకరింపవలసిన, ప్రకృతి శోభతో నిండివున్న ప్రదేశాలు, రేఖామాత్రంగా నా దృష్టికి గోచరించినవి. చెప్పులతో గోవర్ధన పర్వతం ఎక్కడం సభ్యతకాదని ఒక ఆలోచన నాకు కలిగింది. వెంటనే వాటిని వదలి వేసినాను. ఆ మహా కాశం (The great void) నుండి ఒక పెద్ద కాంతి ప్రవాహము నాలో ప్రవేశించి, నన్ను నింపి, నానుండి బయటకు వచ్చి ఆ పర్వత మంతా కాంతితో నింపినది. అక్కడ పరిపూర్ణ ప్రశాంతత ఏర్పడినది. ఆ ప్రదేశంలో సృజనాత్మక , లయాత్మక కార్యములు రెండూ చేపట్టవలసిన పని నాకు అప్పగింపబడింది. రాధాకుండమును ప్రకాశ వంతము చేయవలసినదిగాను, అందు నా కాళ్ళు కడుగుకొనవలసినది. గాను, నాకు ఆజ్ఞ యైనది. .

**10-11-1944**: మధురలోను, తదితర ప్రదేశాలలోను నేను చేసిన పనిని పూజ్య లాలాజీ మెచ్చుకున్నారు.

**11-11-1944**: మధురలో అంగీకార యోగ్యమైన వాతావరణము ఏర్పడుతూ వచ్చింది. నా ఆరోగ్యం కొద్దిగా దెబ్బతినడం వల్ల నేను మహబన్ వెళ్ళే పనిని వాయిదా వేసుకున్నాను.

**13 నుండి 14-11-1944**: మధువనం గురించి: పూర్వము శ్రీకృష్ణ భగవానుడు తన చెలి కాండ్రతోను, గోవులతోనూ కూర్చొన్న స్థలమది. గోవులు శ్రీకృష్ణ భగవానుని చుట్టూ చేరేవి. ఈ చిన్న కొండ పైననే (Mound) గోపాలకులతో ఆయన కూర్చునే వారు. ఆ కాలంలో ఈ కొండ చాల పెద్దదిగా ఉండేది. నేను ఆ కొండ పైకి చేరినప్పుడు, శ్రీకృష్ణ భగవానుడు తన తోడి గోపాలురు చుట్టూ ఉండగా తాను వేణువు వాయిస్తూ వారి మధ్యలో ఎత్తైన స్థలంలో చిరునవ్వుతో కూర్చొనివున్న దృశ్యాన్ని చూచిన అను భవం పొందినాను. వారి దిగువన గోవులున్నవి. అవి బాగా ఆరోగ్యంగా, బలంగా వున్నవి. ఆ ప్రదేశపు వాతావరణము ఆహ్లాదకరంగా వుండుటవల్ల గోవులు ఆనందంగా ఉన్నాయి. నేను భావించిన ఈ విషయాలన్నీ నిజమేనని శ్రీకృష్ణభగవానుడు స్థిర పరచినారు. అచట నా ఆలోచనలకు విశ్రాంతి లభించింది. ప్రయత్నించినా ఆలోచనలు చెలరేగలేదు.

**16-11-1944**:నందగ్రామములో కొన్ని పవిత్ర స్థలాలను గుర్తించినాను. రామేశ్వరము వరకు వెళ్ళవలసిందిగా ఆదేశమైనది. కాలం మారుతోంది. ఫలితంగా నాకు కొన్ని ముఖ్యమైన పనులు అప్పగించబడినవి.

పూజ్య లాలాజీ : "ప్రకృతి శక్తులన్నీ నీకు అప్పగింపబడి నవి. నీ యాత్ర (ప్రయాణం)లో ఆయా వివరాలు నీకు అవగతమౌతూ వస్తాయి. ఈ భూమిమీద చెట్టు చేమలు క్రమేణ తగ్గు చున్నాయి. యాత్రాస్థలలు కలుషితమై వున్నాయి. నీతి క్షీణించింది. మానవులు తమ కోరికలకు బానిసలౌతున్నారు. కుల గర్వం పెరిగిపోతూంది. దయాదాక్షిణ్యాలు అదృశ్యమౌతున్నాయి. స్వార్థం పెచ్చు పెరిగి పోతున్నది. మానవ హృదయాలు కపటము, మోసము తమ స్థావరాలుగా చేసుకున్నాయి. ఒక మాటలో చెప్పాలంటే నీవు ఏయే లోపాలు గమనిస్తావో, వాటినన్నింటినీ నీవు తొలగించవలసి వుంటుంది. ఆయా సమయాల్లో నీకు తగిన సూచనలు ఇవ్వబడుతూ వుంటాయి". సముద్రం నుండి ఉద్భవించిన మొట్ట మొదటి భూభాగం దక్కన్ పీఠభూమియనీ, భారత దేశపు నాగరి కత మొదట ఇక్కడే ప్రారంభమైనదనీ శ్రీకృష్ణ భగవానుడు తెలిపినందున, నా కార్యక్రమమును నేను దక్కన్ నుండే ప్రారం భించవలసిందిగా ఆదేశమైనది.

**18-11-1944**: మధుర యాత్ర ముగిసింది.

**22-11-1944**:సర్వసాధారణంగా అందరూ చేసే పెద్ద తప్పిదం ఏమంటే, చిన్న వారి నుండి సలహాలు స్వీకరించడం పెద్దల గౌరవానికి భంగము అని భావించడం. ఆధ్యాత్మికతలో వయస్సుకు ప్రాధాన్యత లేదు. నా అనుయాయుల మధ్య కార్య విభజనకు సంబంధించి పూజ్య లాలాజీ కొన్ని సూచనలను చేసినారు. నేను ఇల్లు వదలి వెళ్ళు సమయాల్లో నా ఇల్లు, కుటుంబము రక్షింపబడునని వారు హామీ యిచ్చినారు.

**24-11-1944**: ఆధ్యాత్మిక తను ఆయా వ్యక్తులు వివిధ స్థాయిల్లో నిర్వచించడానికి ప్రయత్నించినారు. వారు పొందిన స్థాయిలను బట్టి వారి నిర్వచనముంటుంది. కాని ఈ మార్గము చాల సులువైన నది. ఈ మార్గంలో పయనించే వారికి, వారిఆలోచనా పథం నుండి ముళ్ళు, ఆటంకాలు మొదలైనవి దూరంగా తొలగిపోయి, ధ్యేయం వినా మరేది తెలియని స్థితివస్తుంది. వారి దృష్టికి ఏ విషయములు అగుపించవు. వారి పిల్లలను గురించిన ఆలోచనలు గాని, తమ చైతన్యానికి సంబంధించిన ఆలోచనలు గాని, చివరకు ఆ సత్యస్థితి యొక్క ఎఱుక కూడ వుండదు. ఇట్టి అత్యున్నత స్థితి, నిజానికి చాల అరుదుగా మాత్రమే లభిస్తుంది. నిజం చెప్పాలంటే అదే ఆధ్యాత్మికత. ఈ స్థితి లభించినపుడు పంచేంద్రియాలు తమ తమ స్వస్థలాల్లోకి కరిగిపోతాయి. మరణస్థితిని తనలో తాను అనుభవిస్తాడు. సంపదవున్నా వున్నట్లు భావన వుండదు. అంటే ఆ అనంతత్వంలో నుండి తాను మొదట దిగివచ్చినప్పటి స్థితిని తానిప్పుడు అనుభవిస్తాడు.

**25-11-1944**: రాజకీయ సంబంధ మార్పులు కూడ తీసుకు రావలసినదిగా నాకు ఆదేశమై నది. ఈ విషయమై పూజ్య లాలాజీ నాకు చాల సేపు శక్తి ప్రసారం చేసినారు. నా శరీరంలోని అణువణు వునా శక్తి నిండిపోయినట్లుగా నాకు అనుభవం కలిగింది. మన దేశంలోని అన్ని ఆధ్యాత్మిక సంస్థలను, మహనీయులను దర్శించ డానికి నాకు అనుమతి ఇవ్వబడింది. స్త్రీలకు శిక్షణ నివ్వడంలో కొన్ని ప్రత్యేక సలహాలను పూజ్య లాలాజీ తెలియ జేసినారు.

ప్రకృతిలోని వివిధ శక్తుల నుండి నేను పని తీసుకొనవలసి నదిగా సలహా ఇవ్వబడింది.

1. ఇంద్రుడు: పగటి పూట ఇంద్రియాలకు బలమిస్తాడు.ప్రాక్దిశా ధిపతి తూర్పు దిశకు అధిష్టాన దేవత.

2. యముడు: దక్షిణ దిశాధిపతి. నాశన కారకుడు. (వినాశ మొనర్చుట ఇతని

3. వరుణుడు: జలాధిపతి. నదులు, సముద్రాలు ఇతని ఆధీనంలో వుంటాయి. పశ్చిమ దిశాధిపతి.

4. ఆదిత్యుడు: వెలుగు నిస్తాడు. పంచేంద్రియాలకు, ఇతరఅంగాలకు చైతన్యమిస్తాడు.

5. కుబేరుడు: ధనాధిపతి. ఉత్తర దిశాధిపతి.

6. చంద్రుడు: గుణాలనిస్తాడు. చల్ల దనాన్ని పెంచుతాడు.రాత్రి సమయాల్లో ఇంద్రియ సంబంధ కోరిక లను సృష్టిస్తాడు..

7. అగ్ని: సృష్టిని స్థిరంగా వుంచుతాడు. ఆహారాన్ని జీర్ణం చేస్తాడు. ఆగ్నేయ దిశాధిపతి.

8. వాయువు: జీవశ క్తి యిత డే. జీవులకు జీవమిస్తాడు.వాయువ్య దిశాధిపతి.

9. ఆకాశము: పై ప్రదేశము: ఊర్ధ్వలోక ము.

10. పాతాళము: అధోలోకము, శేషుని నిలయము.

11. ఈశానుడు: ఈశాన్యదిశాధిపతి.

డిసెంబర్ 10 వ గాని, 2, 3 దినాల తరువాత గాని రామేశ్వరం వెళ్ళవలసిందిగా నాకు ఆజ్ఞ యైనది.

**28-11-1944**: ఉదయం గం||11-44 ని||లసమయమప్పుడుకొందరికి యిచ్చిన దీక్షలు (ఇనిసియేషన్లు) పై వారి ఆదేశాల మేరకు త్రుంచి వేయబడినవి. నేను యాత్రలో నున్నప్పుడు చేయవలసిన పనికి సంబంధించిన కొన్ని మార్గదర్శక సూత్రములు ఇవ్వబడినవి.

**1-12-1944**: శ్రీ రాధ నా అంతరంగంలో సంప్రదించి తన జ్ఞాపకాలు కొన్ని నాకు తెల్పినది. స్వామి వివేకానంద నా అంత రంగంలో సంభాషించి, నా స్థితిపట్ల, నేను చేసిన పనులపట్ల తన సంతృప్తిని వ్యక్తపరచినారు.

శ్రీరాధ, స్వామి వివేకానంద - వీరిరువురు, ఇప్పుడు మన సంస్థలో అనుసరించే ధ్యాన పద్ధతి నే, తాము కూడ అనుసరిస్తుండే వారమని తెలిపినారు. తనకు చెందిన సంస్థల బాధ్యత కూడ నన్నే వహించమని స్వామి వివేకానంద కోరినారు.

**2-12-1944**: కబీర్ సాహెబ్ గారు, తన సంస్థ కార్య కలాపాలను చక్క బెట్టవలసినదిగా నన్ను కోరినారు.

**4-12-1944**: ఆధ్యాత్మిక కార్యం కొరకు స్వామి వివేకానంద తనశక్తులన్నీ నాకు దత్తం చేసినారు. దక్కన్ లో నేను చేయవలసినపనికి సంబం ధిం చిన మౌళిక మైన కార్యాన్ని తాను పూర్తిచేసి యున్నా నని, త్వరలో దక్షిణమునకు వెళ్ళవలసినదని అగస్త్యముని తెల్పినారు.

**5-12-1944:**తన ఆవసర మున్నప్పుడల్లా తాను సహాయం చేస్తానని స్వామి వివేకానంద హామీ యిచ్చినారు.

**6-12-1944:**నాకు ఇవ్వబడిన బ్రహ్మాండమైన బాధ్యతను గుర్తు చేస్తూ, స్వామి వివేకానంద, నేను మరింత చురుకుదనంతో పని చేయవలెనని సలహా యిచ్చినారు. "నీ ప్రయాణ సమయం కూడనీ కార్యానికి విని యోగించవలసి వున్నది. నీ ముందున్నది మహత్తర కార్యం. నీ జీవిత కాలంలోనే నీవు దీనిని పూర్తి చేయవలెను. నీ ప్రయాణంలో ఆయా సమయాల్లో నీకు తగిన సూచనలు అందింప బడుతుంటాయి" అన్నారు.

**11-12-1944:**తన ఆశలన్నీ నా పైన వుంచానని, తన పనిని కూడ నేను స్వీకరించ వలసినదిగా చైతన్య మహా ప్రభువు తెలియ జేసినారు. నన్ను ఒరిస్సా వెళ్ళవలసినదిగా ఆదేశించినారు.

మతం ఇప్పుడున్న రూపాన్ని కోల్పోయి, ఆధ్యాత్మికతకు తావివ్వవలెనని, ఆధ్యాత్మికత మాత్రమే చివరకు మిగిలి, ఈ బాహ్య ఆచారములు తొలగి పోవలెనని స్వామి వివేకానంద అన్నారు. మన దేశస్థులు పశ్చిమదేశాల నాగరకతను గ్రుడ్డిగా అనుసరించడాన్ని తమ అసంతృప్తిని వెల్లడించినారు.

**13-12-1944**: నా కృషిలో విజయము సాధించినందులకు స్వామి వివేకానంద నన్ను ఆశీర్వదించినారు. వట్టి ఆధ్యాత్మికత మాత్రమే ఏమీ సాధించలేదు. దానితో పాటు నీతి నియమాలతో కూడిన ప్రవర్తన అవసరము.

**14-12-1944**: ఈరోజు నేను దక్షిణ భారత దేశానికి బయలు దేరినాను.

**17-12-1944**: మద్రాసు చేరినాను. దారిలో దక్కన్ పీఠ భూమినంతా ప్రకాశవంతము చేయవలసినదిగా నాకాదేశములివ్వబడినవి. ఆధ్యాత్మిక సార్వభౌమత్వాన్ని నేను పొంగినట్లుగా నాకు అనుభూతి కలిగింది.

**18-12-1944**: (మద్రాసులో). నగరాన్ని ప్రకాశవంతం చేసే పని పూర్తి అయింది. రామ కృష్ణ మిషన్ అధ్యక్షుని కలుసుకొనలేకపోయినాను. రేపే రామేశ్వరము వెళ్ళవలసినదిగా ఆజ్ఞ యైనది.

**22-12-1944**: (రామేశ్వరము)

మొదటి నుండి చివరివరకు నేను చేసిన కృషి పొగడదగినదని తెలియ జేస్తూ, స్వామి వివేకానంద నన్ను అభినందించినారు.

ఆయా నగరములలోని దేవాలయాలే గాక, నగరములోని ప్రతి మారుమూల ప్రాంతం కూడ నేను పవిత్రీకరించవలెనని, తద్వారా యాత్రీకులు సత్ఫలితాలు పొందాలని లాలాజీ ఆదేశించి నారు. నేను ధనుష్కోటికి వెళ్ళనవసరము లేదని, తదితర ప్రదేశాలు సందర్శింపవలెనని ఆదేశమివ్వబడినది.

నేను చెప్పేదే చేయాలని, చేసేదే చెప్పాలని సలహా యివ్వ బడింది. నేను మంచిదని భావించిన దానిని ఏ పరిస్థితులలోనూ వదల రాదని సలహా యివ్వబడింది.

**23-12-1944**: నా రక్షణకు ఎవరి సహాయమైన కావలసిన పక్షంలో, లంకలోని ఋషిని కలిసి నాపట్ల జాగ్రత్త వహింపమని కోర వలెనని, స్వామి వివేకానంద సలహా యిచ్చినారు.

రామేశ్వర దేవాలయము దయనీయ స్థితిలో వున్నది. అక్కడ (గతంలో) ఎవరో మరణించినారా అన్నట్లు నాకు అనిపించింది. లక్ష్మీకుండము, సీతాకుండము, రామకుండము - మొదలైనవన్నీ ప్రకాశవంతం చేయబడినవి. నా దగ్గర డబ్బువున్నందువల్ల నేను దిగినసత్రంలోని గదిలోనే రాత్రి నిద్రించవలసినదిగా ఆజ్ఞ యైన ది. కాని దోమలవలన నాకు నిద్రపట్టలేదు. అందువలన పూజ్య లాలాజీ వారి అనుమతితో బయట వరండాలోని దించినాను. ఆ సమయంలో సిలోన్ ఋషి, నేను రామేశ్వరంలో వున్నంతకాలం, నన్ను రక్షింపవలసిందిగా తనకు ఆదేశమైనదని చెప్పినారు.

**24-12-1944**: రామేశ్వరంలో నేను చేయవలసిన పని పూర్తి అయినందున, నేను ఇక ఎక్కువ కాలం అక్కడ వుండనక్కరలేదని చెప్పబడింది. రేపటి నుండి సిలోన్ విషయం చేపట్టవలసిందిగా ఆదేశమైనది.

**25-12-1944**: సిలోన్ (లంక) పై అధికంగా శక్తిప్రసారం చేయవద్దని, ఎందుకంటే అది అక్కడి ప్రజల ఆలోచనలను నిర్వీర్యం చేస్తుందని పూజ్య లాలాజీ నాకు హెచ్చరిక చేసినారు. మధురై చేరినాను. ఆ నగరాన్ని ప్రకాశవంతం చేసి రేపు ఉదయం తిరుపేంద్రం వేళ్ళవలసిందిగా ఆదేశమైనది.

**29-12-1944**: (తిరుపేంద్రం): నాకు కడుపు నొప్పిగా వున్నందున నా ప్రయాణాన్ని నిలిపి, నేరుగా మైసూరుకు, తరువాత హైదరాబాద్ కు వెళ్ళవలసినదిగా ఆదేశమైనది. కాని నేను కన్యాకుమారి అగ్రము చూచి తిరిగి వెళ్ళాలని నిశ్చయించినాను.

**30-12-1944**: కన్యాకుమారి అగ్రము చేరినాను. అక్కడి వాతావరణాన్ని శుద్ధి (క్షాళన) చేసి రేపు తిరుగు ప్రయాణానికి నిశ్చయించినాను.

**3-1-1945**: బెంగుళూరుచేరినాను. నేను పూర్తిగా అలసి వుండుటవల్ల , ఆ దీనమంతా బెంగుళూరులో విశ్రాంతి తీసుకున్నాను. మైసూరు రాష్ట్రంలో ఆధ్యాత్మిక కార్యానికి అనువైన విశాల భూమిక వున్నది: హైదరాబాద్ లో కూడ చాలమంది సహచరులు నాకు లభిస్తారని, అయితే వారి మనస్సులను తగినట్లు మలచడానికి కొంతకాలం పడుతుందని వివేకానందస్వామి అన్నారు.

**4-1-1945**: మైసూరు చేరినాను. నాకు ఇష్టమైతే కొందరు ప్రముఖ వ్యక్తులను కలవవలసిందిగాను మంచి వారిని ఇందులో పని చేయడానికి ఎన్నుకొనవలసినది గాను సలహా ఇవ్వబడినది.

**7-1-1945**: హసన్ కు బయలు దేరినాను. బేలూరు దేవాలయాన్ని పూర్తిగా ఆధ్యాత్మిక  శక్తితో నింపివేసినాను.

**10-1-1945**: దక్కన్ లోని హైదరాబాద్ చేరినాను. హైదరాబాద్ లో నా కార్యనిర్వహణకు, ఒక ప్రత్యేక ప్రకృతి శక్తి నాకు ప్రసాదింపబడింది. సాధారణంగా ఇటువంటి శక్తి ప్రవక్తలకు (Prophets) మాత్రమే యివ్వబడుతుందని అంటారు. ఈనాటి వరకు మరే భక్తునికి కూడ ఈ శక్తి ఇవ్వబడలేదు. ఇక్కడి గాలిని, వాతావరణాన్ని మార్పుతో నింపి వేసినాను..

**14-1-1945**: దక్షిణ భారతంలో నా యిప్పటి పని ముగిసిన వెంటనే, నేను ఉత్తర భారత వ్యవహారములను చేపట్టవలసినదిగా, దానికై ఢిల్లీ కి వెళ్ళవలసిందిగా ఆదేశములు అందినవి. అజంతా సందర్శించవలసినదిగా సలహా ఇవ్వబడినది.

**19-1-1945**: మన్మాడ్ - బొంబాయిల మధ్య గల ప్రాంతాన్ని మొత్తం ప్రకాశవంతం చేయమని ఆదేశములు అందినవి.

**21-1-1945**: సూరత్ స్టేషన్ దాటగనే, గుజరాత్ ను ప్రకాశవంత మొనర్చవలసినదిగా ఆదేశమైనది.

**23-1-1945**: ద్వారకను శక్తివంత మొనర్చవలెనని శ్రీకృష్ణ భగవానుడు ఆదేశించినారు. వారు ఈ విధముగా అన్నారు. "అలనాడు సముద్రంలో మునిగిపోయిన ప్రాంతంపోగా మిగిలిన ప్రాంతం యిది. ఓఖా కోటకు కూడ వెళ్ళి దానిని ప్రకాశవంతం చేయుము”.

**24-1-1945**ద్వారక చేరి ఆలయము ను శక్తితో నింపినాను. మధుర కు బయలు దేరినాను.

**29-1-1945**: ఈ దినం మధుర చేరినాను.

**31-1-1945**: ఇంతవరకు నేను చేసిన పనిని శ్రీకృష్ణ భగవానుడు మెచ్చుకున్నారు. ఉత్తర భారతంలోని నా పనిని ఢిల్లీ నుండి ప్రారంభింపవలసినదిగా వారి సలహా.

**2-2-1945**: షాజహాన్ పూర్ తిరిగి చేరినాను. సరియైన పద్ధతిలో ఆధ్యాత్మిక శిక్షణనిచ్చే ఒక చక్కని సంస్థ ను ఏర్పరచవలసినదిగా, పూజ్య లాలాజీ సలహానిచ్చినారు. తన వారసుడుగా, ప్రతి నిధిగానున్న నన్ను విధిగా అనుసరించే వ్యక్తులను తయారుచేయవలసినదిగా కూడ వారు సూచించినారు. ఈ క్రింది సూచనలు చేసినారు :

“ఏదైనా ఒక సంస్థను ఏర్పరచే వారు, తాము యితరులను ఏ విధంగా తీర్చిదిద్దాలనుకుంటారో, ఆ విధంగా తాము మొదట తీర్చిదిద్దబడి యున్నామో లేదో చూచుకోవలెను. నేను నా జీవితమంతా, అదే విధంగా చేసినాను . ఇతరులు ఏమిచేయాలని నేను అనుకుంటానో, ఆ పనిని నేను మొదట చేసేవాడిని. ఎప్పటికీ మరచి పోగూడని ఒక ముఖ్య విషయం ఏమిటంటే : శిక్షకునిలో బాహ్యంగా గాని, ఆంతరంగికంగా గాని ఏదైనా లోటు వుంటే, అది ఆ శిక్షకుని రూపాన్ని ధ్యానించే అభ్యాసిలోనికి ప్రసారమౌతుంది. అందువల్లే, ఎవరి మానసిక స్థితి సమత్వంలో వుంటుందో, ఆధ్యాత్మికతకు ప్రతిబంధకాలైన లోపాలు, నైతిక జీవితానికి భంగకరములైన లక్షణాలు - ఎవరిలో వుండవో, అట్టి వారి రూపాన్ని మాత్రమే ధ్యానించవలెను. తనను తాను ఈ స్థితిని పొందివుంటే తప్ప, తన రూపం పై ధ్యానించవలసిందిగా శిక్షకుడు అభ్యాసికి చెప్పరాదని నా అభిమతము"

**4-2-1945**: వివేకానందస్వామితో సంప్రదించవలసినదిగా పూజ్య లాలాజీ ఆదేశించినారు. స్వామి వివేకానందులు ఈ విధముగా అన్నారు “చూడు ! నీ ముందున్న క్షేత్రం చాల విశాలమైనది. ఈ దినంనుండి నీ పనిలో నేను సహాయపడుతుంటాను. అది నాపని, నా విధి అనుకుంటాను. మీ గురుదేవులు తమ పనిని ఈ దినమే నాకు అప్పగించినాళ్లు. వారు మార్గదర్శక శక్తిగావుంటారు. ఈ కార్యంలో నీవు నానుండి నేరుగా ఆదేశాలు స్వీకరిస్తావు. నేను చెప్పిన విధంగానే నీవు నీ అనుయాయులకు మార్గదర్శకత్వం వహిస్తావు. వ్యతిరేకభావాలు సంపూర్తిగా వదలుకోవలెను. నీ సంస్థ లో పై పదవుల్లో వుండేవారిని మొదట సంస్కరించుము,

తరువాత నీ పని ప్రారంభించుము. అస్థిర మనస్తత్వం విజయానికి ఆటంకం. ఈ పనిలో దృఢ మనస్కులు, స్థిర నిశ్చయములు మాత్రమే నాకు కావలెను". తమ పనినంతా స్వామి వివేకానందులకు అప్పగించినానని, ఇక పై ఈ విషయంలో వారే అవసరమైన కార్యాన్ని రూపొందిస్తారని పూజ్య లాలాజీ నాతో అన్నారు. స్వామి వివేకానందుల ఆదేశాలనే అనుసరించాలని, లేనిచో తన అసంతృప్తికి గురి కావలసి వుంటుందని అన్నారు. మన అనుయాయుల్లో కొందరు తరచుపూర్వపు పద్ధతులలోనికి, గత స్థితులలోనికి పడిపోతున్నారని, తత్ఫలితంగా వారు ఇతరులను ఆకర్షింప లేకపోతున్నారని పూజ్య లాలాజీ హెచ్చరించినారు. ఇక పై తన వారిపట్ల ఖచ్చితంగా వుంటాననీ, పరిస్థితుల్లో మార్పు వచ్చినంత మాత్రాన వారు దారితప్పేటంతటి బలహీనులుగా వుండరాదని అన్నారు. ఈ అశాశ్వత ప్రపంచంలో ఎవరూ దుఃఖములనుండి విముక్తులు కాలేరు. అసలు మూలం (Essence) మారదు, పై రూపం మాత్రం మారక తప్పదు.

పూజ్య లాలాజీ : "నాకుమాత్రం బాధలు, కష్టాలు వుండేవి కావా ? ఇన్ని వున్నా నాపని నేను చేయలేదా ? ఎంత గొప్ప వ్యక్తి యొక్క ఇచ్ఛయైనా బలహీనపడి అతనికి దేనితో సంబంధ మేర్పడి వుంటుందో ఆ వస్తువు వైపునకు అతణ్ణి లాగి వేస్తుంది. ఎంతగా అతని భావనలను శుద్ధపరచినా అంతే. కాబట్టి ప్రతి వ్యక్తి అటువంటి ఆలోచనలకు తావివ్వక, తన భావనలను కాలానుగుణంగా మార్పు చెందడానికి అనుకూలంగా మలచుకోవలసి యున్నది. పాత పద్ధతులు అదృశ్యము కావలెను. వ్యక్తులు త్వరలో విజయం పొందడానికి దారి తీసే పరిస్థితులను కల్పించుకోవలెను. వారికి ఒక సులభ పద్ధతి నేను తెలియ జేస్తాను. అదే ప్రార్థన. తమలోని లోపాలనన్నింటిని, పర మా త్మని ముందు పెట్టి వాటి నుండి విముక్తం కావడానికి ఆయనను ప్రార్థించవలెను. దానితోపాటు వారు ధ్యానాన్ని కూడ చేయవలేను. చల్లదనాన్నిచ్చే మంచి గంధం అగ్నిని యివ్వడం లేదా ! ఇతరులవల్ల ఆకర్షితులయ్యే విధంగా వారు తమ జీవితాలను మలచు కోవలసి వున్నది. ఇతర విషయాలను గూర్చి నీవు నన్నెప్పుడైనా సంప్రదించ వచ్చు. నేను సమాధానం ఇస్తాను. ఈ విషం ఇతరుల లోనికి కూడ ప్రాకుతుందేమో అని భయంగా వుంది. కాబట్టే నేను నీకు ప్రత్యేకంగా ఉపదేశిస్తున్నాను. కేవలం ఆధ్యాత్మికతతో మాత్రమే ఉపయోగము వుండదు. ఏ కొద్దిమందో మాత్రమే దానిని గ్రహించగలుగుతారు. సాధారణంగా బయటకు కనిపించే విషయాలు, గుర్తులను బట్టి మాత్రమే ప్రజలు అంతరంగ స్థితిగతులను అంచనా వేస్తారు. ఇతరులతో మాట్లాడేటప్పుడు ఆకర్షణీయంగా, అణకవతో నుండవలెను. ఇది అందరికీ వర్తిస్తుంది. ఒకానొక వ్యక్తి ఆధ్యాత్మికంగా ముందుకు పోయివున్నా , అతని నడవడి సరియైంది. కాక పోతే అతనిని పరిపూర్ణునిగా నేను భావించను. తనది తాను పొందడం వేరు, ఇది వేరు. తన పని మాత్రం సాధించుకొని ఇతరులను తీర్చిదిద్దడానికి తాను సిద్ధంగా లేక పోతే, వానిని నేను స్వార్థపరుడు అంటాను. ఈ మాటలు కఠినంగా అనిపించవచ్చు. కాని వీటిని ఆచరణలో పెడితే వాటిలోని మాధుర్యం అవగతమౌతుంది. ఈ ఉపదేశం అందరికొరకు అని గమనించవలెను".

దక్కన్ లో నిర్వహించిన కార్యక్రమాలపై సంక్షిప్త సమీక్షగా, పూజ్య లాలాజీ మహరాజ్ గమనించిన విశేషాలు :

"నీవు చేసిన పనులు గమనించడానికి "కన్నులు" అవసరము. నిన్ను ఆదేశించినవన్నీ నీవు నెరవేర్చినావు. నీవు చేసిన పనిని మరే వరు చెడగొట్టకుండా కొన్ని కట్టుదిట్టాలు చేసి వున్నావు ఇదే నీ పనిలో ప్రత్యేకత. నీ ప్రజ్ఞ పొగడదగినది. నీ కార్యంలో మరొక పేర్కొనదగిన అంశం - ఆయా ప్రదేశాల్లో నీవు నింపిన వెలుగు భూమిలోపల కొన్ని గజాల వరకు చొచ్చుకొని పోయింది. నీ పని విధానం అమోఘం. నీవు స్టేషనుకు నిర్దేశించిన ఆ ప్రదేశానికి రాక ముందే ఆ ప్రదేశంలోని అపవిత్రతలను (మురికిని) తొలగించినాను. "ఇందులో మరో అందమైన విషయమేమంటే ఆ అపవిత్రతలు వాతావరణములో కూడ నిలువకుండ చేసినావు. నీవు తొలగించిన అపవిత్రతలను కూడ శుద్ధపరచి, ఆ విషం ఇతరత్రా వ్యాప్పించకుండ చేసినావు. ఒక చోట నీవు నిజంగా చిలిపి

పని (Mischief) చేసినావు. అది : నీవు ద్వారకకు వచ్చినప్పుడు, అక్కడి నుండి తొలగించిన అపవిత్రతలను శుద్ధి చేయక, వాటిని అలాగే పశ్చిమానికి బదిలీ చేసినావు. దీనిని నేను చిలిపిపని అని అంటున్నా, ఆ సమయంలో నేను కూడ నీవలెనే తలంచినాను. ఆయా దేవాలయాల్లో ఇంకొక వంద సంవత్సరాల వరకు అవసరము లేనంత అమోఘంగా శక్తి నింపబడింది. కొన్ని వూళ్ళలో నీవు నడచి వెళ్ళిన వీధులు , రోడ్లు కూడ ఎంత శక్తియుతములై నాయి అంటే ఆ ప్రదేశాలు ధ్యానమునకు అనుకూలంగా తయారయినాయి. కొన్ని పట్టణాలు ఎంతగా శక్తియుక్తములుచేయబడినవంటే అక్కడి గోడలు, తలుపులు కూడ దాని ప్రభావానికి గురియైనాయి. ముఖ్యంగా, బాగా మెచ్చుకోదగిన పని ఏమిటంటే ఆయా ప్రాంతాల్లోని వాతావరణము లోని ప్రతి అణువునూ నీవు ప్రకాశవంతం చేయడమే గాక, మరెవరూ నీవు చేసిన దానిని చెడగొట్ట వీలులేకుండ కట్టుదిట్టం చేసినావు. కొన్ని ప్రదేశాల్లో ప్రజలు, నీ శక్తి ప్రసార ఫలితంగా కొన్ని ఆధ్యాత్మికదశలు దాటివుండే వారే. కాని అది ప్రకృతి కార్యానికి విరుద్ధం. కాబట్టి, ప్రకృతి లక్షణమైన భేదాలు సమసిపోయి వుండేవి కాబట్టి, నేనే దానికి ఒప్పుకోలేదు. లంక కార్యాన్ని నీవు ఒక నిముషంలో చక్కబెట్టినట్లు మరెవరూ వేయి సంవత్సరాలకు గాని చేయగలిగి వుండేవాడు కాడు. ఇంత అమోఘంగా నీ పనిని నీవు పూర్తిచేసినా, నీకు ఇంకా పని సక్రమంగా నిర్వహింపబడిందా లేదా అనే అనుమానంగా వుంది."కన్యాకుమారి అగ్రానికి వెళ్ళినప్పుడు అక్కడున్న ఓ కొండకు, మరెక్కడ ఇటువంటి విచిత్రం లేద నే విధంగా, శక్తి ప్రదానం చేయాలని నీవు అనుకున్నావు. దానికి అనుగుణంగా నే తన ప్రదేశానికి దగ్గర్లోనే వున్న ఒక కొండను స్వామి వివేకానంద నీకు చూపి, దానికి శక్తి ప్రసారం చేయడానికి అనుమతినిచ్చినారు. కొన్ని కారణాల వల్ల నీవు ఆ పని చేయ లేదు. నీవు నా పేరు అమరము చేసినావు. మహాత్ముల దృష్టిలో నీకు మహోన్నత స్థానం వున్న ది.

"మహోన్నత స్థితులు పొందిన మహర్షుల వరుసలో నీ పేరు ప్రముఖంగా లిఖింపబడుతుంది. ప్రతి మహాత్ముడు నీ పనికి సంతృప్తి పడియున్నాడు. నీవు ఇంట్లో లేని సమయంలో నీ గృహం చుట్టూ శ్రీకృష్ణ భగవానుని చక్రం రక్షణగా తిరుగుతూ వుండేది. నీవు ఇల్లు వదలిన నాటి నుండి, తిరిగి వచ్చిన ఈ రోజు వరకూ (1945 సం।। ఫిబ్రవరి 2 వ తేది ఉదయం గం।।9-30 ని।। లు) శ్రీకృష్ణ పరమాత్మ ఈ రక్షణ బాధ్యతను తన హస్తాల్లోకి తీసుకున్నారు. ఇది నిజంగా చాల గర్వించవలసిన విషయం".

**5-2-1945**: పూజ్య లాలాజీ: "స్వామి వివేకానందునితో కలిసి నా కార్య క్షేత్రాన్నంతా పరిశీలించినాను. చాల విషయాలు బాగా చీముపట్టి, ముదిరిపోయిన కురుపులు లాగా వున్నాయి. చాల మంది నఖశిఖ పర్యంతం కుళ్ళిపోయి వున్నారు. నా పట్ల చాలవరకు విముఖులైయున్నారు. తమలోని కుళ్ళును వీరిలోనికి నింపగల వారి నుండి సహాయం తీసుకుంటున్నారు. ఈ అంటువ్యాధి వారిలో చాలమంది నరనరాల్లోకి, చిన్న చిన్న కణాల్లోకి కూడ ప్రాకింది. దీనిని వీరినుండి బయటకు తొలగించడం సామాన్య మానవుడు చేయగల పనికాదు. వారు నీ పట్ల మిక్కుటమైన భక్తి శ్రద్ధలు కలిగి వుంటే తప్ప వారి నుండి ఆ అనారోగ్యము తొలగించడం సాధ్యంకాదు. వారితో పూర్వపు సంబంధాలన్నీ ఇంతకుముునుపు అన్నట్లు తెంపి వేయబడినవి". అంత

**6-2-1945**: క్షీణతకు మూల కారణములైన వాటిని తొలగించి, మానవుల్లో ఆధ్యాత్మిక పురోగతికి పాటుపడగలుగునట్లుగా,

నా ఆధ్యాత్మిక సోదరులను తీర్చిదిద్దవలసినదిగా స్వామి వివేకానంద ఆదేశించినారు. ఈ కార్యనిర్వహణకు తరగనిధైర్యము, అచంచల నిశ్చయము అవసరమని తెలియ జేసినారు.

**7-2-1945**: శ్రీకృష్ణ భగవానుడు : "త్వరితగతి మార్పును ప్రపంచం కోరుతున్న మన దేశాన్ని పవిత్రతతో నింపవలెను. దీనికి నీవు మాత్రమే సమర్థుడివి. నీవు ఇప్పుడు ఆ కేంద్రానికి అతిదగ్గరలో వున్నావు. దానితో సంబంధ మేర్పరచుకొని వున్నావు".

**8-2-1945** : నేను నాకు కావలసినపుడల్లా  శ్రీ కృష్ణ భగవానుని సహాయం పొందవలసిందిగా పూజ్య లాలాజీ ఆదేశించి నారు. "నీకు చాల శక్తులున్నాయన్న సంగతి నీకు తెలియదు. కారణం : వీటిని గురించి పట్టించుకోనంతగా నీవు నాలో లయమై ఉండడమే. ప్రత్యేక ఆదేశాలుంటే తప్ప నీవు ఉద్రేకపడ రాదు. మనస్థిమితం కోల్పోరాదనే నా కోరిక. దానికి తగినట్టుగనే నిన్ను మలచడం జరిగింది. అవసరమైన దాని కంటే ఎక్కువగా ఏమీ చేయ వద్దని నా సలహా. నేను మరెవరికైనా ఈ శక్తులు ఇచ్చివుంటే, అతడు సర్వనాశనం సృష్టించి వుండేవాడు. నీకు సంబంధించి మాత్రమే ఆదేశాలు రావడంవల్ల నిన్ను మాత్రమే ఈ విధంగా తయారు చేయడం జరిగింది. ఈ శక్తులు మరెవరికీ ఇవ్వడానికి వీలులేదు. నీ ఆధ్యాత్మిక వారసులకు కూడ. అసలిశక్తులు మహోన్నత స్థితిలోనున్న గురువులలోనే కానరావు. సృష్టి ప్రారంభం నుండి ఈ శక్తులు జాగ్రత్తగా రక్షింపబడుతూ వచ్చినవి. నేను వీటిని దాచి వుంచిన ఆగారము (repositary) మాత్రమే. ఎక్కడా కనిపించని మరో విశేషమేమంటే నీవు నన్ను అమితంగా ప్రేమించిన ఫలితంగా నిన్నీ స్థితిలో చూస్తున్నాను. ప్రేమ ఒక్కటే అవసరము. నీ సహచరులలో ఈ ప్రేమను పెంపొందించమని నా సలహా. సమస్తమూ ప్రేమద్వారానే సాధ్యం. దీనితో పోలిస్తే ధ్యానము, మరియు ఇతర సాధనలు అంత ప్రాధాన్యములు కావు.

"ఈ దినం నేను నీకు అ నేక రహస్యాలు తెలిపినాను. నీకై నీవు ప్రకృతిని నీ ఇష్టం వచ్చినట్లు ఆదేశించగలిగేంతగా, ప్రకృతిని నీ వైపు ఆకర్షించినావు. ఇంత మహోన్నత స్థితిలో నీవున్నా , నీవు నన్ను వదిలిపెట్టకపోవడం నీ ఉదారతకు చిహ్నము. మన మధ్య అవినాభావ సంబంధం ఏర్పడినది. ఈ ఉదాహరణ ఇతరులకు అనుసరణీయం".

**9-2-1945**: స్వర్గీయ మా తండ్రి ఆత్మకు ప్రాణాహుతి ఇచ్చినాను. నేను నాకు తెలియకుండగనే  ఒక్కుమ్మడిగా అవధి లేని శక్తిని నింపియున్నాను కాబట్టి, తాను ఆజ్ఞాపిస్తేతప్ప మరల ప్రాణాహుతి ఈయవద్దని పూజ్య లాలాజీ అన్నారు.

అనారోగ్యంతో బాధపడుతూ, కూడ నేను పూర్తి చేసినపనికి స్వామి వివేకానంద నన్ను అభినందించినారు.

పూజ్య లాలాజీ : " "యం' సంస్కారాల ఫలం నీవు అనుభవించడానికి ప్రారంభించుము. ఇప్పటికే కొంతభాగాన్ని నీవు తీసుకునే వున్నావు. నీలో ఏ కొద్దిగా మాత్రమే సంస్కారాలు మిగిలి వుండడంచేత, నీవు చేయవలసిన పని ఇంకా చాల వుండడంచేత, నీవు ఆతని సంస్కారాలు నీ లోనికి తీసుకొనవలసిన అవసరం ఏర్పడింది. నీవు 'యం' సంస్కారాలు తీసుకోవడంచేత ఆయన బాధలు తగ్గింపబడడమే కాక , నీ జీవన కాలం పొడిగింపబడుతుంది. ఫలితంగా చేయవలసిన పని పూర్తి అవుతుంది. నా జీవిత కాలంలో నేను కూడ నీ సంస్కారాల భోగాన్ని అనుభవించినాను".

"ఇంత బాగా, సరియైన పద్దతిలో మలచబడిన మనస్సు మునుపెన్నడూ ఉద్భవించలేదు. భవిష్యత్తు లో ఉద్భవించవచ్చు అనే ఆశ కూడ లేదు. అందువల్ల పెద్దలు, పిన్నలు- అందరూ నీ నుండి పూర్తి లాభం పొందండి అని సలహా యిస్తున్నాను. ఆధ్యాత్మిక మార్గంలో, ఇంత వరకు పరిష్కరింపబడని అనుమానాలు, సమస్యలు మొదలైనవి నీ వల్ల పరిష్కరింపబడతాయి. ఇట్టి అవకాశం మళ్ళీ లభించదు. ఈ ప్రపంచంలోకి ఇట్లాంటి (నీ వంటి) మహావ్య క్తి ఉద్భవించడం మళ్ళీ జరుగుతుందనే ఆశ లేదు. ఏ కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని పరిపూర్ణంగా వినియోగించుకోవలెను. ఇందులో ప్రకృతికి ప్రత్యేకమైన వుద్దేశమున్నదని, అది నీ ద్వారానే సహాయపడుతుందని నేను ప్రజలకు నిశ్చయంగా తెలియజేస్తున్నాను".

అనంతరం తమతోబాటు క్రీస్తు ప్రభువు కూడ వున్నారని, తామందరూ కలిసి నాకు కొంత పని అప్పగించ నిశ్చయించినావని స్వామి వివేకా నంద అన్నారు. ఒకప్పుడు శిఖరాగ్రంలో వుండి, ఇప్పుడు క్షీణదశ కు  వచ్చిన యూరోపియన్ సంస్కృతి (నాగరకత) ఇక వుండనక్కర జీవించనక్కర) లేదని క్రీస్తు అన్నారు.

**11-2-1945:** (ఇనిసియేషన్) దీక్ష నిచ్చే పద్ధతి  నాకు వ్యక్తం చేయబడింది.

**12-2-1945:**వివిధ ఉన్నతోన్నత గతుల దాటు పద్ధతి సులభతరం చేయబడింది. ఈ పద్దతివల్ల ఎవరైనా అనంతత్వాన్ని చేరవచ్చు.

**13-2 -1945**: (సమయం సాయంత్రం గంll: 8.30 నిllలు)

నా జీవితంలో నూతన దశ. ఆ అనంతత్వం నుండి నేరుగా కృపనా పై ప్రసరించింది. అంటే ఆ అనంతత్వంతో సన్నిహితమైన, విడివడని సంబంధ మేర్పడిందన్న మాట. మహర్షులు ఈ స్థితికై ఎదురు చూచినారు.

శ్రీకృష్ణ భగవానుడు : "భక్తులలో నీవు అగ్రగణ్యుడవై నావు. నీకే తెలియని కొన్ని ఆధ్యాత్మిక విన్యాసాలు నీవు ప్రదర్శించినావు , రాధాజీకి కూడ నీపట్ల వాత్సల్యమున్నది. ఆమె నిన్ను తన పుత్రునిగా గ్రహించింది. నీవు ఎంత అదృష్టవంతుడవు ? ఆమెను నీవు కూడ నీ తల్లివలెనే ప్రేమించుము".

స్వామి వివేకానంద : “మా ఆనందానికి అవధులు లేవు. నీవు రాధాజీ ప్రేమను చూరగొన్నావు. నీవద్దకు ఆధ్యాత్మిక శిక్షణకు రాని వానిని గ్రుడ్డివాడు అని అంటాను నేను”.

**14-2-1945**: భిన్న స్వభావం గల పని నాకు అప్పగించబడి నది. ఆధ్యాత్మికంగా పూర్తిగా ఎదిగి, ఈ పని భారాన్ని కొంత వహించి నాకు సహాయం చేయగల వారు లేక పోవుటవలన ఈ పని నాకు భారంగా తో చినది. అందువల్ల స్వామి వివేకానంద వంటి ముక్తాత్మలు (Departed souls) సహాయపడడానికి ముందుకు వచ్చినవి.

**17-2-1945**: ఒక కొత్త ఆధ్యాత్మిక సంస్థను ఏర్పరచడానికి సంబంధించిన విషయాలన్నీ చర్చించి నిర్ణయానికి రావడం జరిగింది. ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవలసిన విధానం, తదితర వద్దతులు నిర్ణయింపబడినవి. చదవడం, వ్రాయడంతో పని వుండే విష యాలనుండి నన్ను దూరంగా వుంచాలని లాలాజీ అనుకున్నారు. నా ద్వారా తన ఆదేశాలు లేనిదే ఏమీ చేయరాదని హెచ్చ రించినారు.

స్వర్గీయ బి. హెచ్. నాలో లయమౌదామనుకున్నారు. కాని నా అభ్యర్థన పై పూజ్య లాలాజీ దానిని జరుగనివ్వలేదు. ఎందుకంటె ఆ హక్కు “యం" ది.

ప్రశ్న : తమకు శరీరాలు లేకపోయినా, ముక్తాత్మలు, దేహం వదలిన మహాత్ములు ఏ విధంగా అన్నింటినీ తెలుసుకో గలుగుతారు ?

సమాధానం : ఒక మహాత్ముని ఆత్మ శరీరం వదలినపుడు, అంతకు ముందు అది శరీరంలో వున్నపుడు దానితో కలసివున్న లక్షణాలు (faculties) వాటి మూలములలోనికి సూక్ష్మరూపంలో కలిసిపోతాయి. ఇంద్రియాలు నిద్రావస్థలో వుంటాయి. మరొక

విధంగా చెప్పాలంటే అవి తమ మూలములలో ఐక్యమయ్యే స్థితిలో వుంటాయి. ఆ అనంతత్వంలోవుండే కొన్ని కణాలు (Particles) అట్టి మహాత్ముని శరీరంలో నింపబడి వుంటాయి. ఇక్కడ 'కణాలు' అనే పదం భావ ప్రకటనకు మాత్రమే ఉపయోగింపబడింది. 'అనంతత్వ లక్షణాలు' అంటే బాగుంటుంది. కాబట్టి శరీరంతో వున్న కాలంలో ఆ మహావ్యక్తి వ్యాప్తి ఆయన శరీరం వదలిన తర్వాత కూడ అదే విధంగా నిలిచి వుండేంత ఎక్కువగా వుంటుంది. దానిని అనంతస్థితి అనవచ్చు. అందువల్ల , గాలి, ఆకాశములవలె ఆ వ్యక్తి ఉనికిని సర్వత్రా కనుగొనవచ్చు. ఎవరైనా ఒక శబ్దం చేసినా, ఒక భావనను సృష్టించినా, అది అక్కడ ఒక కంపనను కలుగ జేస్తుంది. ఉదాహరణకు : ఎవరైనా ఏదైనా చేస్తే, అతని ఆ పనిలో ఒక సంచలనం కలుగుతుంది. అతడు సూక్ష్మగ్రాహి కాబట్టి ఆ వస్తువు ఎఱుక అతనికి కలుగుతుంది. ఆ విధంగా ముక్తాత్మలు అన్ని విషయాలకు సంబంధించిన జ్ఞానాన్ని కలిగి వుంటాయి.

# సృష్టిని గురించిన వివరణ

సృష్టికి ముందు కేంద్రము లేక అనంతత్వము ఒక బంతివలె (అర్థం కావడానికి ఈ పోలిక చెప్పబడింది) వుండేది. సృష్టి సమయం రాగానే, కదలిక కలిగింది. అందులో ఒక విధమైన ఇచ్ఛ వున్నది.కదలిక ఏర్పడగనే అణువులు, పరమాణువుల రూపంలో శక్తి ఏర్పడినది. ఖనిజాలు, మొక్కలు, ప్రాణులు మొదలగునవి దానిచుట్టూ, జపమాలలో పూసలవలె తగులుకొన్నవి. కోరిక ననుసరించి, కేంద్రానికి అత్యంత సమీపంలోనున్న శక్తి గోదాము (Store house)నుండి ఇవన్నీ బయటకు తోసి వేయబడినవి. అవి తమతోబాటు శక్తిని తెచ్చుకున్నవి. శక్తి ప్రవాహములో ముడులున్న చోట (Knot) శక్తి పూర్ణంగా వుంటుంది. ఇందులోని ప్రత్యేక లక్షణము ఇదే. కేంద్రానికి అతి దగ్గరలోనున్న ముడులు ఎక్కువ శక్తిని గ్రహి స్తాయి, పైగా వీటిలో కేంద్రానికి సంబంధించిన సూక్ష్మత ఎక్కువగా వుంటుంది. మానవునిలో కూడ ఈ శక్తి కొన్ని ముడులలో కేంద్రీకృతమై వుంది. శక్తి క్రిందికి దిగిన స్థాయితో సమానంగా తనలో శక్తిని మానవుడు కలిగి వున్నాడు. అదేశక్తి, మన అనుకూలంకోసం, సూక్ష్మ, స్మూక్ష్మతర , సూక్ష్మతమములని మూడు వర్గాలు చేయబడినది. మానవునితోబాటు క్రిందికి దిగివచ్చిన ఈ శక్తి ప్రవాహమిపుడు ఊర్ధ్వంగా పయనిస్తున్నది. అంటే తలక్రిందు లుగా పైకి పయనిస్తే, కేంద్రానికి అత్యంత సన్నిహితంగా వుండే సూక్ష్మ స్థితివంటి సూక్ష్మతమ స్థితి లభిస్తుంది. పై పైకి పయనించే కొలది, శక్తి పెరుగుతూపోతుంది.

పూజ్య లాలాజీ ఈ ప్రశ్నలను వేసి పరిష్కరించమన్నారు :

1. ఆధ్యాత్మిక స్థితులు ఎలా ఏర్పడుతాయి? అవి ఆవిధముగా ఎందుకు వర్గీకరింపబడినవి ?మరొక విధంగా వాటిని వర్గీకరించడానికి వీలులేదా ?

2. హఠ యోగానికి పునాది ఎలా వేయబడింది ? తరువాత రాజయోగం ఏ విధంగా వెలుగులోనికి వచ్చింది ? మానవ మనస్తత్వానికి ప్రకృతికి గల సంబంధ మేమి ! ప్రకృతి సూత్రాలు ఏవి ?

3. మానవునికి ప్రాణం(జీవం) ఎక్కడినుండి వస్తుంది : అంటే అతడు జీవించడానికి కావలసిన శక్తి , వీర్యత అతనిలో ఏవిధంగా ఉద్భవిస్తాయి ?

4. మెదడులోని కణాలు ఏ రంగానికి చెందినవి ? ఆ రంగపుస్థితిగతు లేమి ?

5. మానవ ప్రకృతిని ఏ విధంగా పరిపూర్ణంగా మార్చవచ్చు ?

6. మంచివి కాని, చెడువి కాని, గుణగణాలు రూపుదిద్దుకు నేందుకు సాధారణ ఉద్దేశాలు(Natural tendencies) ఏవిధంగా ఉపయోగపడతాయి ?

7. నడవడికి సంబంధించిన అణువులేవి ? వాటిని ఎట్లా రూపాంతరం చెందించవచ్చు ?

**18-2-1945** : 'బి'ని పూర్తిగా నాశనము చేసి అతని చక్రాలన్నీ నిస్తబ్దంగా, నిశ్శబ్దంగా చేయమని ఆదేశము. అది అమలు జరుపబడినది. సత్సంగ్ ను సంస్కరించవలసిందిగా నేను ప్రార్థించి నాను.

శ్రీకృష్ణ భగవానుడు : “నీలోని బలహీనతలను మీ గురుదేవులు తొలగించినారు. నిన్ను ప్రోత్సహించడానికి, నీకు ఆధ్యాత్మిక కాంతినివ్వడానికి ఆయన ఏ కృషినీ చేయకుండా వదల లేదు".

పూజ్య లాలాజీ వారసుడను నేనేనని చివరిసారి ప్రకటనను శ్రీకృష్ణ భగవానుడు ఉపదేశించినారు.

**19-2-1945** : 1945 సంవత్సరం మార్చి 29 నాటికి నేను ఫతేఘడ్ చేరవలసినదిగా పూజ్య లాలాజీ ఆదేశించినారు.

**20-2-1945** : స్వామి వివేకానంద : “చేయవలసింది వెంటనే చేసి వేయవలెను. కాలాన్ని వృధా చేయకుము. మేము ఆజ్ఞాపించే దంతా, నీవు నీ సహచరులు ఏ తటపటాయింపు లేక చేయవలసిన విధి వున్నది. నీవు దయార్ద్ర హృదయుడవుటవలన పనిలో శ్రమ (కష్టాలు) ఎక్కువౌతున్నది. స్థిరముగా వుండుము. అతిశ క్తివంతమైన పేలుడు పదార్థము (డై న మై ట్) వలె ప్రవర్తించుము".

**22-2-1945** : విముక్తి పొందడానికి, సంస్కారాల ప్రభావాలనుండి విడివడడానికి అనేక సాధనాలను పూజ్య లాలాజీ బహిర్గతం చేసినారు. పూజ్య లాలాజీ : "ఈ కాలంలో మనల్ని మనం గాయపడకుండ తప్పించుకోవడం చాల కష్టమయ్యే విధంగా పరిస్థితులు ఏర్పడి వున్నాయి. అన్ని పరిస్థితుల్లోనూ జీవితాన్ని ఎదుర్కోగలవాడే మనిషి. ప్రజలు తమ ఆలోచనలు చెదరకుండా ఉంచుకొను టకు వీలు లేనంతగా వాతావరణములో సంస్కారాల ప్రభావాలు వ్యాపించివున్నాయి. ఈ తప్పు మనం చేసుకున్నదే . బాగుపరచ లేనంతగా మన ఇచ్ఛాశక్తి (Will) బలహీనపడింది. దీనికి కారణం : ప్రజలు తమ ఆలోచనలను అన్ని విషయాలలో ప్రవేశ పెట్టడంలో ఆనందం పొందుతున్నారు. ఒక పనిని నెర వేర్చిన తర్వాతనైనా దానినుండి విడివడదామని ఎవరూ ఆలోచించడం లేదు. ఒకే సమయంలో అనేక ఆలోచనలకు తావివ్వడం లేక ఒకే ఆలోచనమీద ఏకాగ్రత కలిగి వుండడం మూలాన మనస్సు చేడిపోవడం – ఇవి ఈ మానసిక వికలత్వానికి కారణం. దీనికి తరుణోపాయం : భగవంతునికి సంబంధించిన ఏ పనినైనా అది మనకు ముక్తి ప్రదాయకమయ్యే విధంగా గ్రహించడం, మన సంస్థలో మనం ఇదే చేస్తాము. ఈ విధంగా ప్రవర్తించేవాడు కృతకృత్యుడౌతాడు.

"ప్రతివ్యక్తి చేయవలసిన మరొక అవసర మైన పని : భక్తి ప్రేమలకు తాము బందీలయ్యే విధంగా, అదే తమ ధ్యేయంగా (ముఖ్య పనిగా) తమన్ని తాము మలచుకోవడం. ఇదంతా ఎలా సాధ్యం ? అనే ప్రశ్న వస్తుంది. తాను పరిపూర్ణుడని (Perfect). భావించే వ్యక్తినే భగవ దూ పుడుగా భావించి, అతనిని పరిపూర్ణంగా ప్రేమించడానికి ప్రారంభించడం—దీనికి సమాధానం. అసలీ భావ ననే ఎలా ఏర్పరచుకోవడం అనే మరో సమస్య ఎదురౌతుంది. సరి యైన నడవడి, కార్యకర్తృత్వం ద్వారా సాధ్యమని దీనికి జవాబు. అయితే సమస్య అంతటి తో తీర లేదు . ఈ సరియైన నడవడి, కర్తృ త్వాలు ఎలా పెంచుకోవడం అనే సమస్య మిగిలి వున్న ది.

ప్రార్థన ఇతరులపట్ల గౌరవ భావనల ద్వారా అని సమాధానం. మరొక ప్రశ్న వస్తుంది : ఈ స్థితికి ఎలా చేరుకోవడం ? సత్సాంగత్యంవల్ల అని దీనికి జవాబు. మహాత్ముల, మహాభ క్తుల చరిత్రలు చదవడం కూడ ఇందులో కలిసి వున్నది.

"అభ్యాసము లేనిదే ఇచ్ఛాశక్తి ఏ విధంగా బలపడుతుంది ?

జవాబు : ఒక పనిని మాత్రమే ప్రధానంగా, తదితరములన్నీ తరు వాతి విషయాలుగా భావించాము. మొదట ప్రతి వ్యక్తి తన ఇచ్ఛా శక్తి బలపడాలనే గాఢ ఆకాంక్ష ను కలిగి వుండడం ప్రధానం. తరు వాత దానికై ఆ ధ్యాన ము చేయవలెను . దీనికి వ్యతిరేక మైన భావ నలను దరిచేయనీయరాదు".

సమయం సాయంత్రం గం॥ 5-25 ని॥లు : నాకు కేంద్రంతో ఎంత అత్యంత సన్నిహిత సంబంధ మేర్పడినదనగా నేటి నుండి దివ్యా దేశాలు నాకు ప్రత్యక్షంగా అనుభవాల Revelation) పూర్వకంగా అందడం ప్రారంభమైనదని పూజ్య లాలా జీ అన్నారు.

పూజ్య లాలాజీ :"నీకు ఇవ్వబడిన శిక్షణా పద్ధతికి దీటైనది మరేదియు లేదు. మహాత్ములు కూడ దీనిని ఊహించలేరు. నిజంగా నీవు అర్హుడవు కాబట్టే ఇది నీకు ఇవ్వబడినది. నా వారసుడుగా ఉండడానికి నీవే అర్హుడవని నాకు పూర్తి నమ్మకం కలిగిన తర్వాతనే ఈ శక్తిని నీలో నింపివేసినాను. ఒక్కరికి మాత్రమే ఇట్టి శిక్షణ ఇవ్వబడుతుంది. శిక్షకుడు, అభ్యాసి మధ్య పరిపూర్ణ అవగాహన ఉన్నప్పుడు మాత్రమే ఇది సాధ్యం. వ్యక్తియొక్క స్వయంకృషి వల్ల గాని, శక్తిస్తోమతల ఫలితంగాగాని ఇది లభించదు . ఇది ఆ పరమాత్మచేత ప్రసాదింపబడే వరం".

"నా శిష్యులు సాధారణంగా చేసే అనుచిత మైన పని ఒక టుంది. అది : ధ్యానానికి పూర్తి రూపాన్ని గాక తలభాగాన్ని మాత్రమే గ్రహిస్తారు. నీవు సరియైన పద్ధతిని అవలంబించినావు. అయినా నీకు సంతృప్తి కలుగలేదు . సరియైన మార్గంలో ధ్యానాన్ని సాగించడం లేదని నీవు ఎప్పుడూ అనుకునేవాడివి. నీలోని పరిమితులన్నియు (Limitations) విచ్ఛిన్నమైపోయినవి".

**23-2-1945**: తనకు నిజంగా సహాయపడిన వారినందరిని పరమాత్ముని ఆదేశాల మేరకు తాను ఉన్నతతర శ్రేణులకు చేర్చడం జరిగిందని, పూజ్య లాలాజీ అన్నారు. ఈ పని మరెవరికీ సాధ్యమై యుండేది కాదు.

నా సహచరులలో కొందరికి పని అప్పగించే విషయాన్ని గూర్చి లాలాజీ కొన్ని మార్గదర్శక సూత్రాలను తెలియచేసినారు.నైతిక ప్రవర్తన నిర్మాణ ప్రాధాన్యాన్ని గూర్చి నొక్కి చెప్పి, తమ మార్గదర్శకత్వాన్ని అనుసరించవలసిందిగా వారు ఆదేశించినారు.

"నేను అనుసరించియున్న నైతిక జీవితానికి నీవు ఇతరులకు మార్గదర్శకుడు కావలెను. దీనికై ఎక్కువ ప్రాధాన్యమిచ్చి, ధ్యేయాన్ని సాధించడానికి ధ్యానాన్ని ఉపయోగించవలెను" అని పూజ్య లాలాజీ అన్నారు.

**25-2-1945**: సత్సంగ్ సమయంలో అభ్యాసుల హృదయాలు నిరుత్సాహంగా వుంటే, అప్పుడు మాత్రం భక్తి గీతాలు పాడడానికి (భజనలు) అనుమతింపబడినది. కాని ప్రతి సందర్భంలోను ఇది అనుమతింపబడలేదు.

**26-2-1945**: ఫతేఘుడ్ లోని పరిస్థితిని పూజ్య లాలాజీ తెలియ చేసినారు.

సమయం సాయంత్రం 7-30 : పూజ్య గురునానక్ నాకు సిట్టింగ్ ఇచ్చి, నాలో ఐక్యమై నారు.

గురునానక్ : "చాల కాలంగా నేను అనుకున్న కోరిక నెరవేరినది. నిన్నీ విధంగా తయారుచేసిన మీ గురువుగారికి నా ధన్యవాదములు. అందరి కళ్ళు నీమీదే వుండేటట్లుగా మీ గురువుగారు నిన్ను తయారుచేసినారు. నానుండి కూడ నీవు నేరుగా ఆదేశాలు పొందుతావు".

దీనిపై పూజ్య లాలాజీ తమ సంతోషాన్ని వ్యక్త పరచినారు.

**1-3-1945**: శ్రీ కృష్ణ భగవానుడు నాకు పూర్తి శక్తిని ప్రసాదించినారు. స్వామి వివేకానంద దీనిపై చాల ఆనంద పడినారు.

**2-3-1945**: ఇంకా అక్కడ జరుగవలసిన పనికై ఫతేఘడ్ లోని పరిస్థితిని స్వామి వివేకానంద చక్కబరచినారు. నేను అక్కడచేరగనే, లాలాజీ సమాధిని ఆధ్యాత్మిక శక్తి తో పూర్తిగా నింపి వేయవలసినదిగా ఆదేశమైనది. దయాశక్తి నా ఆధీనంలో వుంచబడి నది. అవసరములేనివి తొలగించవలసినదిగా ఆదేశమైనది.

పూజ్య లాలాజీ : ఇది భగవదాదేశం. మేము (మనము) నిస్సహాయులం. మహాత్ములకు బంధుత్వంతో సంబంధంలేదు. ఇది జ్ఞాపకముంచుకొనుము. నీకెవరైనా కీడు చేస్తే (మనస్సు నొప్పిస్తే ) అతడు తిరిగి నిన్ను శరణుపేడేవరకు, నేను అతన్ని క్షమించను".

**3-3-1945**: తన బాధను నాకు బదిలీ చేయాలని 'యన్ ' కుత్సిత భావన. కాని పూజ్యలాలాజీ కృప నన్ను కాపాడినది. నాకేమి కాలేదు.

**4-3-1945**: పునర్ యవ్వన ప్రాప్తికి సంబంధించిన సమస్య పరిష్కరింపబడినది. తన పనిని భగ్న పరచి, నాకు అపకారం తల పెట్టిన వారి పై లాలాజీ కఠినశిక్షకు విధించడానికి ఉద్యుక్తులైనారు. నేను ప్రార్థించిన వెంటనే, దయతో వదలి వేసినారు.

భండారా సమయంలో నేను ఫతేఘడ్ వెళ్ళినప్పుడు, ఎక్క డకూ వెళ్ళవద్దని ఆ దేశ మై నది.

**6-3-1945**: పూజ్య లాలాజీ నాకు ఇచ్చిన ఆదేశములు :

1. తన చరిత్ర వ్రాయబడినప్పుడు 'యన్' పేరును అందులో పేర్కొనరాదు.

2. వాత ప్రతులుగా నున్న తన రచనలన్నింటిని సేకరించి, షాజహాన్ పూర్ తెచ్చి, నా మార్గదర్శకత్వంలో వానిని ప్రచురించవలెను.

3. ఈ గ్రంథాల అమ్మకం పై వచ్చే లాభాలను సత్సంగ్ సంస్థ అభివృద్ధికి వినియోగించవలెను.

4. తాను క్లుప్తంగా వాసిన, సులభ - గ్రాహ్యములు కాని అంశాల పై, వివరణలను వ్రాయవచ్చును.

5. వారి వారసుడుగా ఇవన్నీ నెరవేర్చడం నా విధి.

'యం' వేసిన ప్రశ్న: "మన మనసులో ఏర్పడిన ఒక భావన తక్షణమే గురువు మనసులో స్పందించునట్లు చేయగల మార్గమున్నదా ?"

పూజ్య లాలాజీగారి సమాధానం : గురుదేవులతో  అత్యంతంగా లయం కావడం ద్వారా సమత పొందడం ఒకటే మార్గం. అభ్యాసి తనను తాను సమముగా ( హెచ్చుతగ్గులు లేనివిధంగా) తయారు చేసుకుంటూ పోవలెను. అంటే తనలో ఏవిధమైన ఒడు దుడుకులు, ఆటుపోట్లు గాని లేకుండ చేసుకోవలెను. ఇది అభ్యాసానికి సంబంధించిన విషయం కాబట్టి అభ్యాసం ద్వారానే ఇది సాధ్యం. ఈ స్థితిని జీవన్మృత స్థితి అంటారు. కాని మృత స్థితి అతనిలో నిజంగా ఏర్పడి వుండవలెను. అసలు (సత్య) స్థితి దీనిని దాటిన తరువాతి స్థితి. నాకు (లాలాజీకి) ఈ స్థితి పుట్టుకతోనే వున్నది.

ప్రియమైన రామచంద్ర కూడ ఇదే స్థితిని వారసత్వంగా పొందగలడు".

ప్రశ్న : ఇట్టి స్థితిని పొందుట (సాధించడం) ఎట్లు !

సమాధానం : సూక్ష్మంగా ఈ అభ్యాసాన్ని గూర్చి తెల్పుతాను.ఇది కావాలనుకున్న వ్యక్తి సాధారణంగా బయటపడే తన మనస్తత్వాన్ని శుభ్రపరుస్తూ పోవలెను. ఈ స్థితిని పొందడానికి ఇది సహాయపడుతుంది.

"ఇది చాల గొప్ప మహత్కా ర్యం (achievement). దీన్నే సంపూర్ణ శూన్యస్థితి (total negation) అని కూడ అనవచ్చును. దీని తర్వాత చేయగలిగినది, మనిషి అభ్యాసము చేయవలసినది ఏమీ వుండదు. సేవకుడుగా వుండుట విధి. ఇందులో అనుమానం లేదు. అందరితో నా ప్రవర్తన ఆ విధంగానే వుండేది. నీవు కూడ దీనిని వదలరాదు. నీ స్థితి ఎంత ఉన్నతమైనదైనా, నీవు సేవకుడవు ( లేక భక్తుడు) అనే భావించుము. ప్రియమైన రామచంద్రుని శిక్షణ ఈ స్థితిని మించిన స్థితిలో ప్రారంభమైంది. తనతో బాటు ఆయన (గత జన్మలది) చాల తెచ్చుకున్నాడు. ఆయన ఆంతస్థితిని ఊహించగల దృష్టిగాని, శిక్షణ నివ్వగల శక్తి గాని ఎవరికీ లేదు. నాకు కూడ (ఈయన) స్థితి చాల కాలానికిగాని అవగతము కాలేదు".

**7-3-1945**: పూజ్య లాలాజీ: "సంభాషణ పద్ధతి నావలె వుండవలేను. దానిలో హెచ్చుతగ్గులు కాని, స్థాయిగాని వుండరాదు. విశ్వ మేర్పడినప్పటినుండి ఈ నాటివరకు దివ్యశక్తి ప్రవాహము ఏ విధంగా సమంగా వుండేదో, అట్లే సంభాషణ పద్ధతి కూడ వుండవలెను. నేను దానిని అనుసరించినాను.దానివల్ల లాభాలు అసంఖ్యాలు . ఆ అసలు మూలానికి అనుగుణంగా సంభాషణా చాతుర్యంవుంటే, ఆ రెండింటి మధ్య సమత ఏర్పడి, తద్వారా ఒక స్వాభావిక మైన శైలి ఏర్పడి, సత్ఫలితం కలుగుతుంది. పలికినదంతా లోలోపలికి చొచ్చుకొని పోతుంది. అంటే మూలమైన శక్తితో ఒక విధమైన సంబంధ మేర్పడుతుంది. ఎప్పుడైతే ఈ సంబంధ మేర్పడుతుందో, అప్పుడు ఫలితం తప్పనిసరి. ఎవరైనా దీనిని అనుకరిస్తే, ఏయే భావాల వ్యక్తీకరణకు ఏయే పదాలు అవసరమో అవే మాటలు నోటిగుండ బయటకు వస్తాయి. అవే తగిన పదాలు. దీనిని అభ్యాసము చేసే పద్ధతి ఇది :

"సంభాషణ సమయంలో హెచ్చు తగ్గులను, వీనినే పదునైన, బాధ కలిగించే తీవ్రమైన పదజాలములు అని కూడ అనవచ్చును. వీనిని తొలగించడానికి ప్రయత్నించవలెను. ఇవి ఎంత తగ్గితే అంతగా ఈ శక్తి ప్రవాహము మూలముతో అనుసంధానము పొందు తుంది. 'పదును' అనే పదాన్ని నేను వాడడంలో స్థూలమైన కోపాన్ని మాత్రమే ఉద్దేశించలేదు. ఆ ప్రవాహంలో ఎటువంటి బరువు వుండరాదని నా అభిప్రాయం . నిశ్చలమైన గాలిలోని అలలను దీనికి ఉదాహరణముగా పేర్కొనవచ్చును. దీన్ని సాధించడం చాలకష్టమే. కాని పట్టుదలతో కూడిన కృషి, ధైర్యము, వీటికితోడు గురుదేవుల కృపవుంటే ఏదైనా సులభసాధ్యమే"..

సమయం రాత్రి గం॥ 9-40 ని॥: అగ్ని పై ఆధిపత్యం నాకు ప్రసాదింపబడినది. ఇది చాల అరుదైన బహుమానం. సాధారణంగా ఎవరూ ఆ శక్తిని భరించలేరు. దీనిపై స్వామి వివేకానంద నన్ను అభినందిస్తూ, ఇంకా చాలా శక్తులు శ్రీకృష్ణ భగవానుని పరంగా, దక్షిణ హిందూదేశంలో నాపని దృష్ట్యా, నా కోసం ప్రత్యేకింపబడి వున్నాయని అన్నారు.

**8-3-1945**: శ్రీ కృష్ణ భగవానుడు నాలో సంపూర్తిగా లయమైపోవడానికి ఉద్దేశిస్తున్నారని పూజ్య లాలాజీ అన్నారు. కాని నేను వారిని ఆ పని చేయవద్దని, అట్లాచేస్తే నా శరీరం చిన్నాభిన్నమౌతుందని వేడుకున్నాను.

**9-3-1945**: చైతన్య మహాప్రభువు నాతో సంప్రదించి వారి సంస్థల పనిని కూడ నాకు అప్పగించినారు. తను జీవించివున్నప్పుడు శ్రీ కృష్ణ భగవానునితో ఏ విధంగా తాను సంబంధం కలిగివున్నది నాకు తెలియజేసినారు. అవసరమున్నప్పుడు తన సహాయము కోర మని చెప్పినారు.

సమయం సాయంత్రం గం॥ 5-50 ని॥ : కుంభమేళ సమయంలో నన్ను హరిద్వారము పంపడానికి శ్రీకృష్ణ భగవానుడు ఉద్దేశిస్తు న్నారని పూజ్య లాలాజీ తెలియజేసినారు.

**10-3-1945**: నేను హరిద్వార్ వెళ్ళడం సంభవించినప్పుడు, అక్కడి సమస్త విషయాలు అదుపు చేయాలని పూజ్య లాలాజీ ఆదేశం. తమకు వశమైన క్షుద్రశక్తులతో ప్రజలను వేధించే వారి శక్తులను నేను తొలగింప వలసినదిగా ఆదేశింపబడినది.

మధుర రక్షకునికి మూడు నెలల పని యివ్వబడినది. కాని నాలుగు నెలల పాటు అతనితో పని చేయింపబడినది. పని పూర్తియైన తర్వాత తనపనికి తగ్గ ప్రతిఫలం అతడు కోరగా పూజ్య లాలాజీ యివ్వలేదు. ఈ దినం సాయంత్రం అతనికి ఒక అందమైన కానుక ఇవ్వబడినది. అతనిలోని పిండ, బ్రహ్మాండ మండలాల ద్వారాలు తెరువబడినవి. తన స్థితిని అర్థం చేసుకొని అతడు కృతజ్ఞతతో కన్నీరు కార్చినాడు. తానీ స్థితిని చిరకాలంగా కోరినట్లు ఈనాటికి తన జీవిత ధ్యేయం నేరవేరినట్లు తెలిపినాడు. తనపనిని తాను ఒక నెల పొడిగించినాడు. కాని పూజ్య లాలాజీ దానిని మరొక పక్షం రోజులు పెంచినారు.

**12-3-1945**: సమయం ఉదయం గం॥ 11-15 ని॥లు: నన్ను ఎదుర్కొనుటకు ఎవరో సిద్ధమౌతున్నారని, కానీ నేను జాగ్రత్త పడవ లేనని పూజ్య లాలాజీ హెచ్చరించినారు. బ్రహ్మాండ శక్తిని జాగృతం చేసి, దానిని నా మెదడు పైకి తేవలేనని, తద్వారా దానిని బల హీనపరచవలెనని ఆతని వుద్దేశమని నాకు తెలియజేయబడినది. కాని తన చేతగానితనం వల్ల అతడా పనిని చేయ లేక పోయినాడు. మరల ప్రయత్నించినాడు కాని ఫలితం దక్కలేదు. ఆ విధంగా ఆ అపాయము తొలగింపబడినది.

సమయం ఉదయం గం॥11-30 ని॥ లు : పర్షియాలోని ఒక దివ్యమహాత్ముడు తుదిశ్వాస వదులు చున్నాడని, అతనిపట్ల నా దృష్టిని మళ్ళించవలెనని పూజ్య లాలాజీ తెల్పినారు. ఆదేశానుసారం నేను కొన్ని నిమిషాలు ఆ పనిలో నిమగ్న మైనాను. ఆయన ప్రాణం వదలగనే నేను ప్రాణాహుతి నిలిపి వేసినాను.

రాధా, కృష్ణుల దీవెనలు అందినవి. నా అవగాహనను “దివ్య ప్రజ్ఞ” అంటూ పూజ్య లాలాజీ మెచ్చుకున్నారు.

**13-3-1945**:వినాశన మొనర్చే పనిలో కొంత భాగాన్ని 'ఏ' కు ఇవ్వవచ్చునని లాలాజీ సూచించినారు,

**14-3-1945**: భారతదేశ మంతటా వున్న హైందవ ఋషు లందరికీ శ క్తి నివ్వవలసిందిగా స్వామి వివేకానంద ఆదేశించినారు.

మానవత పై నాకుగల ప్రేమను, "చెక్కలో నిక్షిప్తమైవున్న అగ్ని" యని పొగడినారు.

శ్రీకృష్ణ భగవానుడు నా యెదుటికి రాగానే నాకై నేను భగవత్ సృష్టిలోని ప్రతి అణువులోను వ్యాపించినాను. శ్రీకృష్ణ భగవానుడు దీనిని మెచ్చుకున్నారు. హద్దులున్న ఈ మానవ శరీరంలో అనేక శక్తులు ఇమడలేవని స్వామి వివేకానంద అన్నారు.

**15-8-1945**: పూజ్య లాలాజీ: "శాంతి అంటే ఏమి?"

ఇతరుల దూషణలు, తిరస్కారములు భరించగలిగినప్పుడు అదే పరిపూర్ణ శాంతి. బోరగిల వేసిన కుండ నున్నటి అడుగు భాగం పై నీరు గుమ్మరిస్తే ఎట్లో, అట్లే యీ నిందలు, దూషణలను భరింపవలెను. ఆ కుండ తనలోనికి నీటిని గ్రహించదు కదా ? బల వంతపు పరిస్థితుల్లో వీటిని భరించడం అనేది ఈ కోవ క్రిందకు రాదు. మొదట్లో బలవంతంగానైనా ఈ అలవాటు చేసుకోవడం మంచిదే.

"లయ అంటే ఏమి?"

ఎక్కడ తొందర, ఉగ్రత అదృశ్యమవు తాయో అదే లయావస్థ అంటే, ఐక్యం కావడానికి తీవ్ర కోరిక వుండరాదు. విడిపోతే దుఃఖమూ వుండరాదు. అయితే ఇట్టి స్థితిని ప్రారంభంలోనే అనుసరిస్తే అది తప్పిదము అవుతుంది. ఐక్యం కావాలనే గాఢవాంఛ తప్పని సరిగా అవసరము.

ఇది భక్తి పూర్వక క్రియ. పరమాత్ముని దయ కలిగినపుడు, ఆ వ్యక్తిని ఈ గాఢ ఆకాంక్ష నుండి ఆయనే విడివడేట్లుగా చేస్తారు.తేలికదనాన్ని ఆధ్యాత్మికత అంటారు. ఇదే ఒక్క మాటలో దీని తాత్పర్యము. నా జ్ఞాపికల్లో (Notes) మరోచోట దీన్ని గురించి విపులంగా వ్రాసినాను.

ఆకాంక్ష అంటే ఏమి ?

ఇది రెండు విధాలు. ఒకటి అత్యధమం, మరొకటి అత్యున్నతం. అత్యధమరకంలో స్వభావం పొంగిపొర్లుతూనే వుంటుంది. ప్రారంభ దశలో ఇది చాల ఉపయోగకరం. ఆకాంక్షలోని అత్యున్నతరకం, నిన్నటిదినం స్వామి వివేకానంద "చెక్కలో నిక్షిప్తమై వున్న అగ్ని" అంటూ ఇచ్చిన ఉదాహరణ వంటిది. అసలు విషయం: వ్యక్తి తనకు తాను అంతరంగంలో ప్రేమజ్వాలతో వెలిగింపబడవలెను. అంతరంలో ఏ విధమైన వుద్వేగము వుండరాదు. ఆకాంక్షకు నిజమైన అర్థం బంధం (attachment). ఎంత తొందరగా సంబంధం ఏర్పడుతుందో అంత తొందరగా, ఎక్కువగా బంధం బలపడుతుంది.

"భగవదన్వేషణ అంటే ఏమి?" మొదటి తరహా అన్వేషణలో అంతా మత్తుగా వుంటుంది. అంటే అతని నిజస్థితి అని నా అర్థం . ఆ తరువాత రెండవ తరహా అన్వేషణ ప్రారంభమౌతుంది. మొదటి రకపు అన్వేషణ చాల అరుదుగా అగుపిస్తుంది.

ప్రయత్నించినా సరే విడిపోనంత గాఢంగా పరమాత్మునితో లంకె ఏర్పడి వుంటే ఆ వ్యక్తికి భగవంతునియందు నమ్మకము బల పడినదని చెప్పవచ్చును. ఆ విధంగా విడగొట్టగల శక్తి తనకు లేదనే భావించవలెను. అటువంటి శ్రద్ధను వృద్ధి చేసుకోవలెను.

ఆయన (పరమాత్మ), సహాయము తప్ప మరేది మన దృష్టిలోనికి రాని స్థితియే ఆశ్రితత్వము (Dependence).

అన్ని పరిస్థితులలోనూ సంతోషంగా ఉండడం కృతజ్ఞత. తన్ను తాను ఎట్లా మరవలేడో, అట్లే ఆయనను (పరమాత్ముని) జ్ఞప్తి యందుంచుకొనుటలో పొరపాటు పడకుండుట, అన్ని పరిస్థితులలోను సంతృప్తిగా వుండి, అంతకంటే మంచి స్థితిని ఊహింప కుండుట దయాగుణము (Gratitude).

వాంఛ : భవగంతుని వినా మరి దేనిని కోరకుండుట. నెమ్మదితనము లేకుండుట (Restlessness) : ప్రేమ యొక్క నిజతత్వాన్ని (మూలాన్ని ) చేరేవరకు విశ్రమింపకుండుట. ఇది దాని అర్థం. ఇక దాని నిర్వచనం : హృదయంలో అది తప్ప (ఆధ్యాత్మిక సత్యతత్వం) మరేవిధమైన భావనా తరంగాలు లేకుండుట.

లోకం (The world) : ప్రతీకారేచ్ఛ కలిగివుండే మనుషులుండే స్థలం

పర లోకం (The other world) : ఎక్కడైతే వ్యక్తులు తాము ఇతరులపై ఆధారపడియున్నామనిగాని, ఇతరులతో బంధం కలిగి వున్నామనిగాని భావన చేయరో, ఆ ప్రదేశం.

స్వామి వివేకానంద : ఈ లోకాన్ని గూర్చి 'ఒకరిపై ఒకరు ఆధార పడి యుండుట' అనే భావన పూజ్య లాలాజీది. దీనికి వ్యతి రేక మైనది యితర లోకం. ఇవి రెండూ లేక పోవడమే స్వర్గం. నా దృష్టిలో స్వర్గం అంటే ఆ స్థితే.

“భగవంతునిలో (ఆ మూలములో) కాంతిరహిత భాగ మేమాయ. కాంతివంతమై నభాగం పురుషుడు. దీపంలో వెలుగుతున్న భాగం పురుషుడు. చీకటిభాగం మాయ. మండుచున్న ఆ కేంద్రబిందువునుచేరడానికి నీవు ఈ వెలుగుగుండా ఈదవలసివున్నది. ఎక్కడ ప్రకాశం అంతమౌతుందో అక్కడ చీకటి మొదలౌతుంది. (అవి రెండు అక్కడ క్షితిజమును ఏర్పరుస్తాయి). దీనిని స్థూలరూపంలోవుండే మాయ అంటారు. అం టే, ఎక్కడ కాంతి ఒక్కుమ్మడిగా గాక , కొద్ది కొద్దిగా వ్యాపిస్తుందో అది అని నా అర్థం".

"సాధారణంగా ప్రజలు ఒక పెద్ద వలయంలోని ఈ భాగంలో మూయబడి వుంటారు. మండుచుండే ఆ బిందువునుండి గురువు వెలుగును తెచ్చి ఈ వలయాన్ని కాంతివంతం చేస్తాడు. దీనికి చాలకాలం పట్టవచ్చు. ఒక ప్రశ్న వుదయిస్తుంది. ఈ వలయంలో మూడవ భాగంలో వున్న గురువు అట్టి కాంతిని ఎక్కడనుండి తెస్తాడు ? అని. ఆయన ఈ మండే బిందువుకు దగ్గర్లోనే వుంటాడు. అక్కడినుండే కాంతిని నేరుగా తెచ్చి అంధకారపు పొరలను పారద్రోలుతాడు”. నా మర్యాదపట్ల లాలాజీ, స్వామి వివేకానంద సంతృప్తిని చెంది నన్నాశీర్వదించినారు.

**16-3-1945**: గురువును అత్యంతంగా ప్రేమించడంద్వారా సమస్తమునూ సాధించవచ్చునని స్వామి వివేకానంద అన్నారు.

**17-3-1945**: చైతన్య మహాప్రభువు తమ శక్తులను నాకు అనుగ్రహించి, నేను ఆధ్యాత్మిక కార్యంలో ఒంటరివాడినని అనుకోనక్కర లేదన్నారు. మన సత్సంగ్ వల్ల ఏమీ లాభం తనకు కలుగలేదని, గురువును దేవునిగా పూజించడం అసంబద్ధమనీ, వేదసారమైన రామాయణాన్ని పారాయణంచేస్తే తనకు ఆనందం కలుగుతుందనీ, ఇంకా ఏమేమో మాట్లాడిన అభ్యాసి పై నిన్న నేను ఉద్రేకపడడానికి తానే కారణమని చైతన్యులు అన్నారు. నేను అతనిపై విరుచుకపడి, రామాయణాన్ని పారాయణం చేయడం ఇంద్రి యాలకు తృప్తినిస్తుంది, కాని ఆధ్యాత్మిక సాధన ఇంద్రియాతీత మని అతనికి తగిన సమాధానమిచ్చినాను. దీనిపై చైతన్య మహా ప్రభువు నన్నెంతో పొగడి, తన ఆశీస్సులను నా పై గ్రుమ్మరించినారు.

**18-3-1945**: నేను స్వయంగా వారి పాదాలవద్దకు చేరడానికి చాల ముందుగనే నన్ను తనవద్దకు ఏ విధంగా రాబట్టుకున్నదీ పూజ్య లాలాజీ వ్య క్తముచేసినారు.

"ఒకసారి నీ రూపం నాకు కనపడింది. నాకు తగిన వారసుడు కావాలని నేను చేసిన ప్రార్థన ఫలితంగా యిది సంభవించినది. దీన్ని ముందుగా గ్రహించి, నీవు నా దగ్గరకు ప్రత్యక్షంగా రాక ముందే నిన్ను నా వైపునకు రాబట్టుకున్నాను. ఈ పేడిని నీవు కూడ పూర్తిగా అందుకోవలెనని, మొదట్లో నిన్ను నేను నిర్లక్ష్యం చేసినాను. నీవు నా దగ్గరకు ఏదో ఒకనాడు తప్పక వస్తావని నా గట్టి నమ్మకము. ఆ పని తొందరగా కావాలని నేను నిన్ను నా వైపు నకు లాగడానికి మొదలు పెట్టినాను. ఆ క్షణం నుండే నీ స్థితి మారడము ప్రారంభించినది. దీనికి సంబంధించి నిజ నిరూపణలు (Verifications) నా గురు దేవులనుండి నాకు వస్తుండేవి. నీవు ధనవంతుడు అనే భావన నా మనస్సును తరచుగా బాధించేది. అందువల్ల నిన్ను నేను ప్రతిక్షణం గమనిస్తూ వచ్చినాను".

నా కారణ శరీరంతో తాను పని తీసుకుంటున్నా నని స్వామి వివేకానంద తెలియచేసినారు. సూక్ష్మశరీరాన్ని బయటకు తీసి, ప్రాణమిచ్చి, దానికి తగిన ప్రాణాహుతి ఇచ్చి, దానితో ఏ పనినైనా చేయించే క్రొత్త ప్రక్రి యను కనుగొన్నా ను.

ఈ నూతన ప్రక్రియపట్ల అగస్త్యముని నన్ను అభినందిస్తూ "ఇది మంచి అన్వేషణ. నాకు అనేక శాస్త్రాలలో జ్ఞానం వున్నది. అదంతా నీకు సరియైన సమయంలో ఇస్తాను" అన్నారు.

"విశిష్ట మహావ్యక్తి" (Special Personality) ఎవరు? అనే ప్రశ్నకు శ్రీకృష్ణభగవానునిసమాధానం: "ఒక ప్రత్యేక పనికోసం, ప్రకృతి నుండి విశిష్టశక్తి అవతరించి విశిష్టవ్యక్తి ద్వారా రహస్యంగా తన పనిని సాధిస్తుంది. ఆ విశిష్టవ్యక్తి అవతారపురుషుని హోదా కలిగి వుంటారు. సమయము వచ్చినపుడు ప్రతి కణంలోని శక్తులు అతని ఆదేశాలననుసరించి పనిచేస్తాయి".

సమయం రాత్రి గంll 10-30 ని.లు : ఫతేఘడ్ లోని భండారాలో అనుసరించే విధానాన్ని గూర్చి సిలోన్ ఋషి అడిగితెలుసు కున్నారు. ఆ విధానాన్ని గూర్చి నేను తెల్పిన వెంటనే, వారు భండారా సమయంలో నన్నంటి పెట్టుకొని వుండవలసిందిగా తనకు శ్రీకృష్ణ భగవానుని ఆదేశమైనట్టు తెలియచేసినారు.

సమయం రాత్రి గంll 11.30 ని. తనను కూడ భండారా సమయంలో నా వెంట వుండవలసినదిగా ఆదేశమైనదని అగస్త్యఋషి తెలియచేసినారు.

**19-3-1945**: భండారా సమయంలో నాతో వుండవలసిందిగా అందరు ముక్త జీవులకు తాను ఆదేశాలు యిచ్చినట్లు స్వామి వివేకానంద తెలియచేసినారు.

పూజ్య లాలాజీ కోరిక మేరకు నేను మధుర రక్షకునికి ప్రాణాహుతి ఇచ్చినాను. అతడు చాల సంతోషపడినాడు.

నాలో ఉద్భవించే ప్రతి ఆలోచన లేదా కోరిక , అది మంచిదైనా, చెడుదై నా, తాను నెరవేరుస్తానని పూజ్య లాలాజీ హామీ యిచ్చినారు. తన వారసుడుగా నన్ను ఎన్నిక చేసే విషయంలో నాకు చాల కఠిన పరీక్షలు పెట్టబడినవి. వాటన్నింటిలో నేను కృత కృత్యుడనయ్యానని వారు అన్నారు. నేను బహుమతి కోరితీరవలెననీ పూజ్య లాలాజీ బలవంతపెట్టగా, నేను, "ఈ లోకం ఉండేంతవరకు మీ పవిత్ర నామము సూర్యునివలె ప్రకాశించు గాక !" అని వేడుకున్నాను.

నన్ను పూజ్య లాలాజీ పరీక్షించినంతగా నేను నా జీవిత కాలంలో ఎవరినీ పరీక్షించవలదని సలహాయిస్తూ, “నా వద్ద నేను ఏమీ మిగుల్చుకో లేదు అని ప్రమాణం చేస్తు న్నా ను. నాకున్నదంతా నీకు ఇచ్చి వేసినాను. ఈ దినం నుండి నన్ను నేను నీకు కుదువ పెట్టుకున్నాను. నా దగ్గర ఏమీ మిగలలేదు. ఏయే సంపదలు కలిగియుండవచ్చో, అవన్నీ నీకు బహుమతిగా ఇవ్వబడినవి. “నేను నీకు ఏమి యివ్వమంటావు' అని నేను నిన్ను అడిగినప్పుడు, 'ఎప్పటివలెనే మీ కృప చాలు' అని నీ సమాధానం. నీ వేడికోలుకు నాకు చాల సంతోషమైనది” అని అన్నారు పూజ్య లాలాజీ.

పూజ్య లాలాజీ నన్ను పరిపాలనాశ క్తి గా రూపొందించినారని స్వామి వివేకానంద అన్నారు. అందుకు నేను, “ఈ బానిసను రాజ సింహాసనముపై కూర్చో పెట్టినా, రాజరికపు అధికారాలు వున్నా, వీని స్థితి బానిస స్థితిగానే వుంటుంది”, అనగానే ఈ మాటలకు పూజ్య లాలాజీ మహదానందం పొందినారు.

**20-3-1945**: నేను జీవించి యున్నంతవరకు పై లోకాలకు వెళ్ళే వుద్దేశం తనకు లేదని, ఈ లోకంలోనే చాలవరకు వుంటానని పూజ్య లాలాజీ అన్నారు.

నా జీవితకాలం పొడిగింపబడే అవకాశమున్నదని, నేను రాత్రింబవళ్ళు పని చేయవలసి వుంటుందని, నా ఆరోగ్యాన్ని కాపాడడానికి రెండు, మూడు గంటల నిద్ర చాలునని స్వామి వివేకానంద అన్నారు.

"ఖచ్చితంగా చెప్పాలంటే నీకు విశ్రాంతి అవసరం లేదు. నీ ఆత్మ శరీరంతో సంబంధాన్ని వదులుకొన్నది. స్వార్ధ ప్రయోజనాలకై ప్రక్షిప్తములుగా చేయబడిన వేదాది మహా గ్రంథాలకు సరియైన భాష్యం నీవు చెప్పవలసి వున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే నీవు కొత్త ప్రపంచాన్ని సృష్టించవలెను" అన్నారు.

**21-3-1945**: నాకు పూజ్య లాలాజీ పట్ల, వారికి నా పట్ల గల ప్రేమను స్వామి వివేకానంద మెచ్చుకున్నారు. “నా జీవితం లో ఇటువంటిది మరొకటి చూడ లేదు. దేవునికోసం ప్రజలు తమ ఇండ్లను వదిలేస్తారు. కాని లాలాజీ నీ కోసం తన అసలు గృహాన్ని వదిలేసినారు. ముక్తాత్మల నుండి మనము ఆశించగల మహోన్నత త్యాగం ఇదే".

శ్రీ కృష్ణ పరమాత్మ : "ఆధ్యాత్మికతకు అర్హతగల వ్యక్తులు రెండు రకాలు. అవి : అత్యున్నత లేక అత్యుత్తమ మరియు మధ్యరకం. అత్యధములు కూడ వున్నారు. వారిని స్వార్ధపరులు అంటారు. ఆ పరమాత్మ స్మృతి కలిగి ఆయనకై ప్రేమతో పరితపించే వారు అత్యున్నతులు. తన ప్రేయసి (ప్రేమికుని) కై ప్రేమతో పరితపించే వారు మధ్యరకం. అత్యధముల ప్రస్తావన మనకు వద్దు. వారి సంగతి అందరకు తెలిసినదే. ఈ మూడు రకాలకు చెందని వ్యక్తి కూడ వున్నారు. అట్లాంటి వారు జన్మించడం బహు అరుదు. కొన్ని వేల సంవత్సరాలకొకరు, కాలావసరాన్ని బట్టి జన్మిస్తారు. అతనికి అతనే సాటి. భగవదాదేశాల మేరకు అట్టి వ్యక్తి ఒకరు జన్మించే వున్నారు. దానికి నీవే తార్కాణము. అధములను చాల చెడ్డవారు అనవచ్చును. వారికి ఆధ్యాత్మిక లాభం కలుగదు మూర్ఖులు ఈ కోవలోనికి వస్తారు”.

స్వామి వివేకానంద:“పైన చెప్పిన అత్యుత్తమలు లేదా అత్యధిక అర్హత కలవారు సాధారణంగా కనిపించరు. అట్టి అధికారిజన్మించగనే ఆ మూలములోవసించు మహాత్ములందరితోను సంబంధం కలిగి వుంటారు. లాలాజీ దీనికి తార్కాణము”.

పూజ్య లాలాజీ : “కొన్ని యుగాలు గడచినా మరలా ఇటువంటి కాలంరాదు. మజ్ను తనఇంటికి అడవిని తరలిస్తే, నేను నా యింటినే అడవిగా మార్చినాను. ప్రేమలో అత్యున్నత స్థితియేది ?”

తరువాత వారు 'యక్స్ ' అనారోగ్యాన్ని బాగుపరచే ప్రక్రియను బయట పెట్టినారు. నేను వారి మహాసమాధికంటే ముందుగా వారిని కలసివచ్చిన తర్వాత అనారోగ్యంతో బాధపడినపుడు, ఈ ప్రక్రియనే నాపై ప్రయోగించడం జరిగిందని వారు తెల్పినారు.

**22-3-1945**: సమయం ఉదయం గం. 10-20 నిIIలు: శ్రీకృష్ణ పరమాత్మ నాకు ప్రసాదించవలసినదిగా పూజ్య లాలాజీ వారికిచ్చిన ఒకానొక శక్తి ని ఈ సమయంలో వారు నాకు ప్రసా దించి దానితో శాశ్వత బంధం ఏర్పరచినారు. ఇది ప్రత్యేక బహుమానమని, దానిని నా జీవితకాలములో నేనెవరికీ బదిలీ చేయరాదని స్వామి వివేకానంద తెలియ జేసినారు. నేను నాలో పెద్ద మార్పును గమనించినాను. ఈ దినం నేనెవరికీ ప్రాణాహుతి ఇచ్చుటకు అనుమతింపబడలేదు. ఇతరుల విషయంలో మనసా, వాచా, కర్మణా నేను మంచినే భావన చేయాలని హెచ్చరిక చేయబడినది.

**23-3-1945**: ఫలితానికి లెక్క చేయక దారిలో ఎదురయ్యే అన్ని అడ్డంకులను తాను పూర్తిగా తొలగిస్తానని స్వామి వివేకా నంద అన్నారు. నా ఆధ్యాత్మిక కార్యానికి హానికలిగించే, పనికి రాని వాటి నాశనాన్ని చూడడానికి నేను తయారుకావాలని కూడ వారు అన్నారు.

**24-3-1945**: శ్రీకృష్ణ పరమాత్మ: "ప్రస్తుతం మొత్తం ప్రకృతి అంతా ప్రవహిస్తూంది. కృష్ణానది వరదయై ప్రవహిస్తూంది. ప్రతి క్షణం శక్తులు క్రిందికి దిగుతూ వుండవలెనని ఆదేశమైనది. మీ గురుదేవుల శక్తి వల్ల , ఈ శక్తులనన్నింటిని నీలోనికి గ్రహించి తట్టుకోగల విధంగా నీ హృదయము శక్తి వంతము చేయబడినది”.

సమయం సాయంత్రం గంII 8-24 నిలు : ఈ సమయములో ఆ మూలము నుండి ఒక సూత్రము లేదా శ క్తి ప్రవాహము క్రిందకు రావడానికి ప్రారంభించినదని, నా జీవిత కాలమంతా ఇట్లే వుంటుందనే హామీ వుందని పూజ్య లాలాజీ తెలియ జేసినారు. రాధాజీ, స్వామి వివేకానంద, చైతన్య మహా ప్రభు — వీరు దీనిపట్ల తమసంతోషాన్ని వ్యక్తపరచినారు.

**25-3-1945**: “యస్” కు ఆయన గురువుతో గల సంబంధాలు తెంపి వేయవలసినదిగా ఆదేశ ములు అందినవి. ఇంతవరకు ముక్తాత్మలచేత నేను అనేక పరీక్షల పరంపరకు గురిచేయబడినాను. పూజ్య లాలాజీకి నేను ఈవిధంగా మొర పెట్టుకున్నాను ; "ఎంతైనా నేనూ మనిషినే కదా ? అడుగడుగునా నేనూ తప్పులు చేయవచ్చును. తమరి ఘనమైన కృపవల్లనే నేనీ పరీక్షలలో విజయం సాధించగలిగినాను. ఇప్పుడు పరీక్ష  అంటేనే నా హృదయం వణకుతున్నది. ఇక పరీక్షలలో కృతకృత్యుడు కాగల శక్తి నాకు లేదు. ఇక మీదట జరిగే పరీక్షలలో, పాపము శమించు గాక , నేను కృతార్థుడను కాలేక పోతే.... ఇంతకంటే నేనేమి మాట్లాడను”.

నేను పూజ్య లాలాజీ గారి పేరును అమరము చేసినానని పూజ్య లాలాజీ మెచ్చుకోలుగా అన్నారు. ఫతేఘడ్ భండారా జరిగే కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండవలసినదని హెచ్చరిక చేయబడినది.

స్వామి వివేకానంద : నీకు “విశ్వసృష్టికర్త” పదవి ఇవ్వబడినదని నాకు ఇప్పుడే తెలిసినది. దీనినిగురించి నీ గురువుగారు విశదికరిస్తారు చూడుము. ఇదేదో సాధారణ పదవి కాదు. ఈ ప్రపంచంలో ఎవరూ దీనిని సాధించ లేదు. పరీక్షల్లో నెగ్గిన ఫలితంగా

శ్రీకృష్ణ పరమాత్మ నీకిచ్చిన కానుక యిది. ఇప్పుడు బహిర్గతమయ్యే ప్రకృతి శక్తులు నేరుగా నీ ఆదేశాల మేరకు పనిచేస్తాయి. ఈ శక్తులంటే నా అర్థం - బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు. జీవితము చాలించిన తర్వాత కూడ నీవు ఇదేపని కొనసాగిస్తావు. నీకు మరొకటి కూడ, రాధాజీ నుండి కానుకగా యివ్వబడినది. అదేమిటంటే: నీవు శరీరం వదలిన తర్వాత పునరుత్థానానికై కాచుకొనక నేరు గా ఆ అనంతములోనికి, పరమాత్మ అని అంటావే, దానిలోనికి నీవు వెళ్ళిపోతావు. అసాధ్య మై న దీనిని నీ కొరకై రాధాకృష్ణులు సాధ్యం చేసినారు. శరీరం వదలిన తర్వాత నీవు వెళ్ళవలసిన మార్గం సుగమం చేయబడినది. నీ గురువుగారు తన జ్ఞాపిక లలో ఒక చోట అన్నట్లు, నీ కారణశరీరం అప్పుడే విముక్తమయినది. నిజానికి ఇదంతా మొదట్లో నీ గురువు గారు వేసిన పునాది ఫలితంగా నీవు ఈ ప్రస్తుత స్థితిని అనుభ విస్తున్నావు.

తను జీవించియున్నప్పుడే తనకివన్నీ తెలుసునని పూజ్య లాలాజీ అన్నారు. ఇంత ఉన్న తమ స్థితిలో వున్నా నేను నా గురు దేవు లను వదలనందుకు, నా వినయనిష్ఠకు తాను సంతృప్తి చెందినానని శ్రీకృష్ణ పరమాత్మ అన్నారు. ఇది నా చిత్తవృత్తుల కే పరీక్షకు అని, ఫలితము పట్ల చాల సంతృప్తి పడినానని అన్నారు. ఇంకా తమ మాటలను కొనసాగిస్తూ, “గురువును ఎట్లా గౌరవించాలో ఇతరులు నీ దగ్గరినుండి నేర్చుకోవలెను. నిజంగా ప్రేమికుడు తన ప్రేయసిని తప్ప మరి దేనినీ గమనించడు, అదే తన సర్వస్వము అనుకుంటాడు” అన్నారు. పై దాని సారాంశమేమంటే నాకివ్వబడిన అత్యుత్తమ బహుమానము : నా పూజ్య గురుదేవులు లాలాజీ నాతో ఎల్లప్పుడు ఉండడం, వారిని నిరంతరము చూచే అదృష్టము నాకు కలగడం. నాకింతకంటే కావలసిన దేమున్నది ?

**26-3-1945**: శ్రీ కృష్ణ భగవానునిచే మరొక కానుకగా మరొక శక్తి నాకు దత్తము చేయబడినదని తెలియ జేయబడినది.

నాశ నము చేయబడవలసిన వ్యక్తుల పేర్లను పూజ్య లాలాజీ సూచించినారు. పూజ్య లాలాజీ : “మహాపరిషత్ స్థితికంటె తక్కు వైన ఏ స్థితినుండై నా అభ్యాసికి పతనం సంభవించవచ్చు. కాని సాధారణంగా అది జరుగదు. కాని అభ్యాసియే నాశనం చేయబడవచ్చు. మహాపరిషత్ స్థితికి అతీతుడైన వాడు, ఆ అనంతత్వంతో సంబంధ మేర్పరచకొని, అందులో చెప్పుకోదగినంతగా ఈదినవాడు మాత్రమే ఈ నాశన కార్యాన్ని చేయగలడు. కాని మహాపరిషత్ స్థితిని చేరిన వాడు నాశనము కాబడడు, దానికి మారుగా అతనిని నాశనము చేయాలనుకునే వాడే అతనిలోనికి జారుకుంటాడు. అంటే నాశనము చేయాలనుకునేవాని శక్తి దానంతటదే, నాశనము చేయబడే వాని ప్రమేయం లేకుండగనే అతని శక్తితో ఏకమౌతుంది”.

స్వామి వివేకానంద : “నీవు ఏమి చేయాలనుకున్నా, ఏది చేయబడాలనుకున్నా, అవన్నింటిని సాధ్యమయేటట్లు చేసే విధి మా అందరిదీ అని నీకు మరొకసారి హామీ యిస్తున్నాను. ఇటు చూడుము ,నీవు పరిపాలకుడవు. నీవు నీ గురువుగారిని వారి భావాలే నీ భావాలు కావాలని ప్రార్థించినావు. కొంచము ఆగుము. శ్రీకృష్ణ పరమాత్మ నుండి నీకు సమాధానం వస్తుంది”.

శ్రీకృష్ణ భగవానుడు : “నీ ప్రార్థన అంగీకరింపబడినది. భవిష్యత్తులో కూడ ఇట్లే జరుగుతుంది”.

తాను అనుకున్న ప్రార్థననే నేను చేసినానని అంటూ పూజ లాలాజీ నా వీపు తట్టినారు. నా ప్రార్థన : “ఇప్పటివరకు నేను నా గురువుగారిని వదల లేదు. భవిష్యత్తులో ఆ విధంగా చేయాలనే తలంపు నాకు కలుగకుండునుగాక”. రాబోవు తరాలలో తన పేరు వలెనే, నా పేరుకూడ అమరమగుగాక యని వారు ఆకాంక్షించి నారు. “పున్న మినాటి చంద్రునివలె నీ కీర్తి ప్రకాశించుగాక ! నీ సంతతి సద్గుణవంతులగుదురుగాక. నీ శారీరక, ఆధ్యాత్మిక సంతతిని నేను ఆశీర్వదిస్తున్నాను. నీ గృహము ఆధ్యాత్మికతకు

శాశ్వత నిలయమగుగాక, మనిద్దరి పేరు ప్రఖ్యాతులు శాశ్వతమొనర్చగల వారు నీ సంతతిలో ఉద్భవించుగాక! పరమాత్మ కృప నీ పై సర్వదా ప్రసరించుగాక. నేను మరొక విషయం కూడ తెలియచేస్తున్నాను. భగవంతుడు దానిని నెరవేర్చుగాక. ఏ నేల పై నీవు కాలు పెట్టినా, ఏ ప్రాంతంగుండా నీవు పయనించినా అవి సుగంధాన్ని విరజిమ్ముగాక . నీవు ఎక్కడకు వెళ్ళినా అక్కడ నీదై న ఒక గుర్తు చెరిగిపోని విధంగా ఏర్పరచెదవుగాక. నీతో కలసి ఉండేవారికి సుఖ సంతోషాలు కలుగుగాక. వారు దారిద్ర్యము దరికే రాకుందురు గాక. ఈ ఆశీస్సులన్నీ వట్టిపోవనీ, భవిష్యత్తులో సంభవిస్తాయని తెలుసుకొనుము" అని అన్నారు పూజ్య లాలాజీ.

ఇంచుమించు ఇవే పదాల్లో ఈ ఆశీస్సులనే శ్రీకృష్ణ పర మాత్మ, స్వామి వివేకానంద నా పై కురిపించినారు.

**27-3-1945** ఉదయం 11.45: మరొకశక్తి నాలో కలసి పోతున్న అనుభవం కలిగినది. స్వామి వివేకానంద ఈ ఉపదేశాన్ని ఇచ్చినారు : "శిష్యులను తనకంటే తక్కువ వారని భావించే వ్యక్తి తప్పు చేస్తున్నాడు. వారిలో కూడ ఆత్మవున్నది. కాబట్టి వారు కూడ గురువుతో సమానత కోరే హక్కువున్నది. అడ్డంకులుగా నున్న తెరలుమాత్రమే తొలగింపబడవలెను. అందుకోసమే శిష్యుడు గురువువద్దకు వస్తాడు. ఆ శిష్యునికి సేవచేసే అవకాశం శిష్యుడే గురువుకు ఇచ్చినాడు కాబట్టి, ఒక విధంగా చూస్తే గురు శిష్యునికి ఋణపడి వుంటాడు. కాబట్టి గురువు ఎప్పుడూ శిష్యులను తనకంటే తక్కువ వాళ్ళని భావించరాదు. ఈ సూత్రానికి కట్టుబడి యుండని వాడు తన కర్తవ్యాన్ని తాను నెరవేర్చనట్లే. ఉదాహరణకు నీ గురువు పూజ్య లాలాజీ నే తీసుకొనుము. ఈ విషయంలో ఆయన అందరికీ మార్గదర్శి. మీరందరూ ఆయనను అనుకరించాలి".

ఇంకా మాట్లాడుతూ స్వామి వివేకానంద : "నీ జీవితం ఇప్పుడు ఆపదలో వున్నది. 'ఎ 'ఇంట్లో తప్ప మరెక్కడా నిన్ను భోజనము చేయనివ్వను. దుకాణాల్లో నీవేది కొనరాదు. దుకాణాల్లోని వస్తువులు కొనే పనికి సేవకులను నియోగించకుము. నీవు నిద్రస్తున్నప్పుడు, ఎవరైనా మేల్కొని అతి జాగరూకులై వుండవలేను. నీవు లాలాజీ వారసుడు కానున్నావని అప్పుడే ప్రజలు పసికట్టినారు. నీవు ఎక్కడున్నా నీ స్థానం అందరి మధ్యలో వుండవలెను. ఏ సమయంలోనైనా నీవు ఒంటరిగా వుండరాదు. అవసరమైన ఇతర జాగ్రత్తలు కూడా తీసుకోవలెను. నీవు మాట్లాడుతున్నప్పుడు, లేదా సత్సంగము నిర్వహిస్తున్నప్పుడు నీ వెనుక ఎవరైనా నిలబడి అప్రమత్తంగా వుండవలెను. భండారాలో నీవు ప్రాణాహుతి ఇస్తున్నప్పుడు కళ్ళు తెరుచుకునే వుంచవచ్చును. నిన్ను ప్రేమించే వారు సత్సంగ్ కు గుంపులో కూర్చోనవసరము లేదు".

స్వామి వివేకానంద చెప్పిన జాగ్రత్తలు తప్పనిసరిగా అనుసరించాలని పూజ్య లాలాజీ స్థిరపరచినారు.

**28-3-1945**: పూజ్య లాలాజీ వారి కార్యంలో నాది పై చేయి కారాదని భావించే వారు కొందరు ఫతేఘడ్ లో వున్నారని స్వామి వివేకానంద అన్నారు. కృష్ణ భగవానుడే పని చేపట్టినాడని ముక్తాత్మలన్నీ ఆయన నాయకత్వంలో పనిచేస్తున్నాయని కూడ తెలిపినారు. తనచేత నా కివ్వబడిన అధికారాలను ఎవరైనా బలవంతంగా గ్రహించడానికి ప్రయత్నిస్తే పూజ్య లాలాజీ సహించరని కూడ స్వామి వివేకానంద అన్నారు.

**29-3-1945**: ఒక దినమంతా పాలు మాత్రమే ఆహారంగా తీసుకోమని స్వామి వివేకానంద సలహా యిచ్చినారు. బాగా పండిన పండ్లు తీసుకోవడానికి అనుమతింపబడినది.

“నీకేదైనా శక్తినిస్తే, దానిని పరిశీలించి అనుభూతిపొందే నీ సామర్థ్యాన్ని నేను అభినందిస్తున్నాను. నేను నీకు నిజం చెప్పు చున్నాను. మా ఆలోచనలు, ఆచరణలు, మొదట సూక్ష్మతరంగాల రూపంలో, దీనిసే శృతి అంటారు, నీ లోనికి సేరుగా ప్రవేశిస్తు న్నాయి. తరువాత వాటికి పదరూపం ఏర్పడుతుంది. ప్రాచీన కాలంలో ఋషులు ఈ శృతినే గ్రహించేవారు. కాని నీ విషయం వేరు. నీవు రెండింటిని ఇంచుమించు ఒకేసారి, అతితక్కువ వ్యవధిలో గ్రహిస్తున్నా వు". అన్నారు స్వామి వివేకానంద.

గౌతమ బుద్ధుడు నా అంతరంగంతో సంబంధ మేర్పరచు కొని తాను అనుసరిస్తుండిన శిక్షణాపద్ధతి మన లాలాజీ మహరాజ్ వారి పద్ధతి వంటిదేనన్నారు. “ఇది సనాతన పద్ధతి. కానీ ప్రజలు దీనిని మరచిపోయినారని అన్నారు.

**30-3-1945**: ఫతేఘుడ్ వెళ్ళవలసిందిగా ఆజ్ఞ అయినది. తనతో తగినంత సమన్వయం యేర్పడి వుంటే తప్ప నేనేం చేస్తే దాన్నంతా యితరులు అనుకరించరాదని పూజ్య లాలాజీ సలహా యిచ్చినారు.

**31-3-1945**: ఈ దినం ఫతేఘుడ్ లో భండారా: సమయం ఉదయం 8-40 : పూజ్య లాలాజీ వారి ఆదేశాల మేరకు పూజ్య లాలాజీ వారసుడు షాజహాన్ పూర్ కు చెందిన బాబు రామచంద్ర అని సత్సంగ్ లో రామేశ్వర ప్రసాద్ (ధృవాధిపతి) చేత ప్రకటన చేయబడినది.

**1-4-1945**: ప్రజలు పాతపద్ధతులకే కట్టుబడి యుండకుండు నట్లు చేయుటకు, నా ఆధ్యాత్మిక సోదరులకు పని యివ్వడంలోను, శిక్షణా పద్ధతులలోను కొంతమార్పు తప్పక చేయబడవలెనని స్వామి వివేకానంద సూచించినారు.

**3-4-1945**:దక్షిణ భారత్ కు చెందిన తదుపరిపని (followup work) పూర్తి చేయడానికి ఒక సంవత్సరం గడువు యివ్వబడినది. సత్సంగ్ కు సంబంధించిన నిర్మాణాత్మక కార్యక్రమాన్ని తయారు చేసి, దానిని అమలుపరచే పనిని చేపట్టవలసినదిగాను, ఈ పనిని స్వామి వివేకానంద మార్గదర్శక త్వంలో పనిచేయునట్లుగా ఒక నోక వ్యక్తి కి అప్పగింప వలసినదిగా ఆదేశ మైనది. మరొక మారు దక్షిణ భారత్ ను పర్యటించవలసినదిగా సలహా యివ్వబడినది..

**5-4-1945**: మన సోదరులు (సహచరులు) నా మాటను పవిత్రమై నదిగాను, దివ్యమైనదిగాను గ్రహించాలని, దానికి తగినట్లుగా హృదయ పూర్వకంగా కర్తవ్యాన్ని నెరవేర్చాలని పూజ్య లాలాజీ మహరాజ్ అన్నారు. .

**6-4-1945**: గతంలో అనుసరించిన ధ్యానపద్ధతులను, ప్రస్తుతము మన సత్సంగ్ లో ప్రవేశ పెట్టాలనుకున్న పద్ధతిని గూర్చి కొన్ని ముఖ్య సూచనలు చేయబడినవి. .

**11-4-1945**: నా శరీరంలోనే వుండిపోయి కార్య సాఫల్యాన్ని సాధించాలనేదే తన అభిప్రాయమని పూజ్య లాలాజీ తెలియ చేసినారు. దీనికి తగిన పాత్రగా నన్ను తాము తయారుచేసి యున్నామని అన్నారు. ఇది చాల కొత్తవిషయము. డెహ్రాడూన్ ఎక్స్ ప్రెస్ లో హరిద్వార్ కు బయలు దేరినాను.

**12-4-1945**: (హరిద్వార్ - కుంభ.)

పూజ్య లాలాజీ వారి ఆదేశాలు : “ఇక్కడి అన్ని ప్రదేశాలు పవిత్రీక రించుము. ఇక్కడి భూమి నుండి కూడ స్థౌల్యత ను తొల గించుము. నీవు సాధువులతో కలసి మెలసి తిరగవచ్చు. ఏప్రిల్ 14 న హరిద్వార్ వదలి ఢిల్లీ చేరుము. ఢిల్లీలో చేయవలసిన పని

చాల వున్నది". రాత్రి గం॥ 10-30 ని॥లు సమయంలో లాలాజీ ఈ విధంగా అన్నారు. "రేపు ఉదయం 8-00 గం॥లకు నీ పని స్నానఘట్టము వద్ద. అక్కడ నీవు కనీసం ఒక గంటైనావుండాలి. హరిద్వార్ లోని స్థూల్యత అంతా తొలగింపబడినది. పగటిపూట హరిద్వార్ ను వెలుగుతో నింపుము. రాత్రి పూట... నాశన కార్య క్రమాన్ని చేపట్టుము. .

**13-4-1945**: (కుంభ మేళా దినం). నేను ఢిల్లీ కి వస్తున్నా ననే వార్త పంపబడినదని, అక్కడకు నేను ఏ దినం, ఎప్పుడు వస్తు న్నది తెలుసుకునే దానికి అక్కడి ప్రతియొక మహాత్ముడు ఉత్కం ఠంతో అడుగుచున్నారని పూజ్య లాలాజీ తెలియ జేసినారు.

నేను రేపు సాయంత్రం బయలుదేరాలని, అక్కడ వున్నంత వరకు హరిద్వార్ ను వెలుగుతో నింపుతూనే వుండాలని ఆదేశమైనది. ఒకటి రెండు చోట్ల చేసినట్లుగా, నేను మొత్తం శక్తిని తక్షణమే ఆకర్షించరాదని హెచ్చరిక చేయబడినది.

ఢిల్లీ రక్షకదివ్యాధికారి నారాక తేది, కాలాన్ని గూర్చి మళ్ళీ అడిగినాడని, నన్ను రక్షించాలని తనకు ఆదేశాలు అందినవని చెప్పినాడని నాకు తెలుపబడినది.

**14-4-1945**: ఢిల్లీ కి బయలు దేరినాను. (ఇది డైరీలో కనపడలేదు). ఢిల్లీ లో చేయవలసిన కార్యం ఘుర్ ముక్తేశ్వర్ వద్దనే నాకు అప్పగింపబడినది. నేను రైల్వే స్టేషన్ నుండి బయటకు రాగానే ఒక ఋషి నా దగ్గరకు వచ్చి తాను ఢిల్లీ దివ్యాధికారిననీ, తన పనిని ప్రారంభించినాననీ అన్నాడు.

సాయంత్రము 3 గంటలు : పూజ్య లాలాజీ : "ఢిల్లీ లో చేయవలసిన పని చాల వున్నది. దానికి బాగా శ్రమపడవలసి వున్నది. రేపు ఢిల్లీని శుద్ధి చేసి అందులోని ప్రతి అణువు ఆ అనంతత్వపు కాంతిని వెదజల్లేట్లుగా దైవకృపతో నింపుము.ఆ తరువాత నీకు వేరేపని ఇవ్వబడుతుంది. రెండుగంటలు విశ్రాంతి తీసుకొనుము. రాత్రి పని ప్రారంభమౌతుంది.

**16-4-1945**: (ఢిల్లీ): పూజ్య లాలాజీ: "ఢిల్లీ లో నీ పని సంతృప్తికరము. దివ్య ప్రతినిధి స్థానాన్ని తొలగించుము. ఈ దినానికి ఇది మాత్రమే నీ పని".

రేపటినుండి మరల ఢిల్లీ ని ప్రకాశవంతం చేయాలని ఆదేశమైనది. ఢిల్లీ లో దివ్యకృప ప్రవహిస్తున్నది. రేపటికి పని పూర్తి కావచ్చునని ఆశ . రాత్రి గం॥10-30 ని సమయమప్పుడు పూజ్య లాలాజీ, ఢిల్లీ లోని అణువణువు ప్రకాశవంతం చేయబడినదని అన్నారు.

**17-4-1945**: (ఢిల్లీ): ఢిల్లీ లో పని ముగిసినది కనుక రేపు బయలుదేరవలసినదిగా ఆదేశమైనది. ఢిల్లీ అడుగున ఆధ్యాత్మిక జలాశయం (Reservoir)ను వుంచినాను. ఆ ప్రదేశమంతా పవిత్రీక రింపబడింది. ఢిల్లీ ప్రాంతమంతా దివ్యకృపను వెదజల్లుచున్నదని, దానిని చూడగల కళ్ళున్న వారులేరని ఆ ప్రాంతదివ్యాధికారి అన్నారు.

పూజ్య లాలాజీ : "రామచంద్రా ! రాజులకైనా లభించని సంపదను నీ వశం చేసినాను. భావితరాల వారు నిన్ను గుర్తుంచుకుంటారు. నీ కార్యాన్ని పూర్తిచేయడానికి ఒకరు ఉద్భవిస్తారు. మధురలో నీవు కనుగొనిన ప్రదేశాలు మరెవరు కనుగొనడానికి వీలయివుండేది కాదు. ఈ విషయాలు అవసరమౌతే తప్ప బయటకు పొక్కనీయరాదు. వీటిని బహిరంగపరచడానికి ఒకరు సిద్ధమై యున్నారు. నీ శక్తి స్తోమతలను గూర్చి ఎవరూ ఏ అభిప్రాయమూ ఏర్పరచుకోలేనంతగా నీవు నిరాడంబరతలో మునిగివున్నావు. నీతో వుండి, నీనుండి లాభం పొందేవారు ధన్యులు అని మరొకసారి అంటాను. కొన్ని యుగాలు గడచినా ఇట్టి అవకాశం మళ్ళీ లభించదు. ఇట్టి

విశిష్ఠ దివ్య వ్యక్తి లభించడు. నీటి అవతార స్థితి. మహాత్ములు నిన్ను తమ ప్రతినిధిగా హృదయపూర్వక ప్రార్ధనలతో నియమించుకున్నారు. వారు తమ మహత్తర ఆశలన్నీ నీమీద వుంచుకున్నారు. నేను నా అణువణువు నీలో లయమైపోయి, ఏమీ మిగలని వాణ్ణి అయినాను. ఇట్టి శూన్యత (ఏమీ మిగలక పోవడం) మరెక్కడా కనబడదు. భవిష్యత్తులో కూడ ఇట్టిది సంభవిస్తుందనే ఆశ లేదు. నీవుకూడ నాకు సమర్పింపకుండ మిగుల్చుకున్నదేమీ లేదు . నీ సహచరులు దీనిని అనుకరించవలెను".

ఢిల్లీ కార్యము పూర్తి అయినది. గత 36 గంటలుగా ఢిల్లీ పై దివ్యకృప వర్షిస్తూనే ఉన్నది.

**18 నుండి 19-4-1945**: షాజహాన్ పూర్ కు తిరుగు ప్రయాణము.

**21-4-1945**: తాను, పూజ్య లాలాజీ కాన్పూర్ లో పనిలో నిమగ్నమై వున్నట్లు, నా పని ఫలితము, పని పూర్తిఅయిన తర్వాత, కాలక్రమేణ బయటపడుతుందని స్వామి వివేకానంద తెలియ జేసినారు.

**22-4-1945**: నేను శ్రీకృష్ణ పరమాత్మను ఇట్లా ప్రార్ధించి నాను: "చిన్న చిన్న వాటికే నాకు కానుకలు ఇవ్వబడినవి. ఇవి కూడ మా గురుదేవులు నన్ను ఆ విధంగా తీర్చిదిద్దిన ఫలితంగానే అని మీరంటున్నారు. అటువంటప్పుడు మా గురుదేవులు పడిన ఈశ్రమకు తగిన ప్రతిఫలం ఎందుకు వారికి ఇవ్వబడరాదో నాకు అర్థం కావడం లేదు. స్వామి వివేకానంద కూడ వారు ఏమీ దాచకుండా పడిన శ్రమకు తగ్గ బహుమతిలో వారికి కూడ భాగముండవలసినదే".

"స్వామి వివేకానంద, పూజ్య లాలాజీ-నా యీ ప్రార్ధనకు చాల సంతసించినారు. సమయం సాయంత్రము గం॥ 4-15 ని॥లు అగస్త్య ఋషి, నాలో ఏ లోపాన్ని లాలాజీ వుంచలేదని, వారి కౌశలం వల్లనే నాకు చక్కని అవగాహన శక్తి కలిగిందని, అంటూ నన్ను అభినందించినారు.

**25-4-1945**: ఉదయం గం॥11-15 ని॥: నా పరోక్షంలో నాలో శక్తి ని నింపేపని "యం"కు పూజ్య లాలాజీ అప్పగించి నారు.
ఉదయం: గం॥11-40 ని॥ : తమకు క్రొత్తగా సంక్రమించిన స్థితిని నా పై వారికి గల బలమైన ప్రేమవల్ల నాకు బదిలీ చేయాలని సంకల్పించి అట్లే చేసినారు పూజ్య లాలాజీ. .

స్వామి వివేకానంద : "ఇటువంటి ప్రేమ ఎక్కడా కానరాదు. శిష్యులుండవచ్చు, కాని నీవంటివారు లేరు. ఈ అవకాశాన్ని

వినియోగించుకోలేని వారిని చూస్తే, నాకు అప్పుడప్పుడు జాలి కలుగుతుంది. ఇటువంటి కాలం మళ్ళీ రమ్మంటే రాదు. ఈ అవ కాశాన్ని సక్రమంగా వినియోగించుకునే వారు ధన్యులు".

తన పేరిట ఏర్పరుపబడే సంస్థ నిర్మాణము, పనితీరుకు సంబంధించిన కొన్ని సూచనలను పూజ్య లాలాజీ అందజేసినారు.

"సంస్థ ప్రధాన కేంద్రం షాజహాన్ పూర్ లోనే వుండవలెను. నేను ఆదేశిస్తే తప్ప, అక్కడి నుండి కదలించడానికి (మార్చడానికి) లేదు. మిగిలిన వానిని కేంద్రాలు అని అనవచ్చును".

**26-4-1945**: స్వామి వివేకానంద ఈ క్రింది సందేశమిచ్చినారు: ప్రస్తుతము నిన్ను అన్ని విధాల జాగ్రత్తగ చూచుకోవలసిన అవసర మేర్పడినది. నీనుండి మేము పని తీసుకోవలసి వున్నది. నీ ఆరోగ్య విషయం చూడడానికి ఒక మహర్షిని నియమించినాము.

ఆయన ఈ లోకంలో ఉన్నంతవరకు ఆ కార్యాన్ని చూస్తారు. ఈ లోకం వదలిన తర్వాత కూడ ఈ కార్యాన్ని ఆయన కొనసాగిస్తారు. ఒక్క క్షణమైనా, ఆయన తన పనిలో అలసత్వం చూపితే తీవ్ర చర్యలు తీసుకోబడతాయి".

ఒకానొక సిలోన్ ఋషి, అన్ని విధాల నా ఆరోగ్య పరిరక్షణ బాధ్యత తనకు అప్పగింపబడిందని నాతో అన్నారు. అయితే భోగము తప్పనిసరి. దానికేవరూ సహాయపడరు. తన జీవిత పర్యంతరము తనకు అప్పగింపబడిన కార్యాన్ని నిర్వహించడం తనకు సంతోష దాయకమని ఆయన అన్నారు. "ఈ కార్యాన్ని చేపట్టిన వెంటనే నేను పొందిన ఆనందానికి మేరలేదు. ఇట్టి స్థితి ఇంతకు మునుపు ఎక్కడా నేను అనుభవించలేదు. నీ గురువుగారు నీలోని అణువణువునా నిండి యున్నారు. ఎక్కడా ఖాళీ వదలలేదు. నీ శరీరంలోని ప్రతి అణువులోను శక్తి సంపూర్ణంగా నిండి వున్నది. ఈ పని నాకు ఎందుకు అప్పగింపబడినదో తెలియ జేస్తాను. నిన్ను నీవు పూర్తిగా వదిలేసుకున్నావు. అందువలన ఈ పని నాకు అప్పగించడం, మహాత్ములకు తప్పనిసరి అయినది. నేను దీనిని స్వీకరించినాను. తన తల్లిని తప్ప మరెవరినీ గుర్తించలేని, పసిపాపవంటి స్థితి నీది. వయసులో నీకంటే పెద్ద వానిగా నిన్ను ఆశీర్వదిస్తున్నాను. నీవు జీవించివున్నంత వరకు, అగ్నిపట్ల ఆకర్షి తమయ్యే శలభాలవలె ప్రజలు నిన్ను పిచ్చిగా ప్రేమింతురుగాక ! నీవు ఏ కార్యసాఫల్యానికి అవతరించినావో, అది పూర్తిగా నెరవేరుగాక ! అందులోనే మా సంక్షేమము ఇమిడి వున్నది. కాబట్టి ఈ ప్రార్థనను నేను నాకొరకు చేస్తున్నాను. ప్రకృతి శక్తులన్నీ నీలో ఇప్పటికే వ్యక్తీకరింపబడి వున్నాయి. అటువంటి శక్తులు మానవ శరీరంలో ఇమడడం కష్టం. నీ గురుదేవుల శక్తిస్తోమతల వల్లనే నీవు ఈ విధంగా మలచబడడం జరిగినది."

**27-4-1945**: తాను రాజ సింహాసనాన్ని త్యజించి సన్యాసి అయినట్లుగా, నేను నా ఉద్యోగాన్ని వదిలేయాలని గౌతమ బుద్ధుడు సలహా యిచ్చినారు. .

**29-4-1945**: వివిధ బిందువులవద్ద ప్రాణాహుతి ఇచ్చే పద్ధతిని పూజ్య లాలాజీ ఈ విధంగా వివరించినారు: "ఇప్పటివరకు మహాత్ములు మొదట హృదయం పైన, తరువాత పిండ ప్రదేశము, బ్రహ్మాండ ప్రదేశము, ఆ తరువాతి బిందువుల పై ప్రాణాహుతి ఇచ్చు విషయం సూచించి వున్నారు. "చివరలో అధోకేంద్రాలు, ముఖ్యంగా నాభి దిగువ భాగంలోని వానిని చేపట్టేవారు. ఇప్పటి కాలాన్ని బట్టి, అధోకేంద్రాలు కూడ ఊర్ధ్వ కేంద్రాలతో బాటే ప్రక్క ప్రక్కన చేపట్టవలసిన అవసరమున్న ది. కొన్ని సందర్భాలలో నీవు అత్యంత దిగువ భాగంలోని కేంద్రాలను కూడ క్షాళన చేయడం జరిగినది. ఈ దినం నుండి, హృదయ కేంద్రం క్షాళన చేయబడిన తర్వాత పిండ ప్రదేశం కూడ క్షాళన చేయబడవలెనని నేను సలహా యిస్తున్నాను. తరువాత, ఇప్పుడు నీవు చేస్తున్నట్లే , హృదయ కేంద్రం నుండే ప్రాణాహుతి కొనసాగిస్తూపోవలెను. మానసిక చాంచల్యము తగ్గించడానికి అధోకేంద్రాల ప్రక్షాళన కార్యక్రమాన్ని కూడ చేపట్టుము. కాని వీనిపై ఒత్తిడి పడకుండా జాగ్రత్తపడుము. ఎందుకంటే నీవు ఆ విధముగా చేస్తే (ఒత్తిడి కలిగిస్తే వెంటనే అద్భుత శక్తులు మేల్కొంటాయి. అటువంటప్పుడు అభ్యాసి, భగవంతుని నుండి దూరమైపోయే అవకాశం వుంది. ఇంచు మించు మీరందరూ ఈ జాగ్రత్తలు పాటించవలసి వున్నది. నీ తరువాత ప్రపంచమంతా ఆశ్చర్యపడే అనేక విషయాలను నీవు వెలుగులోనికి తెస్తావు. నీ జీవిత కాలంలో నిన్నెవరు లేక్కపెడతారు ? చూడడానికి నీవొక చిన్న ఎముకల గూడు. కాని నేను నీలో అంతా నింపి వేసినాను. ఈ పై పద్ధతిని నేటినుండి అనుసరించుము".

తనపనిలో అజాగ్రత్తగా వున్నందులకు సిలోన్ ఋషి కి హెచ్చరిక చేయడమై నది.

**3-5-1945**: విముక్తాత్మలు అనుసరిస్తున్న ప్రాణాహుతి పద్ధతి నాకు తెలుసు. శరీరంలో వుండి వారివలె ప్రాణాహుతి ఇవ్వడం చాల కష్టం.

**4-5-1945**: రాజపుత్ర స్థానంతోసహా, మొత్తం ఉత్తర భారత దేశపు కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా నాకు ఆజ్ఞ అయింది.

**5-5-1945**: నూతన ప్రాణాహుతి పద్ధతిని ఆచరణలో పెట్ట వలసిందిగా, పూజ్య లాలాజీ సూచించినారు.

**9-5-1946**: అభ్యాసిలో సున్నితత్వం (Sensitivity) పెంచే పద్ధతి ఒకటి నాకు తట్టినది. మొదట అభ్యాసి హృదయములోనికి సున్నితత్వపు నక్షత్రం ప్రవేశించినదనే భావనను ఏర్పరచుకోవలెను. తరువాత ఆ నక్షత్రము ఉజ్జ్వలమయ్యే విధంగా, దాని కాంతి క్రమంగా హృదయమంతా వ్యాపించే విధంగా, మన ఇచ్ఛాశక్తితో దాని వెలుగును పెంచవలెను. మెదడుతో నక్షత్రానికి సంబంధం కలుపవలెను. ఇది స్థిరపడి పోవడానికి కొన్ని దినాలు ఇదే భావనను పదేపదే కలిగి వుండవలెను. ఈ వెలుగును మరింత పెంచడానికి, నక్షత్రానికి బదులు సూర్యుని భావన చేయవలెను. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో, ప్రత్యేక కారణాలకు మాత్రమే ఈ పద్ధతిని అనుసరించ వలెను. చంద్రుని భావన ఎప్పుడూ చేయరాదు. ఎందుకంటే, అది వేడి తగ్గించి ముడిని ఏర్పరుస్తుంది. అంటే సూర్యుని భావించే విషయంలో కూడ జాగ్రత్త వహించవలెను. అనుమతిలేనిదే ఈ రెండు పద్ధతులను ఉపయోగించడం నిషేధింపబడినది.

**10-5-1945**: ఈ క్రింది ప్రకృతి సూత్రం వ్యక్తమైనది: "సృష్టి ప్రారంభమైనప్పుడు, ఆధారంలో ఒక చిరుకదలిక ఏర్పడినది. ఆ చలనము అనేక రూపాలను సంతరించుకున్నది. దీని వెనుక భాగంలో ఒక ఆధారముండినది. అది ఇప్పటికీ వున్నది. అందులోని అధిక భాగం, మనస్సుగా వ్యక్తమైనది. ఆ ఆధారం మనస్సును వెంబండించినది. అందులో నుండే వివిధ రూపాలు వ్యక్తమైనాయి. ఆ విధంగా, ప్రతివ్యక్తి అధిక పాళ్ళలో, ఆ మొదటి కదలికతో అవతరించిన స్థితిని, మనస్సుని పిలువబడే దానిని కలిగి వుండడం జరిగినది. ఆ ప్రథమ కదలిక వెనుక (ఆధారంగా) వున్న స్థితే, మనస్సు వెనుక కూడ వున్నది. అయితే మనిషిలో అది తక్కువ పాళ్ళలో వుండుట వలన కొట్టవచ్చినట్టు కనబడదు. అది ప్రకాశ రహితంగా (dim) వుందనే చెప్పవలసి వుంటుంది. మొదటిసారి ప్రాణాహుతి ఇచ్చినపుడు, అవసరము లేని కణాలు పూర్తిగా తొలగించే విధంగా గాని, లేదా తగ్గించేవిధంగా గాని క్షాళన చేయవలసి వుంటుంది. తరువాత, ఆ కదలిక లో పూర్తిగా నిండి నిబిడీకృతమై వున్న ఆ ఆధారశక్తి ని తన ఆత్మశక్తి చేత వ్యక్తి మనసులోనికి చొప్పించవలెను. **ప్రతి చక్రము వద్ద ఇదే పద్ధతి అనుసరించవలెను.**దీని ఫలితంగా కదలిక లేక ఆధారపు నీడపడి ఏ మాత్రం ప్రగతి సాధించినా అది పరిపూర్ణంగా, శాశ్వతంగా నిలిచిపోతుంది. ఈ పద్ధతిలో ప్రాణాహుతి ఇచ్చినపుడే, ఇందలి సూక్ష్మతలుఅవగతమౌతాయి"..

**11-5-1945**: ఒక సూక్ష్మమైన దానిలో పదేపదే పునరావృతములు సంభవిస్తే, అందులోనికిస్థూల్యతప్రవేశిస్తుంది. ఇటువంటి పునరావృతులు అనంతత్వంలో నుండి ప్రవహించే ప్రవాహంలో కొన్ని లక్షల సంవత్సరాలు వుండిపోయినవి. ఈ కణాలు ఒక దానితో నొకటి కలసి తిరుగుతూ అత్యధికంగా శక్తి నిలయాలైనాయి. అందు లోని కేంద్రంలో నుండే శ క్తి ని ఆ శక్తి కి సంబంధించిన అధి దేవతఅని పిలిచినారు. అంటే ఈ కణాలు తమలో తాము తిరుగుతూ తమతో సమాన ప్రకృతి గల వాటిని ఆకర్షించి పెద్దవై , శక్తి నిలయాలు అయినవి.

"ఈ స్థితే కొన్ని యుగాలుగా కొనసాగి వివిధ గోళాలుగా తయారై నవి. అనుకున్న రూపం పూర్తి గా ఏర్పడేవరకు ఆవృత ములు ఆగక కొనసాగినవి. ఆవృతములు, ముక్కలుగా మారడం ఇప్పటికీ ఆగ లేదు. మహా ప్రళయం ఏర్పడేవరకు ఇది ఇట్లే

కొనసాగుతుంది. వీటినన్నింటిని సూక్ష్మాకారాలలో తనలో కలిగివుండే ఒక పెద్ద ప్రదేశము వంటి వాడు - మనిషి. కాబట్టి ఋషులు మని షిని "సూక్ష్మ రూపంలో వుండే విశ్వం" అన్నారు. ఇతనిలో తిరుగు చున్న కణాల స్థూల్యత వున్నది, దాని వెనుక పరిపూర్ణమైన అనంత స్థితి వంటి స్థితీ వున్నది. ప్రళయ కాలంలో జరిగేదేమిటంటే - వీటి లోని స్థూల్యత తొలగిపోవడం మొదలౌతుంది. అంటే ఈ ఆవృ తాలవలన ఏర్పడే శక్తి దానిక దే నాశనం చేయబడుతుంది. అదే ప్రళయానికి ఆరంభం, అంతం కూడ".

ప్రాణాహుతి పద్ధతికి సంబంధించి నిన్న తెలిపినదానికి మరి కొంత వివరణ ఈ విధంగా ఇవ్వబడినది : "తమ ఆవృతాల వల్ల స్థూల్యత పెంచుకున్న కణాల దిశ కు, మానవునిలో ఆపాద మస్తక ము వ్యాపించివున్న ఆ అనంతత్వాన్ని (ఆధారాన్ని) తీసుకు రావ లేను. కాని ఆ కణాల రూపాన్ని ఎట్టి పరిస్థితులలోను నాశనము చేయక , వాటిని యధాతథంగా వుంచవలెను. హెచ్చరిక : అట్టి ప్రాణాహుతి తొందర పడి ఇవ్వరాదు. అం తేగాక ప్రతి వారూ ఈ ప్రాణాహుతికి తగిన వారూ కారు. ఈ పద్ధతిని 'సారము' అనవచ్చు.

**12-5-1945**: ఈ శాస్త్రీయ సాధనకు సంబంధించిన విష యాలు మరింతగా సమగ్రము చేయమని పూజ్య లాలాజీ నన్నాదే శించినారు. "ఆ అనంతములో మొదటి కదలిక వెనుక నుండే స్థితి లోనికి నిన్ను నీవు లేకుండ (Negation) చేసుకొని, ఆ తరువాత ప్రాణాహుతి ఇస్తే, అది శక్తివంతమైన ఫలితాన్నిస్తుంది. అయితే ఈ పద్ధతిని ప్రతి వారూ అనుసరించడానికి వీలు లేదు. .

దీనికంటే కొంత మెరుగైన ఆలోచన నాలో తళుక్కు మనింది. అది : "మొదట మనిషిలోని ఆ చలనములోని కణాలలో నుండే అంధకారాన్ని నాశనము చేయవలెను. తరు వాత వెలుగును, ఇదికూడ ఒక రకమైన భౌతిక పదార్థమే, బయటకు తీయవలెను. కాని ఆకారం మాత్రం అట్లే వుంచవలెను. లేదా - ఇంతకంటే మరింత మంచిపద్దతి : "చాలాకాలంగా కణాలలో నున్న కాంతిని (వెలుగును , దాని ఫలితంగా తమలో యిముడ్చుకున్న వాటిని పూర్తి గా తొలగించవలెను. ఇప్పుడు అక్కడ పరమ పవిత్రత నెల కొని వుంటుంది. ఈ పద్దతులవలన, మహాత్ములు, మహర్షులు అందు కొని యుండ లేని, అనేక సంవత్సరాల పూజ, ధ్యానాలవల్ల కాని లభించని ఆ స్థితి ముందుగా లభిస్తుంది. వేదాల్లోను, ఇతర పవిత్ర గ్రంథాల్లోను కొనియాడబడిన, సాధించి తీరవలెనని చెప్పబడిన వాటిని, ఈ పద్ధతి ద్వారా చేయబడే ప్రాణాహుతివల్ల వెంటనే అందుకు నేదానికి దారి సుగమము అవుతుంది".

"అది ఏది? దానిని 'అవ్య క్తగతి' లేదా 'మాయారహిత స్థితి' అంటారు. ముస్లింలు దానిని 'ఆలం-ఏ-ఖుద్స్ ' అంటారు. ఈ పద్దతులను అనుసరిస్తే మాయాబంధాలన్నీ పటాపంచ లౌతాయి. మొదటగా కష్టాలు కరిగి పోతాయి. ఫలితంగా శిక్షకునికి శ్రమ తగ్గుతుంది".

సూచన : "మూడవస్థాయి ప్రాణాహుతి చాలకాలపు అభ్యాసము తర్వాత యివ్వవలెను. మొదటిదానికి సాధారణంగా అనుమతి యివ్వబడినది. రెండవదాని విషయంలో కొందరు ఎన్నికైన వ్యక్తులకు ప్రత్యేక అనుమతి యివ్వబడుతుంది. సురక్షితమైన పద్దతి హృదయ కేంద్రాన్ని తీసుకొని, తద్వారా యితర కేంద్రాలను కూడ పై చెప్పిన విధంగా క్షాళన చేయుట"..

ప్రపంచాన్ని మార్పు చేసే పద్ధతి తెలియచేయబడినది. (కాని దానిని ఎవరూ వినియోగించ లేరు. కాబట్టి ఇక్కడ పేర్కొన బడ లేదు).

ఆ అనంతత్వపు మహాశ క్తి లోనికి తన్ను తాను లయం చేసుకొని (తన్ను తాను లేడు అనుకొను స్థితిని పొంది) తాను ఏయే విషయాలు మార్పు చెందవలెనని తలంచునో, వాటికి సంబంధించిన భావనలు చేపట్టుట అత్యంతమంచిపద్ధతి. తరువాత ఆ కణాల ప్రభావము పూర్తిగా తొలగిపోయే విధముగా బలమైన తోపు (Push) యివ్వవలసి వుంటుంది. ఇట్టి పనులకు నియోగింపబడిన వారే ఈ పద్ధతిని అనుసరించవలెను.

**14-5-1945**: ఐదు దినాలు నేను ఎవరితో కలవకుండా వేరుగా వుండవలెనని, ఎవరినీ చూడరాదని, దినానికి ఒక తూరి మాత్రమే ఆహారము తీసుకోవలెనని ఆదేశమివ్వబడినది.

**15-5-1946**: పూజ్య లాలాజీ: "ఒకరినైనా పరిపూర్ణంగా తయారుచేస్తే, అతడు తన గురు దేవుల ఋణాన్ని తీర్చుకుంటాడు. నా విషయంలో కూడ ఇది వర్తిస్తుంది. నా జీవిత కాలమంతా నేను ఒకరినే తయారుచేయగలిగాను. కాని విచారకర విషయ మేమిటంటే, ఎవరూ దాని విలువను గుర్తించడం లేదు. ఈ కాలంలో ప్రజలకు సాధారణం గా ఆకర్షణలు కావాలి. 'పవిత్రత, ఆధ్యాత్మికత' వంటి అనాకర్షణీయమైనవి ఎవరికీ యిష్టము లేదు. నీవు నా జీవిత ధ్యేయమైనావు. దానితో మహాత్ముల దృష్టి నీపై బడింది. నీనుండి నేనేమీ దాచలేదు".

(సమతూకం కోల్పోయిన) ఒడుదుడుకులతో కూడిన మనసు నకు స్వస్థత చేకూర్చే విధానం: "మనస్సుయొక్క చురుకైన స్థితి హృదయంలో వుంటుంది. ఆ అనంతంలో మనస్సు ఒక భాగంగా, రెండూ ఒకేవర్ణంలో వున్నట్లుగా భావించవలెను. వర్ణం అంటే ఎరుపు, పసుపు, నలుపు వంటిది కాదు. ఆ అనంతత్వం కాంతివంతమౌతే (తేలిక అవుతే మనస్సు కూడ దాని భాగమౌతుంది. మనస్సు యొక్క ప్రవృత్తిని ఏ విధంగా మలచాలంటే అది ఎప్పుడూ ఆ అనంతత్వంపై ధ్యాస కలిగి వుండేట్లుగా ప్రాణాహుతి సమయంలో, ఎంతవరకు "సిట్టింగ్ - కొనసాగితే అంతవరకు ఇదే భావన కలిగి యుండవలెను. ఈ పద్ధతి ద్వారా మనస్సుకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారమౌతాయి".

మరియొక విధానం : "అన్ని చక్రాలను ఒక దాని తర్వాత ఒకటిగా తీసుకొని, అనంతత్వపు స్థితి సహాయంగా వీటిని శుద్ధి చేయవలెను. దానితో వీటికి పొందిక సమకూర్చవలెను. తరువాతపై చెప్పిన విధంగా ఈ పొందిక స్థితిని ఆ అనంతంలోనికి లయం చేయవలెను.

"ఒక చిన్న వస్తువును అన్ని వైపుల నుండి పెద్ద వస్తువు వత్తిడి చేస్తే, లేదా ఆ చిన్న దానిలోనికి ముంచి వేస్తే, ఈ పెద్దది ఆ చిన్నదానిని ఆవరిస్తుందనేది, ఎంత ఆసక్తి కరమైన శాస్త్ర విషయము! ఈ చిన్నది కూడ ఏదో విధంగా పెద్దదాని రూపంగా మారగలి గేట్లు దానికి తగిన ప్రక్రియచేస్తే, ఇవి రెండు లయమై ఒకటౌతాయి. అదే విధంగా అన్ని చక్రాలు దాటిపోయి, అవన్నీ అనంతత్వంలో పొందిక ను పొందితే, ఈ చక్రాలలో నిదంతా అనంత స్థితిలో కలిసి పోతుంది. ఈ సాధనను అభ్యాసిపై కొన్ని దినాలు కొనసాగించ వలెను. దీని ఫలితంగా, పరమ పవిత్రులైన వారికి గాని లభించని, స్వశక్తి పై కఠిన సాధన కొన్ని సంవత్సరాలు చేసినా లభించుటకు కష్టమైన స్థితి అభ్యాసికి లభిస్తుంది. మొదటి విధానం వలన మానసిక అస్థిరత అప్పుడే తొలగిపోయి వుంటుంది. ఈ రెండవ పద్ధతి కొన్ని చిక్కులతో కూడుకొని వున్నది కాబట్టి సాధనకు అందర కూ వీలు కాదు. దైవకృప వలన సాధనలో చాల ప్రగతి సాధించిన వాడు మాత్రమే దీనిని సాధించగలడు".

17-5-1945: కొన్ని ప్రాణాహుతి మెళకువల పై తమకు గల సామర్థ్యాన్ని పూజ్య లాలాజీ నాకు బదిలీ చేసినారు. తమ కృపను పరిపూర్ణంగా పొందడానికి తగువిధంగా తమ ఆంతరంగిక ప్రవృత్తులను వృద్ధిపరచుకున్న అభ్యాసి ఒక్కడుకూడ లేడనే విషయం పట్ల, వారు తమ విచారాన్ని వ్యక్తం చేసినారు. నిజానికి వారు ప్రతి ఒక్కరిని తమకంటె ఎక్కువగా ప్రేమించినారు. వారందరిని తనంతటి వారుగా చేయవలెనని గాఢంగా కోరినారు. మార్గాన్నంతా సుగమం చేసినారు. ఇక కావలసింది ఒక్కటే. అభ్యాసితన్ను తాను లేకుండ చేసుకునే దానికి, అన్ని స్థితులు దాటిపోవాలనే గాఢ ఆకాంక్ష  కలిగి వుండడమే. దీనికి కూడ మార్గం వారే చూపే వున్నారు. "వ్యక్తి తనలోనికి తాను సాధ్యమున్నంతగా ఉపసంహరించుకోవలెను. తన లోటుపాట్లను తానుగమనిస్తూ, వాటిని తొల గించుకో వలెను".

**19-5-1945**: హఠ యోగ, రాజయోగములపై శ్రీకృష్ణ పరమాత్మ తన వివరణ వెలుగును ప్రసరించినారు. మొదటిది స్థౌల్యమై నదని, రెండవది తేలికై నదని వర్ణించినారు. రెండింటిలోనూ తనకు సంపూర్ణ ఆధిపత్యమున్నా, రాజ యోగమే మంచిదని తమ అభిప్రాయమన్నారు. రాధాజీ నాకు ప్రాణాహుతి ఇచ్చినారు.

**20-5-1945**: "శ్రీ రామచంద్ర మిషన్"ను రిజిష్టర్ చేయవలేనని చెబుతూ, స్వామి వివేకానంద ఆ సంస్థ పనిని గురించి కొన్ని సూచనలు చేసినారు.

**22-5-1945**: ఈ చెప్పబోయే పద్దతి కనుగొనబడింది: "పిండ ప్రదేశం నుండి బ్రహ్మాండ స్థితికి అభ్యాసిని తీసుకొని పోవాలనుకుంటే, పిండ స్థితి నుండి బ్రహ్మాండ స్థితికి అతన్ని లాగడంకంటె అతనిలోనే బ్రహ్మాండ స్థితిని సృష్టించడానికి దృష్టిని కేంద్రీక రించి, రెండింటిని ఒకదాని సరసన మరొక దానిని పూర్తిచేయవలెను. ఇది సాధారణ పద్దతి : మరొక పద్దతి:'మన భావనయొక్క ఒక కొన పిండ స్థితిలో వుంచి, మరొక కొన బ్రహ్మాండ స్థితి వైపునకు తీసుకొని పోవలెను. పిండ స్థితిలో నుంచబడిన భావన కొననుండి శక్తి ప్రవాహాలను అధో స్థితులలోనికి మళ్ళించవలెను. పిండ స్థితిలో యాత్ర పూర్తి కాగానే బ్రహ్మాండ స్థితిని ఆవిష్కరింప చేసుకోవడమే ఈ పద్ధతి ఉద్దేశము. ఆ విధంగా రెండు స్థితులకూ ఒకేసారి శక్తి అందుతుంది. ఇంకా పై స్థితుల విషయంలో కూడ ఇదే పద్ధతి అనుస రించవచ్చును".

**25-5-1945**:క్రొత్తగా అభ్యాసులుగా చేరే వారిని 2, 3 దినాలు ప్రత్యేకంగా కూర్చో బెట్టి ప్రాణాహుతి ఇచ్చిన తరువాత యితర సత్సంగులతో కలిపి కూర్చోబెట్టవలెనని పూజ్య లాలాజీ ఉపదేశం. శిక్షకుడు కూడ ఏకాంతంగా కూర్చొని తన్ను తాను క్రమ పద్దతిలో క్షాళన చేసుకోవలెను.

**26-5-1945**:ముక్తాత్మలు నా కోసం కాచుకొని వున్నా యని, అవసరమున్నప్పుడు అవి నా దగ్గరకు వస్తాయని స్వామి వివేకా నంద తెలియ జేసినారు.

**29-5-1945**:ఈ చెప్పబోయే పద్దతివలన చాల మేళ్ళు కలుగుతాయని పరీక్ష చేసి, నిర్ధారించడం జరిగినది. దీని ద్వారా కొన్ని ఆధ్యాత్మిక, భౌతిక అనారోగ్యాలను కూడ నయం చేయవచ్చును. ఈ విధానం ఇది : మన మెదడులో ఒక శక్తి వున్నది. దానికి మౌలిక మైన అనంతత్వంతో సంబంధం వున్నది. ఆ శక్తి లోని కొంత భాగాన్ని వెలుగును పదిలంగా వుంచే చోటుగా భావించి, దానిని క్రిందకు తీసుకొని రావలెను. దానిని మన చేతులు, కాళ్ళు, అన్ని బిందువులగుండా పయనింపచేసి, తరువాత శరీరంనుండి బయటకు పంపవలెను. తరువాత మరియొక భాగంలో ఇదే విధంగా వినియోగించవలెను. మన శరీరంలోని ఏ భాగంలో అనారోగ్యం

వుంటుందో, ఆ భాగంగుండా ఈ శక్తిని, అది ఆ అనారోగ్యాన్ని తనతోపాటే బయటకు తీసుకొనిపోయిందనే భావనతో ప్రవహింప చేయవలెను.

పూజ్య లాలాజీ : "నీ జీవితం వీటికోసమే వినియోగింపబడుతుంది. పరిష్కరింపవలసిన అనేక సమస్యలున్నాయి. ప్రకృతే నీయెదుట ఆచ్ఛాదనరహితంగా నిలబడి వున్న ది. మహాత్ములని చెప్పబడే వారికి కూడ ఈ స్థితి లభించలేదు.

**30-5-1945**: ప్రాపం చిక విషయాలలో సం క్షేమానికే, కొన్ని రక్షలను పూజ్య లాలాజీ సూచించినారు.

**31-5-1945**: తన బలహీనతలను తొలగించే మార్గం వ్యక్తమైనది. నిరాశ నిస్పృహలను తొలగించే ప్రాణాహుతి పద్ధతి కూడ వ్యక్తమైనది.

పూజ్య లాలాజీ : ప్రస్తుత కాల పరిస్థి తులు, జీవన పోరాటం. ఇవి ఎట్లా వున్నాయంటే వాటి ప్రభావం నుండి తప్పించుకోవడం కష్టం. కాని వీటి ప్రభావాలకు బలికాని విధంగా జీవించే వాడే మనిషి. నా జీవితాన్ని గమనించిన వాడు నేనెంత ఆనందంగా జీవించి నానో ఊహించగలడు. నా ముఖంలో ఎప్పుడూ చిరునవ్వు చిందు లా డేది. నా జీవితంలో కష్టాలు, బాధలు తక్కువేమి లేవు. కాని నేను ఎన్ని పరిస్థితుల్లోను సంతోషంగా వుండే విధానాన్ని అల వాటు చేసుకున్నాను. ప్రతి బాధ (కష్టము) భగవద్దత్తంగా భావించి ఆ భగవదేచ్ఛకు లొంగి వుండే వాడిని - అదీ అసలు విషయం. ప్రియు రాలిచే పంపబడిన వాటిపట్ల అయిష్టత వుండరాదు. ఇది ప్రేమ మర్యాద కే వ్యతి రేకం. నేను మరొక చోట చెప్పినట్లు, మీరాబాయ్ కథ దీనికి సరియైన ఉదాహరణము కాదా ? కృష్ణ భగవానుని ప్రసాదమని, లేదా వారిచే పంపబడిన దనగానే విషాన్ని తాగింది. స్నేహానికి, దగ్గర వాడై నా, బంధువైనా, ఎవరైనా పనికి రానివాడు లేడు. ప్రేమతోకూడిన బాంధవ్య మే స్నేహం. నిశితంగా ఆలోచిస్తే శతృత్వం కూడ ఒక విధమైన బాంధవ్యమే. దానిని కూడ సక్రమంగా విని యోగి స్తే ఎవరైనా దరిచేరగలరు".

**2-6-1945**: స్వామి వివేకానంద: "ఈమధ్య నీవు మందకొడిగా (dull) అయినావు. ఆ అనంతత్వంలో లయమైనావు కాబట్టే ఈ స్థితి ఏర్పడినది. ఇది సాధారణంగా మరణానంతరమే లభిస్తుంది. మరికొంత ముందుకుపోతే నీ జీవితమే అంతమౌతుంది. కాబట్టి నీలోకొంత భౌతిక వాసన మిగిలి వుండేట్లు మేము జాగ్రత్త పడవలసి వున్న ది. ఒక్కొక్కప్పుడు ఇది అల్లరికి, అస్తవ్యస్థతకుకారణమౌతుంది. ఫలితంగా, నీ స్థాయివంటి వ్యక్తి లో ఊహించని పరిణామాలు కలుగుతాయి".

**5-6-1945**: భూకంపానికి సంబంధించిన ఆలోచనలు చేయ వద్దని పూజ్య లాలాజీ సలహా..

**7-6-1945**: నేను సత్సంగ్ లో కూర్చున్న వెంటనే అనంతంనుండి కృప వృత్తాకారం లో ప్రవహించేందుకు మొదలవడాన్ని నేను నిన్నటినుండి గమనిస్తున్నాను. ఈరోజు కూడ ఇదే స్థితి. దేవదూతలు కూడ ఆ కృపను పొందడానికి ఇక్కడకు వస్తున్నారని పూజ్య లాలాజీ అన్నారు.

**8-6-1945**: సాధారణ ప్రజానీకానికంతా ఆధ్యాత్మిక లాభం కలిగించే విధంగా ఒక పద్ధతిని పూజ్య లాలాజీ వ్యక్తం చేసి నారు. హిందువుల మతచరిత్రలోని చీకటి యుగంలో ఈ పద్ధతి మరుగునపడినది. ఈ పద్ధతిని మొదట కనుగొన్న ది. శ్రీకృష్ణ పరమాత్మయే యని చెప్పబడినది..

ఆ పద్ధతి : ఇతరుల సూక్ష్మ శరీరాలకు సంబంధించిన భావనను, శారీరిక కణాలను నిలుపుతూ, ఏర్పరచుకోవలెను. తరువాత ప్రాణాహుతి ద్వారా ఆయా వ్యక్తుల్లో ఏయే గుణాలు, ధార్మికమైనవిగాని, నైతికమైనవిగాని నుండాలనుకుంటామో వాటిని వారిలో చొప్పించవలెను. అయితే, ఈ పని ప్రథమ 'సిట్టింగ్'లోనే చేయరాదు. కొంతకాలం తర్వాత, అంతరంగంలోని వెలుగు సంకేతమివ్వగనే చేయవచ్చును.

శ్రీకృష్ణ పరమాత్మ ఏదో ఆదేశించినారు. కాని అది స్పష్టముకాలేదు. పూజ్య లాలాజీ : “ఇప్పటి నీ స్థితినిబట్టి నీవు కొంత మారి తీరవలెను. ప్రజలు నిన్ను గౌరవించే విధంగా నిన్ను నీవు ప్రదర్శించుకొనవలెను. నీకు అగౌరవము కలిగితే అది అందరు మహా త్ములకు, విముక్తాత్మలకు కలిగినట్లే . నిన్ను లక్ష్య పెట్టని వాళ్ళను ప్రకృతి శిక్షించవచ్చును. అయితే నీవు సాధించిన అత్యున్నతమైన దానిని బహిర్గతము చేయవలెనని నేను కోరుకున్నాను. దివ్యశక్తులు నీలో మోహరించడం ప్రారంభించినవి. సంతోషించుము”.

స్వామి వివేకానంద : “వ్యక్తియొక్క ఆలోచనల మొత్తమే నడత. ఇది కొంతవరకు ఆ వ్యక్తి పొందిన శిక్షణ. మరికొంత ఆ వ్యక్తి నివసించే పరిసరాల పై ఆధారపడి వుంటుంది. 'సర్వ సమర్పణ' అంటే అట్లాంటి ఆలోచనలను గురుదేవులనే ఖాజానాలో దాచివుంచి, వాటిని గురించి పట్టించుకొనకపోవడమే. ఆ స్థితి ఎలా సాధించడం అనేది ప్రశ్న ? దీనికి జవాబు : నీ గురుదేవునికి నిన్ను నీవు అర్పించుకొనుము. అది ఎట్లా చేయడం ? వారి సలహాలను తప్పక పాటించడం ద్వారా అని సమాధానం. ప్రారంభికులకు ఇది మొదటి మెట్టు”. “సోమరితనపు అలవాట్లను వదలిపేయవలసినదిగా అభ్యాసులందరకు సలహా యివ్వబడినది. సోమరిగా కూర్చున్నారంటే , చెత్త కుండీలో చేరవలసిన వస్తువౌతారు. “చూడుము! హిందువులలో ఆచరణలో నున్న అన్ని ఆధ్యాత్మిక మార్గాలు ఇక మీదట శ్రీకృష్ణ పరమాత్మతో సంబంధం కలిగి వుంటాయి. ఆ పని నీకు తరువాత అప్పగింపబడుతుంది".

**10-6-1945**: మారే కాలాన్ని బట్టి కొత్త రూపంలో ఆధ్యాత్మిక సాధనా పద్ధతులు నాకు క్రమంగా వ్యక్తమౌతుంటాయని స్వామి వివేకానంద సూచించినారు.

పూజ్య లాలాజీ : “ఎవరికైనా అత్యుత్తమ శిక్షణను యివ్వాలని వుంటే, అతని హృదయంతో సంబంధమేర్పరచుకొని, తన భావనా బంధంలో అతని సంబంధాన్ని నిలుపుకొని, ఆ మూలములో మునుగవలెను. అతని స్థితిని వృద్ధి చేయాలనుకుంటే ముందుగానే ఏర్పడియున్న ఆ సంబంధాన్ని తనహృదయము పైకి తీసుకొని, అక్కడే అది వుండేటట్లు చేయవలెను. అంతవరకు తీసుకోని పోబడిన ఆ సంబంధంవల్ల నిజమైన కృప అనే పదము కదలింపబడుతుంది. తత్ఫలితంగా అభ్యాసి ఆ కృపను పొందుతాడు”.

ఈ పద్ధతి నేను కొద్దిగా మార్పుచేసినాను.శిక్షాకుని స్థితి శిక్షితుని ఏ కేంద్రంలో నెలకొనివుంటుందో అక్కడ సంబంధాన్ని నెల కొల్పవలెను.

పూజ్య లాలాజీ : “ఏ గ్రంధినైనా ఆవిష్కరించాలన్నా , శుద్ధిచేయాలన్నా, భగవత్కృపను అందులో నింపాలన్నా (శిక్షకుడు) తన భావనను అభ్యాసి భావనతో చేర్చి, ఆ బిందువు వరకు తీసుకు వెళ్ళి, అభ్యాసి భావనను అక్కడ వదలి, తన భావనను ఉపసంహ రించవలెను”.

త్రిముఖ ప్రాణాహుతి పద్ధతి కనుగొనబడినది. హృదయములో వెలుగున్నది అనే భావన ను ఏర్పరచుకోవలెను. ఆ వెలుగులో

కొంత భాగాన్ని మెదడుకు తీసుకొనిపోయి, ఆ బిందువు వద్ద 'ఓం' అనవలెను. అదే వెలుగు భాగాన్ని ఆ తరువాత క్రింది వైపునకు తీసుకొనిపోతూ మార్గంలో 'తత్' అంటూ ముందుకు సాగవలెను. నాభివద్ద 'సత్' అంటూ ఒక తోపు తోయవలెను. ఇది మొదటి ఘట్టము. ఇక ఇప్పుడు రెండవ ఘట్టము : హృదయ స్థానంలో, స్థిరంగా ఏర్పడివున్న ఆ కాంతిని పైసాలో నాల్గింట మూడువంతుల కంటే తక్కువ పరిమాణానికి తగ్గించవలేను. అటు తర్వాత దానిని పై చెప్పిన విధంగా మెదడులో 'ఓం' కారముతోను, నాభి వద్ద

'సత్' అని తీసుకొనిపోవలెను. ఇక ఇప్పుడు మూడవ ఘట్టము : పద్ధతి రీత్యాచేస్తే బలిష్ఠుడు కూడ తట్టుకోవడం కష్టం. పైసాలో నాల్గింట మూడు వంతుల కంటే తక్కువ పరిమాణానికి తగ్గింపబడిన ఆ కాంతిని, దాని భావం మాత్రం మిగిలి, ఉనికే లేని విధంగా చేయవలెను. తరువాత దానిని పై చెప్పిన విధంగా చేయవలెను. ఇప్పుడు నాలుగవ ఘట్టం : ఉందనే భావనా మాత్రంగా మిగల్చబడిన కాంతిని గురించిన భావన కూడ ఇప్పుడు తొలగిపోవలెను.ఏమి మిగిలి వుంటుందో దానిని పై చెప్పిన విధంగా కిందకు తీసుకు రావలెను. దీనిని గురించి ఒక ఊహ ఏర్పరచుకోవడం అటుంచి, అసలు అర్థం చేసుకోవడం కూడ కష్టం.

**11-6-1945**: ఉత్తర భారత దేశాన్ని ప్రకాశవంతం చేసే కార్యంలో నేను మందకొడిగా పనిచేస్తున్నానని శ్రీకృష్ణ పరమాత్మ హెచ్చరించినారు.

రాత్రంతా 'x'కు ప్రాణాహుతి చేసినాను.

**12-6-1945**:మన సంస్థ సమస్యల పరిష్కార మార్గాన్ని నేను అర్థం చేసుకున్నాను. పూజ్య లాలాజీ : “సభ్యుల మధ్య భేదాభిప్రాయాలుండవచ్చును. సరియైన నిర్ణయానికి రావడానికి ఇది అవసరమే. కాని చివరకు అందరూ ఏకం కావలెను. ఇతర భావనా ప్రవాహాలకు విభిన్నమైన భావ ప్రవాహాన్ని ప్రాణాహుతి ద్వారా అందరిలోనికి ప్రవేశించేట్లు చేసి, అది అందరకు ఆచరణీయ మైన నైతిక సూత్రంగా చేయవలెను".

విచారమును తొలగించే మరొక విధానం కనుగొనబడింది. ప్రతివ్యక్తి లోను అంతర్గతంగా వెనుక నున్న ప్రత్యేకశ క్తిని వినియోగించి ఆ వ్యక్తి ముఖానికి ప్రాణాహుతిని ఇవ్వవలెను. కళ్ళపై (ప్రసార ప్రభావం పడకుండా జాగ్రత్త పడవలెను. ఈ శక్తి ముఖం పై ఆనందాన్ని తెస్తుందనే భావనను ఏర్పరచుకోవలెను.

పూజ్య లాలాజీ : “మొదటి నుండి ప్రతి అభ్యాసి, తన నైతిక స్థితిని బాగుపరచుకునే దానికి ప్రయత్నించవలెను. ఇతరులను బాధించే మాటలు పలుక రాదు. ఇతరులకు యిష్టము లేని పనులుచేయరాదు

“ఈ రెండు విషయాలు దృష్టిలో వుంచుకొని, ప్రతివ్యక్తి తన నైతిక స్థితిని బాగుపరచుకోవడానికి తన్ను తాను అంకితం చేసు కోవలెను. నీతి లేని ఆధ్యాత్మికతకు నేనెప్పుడూ ప్రాధాన్యమివ్వలేదు. తమ ఆంతరంగిక ఇంద్రియాల నోరు మూయించడానికి ఎవరూ ప్రయత్నించరు. “ధృవ” స్థితిని చేరిన వాడైనా నైతికంగా బలహీనుడౌతే అతడు నిజమైన దానిని, శ్రేష్ఠతమమైనదానిని సాధించలేదనే నేనంటాను. ఆ వ్యక్తిలో అన్నీ పూర్తి సమతూకంలో వుండడం నిజమైన నీతి. దీనిని కూడ దాటే స్థితి అతనిలో ఏర్పడితే అతనితో ఎవరూ సమానులుకారు. ఇది చాల కష్టమైన పని. అంతమాత్రాన దీనినెవరు ప్రయత్నించరాదని కాదు. ఈ స్థితులను ప్రాణాహుతి ద్వారా కూడ సాధించవచ్చును".

**13-6-1945**: అనవసరములైన మౌలిక పదార్థాలనన్నింటినీ రూపుమాపాలని, భగవదేచ్ఛ మాత్రమే మిగిలి వుండేటట్లు చేయాలని ఆజ్ఞ అయినది. .

మన సంస్థలో అనుసరించే సాధనా పద్ధతికి “సహజమార్గ"మను పేరును పూజ్య లాలాజీ అనుమతించినారు.

**14-6-1945**: నాకు అప్పగింపబడిన పనులన్నీ వాటంతట అవే పరిపూర్తి అయ్యేటట్లు చేసి, పూజ్య లాలాజీ నా మానసిక వొత్తిడిని తగ్గించినారు.

**15-6-1945**: మిత్రులు 'యం'ను పూజ్య లాలాజీ ఏవిధమైన పూజ (ధ్యానము) మూడు నెలలపాటు చేయవద్దని, కాని తన స్థితిని గురించి మాత్రం వ్రాసియుంచమని సలహా ఇచ్చినారు.

సహజమార్గ సాధన అభ్యాసిగా సంస్థలో చేరేవారు అనుసరించవలసిన పద్ధతుల వివరాలను స్వామి వివేకానంద రూపొందించినారు.

**17-6-1945**: మిత్రులు 'యస్' అత్యుత్తమ ప్రజ్ఞారంగము వరకు తమ యాత్ర సాగించినారని, పూజ్య లాలాజీ తెలిపినారు. అవసరమున్నందువల్ల అతనిని సాధ్యమైనంత త్వరలో పూర్తిగా తయారుచేయవలసిన వొత్తిడి వున్న ది..

దేవదూత గేబ్రియల్ : "నీ కార్యక్రమసాధనా రంగంగా సర్వ ప్రపంచాన్ని గ్రహించవలసినదిగా భగవదాదేశ మై నది"..

**18-6-1945**: స్వామి వివేకానంద: "మానవత్వపు పునాదులను దాటిపోవడమే ఆధ్యాత్మికత. ఎవరక్కడకు చేరగలరు ? ఎవరైతే శూన్యమౌతారో (ఏమీలేని వారు అవుతారో వారు. అంతకుమించి అక్క డ భావన తప్ప మరేమీ వుండదు. దానిని మించి ఎవరూ పరిశోధించలేదు".

ఈ కాలములో సన్యాసము పనికి రాదు. అందువలన దానిని ప్రోత్సహింపరాదు అని శ్రీకృష్ణ పరమాత్మ అన్నారు.

నాకు అప్పగింపబడనున్న సమస్త ప్రపంచానికై నేను కృషి చేయవలసినదిగా స్వామి వివేకానంద సలహా యిచ్చినారు. "నీవు కోరిక లనన్నిటినీ బహిష్కరించినావు. కాబట్టి నీవెప్పుడూ ఆనందంగా వుంటావు. మొత్తం ప్రపంచపు కార్యమంతా నీకు అప్పగింపబడుతుంది. అప్పుడే దాని ప్రారంభం మొద లై నది. నీ స్థితి యొక్క గొప్పదనాన్ని నీవు చూడ లేకుండ వున్నావు. ఇది నిజమైన ఘనత. దీనిని గుర్తించి లాభం పొందే వారు అదృష్టవంతులు".

**19-6-1945**: ఆధ్యాత్మిక సాధకునకు పూజ్య లాలాజీ కొన్ని నియమాలు ఏర్పరచినారు. ఇది నిజంగా కఠిన శిక్షణయే. "సాధకుడు మొదటి ఇరువదియైదు సంవత్సరాలు బ్రహ్మచర్యం అవలంబించి శరీరదార్ఢ్యత పెంపొందించుకోవలెను. తరువాత పదునైదు సంవత్సరాలు సాంసారిక జీవితము గడుపవలెను. సంతానం కలిగిన తర్వాత, మత గ్రంథాలలో చెప్పిన విధంగా, భార్యాభర్తలిరువురు సంబంధాన్ని పాటింపవలెను. ఈ మధ్యకాలంలో శారీరక ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూచుకుంటూ ధ్యానసాధన కొనసాగిస్తూ వుండవలెను. దివ్యానుభూతికి సంబంధించిన జ్ఞానసము పార్జనకు వ్యక్తితనకు నలువది సంవత్సరముల వయస్సు వచ్చు వరకు అత్యధికంగా కృషి చేయవలెను. నలువది ఒకటవ సంవత్సరం,సంసారం పరిత్యజించి, తన గురు దేవులవద్ద నివసిస్తూ, ఇతర సంబంధాలన్నీ తొలగించుకోవలేను. నేను అనుకున్న విధంగా శిక్షణ ఈ దశలో ప్రారంభమౌతుంది. ఆ పద్ధతి ఇది : "వ్యక్తి తనలోని ప్రతి యొక గ్రంధిమీద పూర్తి బలంతో పనిచేసి అనంతత్వంలోని శక్తి ఆయా గ్రంధుల్లోని కణ కణంలోను నిండిపోయేట్లు చూడవలెను. దానికి అనేక సంవత్సరాలు పడుతుంది. అణువణువు వేర్వేరుగా తీసుకొని పూర్తిగా శుద్ధి చేయవలెను. ఇదేపని ప్రతి గ్రంధి (లేక చక్రము)లోనూ చేయవలెను. పిండ స్థానంలోని చక్రాలన్నీ శుద్ధి అయిన తర్వాత బ్రహ్మాండ పరిధిలోని చక్రాల విషయం చేపట్టవలెను. తరువాత పర బ్రహ్మాండమండలం చేరి పై విధంగానే ప్రతి బిందువును శుద్ధిచేయవలెను. ఈ స్థితి కూడ పూర్తిఅయిన తర్వాత శరీరంలోని అణువణువును తీసుకొని ప్రతి చోట పై చెప్పినంత శ్రమను పడవలసి వున్నది. శరీరపు కణాలన్నీ శుద్ధి చేయబడిన తర్వాత, వాటిలో ఒకేవిధమైన వైఖరిని ఏర్పరచవలెను. అంటే ఆ పాదమస్తకము అవన్నీ ఒకే వైఖరిని ప్రదర్శించవలెను. ఇది పూర్తి అయిన తర్వాత అనంతత్వము (Ultimate)తో దీనిని పూర్తిగా అనుసంధిం చవలెను. ఒకరి జీవితంలో

ఈ పద్ధతి అనుసరిస్తే, జీవిత కాలమంతా ఒకే ఒక వ్యక్తి ని తయారుచేయడానికి వీలుపడుతుంది. కాని ఆ విధముగా తయారైన వ్యక్తికి సమానులెవరూ వుండరు. ఇప్పుడు నేను అనుసరించిన పద్ధతి వినుము. నేను నా జీవిత కాలంలో నిన్ను పరిపూర్ణుని చేసినాను. అయితే పైన నేను చెప్పిన పద్ధతిని అనుసరించ లేకపోయినాను. నిన్ను అత్యున్నత దశకు తీసుకొని పోయిన తర్వాత, నేను నా శరీరాన్ని వదలి, మరల నిన్నే ఆశ్రయించి, నీపై నా ప్రయోగాన్ని కొనసాగించినాను. దాని ప్రభావము నీలో కనిపించేది. అవసరమేర్పడినప్పుడు, పని తొందర కలిగినప్పుడు, నిన్ను దక్షిణ భారతాన్ని సందర్శించమని చెప్పినప్పుడు, నేను నీలోని కణ కణంలోనుండి వచ్చిపోయే విధంగా ఈ పద్ధతిని ఉపయోగించినాను. ఈ పద్ధతిన నీవు పూర్తిగా పరిపూర్ణుడవై నావు. ఈ పని మొత్తం ఒక్క క్షణంలో చేయవచ్చును. కాని దీనికి అవసరమైన భగవత్ కృప ఎవరిలోనూ వున్నట్లు కనిపించదు. నిశితంగా చూస్తే మానవ శరీరంలోని ప్రతి అణువులోను అసమాన్యమైన శక్తి వున్నది. దీనికంటె మంచి పద్ధతి మరొకటి వున్నది. ఆ అనంతత్వము (ultimate) అభ్యాసి వైపు త్రోయడం. కాని దాని ఫలితంగా ఏర్పడే సంచలనాన్ని (Jerk) ఎవ్వరూ తట్టుకో లేరు"..

**20-6-1945**: పతంజలి మహర్షిని గూర్చి స్వామి వివేకానంద వ్యాఖ్య: “నేను నిజం చెప్పితే ప్రజలు నన్ను నిందిస్తారు. పతంజలి చక్కని జ్ఞాని. అనేక గ్రంధాల పరిశీలనలో కాలం గడిపినాడు. కొన్ని మాత్రమే సాధన చేసినాడు. కొన్ని విషయాల్లో అతనితో నేను చాలవరకు విభేదిస్తాను. ఆయనను దృష్టిలో పెట్టుకొని కొద్దిసేపు ధ్యానం చేస్తే చాలు. ఇంతవరకు అతని ఏ రచనలలోనూ వ్యక్తం కాని ఆయన స్థితి నీకు అవగతమౌతుంది. ఆయన విముక్తిని పొందలేదు. ఆయన జ్ఞానం సాధన పై ఆధారపడినదికాదు. ఆయన గ్రంథంలో వ్రాసిన పద్ధతులపైననే పూర్తిగా ఆధారపడవద్దని నా సలహా. అయితే, ఆయన గ్రంథం కలిగి వుండదగినదే. అంతకు పూర్వం యితర ఋషులచే వ్రాయబడిన, సాధన చేయబడిన పద్ధతుల సంకలనం ఆయన గ్రంథం. ప్రధాన కణము, దానిపై ఆధారపడిన యితర కణాలు - అనేనీ సిద్ధాంతాన్ని నేను అంగికరిస్తాను. కాని నీవు ఇంకా వాటిని గురించి సవివరంగా ఆలోచించ లేదు. దానిని గూర్చి కృషి చేస్తే, దాని రహస్యమంతా అవగత మౌతుంది”.

**21-6-1945**: తన వద్దనుండి నేనే పనిని తీసుకోవడం లేదని చైతన్య మహాప్రభు ఫిర్యాదు చేసినారు. ఆయనకు నేనే పనీ అప్ప గించడం లేదు.

స్వామి వివేకానంద : "సమస్త ఆధ్యాత్మిక ప్రపంచంలోను, నీవు సాధించిన స్థాయిని గురించి గొప్పగా చెప్పుకుంటారు. నీతో సమానము కాని ఎన్నో ముక్తాత్మలు ఆపై లోకాల్లో వున్నారు".

**23-6-1945**: నా స్థితి ఎప్పుడూ స్తబ్దంగా (Stationary) వుందని పూజ్య లాలాజీకి నేను విన్నవించుకున్నాను.అదినిరాడంబరతకు, సమత్వానికి (Uniformity), అంతర్గత ఆనందానికి చిహ్నమని అంటూ పూజ్య లాలాజీ, అట్టి స్థితి కలిగి వుండుట తగినదని వ్యాఖ్యానించినారు.

**25-6-1945**: నా ప్రాణాహుతి పద్ధతిని పూజ్య లాలాజీ కాల్చే నిప్పునకు, వేడి ఇసుక నుండి వచ్చే వెచ్చదనానికిపోల్చినారు. అమోఘమైన దానిని నేను ప్రారంభించినానని, దీని ప్రగతికై ఆరాటపడే అవసరం లేదని, ఇందులో ఆపరతత్వపు స్థితి మొదటి నుండీ అభ్యాసిలోనికి ప్రవహిస్తుందని, పొగడుట జరిగింది. ఆధ్యా త్మికరంగంలో నేనొక క్రొత్త పంథాను కనుగొన్నానని అంటూ నా పద్ధతిని స్వామి వివేకానంద శ్లాఘించినారు.

**8-7-1945**: ఆధ్యాత్మిక ప్రగతి విషయంలో ప్రధాన సమస్య: అభ్యాసులు తాము చేయవలసిన పనిని చేయదలచుకోక పోవడమేనని, కాబట్టి అంతా నేనే చేయవలసి వుంటుందని స్వామి వివేకానంద వ్యాఖ్యానించినారు.

"నీ బాహ్య ప్రవర్తనను చూచి తప్పుగా భావించి, నీ నుండి వారు సోమరితనం మాత్రం నేర్చుకుంటున్నారు. త్వరత్వరగా ప్రగతి సాధిస్తున్న వ్యక్తి కొంత కాలం ఆగితే, వేగం తగ్గుతుంది. దానితో పాటు ధ్యేయం చేరాలనే పట్టుదలపోతుంది. ఫలితంగా ప్రగతి నిలిచి పోతుంది. కాబట్టి ఆధ్యాత్మికతకు వ్యతిరేకమైన అలవాట్లను వదలి వేయడానికి ఎక్కువ శ్రద్ధ తీసుకోవలెను".

**9-7-1945**: నా కాలేయపు బాధకు మందును ధన్వంతరి గారు సూచించినారు. సర్వ కాలాలలోనూ నన్ను కని పెట్టుకొని వుంటానని మాట యిచ్చినారు.

**11-7-1945**: నా రక్త ప్రసరణ విధానంలో ఏదో లోపం ఏర్పడినది. పగలు, రాత్రి, ఉన్నట్లుండి ఉచ్ఛ్వాస నిశ్వాసాలు కూడ నిలిచిపోతాయి. శారీరిక వ్యాయాయము సూచించబడింది. దీనికి నల్ల గుంట కలగర కషాయం అమోఘమైన మందుగా చెప్పబడినది.

**12-7-1945**: వివిధ మొక్కలు, మూలికల ఉపయోగాలను ధన్వంతరి విశదీకరించినారు.

"నీవు తప్పనిసరిగా రెండు మొక్కలను నాటి తీరవలెను. వాటి వల్ల లాభాలు అనేకం. అవి : తులసి, మరువము. పసిపిల్లలకు దగ్గర గా ఈ మొక్కలను కుండీలలో పెడితే, అనేక రోగాల నుండి వారిని గడించవచ్చును. అధిక సంఖ్యలో వీటిని పెంచితే వాతావర ణమే పరిశుద్ధ మౌతుంది. పగటి పూట ఎవరైనా రావి చెట్టు క్రింద కూర్చుంటే భావనల వేడి బయటకు లాగబడుతుంది. అయితే రావి చెట్టును ఇంటికి కొంత దూరంలో పెంచవలెను. అన్ని పరిస్థితుల్లోను ప్రయోజనకారి వేపచెట్టు".

"కొన్ని మిరియాల గింజలను నల్ల గుంట కలగర (భృంగ రాజ) కషాయంలో పొడి చేసి కలిపి చక్కెరతో కలిపి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది. క్రటేవ వృక్షపు (Crataeva) ఆకులు కుష్ఠు రోగానికి మంచిది. కొన్ని రోజులు కుష్టురోగి గంగమట్టిని తిని తరువాత పై మందు తీసుకుంటే మంచి ఫలితము లభిస్తుంది. కాని ఆ మట్టిలో ఎముక లేవీ లేకుండ జాగ్రత్తపడవలెను. దీనితో గడ్డకట్టిన పాలు ఉపయోగిస్తే మరింత ప్రయోజనకారి. అయి తే నిమ్మరసంతో ఈ పాలను గడ్డ కట్టిం చవలెను".

**13-7-1945**: ఓషధులను గుర్తుపట్టే విధానాన్ని గురించి చెప్పుచూ ధన్వంతరి ఇలా అన్నారు: "పసుపుపచ్చని పూలుపూసే ఓషధీ పిత్తాధిక్యంవల్ల వచ్చే రోగాలకు ఉప యోగకారి. తెల్ల పూలు పూసే మరొక మొక్క సాధారణంగా కఫం పోగొట్టడానికి పనికి వస్తుంది. గాఢ ఆకుపచ్చ రంగులో వుండే ఆకులు ఉదర వ్యాధులకు పనికివస్తాయి. జిగటగల పదార్థాలు ఉదరానికి పనికి రావు, వాటిని జీర్ణం చేసుకోవడం కష్టం. పై చెక్క గట్టిగా వుండే వాటిలోని పప్పు వాతసంబంధ రోగాలకు, ఉదరానికి పనికివస్తుంది. ఎర్ర పూలు గల మొక్కలు (ఓషధులు) సాధారణంగా అపాయకారులు. అవి కూడ కొన్ని ప్రత్యేక రోగాలకు పనికివస్తాయి. అవి విషాన్ని హరి స్తాయి. ఉబ్బిన చెట్టు పట్ట నెత్తురు గడ్డలకు, మొటిమలకు, శరీరం లోని ఉష్ణాన్ని తగ్గించడానికి పనికివస్తుంది.

"హిందువుల జీవన విధానం, వారి ఆచారాలు సాధారణంగా శాస్త్రీయ, వైద్య సంబంధ సూత్రాలపై ఆధారపడి వుంటాయి. మతం పేరిట ప్రవేశ పెట్టిన వాటిలో చాలభాగం నిజంగా వైద్య ఆరోగ్య సూత్రాలే.

"కర్పూరం, గంధముపొడి కలిపి మండించి పొగపీలిస్తే అది మెదడుకు సంబంధించిన అనేక రోగాలను పోగొడుతుంది".

**14-7-1945**: చాల విషయాలు సూక్ష్మ సంచలనాల (Vibrations) ద్వారా వ్యక్తీకరింపబడినవి.

**19-7-1945**: స్వామి వివేకానంద ఈ విషయాన్ని వ్రాసుకోమని చెప్పినారు: "నీవు కప్పుకున్న తెర తొలగించుము. దాన్ని పూర్తిగా చింపి వేయుము. జరుగవలసిన పనికి నీవు తయారు కావలెను. మార్పు తప్పనిసరి. గతరాతి నీవు చేసిన పని గొప్పగా వున్నది".

పూజ్య లాలాజీ :"మచ్చ లేకుండ ప్రపంచంలో తప్పించుకోవడం చాల కష్టం. తన భావాలనన్నీ దైవం వైపు మళ్ళించిన వాడేమానవుడు. నా తరువాతి కాలం నిజంగా అంధకారమయమై పోయింది. కాని (నా తర్వాత కూడ) నన్ను వదలని సహాధ్యాయులు లేదా శిష్యులు వున్నారు. వారి ధైర్యాన్ని భగవంతుడు ఆశీర్వదించుగాక ! మీ దృష్టిని రామచంద్ర వైపు నిలిపి మీ మీ పనుల్లో నిమగ్నులుకండి. రామచంద్రకంటే మంచివాడు, ప్రియతమ స్నేహితుడు మీకు లభ్యంకాడు. ఆయన తనకున్నదంతా నాక సమర్పించినాడు. నేనూ అతనికి ఇవ్వక నా దగ్గర మిగుల్చుకున్నదేమీ లేదు. ఆయన స్థితి ఒక్క పరమాత్మకు మాత్రమే తెలుసు. ఎందరెందరు మహాత్ములు ఆయన్ను తమ వారసునిగా చేసుకున్నారో మీకు తెలియదు. మహాత్ములందరి దృష్టి ఇప్పుడు ఆయనపైనే వున్నది. ఇట్లాంటి అవకాశం మరల మరల రమ్మంటే రాదు. ఎంత సాధ్యమైతే అంత ఫలితాన్ని ఇప్పుడే పొందండి".

**23-7-1945**: మన సంస్థలోని కార్యకర్తలకు స్వామి వివేకానంద తమ హృదయపూర్వక ఆశీస్సులు అందజేసినారు. ఈ సంస్థ మానవ నిర్మితము కాదని, ఇట్టి సంస్థ ఏర్పడి స్థిరపడాలని పరమాత్మ సంకల్పమని అన్నారు. "ముందు ముందు చేయవలసినది చాల వున్నది. నీ జీవితకాలంలోను, ఆ తర్వాత కూడ నీవొక్కడవే చేయవలసి వుంటుంది. దేనినైనా సరియైన స్థితికి త్రిప్పుకొని రాగల శక్తి సామర్థ్యాలు నీకు సంపూర్ణంగా వున్నాయి. ప్రకృతి విరుద్ధంగా పనిచేయడం తగనిది".

**25-7-1945**: ముందు తయారీ లేక అప్పటికప్పుడే మాట్లాడగల కళను నేను అలవాటు చేసుకోవాలని, వివిధ తత్త్వాలను అధ్యయనం చేయాలని, స్వామి వివేకానంద సలహా యిచ్చినారు.

**29-7-1945**: నేను చేసే తప్పులు సులభంగా క్షమింపబడ డానికి వీలులేదు. కాబట్టి నేను అసలు తప్పులే చేయకుండ జాగ్రత్త పడాలని హెచ్చరించబడినది. స్థితి పెరిగేకొలది బాధ్యత పెరుగు తుంది. నేను హెచ్చరికగా నుండి ప్రశాంతంగా నా పనిని నేను నెర వేర్చాలని సలహా యివ్వబడినది. సర్వమూ పూజ్య లాలాజీ ఆధ్వర్యములో నున్నా , నేను తన్ను సంప్రదించకుండా సంస్థకు సంబంధించిన ఏ నిర్ణయము తీసుకోరాదని స్వామి వివేకానంద అన్నారు.

**4-8-1945**: ఆధ్యాత్మిక ప్రగతి మార్గంలోని అడ్డంకులను తొలగించే విధానం వ్యక్తమైనది. గ్రంధులను (Plexuses) సరియైనస్థితిలో వుంచడానికి ఇది వుపయోగకారియని భావింపబడినది. ఇది పూర్తిగా తనంతట తానే పనిచేస్తుంది.

సంస్థ కార్యకలాపాలకే నన్ను నేను పూర్తిగా అంకితం చేసుకోవాలని స్వామి వివేకానంద సలహా. నా భావాలన్నీ గ్రంథస్థం చేయడానికి ఏదో ఒక ఏకాంత పర్వత ప్రదేశం ఎంచుకోవాలని కూడ వారి సలహా.

**15-8-1945**:అభ్యాసము ప్రారంభించిన నాటినుండే మాయనుండి విముక్తి పొందగల విధానాన్ని గూర్చి నేను ఆలోచించినాను. కుడి కాలి బొటనవేలిలోని ఏ బిందువునైనా తీసుకొని దానిపై ధ్యానము చేస్తే ఈ విషయంలో సహాయపడుతుందని గోచరమైనది.శరీరంలో చివరిదైన పాదంలో చివరి కొన కాబట్టి అక్కడ ప్రళయ కాలపు స్థితి లక్షణాలు వుంటాయి.

**17-8-1945**: ఇప్పుడిక మన సంస్థ నమోదు అయినది. కాబట్టి పూర్తి ఊపులో సంస్థ కార్యకలాపాలు ప్రారంభింపవలసినదిగా పూజ్య లాలాజీ సలహా. "ఆధ్యాత్మిక సంస్థల్లో వయస్సుకు ప్రాధాన్యత వుండవలేను. అయితే చేయగలిగిన వారినుండి ఆర్భాటమేమీ లేకుండ పని గ్రహించి తీరవలెను . పనిని మీలో మీరు పంచుకోవచ్చును. అన్ని విషయాలలోను మీరు ఒకరికొకరు సహాయపడ వలెను. విశ్రాంతి ఎక్కువగా నున్న వారు ఎక్కువ కృషి చేయవలెను. ఒకరిపైనొకరు ప్రేమ కలిగి వుండవలెను. చిన్న పెద్ద అనే ప్రశ్న ఇక్కడలేదు. వాదనలను ప్రోత్సహించరాదు. పనికిరాని విషయాలతో ఒకరినొకరు నొప్పింపరాదు. ఇది నా పని. మీరుకూడ ఆవిధంగానే భావించి నెరవేర్చవలెను. మీలో ఏదైన భేదాభిప్రాయం కలిగితే నన్ను సంప్రదించవచ్చును. నా ఆజ్ఞ తిరుగు లేనిది".

సంస్థ కార్యకలాపాలు ఒడుదుడుకులు లేక నిర్వహింపబడవలెనని స్వామి వివేకానంద అభిప్రాయం. "ఓర్పు అనే స్థిరమైన ఆధారం పై సంస్థ నిలువగలదు. ప్రేమ అన్నింటిని సమముచేస్తుంది. అనుసరించడానికి కొన్ని సూత్రాలు విధించడంకంటేప్రేమతోబోధించుము. అభ్యాసులలో మానవ సేవ, సౌభ్రాతృత్వ భావనలు నేలకొనేట్లు చేయవలెను. నీవు వారి సోదరుడుగా, వారిని నీ సోదరులుగా గ్రహిస్తూ నీ విధిని నీవు నెరవేర్చుము.అభ్యాసులలో మితత్వము, నిష్కాపట్యము పెంపొందించుము. నీవు తీసుకున్న నిర్ణయాన్ని అమలుపరచుము. ప్రపంచమంతా వ్యతిరేకమైనా, నీ స్నేహితులు నిన్ను వదిలినా లక్ష్య పెట్టకుము, స్థిరంగా వుండుము, మేమంతా నిన్ను సమర్థిస్తున్నాము. ముందోవేనుకోవిజయం తప్పక సిద్ధిస్తుంది. సూర్యుడు పేలిపోయి, గగనాలు నీపై బడినా నీవు ఎంచుకున్న మార్గాన్ని వదలకుము".

**19-8-1945**;శ్రీకృష్ణ జయంతిని జరుపుకోవలెనని కోరుతూ అందరికీ వుత్తరాలు వ్రాయమని పూజ్య లాలాజీ ఉపదేశించినారు. ఆ దినం అందరూ ఉపవాసము చేయవలెను. కొద్దిగా అల్పాహారము తీసుకోవచ్చును. అదికూడ ఒకసారి మాత్రమే. (దిన మంతా ధ్యాన స్థితిలో వుండడానికి తప్పక కృషి చేయవలెను.

స్వామి వివేకానంద : "జన్మాష్టమినాడు నీవు సాయంత్రం ఒక తూరిమాత్రం పాలు ఆహారంగా తీసుకొని వుండుము. ఆనాడు ఉపవసించి నీవు సత్సంగులం దరికి ప్రాణాహుతి ఇవ్వవలెను. తరువాతి రెండు దినాలు కూడ దీనిని కొనసాగించవలెను. ఆనాడు మౌనము వహించుము. ఆనాడు నీవు సంపూర్ణ శక్తి తో వుంటావు కాబట్టి పిల్ల లతో, నీ స్వంత పిల్లలతో సహా, ఎవరితోను సంబంధం కలిగి యుండవద్దు. ధ్యానము, ప్రాణాహుతి ఇచ్చుట పూర్తి అయ్యేవరకు ఏకాంతంగా వుండుము".

**23-8-1945**: సత్సంగ సోదరులు, శిక్షకుల విధులు నిర్ధారింపబడి స్వామివివేకానందచే, వ్రాసుకొనుటకు ఉపదేశింపబడినవి.

**25-8-1945**: ప్రళయం తర్వాత, సృష్టికి ముందు — ఉన్న స్థితిని పూజ్య లాలాజీ నాకు అవగతమయ్యేట్లు చూపినారు.

**26-8-1945**: సంస్థ చిహ్నమును గూర్చి స్వామి వివేకా నంద సవివర మైన సలహాలనిచ్చినారు. సమస్థితిని ఏర్పరచాలని పూజ్య లాలాజీ నొక్కి చెప్పినారు.

**27-8-1945**: అనంతంలో లయమై పోయే పద్ధతులు కనుగొనబడినవి. : (i) తన గురుదేవునిలో లీనమగుట, (ii) అనంతత్వంతో ప్రత్యక్ష సంబంధ మేర్పరచుకొని అందులో లీనమగుట.

వ్యక్తి తన భావనల ద్వారా తాను వ్యాప్తి చెందవలెను. భూమి, వాతావరణముతో సహా అంతటా తాను వ్యాపిస్తున్నట్లుగా భావించవలెను. చివరకు తన వ్యాప్తి వైశాల్యం - భూమి, వాతావరణాల వ్యాప్తి, వైశాల్యాలతో తాదాత్మ్యమగుచున్నవా అన్నంత వరకు తన సాధనను తీసుకొనిపోవలెను. చివరకు అందులో లయమౌతున్న అనుభూతిని పొందవలెను. క్రమంగా ఈ ఆలోచన కూడతొలగిపోవలెను. అనంతత్వంలో నేరుగా లయమైనది ఒక కబీర్ మాత్రమే.

**28-8-1945**: స్వామి వివేకానంద: "గత రెండు దినాలుగా నిన్ను ఉపవసింపచేయడం జరిగినది. శక్తి వేగంగా పయనించడానికి తగిన రంగాన్ని మేము తయారు చేసినాము. ఇది శ్రీకృష్ణ భగవానుడు వారి జన్మదినాన నీకిచ్చిన ప్రత్యేక కానుక".

**30-8-1945**: శ్రీకృష్ణ భగవానునిచే నాకు యివ్వబడినదని చెప్పబడిన శక్తి ఈ సాయంత్రం గంll 1-15 నిll లకు మూడు విడతలుగా నాలోనికి ప్రసారము చేయబడినది. శక్తి ప్రవాహ ఒత్తిడి అనుభవంలోనికి వచ్చినది. ఈ మధ్యలో, పూజ్య లాలజీ, మొత్తం ఆరు గంటల సేపు మధ్య మధ్య కొద్ది విశ్రాంతితో, నాకు ప్రాణాహుతి ఇచ్చినారు. మరింత శక్తి భరించే స్థితిలో నేను లేనందువల్ల, ధ్యానము చేయవలదని ఆదేశమివ్వబడినది.

**31-8-1945**: ఆ ధ్యాన ప్రదేశము (ఆ గది) సంపూర్తిగా శక్తి తో నిండి వుందని అనుభవమై నది. ఆ శక్తి గోడలనుండి కూడ బయటకు పొంగుతున్నది. సాధారణ అభ్యాసులు ఈ గదిలో ధ్యానం చేసుకునేదానికి అనుమతింపవలదని స్వామి వివేకానంద అన్నారు.

**6-9-1945**: కొన్ని ప్రశ్నలకు పూజ్య లాలాజీ ఈ విధంగా సమాధానమిచ్చినారు.

ప్రశ్న : ఆధ్యాత్మికతకు విషప్రాయమైనదేది ?

జవాబు : క్రోధము, ఈ రోగంనుండి వ్యక్తి విడుదలఅవుతే తప్పమితత్వము (సమత) లభించదు.

ప్రశ్న : దాని ప్రభావ మేమి ?

జవాబు : స్థితి బరువై, ఆందోళనపూర్వక బిగువు పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల సూక్ష్మమైన శక్తి ప్రవాహము ప్రవేశించడానికి అవరోధం ఏర్పడుతుంది. భావనలపై ఒత్తిడి ఎడతెగకుండ కలుగుతుంది.

ప్రశ్న : ఈ కోపాన్నుండి ఏడుదలపొందే మార్గ మేది ?

జవాబు : వ్యక్తి తన్ను తాను మర్యాదస్తుడుగా, అణకువ గలవాడుగా భావించుకోవలెను. అదికూడ సరికాదు. వ్యక్తి తన శరీరంలోని ప్రతి భాగము అదే భావనతో నిండిపోయేటట్లు, తాను ఆ విధంగా కావడానికి తీవ్ర ప్రయత్నము చేయవలెను. ఆధ్యాత్మికతకు శాంతి ప్రశాంతులే అవసరము. ఏమాత్రపు గాలికైనా వంగిపోయేంత సుతిమెత్తనిది హృదయము.

**27-9-1945**: ఆ దేశానుసారం దివ్యత్వంతో మిత్రులు... గల సంబంధం తెంపివేయబడినది.

ఆధ్యాత్మికతకు, మామూలు గారడి విద్యకు చాల తేడా వున్నది. ఆధ్యాత్మికతలో కోపతాపాలకు తావులేదు. మాయ అసలే వుండదు. దాని తోపుడును ఏదీ అడ్డుకునే దానికి అది ఇష్టపడదు. ఇచ్ఛాశక్తి (will) తక్కువ స్థితిలోనిది. దానిచేత అద్భుతాలను సృష్టించవచ్చును.

**3-10-1945**: ఇంకా చేయవలసిన కార్యకలాపాలను గూర్చి స్వామి వివేకానంద కొన్ని మార్గదర్శక సూచనలు, చేసినారు.

**16-10-1945**: నాకు సుదీర్ఘ జీవితం ప్రసాదించాలని, నా పని పూర్తి అయ్యేవరకు నేను బ్రతికి వుండేట్లు చేయాలనిస్వామి వివేకానంద శ్రీకృష్ణ పరమాత్మను హృదయపూర్వకంగా ప్రార్థించినారు.

**18-10-1945**: లఖింపూర్ వెళ్ళే దారిలో, మనస్సులోనికి ప్రవేశించి, వ్యతిరిక్తమైన ఫలితాన్నిచ్చేటట్లు వ్యతిరేక భావాలు కల్పించేది ఏది? దానిని ఎట్లా సరిదిద్దవచ్చు ? అనే ఆలోచన ఏర్పడింది. అది ఏవిధంగా ప్రవేశించిందో అదే దారిలో అది తిరుగు ప్రయాణం చేసేటట్లు గట్టి కృషి చేయడమే దీనికి పరిష్కారమార్గమని ఒక సమాధానం నా మనస్సులో మెరిసింది. ,

A, B కేంద్రాలపై ధ్యానం అనేది నాకు ఎరుక అయినది. (దీనిని గురించి "సహజ మార్గము దృష్ట్యా రాజ యోగ ప్రభావము" అనే పుస్తకములో విశదీకరింపబడినది). ఆ దేశాల మేరకు దీనిని దైనందిన అభ్యాసములో ప్రవేశ పెట్టుట జరిగినది.!

**19-10-1945**: దేవతల కార్యకలాపాలను గూర్చి పూజ్య లాలాజీ విశదీకరిచినారు. పరిశుభ్రమైన అలవాట్లు, మంచి నీతి, సమత, సమన్వయ భావం - వీటి ప్రాధాన్యాన్ని గూర్చి ఒత్తి పలకబడినది. పలికే పతిపదంలోను ప్రేమ ఉత్పన్నము కావలెను ఎవరికివ్వ వలసినది వారికి కుల, మత, వర్ణ, లింగ వివక్షత లేకుండా యివ్వబడవలెను.

**24-10-1945**: విగ్రహారాధన, తదితరములైన పూజలకు గల కారణములు వ్యక్తములైనవి.

విగ్రహారాధన ఎప్పుడు, ఎందుకు ప్రారంభమైనది ? తరచు ప్రజలు ఇటువంటి ప్రశ్నలతో సతమతమౌతున్నారు. కొందరు దీనికి అనుకూలురు, మరికొందరు ప్రతికూలురు. రెండువర్గాల వారికి అసలు నిజం తెలియదు .మధ్యేమార్గాన్నిగూర్చి ఎవరూఆలోచించలేదు. కొందరు రాతిని, మరికొందరు మరో దానిని పూజకై గ్రహించినారు. అనేక విధాలైన వస్తువులు సాధారణ పూజకు తగిన వాటివిగా గ్రహింపబడినవి. కొందరు పుస్తకాలను పూవులతో పూజిస్తే, మరికొందరు మరికొన్ని చేస్తారు. నదీనదాలు కూడ పూజార్హములైనవి. ప్రతి లోహానికి ప్రజలు తలవొగ్గడం మొదలుపెట్టినారు. ఒక్కమాటలో చెప్పాలంటే, అనేక విధాల పూజా పద్ధతులు అమలు లోనికి వచ్చినవి. ఫలితంగా బహుత్వంపట్ల ప్రేమ ఏర్పడింది. ఏకత్వం లేదా "భగవంతుడొకడే' అనే సూత్రం అదృశ్యము కావొచ్చింది. తెరమరుగున పడిపోయింది. పూజకు ఒకే ఒక దానిపై కేంద్రీకరించి వుంటే బాగుండేది."ఇంకా వినుము. దృష్టికి ఎదురుగా పెట్టుకున్న విగ్రహం, అవసర మొచ్చినప్పుడంతా దాని వైపు దృష్టి మళ్ళించేంతగా, భగవంతుడై కూర్చుంది. అందులో దైవకాంతి వుంటుందని భావించి ధ్యానం చేయవలెను కదా అనే విషయాన్ని వారు మరచి పోయి నారు. ప్రజలు తమ కోరికలు తీరడానికి భగవంతుడిని వేడుకుంటారు. అందులో అనుమానం లేదు. కాని వారి ఆలోచన అంతవరకే పరిమితమౌతుంది. ఆ స్థితినుండి కొంతైనా పైకి ఎదుగగలిగితే, బహుశ వారికి తాము ప్రగతి సాధించినామనే సంతోషకర వార్త అందవచ్చును. కాని,

వారికది అవసరమేలేదు. అసలీవిగ్రహ పూజపట్ల ఎవరికీ యిష్టము లేని కాలముండినది. కాని తరువాత ఆలోచనా ధోరణులు మరొక మార్గాన్ని పట్టి దేవతల వైపు తిరిగినవి. నూతనత్వాన్ని యిష్టపడే వారి ప్రవృత్తి వివిధ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించేంతగా వారిని బలవంతపరిచినది. కాని వాటిని పూజకై ఏర్పరచలేదు. కాలక్రమేణ వాటి పట్ల గౌరవం ఏర్పడి వాటితోవారికి సంబంధం ఏర్పడినది. కళాకారుడు లేదా శిల్పి పనితనం వారిని మరింతగా ఆకర్షించినది. కాలం గడచేకొద్దీ వారిలో  స్థౌల్యత  పెరుగుతూ వచ్చినది. అదే నిష్పత్తిలో స్థూలరూపంలోని వస్తువులే వారిని ఆకర్షించినవి. స్థూలతను యిష్టపడే వారు, దానికి మనతను ఆపాదించినారు. ఇక ఇప్పుడు చెప్పేదేమి ? వాటిపై అధికారికంగా శ్రద్ధ చూపడం జరిగినది. ఆ పై నున్న భగవంతునితో సంబంధం విడిపోయేంతగా విగ్రహాలపై శ్రద్ధ ఏర్పడినది. క్రింది స్థాయిల పైననే దృష్టి మళ్ళినది. ఇందులో మంచి చెడులు రెండూ వున్నాయి. విగ్రహమనే భగవంతునిపై దృష్టి నిలపడానికి సాధనం మాత్రమేనని, భావించి. భగవంతుని పైన మాత్రమే దృష్టి నిలుపగల వాడే నిజంగా తగిన ఫలితాన్ని పొందుతాడు. జీవిత పర్యంతము ఎవరు కూడ ఈ విధంగా ఆలోచింపపని లేదు. ఇంతకంటే, ఇది (ఈ పద్ధతి) తనకు తానే ఎప్పుడు తొలగిపోతుందా అని కాలం కోసం ఎదురు చూడడమే మంచిది. ఇది ఎప్పుడు సాధ్యపడుతుంది ? విగ్ర హాన్ని ,మరేమికాకుండా సాధనంగా మాత్రమే భావించినప్పుడు, ఏదోవొక భౌతికమైన ఆధారము లేనిదే ప్రగతి సాధించలేమని భావించే మూఢచిత్తులకు మాత్రమే ఇది ఉపయోగకారి. నిజం చెప్పాలంటే, ఈ పద్ధతిలోకూడ స్థూలభావంతో ప్రగతిసాధించడానికి, ఒక మార్గదర్శి అవసరము. ఇది ఒక సూచనగా మాత్రమే అని నేను అంటున్నాను. గురువు అభ్యాసిని ముందుకు తీసుకొనిపోయి, పరిస్థితిని బట్టి, మనస్సులో మెదలిన పద్ధతిని బట్టి ప్రగతి పొందునట్లు చేయవలెను".

"ఈ విగ్రహారాధన పలువురు కలిసే దేవాలయాల్లో ఎక్కు వగా అనుసరింపబడుచుండేది. ఆ విగ్రహాన్ని శక్తితో నింపే వాళ్ళు.

తత్ఫలితంగా, మూఢ చిత్తులు కూడ దాని ఎదుట ధ్యానంచేస్తే లాభం పొందాలని వారి ఆశయం. ఇది విగ్రహానికి జీవమిచ్చే మరొక విధానం ".

**26-10-1945**: నేను ఉద్యోగము నుండి మూడు నెలలు సెలవు తీసుకొని, ఆ కాలాన్ని నా స్వాధ్యాయానికి, పరోక్షంగా అభ్యాసులకు ప్రాణాహుతి ద్వారా సహాయపడడానికి, ఉపయోగిస్తామనే నా ఆలోచనను పూజ్య లాలాజీ అంగీకరించినారు. ఇది నాకు విశ్రాంతిని, తద్వారా పునశ్శక్తివంతం కావడానికి అవకాశాన్ని ఇస్తుంది. .

**28-10-1945**: ఈ ఆధ్యాత్మిక పద్ధతి పరిపూర్ణమైనది, ఉత్తమోత్తమమైనది అయినప్పటికి, ఇది అందరికి అమలుపరచేది కాదని పూజ్య లాలాలజీ అభిప్రాయం. కొందరు మాత్రమే ఇందులోని సారంగ్రహించగలరు, ప్రగతి సాధించగలరు.

**6-11-1945**: హిందూమతంలో, ఎప్పటికీ ఆ మూలములో నున్న దాని అనుకరణమే చాలవరకు వుండేది. దానితో సన్నిహిత సంబంధమూ వుండేది. అవసరమున్నప్పుడంతా, ఆ ప్రత్యేక శక్తి ద్వారా పనిసాగింపబడుతూ వుండేది. ఉద్రేక పూర్వక , ఉద్వేగయుత స్థితి మహమ్మదీయ కాలం నుండే వచ్చినది. ఉద్రేకమంతా రూపు తీసుకుంటే ఈ స్థితి వౌతుంది. ఆ కాలానికి అది కూడా మంచిపద్ధతే. నిజమైన లయవస్థ, అత్యంత సన్నిహితపు సంబంధం - ఇందులో పవిత్రత వుంటుంది.. కాని ఉద్వేగంలో ఉద్రేకం మాత్రం వుంటుంది. భౌతికత వుంటుంది... పవిత్రత అంతగా వుండదు . నిజమైన తాదాత్మ్యత, ఉద్రేకత - ఈ రెండు స్థితులు నా కళ్ళ ఎదుట సాక్షాత్కరించినవి.

**8-11-1945**: ఈ ఆధ్యాత్మిక సంస్థ అన్ని దిశల వ్యాపించాలని పూజ్య లాలాజీ, స్వామి వివేకానంద ఆకాంక్షించినారు. ప్రజలు గుంపులు గుంపులుగా గాక , వ్యక్తులుగా రావాలని వారికోరిక .

**10-11-1945**: బాహ్య అంతర శుచి, నిరాడంబరతలుముఖ్యములు..

**14-11-1945**: (రాజపుత్ర స్థానానికి వెళ్ళే మార్గంలో) గాఢ నిద్రకు, దివ్యసాక్షాత్కారానికి సంబంధించిన కేంద్రము (బిందువు) కనుగొనబడినది. ఈ బిందువుతో ప్రకృతికి చెందిన అనేక శక్తులను అదుపు చేయవచ్చును.

**15-11-1945**: (ఆగ్రాలో) నేను రాజపుత్ర స్థానపు గడపలో నున్నా నని, నా పని ప్రారంభించవచ్చునని స్వామి వివేకా నంద సూచించినారు. నాకు ఆరోగ్యం సరిగా లేనందున, అక్కడ నా నిలకడ తక్కువ కాలం అయినందువల్ల, పని సగం మాత్రమే అయినది.

**18-11-1945**: సూక్ష్మ, స్థూల రూపాల్లో సృష్టి స్వభావాన్ని గూర్చి స్వామి వివేకానంద తెలియచేసినారు. అత్యున్నతస్థితిని చేరగల వాళ్ళను, భవిష్యత్తులో మార్పులకు కారణభూతులగు వాళ్ళని తయారుచేయమని వారు సలహా యిచ్చినారు.

**19-11-1945**: జై పూర్ రైల్వే స్టేషన్ - అక్కడ చేయవలసిన పనికి తగ్గ రంగాన్ని పరిశీలించి, విత్తునాటడం అయినది.

**3-12-1945**: 'ఎవరు పరమ శత్రువు' అనే ప్రశ్నకు జవాబుగా 'కీర్తి ప్రతిష్ఠలు' అన్నారు పూజ్య లాలాజీ.

**15-12-1945**: వచ్చే సంవత్సరం జూన్ లో నేను కాశీకి, ఒరిస్సాకు వెళ్ళవలసినదిగా స్వామి వివేకానంద ఆదేశించినారు. వారు ఇంకా ఈ విధముగా అన్నారు. “హిందూమత ప్రాబల్యం భారత దేశంలోను, బయట కూడ స్థిరంగా ఏర్పడి వున్నది. ఈజిప్టు 'మనువు' యొక్క స్థానం అది అప్పుడు భారత దేశంలో భాగంగా వుండేది. నీ ఆధ్యాత్మిక కాగడాను అక్కడకు కూడ తీసుకొని పోవలసి వున్నది. నీ ముందున్న కార్యం ఊహకు అందనంతగొప్పది. దానిని నీ జీవిత కాలంలోనే నీవు సాధించవలసి వున్నది. నీ ప్రత్యేక శక్తు లను వినియోగించి ముందున్న ఈ కార్యానికి పనికివచ్చే వ్యక్తులను వీలైనంత త్వరలో తయారుచేయవలసి వున్నది”.మొదట కాశీకి, తరువాత ఒరిస్సాకు వెళ్ళవలసినదిగా పూజ్య లాలాజీ సలహా.

**17-12-1945**: తరు వాతవచ్చే సంస్థల సంబంధాలు శ్రీకృష్ణ భగవానుని ఆదేశానుసారం తెంపి వేయబడినవి.ప్రస్తుత గురువుల యదార్థ స్థితుల గూర్చి పూజ్య లాలాజీ వివరణాత్మక దృశ్యాన్నిచ్చి నారు.

**18-12-1945**: స్వామి వివేకానంద: “నిజమైన ఆనందం అనేది ఒక మానసిక స్థితి. ఇందులో ఆనందం అనే భావన కూడ పూర్తిగా పోయివుంటుంది. లేదా పూర్తిగా కనపడదు. ఇది పూర్ణత్వానికి సన్నిహితం. ఎప్పుడు అంతా ఆ ఒకటిలో కలసిపోతుందో, మరేదీ మిగలదో, అప్పుడు ఇది వస్తుంది. వ్యక్తి బయట, దగ్గరగా గాని, దూరంగా గాని వుండే వస్తువు కాదు ఆనందం. ధ్యేయాన్ని సాధించాలనే వుబలాటం దీన్ని సాధించడానికి ఉపయోగ పడుతుంది”.

**19-12-1945**: ఆధ్యాత్మిక సోదరుల, సహచరుల గూర్చిన తమ అభిప్రాయాలను పూజ్య లాలాజీ తెలిపినారు, వారి ప్రవృ త్తులు, నడతల గూర్చి తమ ఆందోళనను వ్యక్తము చేసినారు.

**22-12-1945**: నాలోని ప్రతి నాళములోను, ప్రతి సూత్మ రంధ్రములోను, ప్రతి కణంలోను తాను పూర్తి గా నిండివున్నా నని, ఆ విధంగా లయమైన వారెవరూ ఈనాటివరకు లేరని పూజ్య లాలాజీ యోగ్యతాపత్ర మిచ్చినారు.

**31-12-1945**: ప్రత్యేక లక్షణాలుగల ఆధ్యాత్మిక కార్య కలాపాలకు ఉదయ కాలాన్ని ఉపయోగించమని స్వామి వివేకా నంద అన్నారు. కనీసం మూడు నెలలు శలవు తీసుకోవలసిందిగా పూజ్య లాలాజీ ఆదేశించినారు.

పూజ్య లాలాజీ : “నీ సహవాసము అమృతమువంటిది. కాని ఎవరికి ? నీలో లయమైన నన్ను దర్శించువారికి. నీకు ఆక్షేపణ లేక పోతే మరొక విషయం చెప్తాను. నీ సహవాసం అపాయకరంకూడ. ఎవరికి ? నీలో నేను లయమై యున్నది దర్శించి కూడ, నిన్ను తన కంటే తక్కువ అని భావించే వానికి. నీపని నీవు చేయుము. ఈ వాగ్వాదాన్ని అంతం చేయుము. అన్నింటిని ధైర్యంగా ఎదుర్కొనుము”.

**2-1-1946**: పూజ్య లాలాజీ: “నేను పూర్వజన్మలోకూడ పేదవాళ్లే. ఈ జన్మలోనూ అంతే. నేను పవిత్రమైన జీవితం గడిపానన్నది ఖచ్చితం. నాకు ఇచ్చినదానితో, భగవంతునికి కృతజ్ఞతతో, నా పిల్లలను పెంచినాను. నేను సంపాదించిన దానితో నా జీవితం గడపినాను. ఈ ప్రపంచంతో నాకు అనుబంధం లేదు. నేను వారి

ప్రేమ వలలో చిక్కుకు నేంతగా ఎవరినీ ప్రేమించలేదు. సూక్ష్మం గా చెప్పాలంటే నేను భగవంతుణ్ణి ఎప్పుడూ మరువ లేదు. ఈ విధంగా వుండడంవల్ల ఇప్పుడీ పరిస్థితిని పొందినాను. ఈ విశ్వవ్యాప్తి నాకు కలగా తోచినది. దివ్య ప్రేమ నాలో పెల్లుబికినది. కష్టాలను ఓర్చుకోగలిగినాను. నేను గతజన్మపు శరీరం వదలడానికి చాల ముందుగనే నాకీ స్థితి ఏర్పడినది. (ఈ జన్మలో) నా చివరి కాలంలో మహాపరి నిర్వాణస్థితి నాలో ఏర్పడింది. ద్వేషమనేది పూర్తిగా అదృశ్యమైనది. భగవత్ స్మృతి మాత్రమే మిగిలినది".

నీ ప్రేమ స్తుతింపబడినది. నీవు ఎవరిని ప్రేమిస్తున్నది, ఎవరి చేత ప్రేమింపబడుచున్నది అనే ఆలోచనే నీకు లేదు. నిజంగా ఈ ప్రేమ లో ఇదే చివరి బిందువు. మ రెవరిలోను ఈ స్థితి వ్యక్తము కాలేదు. దీన్ని ఎవరైనా అనుకరిస్తే, వారు తమ దారి తప్పే ప్రమాదముంది. . నీవంటి వ్యక్తులకు మాత్రమే దై వసంబంధ కార్యాలు అప్పగించవచ్చును”..

**3-1-1946**: పెద్ద జనసమూహమునకు ప్రాణాహుతినిచ్చే పద్ధతి కనుగొనబడినది.

**8-1-1946**: స్వామి వివేకానంద: “అనంతత్వంలో నీకుగల సంబంధాన్ని బట్టి, ఏ విధమైన అలజడిగాని, నాశనముగాని సంభవింప కూడదనే భావన నీలో లోతుగా పాతుకొనిపోయి వున్నందున, నీ ఇప్పటి పనిలో శ్రద్ధ కనపడుట లేదు. ఇది ఇంతకంటె నీవు ముందుకు పోలేని విధంగా ఒక హద్దు ఏర్పరుస్తున్నది. నీకివ్వబడిన శక్తులను నీవు పూర్తిగా వినియోగించడం లేదు. దీనికితోడు ఫలితాలు తొందరగా లభించాలని నీవు ఆశిస్తున్నావు. నీ ఇచ్ఛాశక్తి వ్యర్థమైపోతున్నదని కూడ నీవు భావిస్తున్నట్లు కనబడుతున్నది. అది అట్లాకాదని నీకు హామీయిస్తున్నాను. నీ కర్తవ్యాన్ని నీవు నెర వేర్చి మిగిలినది పరమాత్మకు వదలి వేయుము. కాలక్రమేణా ఫలితం తప్పక లభిస్తుంది. నిరాశ  విషంవంటిది. అది మనం చేసే కార్యంలో ఒక రంధ్రాన్ని గాని, బయటకు వచ్చే మార్గాన్ని గాని ఏర్పరుస్తుంది”.

“ఆధ్యాత్మికతలో అభివృద్ధిచెందిన వారిలో గొప్ప వారు అనే భావనలుండరాదు. కార్యనిర్వహణ తత్పరత మాత్రమే వుండ వలెను”.

విముక్తిని గూర్చి స్వామి వివేకానంద ఇట్లా అన్నారు : "పరమాత్మకు కాళ్ళు చేతులుగాని, కండ్లు చెవులుగాని లేవు. అయినప్పటికి పని సాఫీగా సాగిపోతుంది. ఇవన్నీ వున్నవాడు పరమాత్మను చేరలేడు. ఆయన్ను చేరాలంటే ఆయనవలె కావలెను. భౌతికంగా అన్నీ కలిగివున్నా ,నిష్కపటంగా ఆ పరమాత్మను చుట్టుముట్టగల స్థితిని పొందవలెను. ఇట్టి స్థితిని తమ జీవిత కాలంలో, ఎవరు పొందగలరో వారు' విముక్తిని పొందినట్టే. ఈ స్థితిని పొందడానికి కొందరు కొన్ని వేల సంవత్సరాలు తపస్సు చేసినారు. విముక్తిని పొందడం తమాషా కాదు. సదేహ విముక్తి కష్టతమము. ఈ స్థితిని పొందాలంటే స్థూల్యతపూర్తిగా తొలగి పోవలెను. అనవసర కార్యక్రమాలు కట్టి పెట్టవలెను. నిరాడంబర జీవితాన్ని గడపవలెను. తప్పుడు బంధాలను తొలగించుకోవలెను. ఈ విషయాల్లో పూజ్య లాలాజీ ఆదర్శాన్ని అనుకరించుము'.

**10-1-1946**: పూజ్య లాలాజీ: "తాను ఇంద్రియాలు సమకూర్చిన మనవునికే భగవంతుడు బాధ్యతను ఎందుకు అప్పగించినాడు? వాటితోపాటు విజ్ఞత కూడ ఇచ్చినాడు కాబట్టి, అందువలననే తనకు చిత్తం వచ్చినట్లు వర్తించడానికి అతనికి స్వేచ్ఛ వుందిఅంటారు".

**12-1-1946**: పూజ్య లాలాజీ ఈ గేయాన్ని గానం చేసినారు:

"నామి గోయంకి ఆజ్ దునియా జుదా బాష్

భర్ కర్ కె బషి బా ఖు దా బాష్ " --

"ప్రపంచంతో సంబంధం వదులుకోమని నేను నిన్ను అడుగుట లేదు. ప్రతి కార్యకలాపంలోను వివేక పూర్వక భగవద్భావనతో పాల్గొనుము".

"ఎవరైనా యిట్టిస్థితిని తమలో ఏర్పరచుకొని వున్నా రంటే, అతడు ప్రార్థనా స్థితిలో వున్నాడనే అర్థం" (ప్రార్థనకుండే విపులార్థాన్ని "దశా దేశ వ్యాఖ్యాన"మనే గ్రంథంలో వివరించడమైనది.)

ఈ దిగువ ప్రార్థన ఆ అనంతం నుండి నాలో తళుక్కు మనింది.

***"ఓ స్వామీ! మానవ జీవనమునకు నీవే యదార్థ లక్ష్యము !***

***మా ఆత్మోన్న తికి ప్రతిబంధకములయిన కోరిక లకు మేముబానిసలము***

***ఆ స్థితికి మమ్ము గొనిపోవుటకు నీవే ఏకైక శక్తివిదైవము "***

ప్రధాన అర్థాన్ని వదలక, దీనిని విశదీకరించి ఆలంకరించమని పూజ్య లాలాజీ ఉపదేశించినారు.

**15-1-1946**: మానసిక పవిత్రతను త్వరగా సాధించగల ప్రత్యేక ధ్యాన విధానాన్ని పూజ్య లాలాజీ తెలియచేసినారు. ప్రజలు కని పెట్టిన, కని పెడుతున్న ప్రతి ధ్యాన పద్దతి ఉపయోగ కరము కాదని కూడ వారు అన్నారు. గురువులచేత నిరూపణ మైనది, అనంతంతో వ్యక్తిని అనుసంధింప చేయగల ధ్యాన పద్దతి ఒక్కటే సరియైనది .

**16-1-1946, 17-1-1946**: ఈ రెండు దినాలు విషయాల సృష్టి ఏర్పాటు, వృద్ధి మొదలగు వాటికి సంబంధించినవి. (ఈ వివరములన్నీ 'దశా దేశ వ్యాఖ్యానము'లనే గ్రంథములో యివ్వబడినవి).

**23-1-1946**; 'ధర్మానికి పూజ్య లాలాజీ క్రొత్త నిర్వ చన మిచ్చినారు. ప్రాపంచిక విధులు నిర్వహించినంత మాత్రాన సరిపోదు. మానవ జీవితానికి పరమావధి యైన పై లోకపు విధుల పట్ల కూడ శ్రద్ధ చూపవలెను. రెండింటిని ప్రక్కప్రక్కనే (ఒక దాని సరసన మరియొకటిగా) నిర్వహింపవలెను, ఉన్నతతర శక్తి ని విడుదల చేసి, అది క్రిందకు రావడానికి అవకాశమిచ్చే కేంద్రానికి వత్తిడి కలిగించన లేను.

**2-2-1946**: పూజ్య లాలాజీ ఈ సలహాను ప్రసాదించి నారు : "ఈ కాలంలో శిష్యులకు కొదవలేదు. గురువులు కూడ చాల తక్కువ రకపు (cheap) సరుకు అయినారు. ఇదంతా హీనతకు సూచన. తన గురుదేవుణ్ణి నిజంగా సేవించేవాడే శిష్యుడు. తన గురుదేవుని భావన తప్ప మరే యితర భావనలు అతనికి వుండవు. గురుదేవులు చెప్పిన దేనినైనా అతడు చేయడానికి సిద్ధంగావుంటాడు. గురువును అర్థం చేసుకోవడం అనేది ప్రత్యేక విషయం. అది సన్నిహిత సంబంధంవల్ల కలుగుతుంది. ఇది మాత్రమే సహాయపడు తుంది. ఏకాగ్రతవల్ల వ్యక్తి తన గురువుతో సన్నిహిత సంబంధం పెంచుకునే దానికి వీలవుతుంది. దీనిని నమ్మకము వలన (గురు దేవుల పట్ల భక్తి వలన) పెంపొందించుకునే దానికి వీలవుతుంది. నిరంతర స్మరణ స్థితిని పొందడానికి తగిన కృషి చేయవలెను. ఆధ్యాత్మికంగా ఎదగడానికి, ప్రాచీనఋషుల ఆదర్శాలను దృష్టిలో వుంచుకోవలెను . దీనితో మాత్రమే సంబంధం కలిగి వుండి,ఇదితప్ప మరేది చేయని వాడు, అనవసరము లైన కార్యకలాపాలలో పాల్గొనరాదు. మరో విధంగా చెప్పాలంటే – ఇతర విషయాలనన్నింటిని కాలకృత్యాలు తీర్చుకోవడంవలె మాత్రమే భావించవలెను. ఈ పనులు చేస్తున్నప్పుడు కూడ మనసు పై గాని, హృదయము పై గాని స్థూలంగా ముద్రపడకుండ జాగ్రత్తపడవలెను. దీనికి తగిన అలవాటును చేసుకుంటే, ప్రకృతి కోరినవిధంగా పనులు నెరవేరుతవి. దీని సారాంశమేమంటే చెడిపోయిన ఆ సంబంధం లేదా బంధాన్ని గురువు వైపునకు మళ్ళించి దానిని, దృఢతరం చేయవలెను.. మిగిలిన విషయాలనన్నింటిని ఈ మార్గంలో సహాయకారులుగా మాత్రమే స్వీకరింపవలేను".

**3-2-1946**: అభ్యాసి శక్తి సామర్థ్యాను గుణంగా ఏయే చక్రాలు విచ్చుకునేటట్లు చేయవలెనో, ఆయా వాటిపై ప్రాణాహుతిని ఇచ్చే పద్ధతిని పూజ్య లాలాజీ నాకు నేర్పించినారు. ఆ కేంద్రములో కొంత శక్తిని ఉత్పత్తి చేస్తే, తద్వారా వ్యక్తి తన కృషి, ధైర్యము- వీటిని అనుసరించి ఆవిష్కరింపబడుతూ వుంటాడు. వ్యక్తిగతంగా, పలుమార్లు ప్రశిక్షకులను కలవలేని వారికి ఈ పద్ధతిని ప్రయోగించవలెను.)

**6-2-1946**: ఈ దినం వసంతపంచమి పూజ్య లాలాజీ వారి జన్మ దినం జరుపబడినది.

**8-2-1946**: గౌతమ బుద్ధుడు: "నాకు ఎక్కడా శాంతి లభించ లేదు. శాంతి అంటూ లభించినదంటే అది నా హృదయంలో మాత్రమే. నీ గురు దేవులైన పూజ్య లాలాజీచే నీకు యివ్వబడినది, మరెవరికైనా లభించడానికి వీలున్నదా ? నేను అరణ్యంలో కాలం గడిపినాను. ఆకులు అలములు తిన్నాను. ఎన్నో చేసినాను. ఫలితంగా నాకు నిర్వాణపు వాసన మాత్రం లభించినది. చాల కాలంగా నేను ఆశించిన దానిని చివరకు పొందగలిగినాను. దానికి ఎంత కాలం పట్టింది ? ఎన్ని దినాల తర్వాత అది సాధింపబడింది ? దానికోసం ఎంతో సాధన చేశాను. ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకున్నాను. నిరుప యోగములైన ఆలోచనలతో పోరాటము సల్పినాను.

ముండ్ల చెట్లను, పొదలను (అటువంటి అడ్డంకులను) తొలగించుకున్నాను. ఆ తర్వాతనే నాకీ వెలుగు లభించినది. ఇది ఎప్పుడు నాలో తళుక్కు మనిందో అప్పుడే నా కష్టాలన్నీ అదృశ్యమైనవి. నాలో అంతా ప్రశాంతత నిండిపోయినది. అది నిజంగా చాల పరిపూర్ణమైనది. నిజం చెప్పాలంటే ఈ వాసన నిజంగా ఆ పరిపూర్ణ నిర్వాణముదే. నీకిది ఉచితంగా లభించింది కాబట్టి దానివిలువ తెలియలేదు. దారిలోని ముళ్ళు, పొదలు (అటువంటి అడ్డంకులు) తొలగించడానికి ప్రయత్నమే చేయబడలేదు. స్వభావాలు అదుపు చేయబడలేదు. దీనికి కారణం నీ గురుదేవుల యిష్టాయిష్టాలే కావచ్చును".

"ప్రియ సోదరా! పవిత్రత అనేది అడ్డంకులు తొలగినపుడే లభిస్తుంది. దీనికై వ్యక్తి కృషి చేయవలెను. ఈ పని నీదే. లేదా అవన్నీ నీలో లయమైపోయే స్థితిని సంపాదించుము. కృషినైనా సాగించుము. లేదా ఈ పద్ధతినైనా అనుసరించుము. ఈ సాధనా విధానం, సహజ మార్గము', చాల సులువు చేయబడినది. కాబట్టి దాని ఖ్యాతి తగ్గించబడినది. నా ఉద్దేశములో నీ గురు దేవుల వంటి వారు జన్మించ లేదు. ఎవరైనా (వారి అంతగా) త్యాగము చేయలేరు. వారి నిరాడంబరత నిరుపమానము. ఆయన ప్రేమకు అవధులు లేవు. అటువంటిది ఎక్కడా లభించదు. ఈ గుణాలన్నీ ఎటువంటివి అంటే - ఇవి ఎవరిలో కనిపిస్తే, ఆ వ్యక్తి ఆధ్యాత్మిక శిఖరాగ్రాన్ని పొందినట్లే. ఇతరుల అభిప్రాయాల అవసరమే లేదు".

"ఆధ్యాత్మికతను సంపాదించడానికి రెండు మార్గాలున్నాయి. మొదటిది : అనంతంలోనికి పూర్తిగా లయమై పోవడం లేదా తన్ను తాను లేకుండా చేసుకోవడం. రెండవది : దానినే తనలో పూర్తిగా లయమగునట్లు గాని, గ్రహించగల్గునట్లు గాని పూర్తి శక్తి వినియోగించవలేను. ఆయా వ్యక్తుల వ్యక్తి గత స్వభావము, శక్తి సామర్థ్యాలను బట్టి ఏ పద్ధతి కావాలనుకుంటే దానిని అనుసరించ వచ్చును. చివరకు రెండింటి ఫలితము ఒక్కటే ".

"సాధారణంగా ప్రజలు మొదటి పద్ధతినే అనుసరించినారు. కష్టసాధ్యమైన రెండవ పద్ధతిని అనుసరించడం ప్రత్యేక వ్యక్తులకు మాత్రమే సాధ్యం. ఈ పద్ధతిలో వ్యక్తి తన ఉద్రేకాలను అధిగ మించవలసి వుంది. దానికి కావలసినంత గాఢ ఆకాంక్ష ఏర్పడిన తర్వాతనే ఈ పద్ధతిని ప్రారంభింపవలెను. మీ గురుదేవులు మొదటి విధానం ద్వారానే ప్రగతి సాధించినారు. ఇది ప్రేమ విధానము. ప్రజలు ఈ పద్ధతిని అనుసరించాలనే నా సలహా. రెండవ పద్ధతి విషయంలో - అభ్యాసిని పరిపూర్ణ స్థితికి తీసుకొనిపోగల వ్యక్తి లభ్యమై వుండవలెను. ఇది సామాన్యులకు ఆచరణ సాధ్యం కాదు. నేను కూడా మొదటి విధానం ద్వారానే విజయం సాధించినాను. అనంతంలో పూర్తిగా లయమైపోయిన వ్యక్తి లో లయమైపోయే మరొక మంచి పద్ధతి వుంది. కాని అట్టి వ్యక్తులు (అనంతంలో లయమైన వారు) చాల అరుదు. అయినప్పటికిని, తనను తాను లేకుండ చేసుకోవడం (శూన్యం చేసుకోవడం) వల్ల కొంత లాభం తప్పక కలుగుతుంది".

**18-2-1946**: ఒకానొక స్థాయిలో విజయము కూడ గుర్తింపు లేకుండా పోతుందని గౌతమ బుద్ధుడు అన్నారు. వారి స్థితి ఎట్లాంటిది అంటే తాము మరొకరిచేత లొంగదీయబడినామనే ధ్యాసే వారికి వుండదు. అసలు నిజస్థితితో పోలిస్తే ఇది కూడ చాల బరువైన స్థితే. ఈ స్థితిలో దివ్యమై నవన్నీ వ్యక్తం కావడం మొదలౌతుంది. దీనిని రుచిచూచిన వారు ధన్యులు అని పూజ్య లాలాజీ అన్నారు.

**20-2-1946**: శిక్షకునికి ఉండవలసిన లక్షణాలను కొన్ని గౌతమ బుద్ధుడు వరుసగా పేర్కొన్నారు. శిక్షకుని బాహ్య, అంతరస్థితులు రెండూ ఒకటిగా వుండవలెను. అంతరంగస్థితి బయటకు ప్రతిబింబించవలెను.

"ఆధ్యాత్మికతలో తనబరువునే తాను అనుభవించే స్థితి ఒకటి వస్తుంది. ఈ స్థితిని దాటిన తర్వాత అనంతత్వం (Reality) సాధింప బడుతుంది. ఈ బరువును అనుభవించే స్థితి తప్పక కలుగవలెను . కొద్దిగనో, గొప్పగనో ఇది ప్రతి స్థితిలోనూ లభిస్తూ వుంటుంది. ప్రకృతితో సమంగా, నిరాడంబరంగా జీవించడంద్వారా అభ్యాసి ఈ స్థితినుండి రక్షించుకోబడతాడు".

**27-2-1946**: స్వామి వివేకానంద: ఆధ్యాత్మిక దశలు శూన్యంలో అంతమౌతాయి. "శూన్యం' అంటే ఏమి ? సమస్తాన్ని తనలో ఇముడ్చుకోగల 'ఒకటి' అంతటా వ్యాప్తి చెందడం. దీనికి దే ఒక హద్దు అవుతుంది. ఇంకా ముందుకు వెళ్ళాలంటే దీనిని మనం ఛేదించవలెను. అప్పుడు మాత్రమే మనం ఆధ్యాత్మిక జీవితంలోనికి ప్రవేశించే వీలుపడుతుంది. కాని దీనిని సాధించే ముందుగా మన స్వంత సృష్టి యైన పొరలను తొలగించుకుంటూ మనకు మనముగా బయట పడవ లేను".

**3-3-1946**: మనలోనిలోపాలను ఆ అనంతుడు (Reality) తన శక్తివల్ల మరింత బలపడేటట్లు చేయగల్గ కుండుటకు క్షాళన కార్యము యొక్క ప్రాధాన్యతను స్వామి వివేకానంద నొక్కి చెప్పి నారు. అంటే ఆ సత్పదార్ధము ఈ అపరిశుభ్రమైన వాటికి శక్తి నివ్వకుండా చేయడానికి క్షాళన చాల ముఖ్యమని దీని అర్థం.

మన శరీరంలోని కొన్ని బిందువులను కనుగొనడానికి నాకు ఏకాంతము కావాలనే విషయాన్ని ఈ మధ్య గమనిస్తున్నాను . వీటికి వొత్తిడి కలిగి స్తే, వాటినుండి అమోఘమైన శక్తి విడుదలై ఆధ్యాత్మిక ప్రగతికి సహాయపడుతుంది. నేను దివ్యశక్తిని క్రిందికి దింపి పనిచేయించే విషయాన్ని గూర్చి ఆలోచిస్తున్నప్పుడే, ఆకస్మికంగా ఎవరో నన్ను చూడడానికి వచ్చినారు. దానితో నా ఆలోచనా పరంపర తెగిపోయినది. ఆ విషయం అక్కడే నిలిచిపోయినది. మొత్తం ప్రపంచాన్నే సర్వనాశనం చేయగల గొప్ప శక్తి మానవ శరీరంలోని ప్రతి నరంలోను వున్నది. ప్రతి వ్యక్తిలోను అన్నీ వున్నాయి. భౌతిక దృష్టి బలపడవచ్చునేమో నన్న భయంతో ప్రాచీన ఋషులు ఈ విషయాన్ని తెలపలేదు. తమ అవసరాలకు అవసరమైనంతవరకు వాటితో పనిచేయించుకున్నారు.

లఖింపూర్ : (సమయం రాత్రి 10-30 నిలు) : మహాత్మా బుద్ధాజీ : "మానవుని స్థితి ప్రకృతిలో తాదాత్మ్యము చెందినపుడు, దానికి మించి అతనిలో ఏమీ మిగులనప్పుడు, వీనిని గురించిన భావనలు కూడ అతనిని వదలినప్పుడు - అప్పుడు అతడు ఆధ్యాత్మిక శిక్షణకు అర్హుడని అర్థం చేసుకోవలెను. ఇది కూడ సరిపోదు. ఇంకా ముందుకు వెళ్ళితే మంచి స్థితి లభిస్తుంది. ఇది చిట్టచివరి హద్దుకాదు. నిజానికిది ఆధ్యాత్మికతకు ప్రారంభం మాత్రమే. నేనీస్థితిని చాల శ్రమపడిన తర్వాత పొందినాను. నా కాలంలో ఎవరూ ఈ స్థితిని పొందిన వారు లేరు. ఇది సామాన్య స్థితి కాదు. ప్రతివారూ దీనిని పొందనూ లేరు. అంటే దీన్ని గురించి ఆశ వదులుకోమని అర్థం కాదు. అటువంటి వారు సాధారణ మానవుల స్థాయి కంటె పై వాళ్ళు".

**4-3-1946**: ఏదైనా ఒక విషయపు లోతులలోనికి దిగి నపుడే దివ్యజ్ఞానం అతనిలో ఉదయిస్తుంది.

ప్రతి నిముషం, ప్రతిక్షణం - ఒక కొత్త విషయం కాని, మరొకటి కాని నా దృష్టిలోనికి, లేదా నా అవగాహనకు వస్తున్న ది. ఈ జ్ఞానానికి అంతే లేదు. ఇది చాల విశాల మై నది.

**5-3-1946**: సమయం రాత్రి 10 గంటలు: ఆదేశాను సారం 'పి'... యొక్క సంబంధం తెంపి వేయబడినది. .

అభ్యాసికి అవసరము లైన లక్షిణాలు :

1. స్వాభావికంగా తేలిక దనాన్ని ఇష్టపడవలెను.

2. కర్తవ్య నిష్ఠ కలిగియుండవలెను.

3. ఇతరులపట్ల సద్భావం (Consideration), పెద్దలపట్ల గౌరవం కలిగి యుండవలెను.

4. తగిన బుద్ధి సూక్ష్మత కలిగి యుండవలెను.

5. సక్రమ విషయాలను అంగీకరించే మానసిక స్థితి కలిగియుండవలెను

6.మూర్ఖపు పట్టుదల లుండరాదు. ఒక వేళ వున్నా దానినిసత్యపథాన్ని చేరడానికి, కోరికలను తొలగించుకొనడానికేఉపయోగించవలేను.

7. తటపటాయింపు పనికిరాదు.

8. దినచర్యలో సూచించిన నియమాలను తప్పక అనుసరించవలెను.

9. వినయ విధేయతలు తప్పనిసరి. వినయ విధేయతలను కలిగించలేని పూజా విధానము పూర్తి గా నిరర్ధకము.

వీటినన్నింటిని ప్రార్ధనవలె అనుసరిస్తే, దానివల్ల మంచి ఫలితం కలుగవచ్చు. ఆధ్యాత్మిక భవనానికి ప్రార్ధన యే స్థిరమైన పునాదిగా హిందువులు ఏర్పరచినారు.

**7-8-1946**: యాజ్ఞవల్క్యమహర్షి నా అంతరంతో సంభాషించి, ఈ యోగ విధానము దశరధునకు 72 తరాల ముందు అమలులో వుండేదన్న విషయాన్ని వ్యక్తం చేసినారు. అప్పట్లో ఈ కుల విధానంలో కాఠిన్యత వుండేది కాదు. బ్రహ్మజ్ఞానము కలిగిన వాడు బ్రాహ్మణుడు. క్షత్రియులు తమ స్వధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించే వారు. స్త్రీ, పురుష భేదాలవల్ల అహంభావం పెరిగినది. ఆధ్యాత్మికత అదృశ్యం కావడం మొదలైనది.

**10-8-1946**: ఒరిస్సాకు వెళ్ళేముందు తన అనుమతి తీసుకోమని శ్రీకృష్ణ భగవానులు అన్నారు.

తన గురు దేవుల ధ్యానంతో సర్వకార్యాలు నిర్వహించే అలవాటును చేసుకుంటే, అది ఆ వ్యక్తికి చక్కని ఫలితాన్ని స్తుందని యాజ్ఞవల్క్య మహర్షి అన్నారు.

**18-8-1946**: ఈ దినం హోలి. ఈ హోలి ప్రాశస్త్యాన్ని పూజ్య లాలాజీ ఇట్లా వివరించినారు : "ప్రాచీన కాలంలో ఋషులు తమ శిష్యులతో సహా అడవులలో నివసిస్తూ వారికి ఆధ్యా త్మిక శిక్షణను ఇస్తుండే వారు. ఈ శిక్షణ సిద్ధాంత పరంగాను, ఆచరణాత్మకంగాను వుండేది. ఆచరణాత్మక సాధనా ప్రక్రియలో భాగంగా శిష్యుల అంతరంగంలోని పొరలను తొలగించే దానికి పూనుకునే వారు. హోలినాడు – వివిధ రంగుల పువ్వులతో తయా రైన కషాయం వారికి యివ్వబడేది. ఇది వారి ఆధ్యాత్మిక ప్రగతికి కూడ సహాయపడేది. వివిధ రకాల పొరలను తొలగించేందుకు వివిధ రకాలైన స్నానాలుండేవి.

**19-8-1946**: వాతావరణాన్ని క్షాళనచేసేందుకు భారత దేశంలోని ప్రతి యొక్క ఋషిని ఉపయోగించుకోవలసినదిగా ఆదేశమైనది.

**20-8-1948**: ప్రాణాయామము: ప్రతి కణంలోను వున్న శక్తి ని ప్రాణం అంటారు. అది సృష్టి ప్రారంభం నుండే వున్నది. ప్రాణాన్ని అదుపు చేయడమంటే ప్రకృతిని అదుపు చేయడమే. ప్రాణం మీద హద్దుల నేర్పరచే బంధాల నుండి మానవుణ్ణి విముక్తం - చేయడమే వివిధ యోగ సాధనా పద్ధతుల ఏకైక, ప్రధాన లక్ష్యం. ఈ బంధాలు తొలగితే వ్యక్తి ఉన్నతోన్నత స్థితులలోనికి ఎదుగు చున్న అనుభవం పొందుతాడు. ఇదే కాలక్రమేణ లయావస్థకు దారితీస్తుంది. ఈ లయావస్థకు సంబంధించిన భావం కూడ పోతే, ఆ అనంతత్వ సముద్రంలోకి దూకుతున్న భావన కలుగుతుంది. తరు వాత దానిలో ఈదడానికి ప్రారంభిస్తాడు. ఈ స్థితిలో ఉండడాని కే అభ్యాసి ప్రయత్నించవలెను. దీనివల్ల ప్రకృతిపై సంపూర్ణాధిపత్యం అస్తుంది.

**25-3-1946**: మానవ ప్రకృతిలో ఏదైన ఒక అనవసరమైన దానిని తొలగించాలంటే, అది అప్పుడే తొలగింపబడిందనే భావన చేయవలెనని పూజ్య లాలాజీ అన్నారు. ఇది అన్ని చేడులకు దివ్యౌష ధము అని కూడ అన్నారు.

**30-3-1946**: శ్రీ కృష్ణ పరమాత్మ: "మత్తు స్థితిని కొందరు ఆధ్యాత్మిక స్థితిగా తప్పుగా భావించినారు. దీన్ని మాత్రమే గ్రహించి అదే చాలనుకున్నారు. మరికొందరు కొంత ముందుకు వెళ్ళినారు. కాని ఏ కొద్దిమంది మహనీయులో ఉన్నతతర స్థితిని పొందగలిగినారు. ప్రారంభంలో ఈ మత్తుస్థితి ప్రాణాహుతి ద్వారా ఏర్పరుపబడుతుంది. కాని ఆధ్యాత్మిక నిర్మాణానికి పనికివచ్చే పునాది వస్తువు ఇందులో లేదు. ఇది వారిలో లోటు. సహజమార్గంలో ఈ లోటు తొలగింపబడినది. జీవితం అంతా మత్తులోనే గడిస్తే ఏమి లాభం ? 'సత్పదపు' జాడలు అందులో ఏవీ కనబడవు. జీవితమంతా ఉత్సాహ ఉద్రేకాలతో నిరర్ధకంగా గడచిపోతుంది".

"ప్రతిచోట, మన వారిలోని శాంత స్థితిని గూర్చి పొగడడం జరిగినది. శాంత స్థితిలోని వ్యక్తి తన కత్తిని వెలికి తీయగలడా ? అరుదైన, ప్రత్యేకమైన సందర్భాల్లో తప్ప (శ్రీకృష్ణునిలో ఉద్రేక మెప్పుడూ కలుగ లేదు, నిజం. ఈ పరమ ప్రశాంత స్థితిలోనుండి, ఎవరైనా, మూర్ఖులను కూడ అదుపుచేయవచ్చును. దీనిని ఒక స్థిర మైన, నిలకడగల నీటి బిందువుతో పోల్చవచ్చును. దేవుని స్థితి ఇట్టిది కాకపోతే, ఆయన దేనినీ సాధించి యుండే వాడు కాదు".

"క్షీణదశ సూచకములైన లక్షణాలు ప్రారంభం కాగానే, ప్రకృతిలో కూడ ఒక విధమైన ఉద్రేక ము ఏర్పడుతుంది. ఏదైనా సృజనాత్మక మైనది సాధించాలని వుం టే ప్రకృతి స్థితి ముందు చెప్పిన విధంగా వుంటుంది. మన ప్రాచీన ఋషులు ప్రతి మంత్రం లోను శాంతికై ప్రార్థించినారు ఎందుకు ? అదే 'సత్' అయినందు వల్ల , శాంతి పాఠం ఎవరైనా నేర్పదలిస్తే, ఇక్కడకు రమ్మనుము. ఇదే "సత్' ఇది ఎటువంటి స్థితి అని ఎవరూ ఆలోచించలేదు. దాని భావము మాత్రమే వారికి అవగతమైనది. దీనిని సాధించడానికే ఋషులు అరణ్యాలలో సంచరించినారు. రాజులు తమ సింహాసనాలను పరిత్యజించినారు. శాంతి అన్ని కాలాల్లో పరమోన్నతంగా పరిపాలించినది".

**31-3-1946**: ఆందోళన, కోపము - ఇవన్నీ మాయావల యంలో వున్నాయి. వ్యక్తి తనలోతాను సూత్మస్థితిని ఏర్పరచుకుంటే మాయామండలాన్ని దాటిపోతాడు.

నిరాడంబర స్థితిని సాధించడానికి తగిన కృషి చేయవలసి వున్నది. ప్రకృతితో అనుగుణంగా నిరాడంబరత వుండవలెను. మనము చేసే ప్రతిక్రియ తనంతకు తానే జరుగుచున్నట్లుగా భావించవలెను. ఉదా!! ఒక యంత్రం పని చేస్తూవుంటుంది. దానివలన మనకేమీ

అనుభవం రాదు. ఈ రహస్యాన్ని ప్రజలు అర్థంచేసుకో లేదు. భగవద్గీతపై అసంఖ్యాకములైన వ్యాఖ్యలు చేయబడినవి, కాని ఒకటైనా సత్యానికి చేరువగా లేదు. గీతలో చెప్పినది చాల సులువైనది.

ఈ క్రింది మాటల్లో శ్రీకృష్ణ పరమాత్మ గీతాసారాన్ని వివరించినారు : "అది యుద్ధరంగం. అర్జునుడు తన బంధువులను, స్నేహితులను చూచి, భయపడి వారి నెట్లా చంపడం అని కలవరపడి నాడు . తన కుటుంబాన్నే నాశనము చేసుకున్న తర్వాత, మొత్తం ప్రపంచాధిపత్యమే తనకు లభించినా, ఏమిలాభం ? ఒక్కమాటలో. ఇటువంటి ఆలోచనలు ఆయన మనస్సును ఆక్రమించినవి. ఈ ఆలోచనలు అతనిలో పిరికితనాన్ని రేకెత్తించినవి. అతని ఉత్సాహము నీరు కారిపోయినది.క్షత్రి య ధర్మాన్నే వదలి వేసే స్థితిలో వున్నాడు. నేను ఈ విషయాలను అతనికి బోధిం చినాను. అతనికి పాఠాలు చెప్పుచూ, అదే సమయంలో నా ఇచ్ఛాశక్తి తో అతనిలోని ఆధ్యా త్మిక స్థితులను ప్రాణాహుతి ద్వారా ఆవిష్కరిస్తూ పోయినాను. ఆలోచనా (ఇచ్ఛా) శక్తి జోడించనిదే వట్టిమాటలకు ఫలితం లేదు. అతని ఆలోచనలోని పొడుపుకథలన్నీ విప్పబడినవి. సుఖదుఃఖాలు, జీవన్మరణాలు సమానములని భావించే సమస్థితి అతనిలో ఏర్పరుపబడి నది. నేను అతనికి బోధించిన గీత ఇదే. పూజ్య లాలాజీ ఇచ్చిన శిక్షణ కూడ ఇటువంటిదే కదా ? వారు సంభాషణ ద్వారానే అంత రంగిక పొరలను చీల్చి వేయగల వారు. తన స్వధర్మము ద్వారా సంక్రమించిన విధులను వ్యక్తి తప్పక అనుసరించవలెననే విషయం గీతలో నొక్కి చెప్పబడినది. నేను గీతలో చెప్పినది ఆరు శ్లోకాలు మాత్రమే. ఏడవ శ్లోకం చెప్పడానికి కూడ వ్యవధి లేదు. ప్రతీది ఆచ రణ పూర్వకంగా తెలియ చెప్పబడినది. ప్రతి శ్లోకము ఒక ఆధ్యాత్మిక దశ ను వెల్లడిస్తుంది".

**6-4-1946**: (ఉదయం గం॥ 8-30) నేను అవ్యక్త గతి. బిందువునుండి సిలోన్ ఋషికి ప్రాణాహుతి ఇచ్చిన సమయంలో ఆయన దైవిక మైన కార్యములో నిమగ్నమై యుండినారు. అందు వల్ల అది వారి అనుభవములోనికి రాలేదు. ఆయనకు ఈ విషయము తెలియచేసిన తర్వాత ధ్యానానికి కూర్చున్నారు. ఆయనకు ఆ సితి చాల నచ్చినది. ఆ కేంద్రమును ఆవిష్కరించమని కోరినారు. అయితే ఆదేశాలు లేనందున ఆపని చేయబడ లేదు. తనలో ఈ కేంద్రం ఆవిష్క రింపబడేవరకు ఆహార పానీయాలు తీసుకోరాదని ఆయన ప్రతిజ్ఞ తీసుకున్నారు. అంతగా ఈ స్థితి ఆయనకు నచ్చినది. ఆయన వారి గురుదేవులను కోరినారు. కాని నేను తప్ప మరెవరూ ఆ స్థితిని ఇవ్వలేరని కాబట్టి నా దగ్గర కే వారిని వెళ్ళమని వారి గురుదేవులన్నారు.

సిలోన్ ఋషిగారి గురువు గారి ప్రార్థన మేరకు లాలాజీ ఆ ఋషిని ఉన్నతతర స్థితికి క్రమంగా తీసుకరావలసినదిగా నన్ను ఆదేశించినారు.

సిలోన్ ఋషి ఆధ్యాత్మికంగా చాల ముందున్నా విచక్షణ ఎఱుక లేని (undifferentiated) స్థితికన్నా చాల వెనుక వున్నట్లు కనుగొనబడింది.

**7-4-1946**: ప్రజలు ఆధ్యాత్మిక తను ఒక తమాషాగా తీసు కున్నారని, జన్మజన్మలలో వారు తమ శక్తి యుక్తులనన్నీ ప్రాపంచిక సుఖాలను పొందడానికే వినియోగిస్తున్నారని, పూజ్య లాలాజీ బాధపడి నారు. ఆధ్యాత్మికత యందు ఇష్టము, ప్రేమ లేక పోవుట దీనికి అసలు కారణము.

# ప్రేమ స్వభావము

ప్రేమ అంటే ఏమిటి?అది ఆ అనంతత్వపు నీడ, మానవుని ప్రధాన ఆభరణము. వెలుగు క్రిందికి వచ్చినపుడే నీడఅదృశ్యమౌతుంది. ప్రాపంచిక విషయాల్లో మానవులు సాధారణంగా ఇంద్రియ సుఖాలనే ఇష్టపడతారు. ఇంద్రియాలు దానికి సిద్ధంగా వున్నాయి. కాబట్టి ఇది సులువే. ఇదే ప్రేమను 'తత్' వై పు త్రిప్పగలిగితే, అన్నీ సాధించినట్లే. అంటే శాశ్వతానందం కోసం ప్రేమను పెంపొందింపగలిగితే, అమోఘమైన ఫలితాలు లభిస్తాయి. ఇంతవరకు అది తప్పుడు పద్ధతిలోనే ఉపయోగింపబడినది. మొదటిరకపు ప్రేమలో అత్యాసక్తి వున్నది. కాని రెండవ దానిలో మానవత్వపు ఔదార్యమున్నది. ఇది ధర్మం క్రిందకు వస్తుంది. అది అధర్మమౌతుంది. నియమ విరుద్ధమౌతుంది. సూక్ష్మం గా చెప్పాలంటే ప్రేమ విజయానికి మూలం. ఇది అభ్యాసి కి ఎంత సహాయపడుతుందంటే, అతన్ని అత్యున్నత స్థితికి చేర్చి, తానే అదృశ్యమౌతుంది.

ప్రేమలో మూడు రకాలున్నాయి. సాధారణంగా మనం చూచేది మొదటిరకం. సాధారణ విషయాలకు కూడ దుఃఖపడేంతగా వ్య క్తి, అనవసరంగా ధ్యేయం లేకుండ ప్రాపంచిక వ్యవహారాల్లో తలదూర్చి వున్నాడు. అవి లభించక పోతే దుఃఖం వస్తుంది. ఈ రోగం నుండి గుణం పొందగలిగితే ఆశ్చర్యకర స్థితిని పొందగలడు. రెండవరకం దీనికి చాల ఉన్నతంగా వుంటుంది. అంటే అందులో వ్యథ లేదని కాదు. అతడు కార్యాన్ని నెరవేరుస్తాడు. కష్టాలు పడతాడు. కాని ఏడుపు అతనికి రాదు. మూడవ రకం దీని కన్న ఉన్న తతరమైనది. ఈ స్థితిలో వుండే ఒకే ఒక భావన "ప్రయత్నించుము. పనిచేయుము. అనుకున్న ఫలితం రాక పోతే దేవుడీవిధంగా ఆదేశించినాడేమో అనుకొనుము". ఈ అంతస్తుకు చేరగానే దివ్య భావనలు కలుగును. ఆ సత్ పదముతో సంబంధమేర్పడుతుంది. తరువాత దానివల్ల నే కార్యము నెర వేరుతుంది. దీనిని తలక్రిందులు చేసి ముందుకు సాగిపొమ్ము. అది చాలవరకు తగ్గిపోతే, అదే పవిత్ర ప్రే మకు ప్రారంభం. "తలక్రిందులు చేయుము" అనే పదానికి చాల అర్థం వున్నది. గుర్రాన్ని ఎంతవరకు పరుగెత్తిస్తే, అంతగా అది ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొంది ఉపయోగకారి అవుతుంది. ఇక్కడ కూడ ఇదే సూత్రం వర్తిస్తుంది.

**8-4-1946**: ఒరిస్సా ప్రయాణము వాయిదా వేయవలసి నదిగా శ్రీకృష్ణ భగవానుని ఆ దేశం.

**11-4-1946**: ప్రేమ చాల చిత్రమైనది. నిజమైన ప్రేమ ఏర్పడినప్పుడు ఎక్కువ తక్కువలు, చిన్న పెద్దలు — మొదలైనవన్నీ అదృశ్యమౌతాయి. అంతా సమంగా కనిపిస్తుంది. బుద్ధ భగవానుని స్థితి కూడ ఒక విచిత్రమైన ప్రేమ, దయతో కూడిన స్థితి. సంస్కరణ తన కర్తవ్యంగా భావించి ఆయన ప్రజల క్షేమానికై తాను త్యాగంచేసినారు.

**14-4-1946**: అన్ని కోరికల నుండి విడివడడం ముక్తి. వేల సంవత్సరాలు తపస్సు కూడ ముక్తిని సాధిస్తుందని చెప్పలేము. నిష్కాపటత, నిరాడంబరతలే దీనికి మార్గం . దీనిని అర్థం చేసుకో లేని వారు మూర్ఖులు. వ్యక్తి నిరాడంబరుడై ప్రకృతితో తాదాత్మ్యం చెందితే ముక్తి అతనికి తప్పనిసరి. ఎవరెన్ని బాధలు పెట్టినా విడిచి పెట్టాలని కోరనిస్థితి అది.

**22-4-1946**; నేనున్న ప్రదేశంలో పూజ్య లాలాజీ వారి కృప ప్రవహిస్తున్న అనుభవం కలిగినది. వాతావరణమం తా ఉన్న తోన్న తంగా మార్చబడి రూపాంతరం చెందినది.

**30-4-1946**: నేను ఉన్నతోన్నత స్థితులను అధిరోహించ డం చూడాలని పూజ్య లాలాజీ చాల ఆదుర్గాతో వున్నా మని అన్నారు. ఇంత వున్న తతమస్థాయి శిక్షణ నివ్వడానికి తగిన వ్యక్తిని పొందినందులకు వారు సంతృప్తిని వ్యక్తపరిచినారు .

**4-5-1946**: అగ్నిలో ముళ్ళ చెట్లు, పొదలతోపాటు ముళ్ళు తదితరములు భస్మమైనట్లు నేను నాకు సంబంధించిన వాటితో సహా పూజ్య లాలాజీ వారిలో కలిసిపోయి ఏమీ లేని వాడిని కావా లని ప్రయత్నిస్తూనే వున్నాను. ఈ విషయంలో పూజ్య లాలాజీ నుండి నాకే విధమైన సూచనలు రాలేదు. పూజ్య లాలాజీ వారి ద్వారా నాకు ప్రసాదింపబడిన అనంతత్వపు సూత్రముతో ఒకటై పోవాలని, నా మటుకు నాకు ఎందుకో అనిపించినది. నా పుట్టుక నుండే నా ప్రాధాన్యత' అనే పొర ఛేదింపబడినది. అది నాకు ఎంతో సహాయపడినది.

**19-5-1946**: మహాత్మా బుద్ధుడు నాలో లయమై నారని స్వామి వివేకానంద తెలియ జేసినారు.

**20-5-1946**: సృజనాత్మక, వినాశనాత్మక కార్యాలను గురించి కొన్ని సలహాలు స్వీకరింపబడినవి. బుద్ధగయను క్రొత్తగా ప్రకాశవంతం చేయవలసినదిగా ఆ దేశ మై నది..

**24-5-1946**: మత స్థాపకులమని తలచేవారి వల్ల నే నైతికత హీనస్థితికి వచ్చినది.

**29-5-1946**: నైమిశారణ్యము చేరి, ఆ నగరాన్ని కాంతివంతము చేయడమైనది. చక్రతీర్థము సరస్సు శక్తితో నింపబడినది.

**29-6-1946**: నైమిశారణ్యంలో నా పనిపట్ల పూజ్య లాలాజీ, స్వామి వివేకానంద తమ సంతృప్తిని వ్యక్త పరచినారు. గయ, పూరీలలో మరికొంత పనివుందని, ముందు గయలో తరు వాత పూరీలో నా కార్యాన్ని చేపట్టాలని పూజ్య లాలాజీ తెలియ చేసినారు.

స్వామి వివేకానంద : "నాశనానికి మొదటి మెట్టుగా ఇచ్ఛా శక్తి లో మార్పులు తీసుకొని రాబడినవి. పని ఆచరణలోనికి తేవడానికి తగిన పరిస్థితులు సృష్టింపబడుచున్నవి. పూర్తి కాకుండ మిగిలి పోయిన నాశన కార్యాన్ని కూడ నీవు స్వీకరించుము".

లఖింపూర్ చేరినాను. బాబుతో వున్నాను. రాత్రి ప్రసాద మివ్వబడినది. మహాత్ములందరూ హాజరై నారు. ఒకరి తర్వాత ఒకరుగా రాధాకృష్ణులు నాకు ప్రాణాహుతి ఇచ్చినారు. మంచుమీద నుండి గాలి వీచినట్లు నాలో చల్ల దనాన్ని అనుభవించినాను. రాధాజీ నుండి ప్రాణాహుతి నేను గ్రహించడం ఇదే మొదటిసారి

**11-7-1946**: ఆధ్యాత్మికత ఒకటైతే, శక్తి మరొకటి. శక్తి ని సంపాదించడం తేలి కే కాని ఆధ్యాత్మికోన్నతి సాధించడం చాల కష్టం.

**4-8-1946**: స్వామి వివేకానంద: "సహజమార్గముద్వారా ఒక కొత్త సంస్కృతికి, మతానికి పునాది వేయబడు చున్నది. ఇతర మతాలలో అనుసరించే పద్ధతి మన దానికంటే భిన్నమైనది, తక్కువ స్థాయికి చెందినది. సహజమార్గ పద్ధతిలో వివరించిన విషయం వారి కొక కలవలె వుంటుంది. దీనిని వారు అంత తేలిక గా గ్రహించ లేరు. వారిలో కొద్దిమంది ఉపరితలము కూడ చేర లేదు. వారిచేత గొప్పగా పొగడ బడినది మాయ మాత్రమే. మనం మాత్రమే అనం తత్వాన్ని నేరుగా చేరగల వారమని గర్వంగా చెప్పవచ్చును. వారు దీనిని మననుండే అరువు తెచ్చుకున్నా, దానిని పరిపూర్తి గావించ లేక పోయినారు".

“ఇక్కడ మన భారతదేశంలోని భూమి వాతావరణములు నిరాడంబరతకు చెందిన వాసనలతో నిండి వున్నవి. ఆధ్యాత్మికత మతంకంటే ఉన్నతమైనద నే నీ వాదనను నేను పూర్తిగా అంగీక రిస్తాను. మతం మార్గంలో వెలుగునిస్తుంది, పశుత్వాన్ని విడనాడ మని మానవుణ్ణి బలవంతం చేస్తుంది. మానవుణ్ణి మానవత్వం కల వానిగా మారుస్తుంది".

**19-8-1946** :(సోమ వారం, జన్మాష్టమి-సాయంత్రం గం॥8-30 నిలు).

మీరాబాయి నా అంతరంగంలో సంప్రదించి ఈ విధంగా అన్నది : “ఈ ఇల్లు నాకు చాల అందంగా అగుపిస్తున్నది. శ్రీకృష్ణ పరమాత్మ ప్రత్యక్షంగా వున్న ఈ గది అంటే నాకు చాల ఇష్టం. ఈ గదిలో వుండకూడని కొన్ని అణువులున్నాయి. ఇక మీదట ఈ గదిలో పవిత్ర భావనలు, పవిత్ర విషయాలపై చర్చలు మాత్రమే ఉండే టట్లు జాగ్రత్తపడవలెను. ఈ గదిని మూసివుంచుము. అవసరమున్నప్పుడు నీవు దీనిని ఉపయోగించుము. లేదా ఎవరైనా వూరకే ఇందులో కూర్చున్నాహాని లేదు”..

**1-9-1946**: స్వామి వివేకానందః"మాయచేతిలో ప్రతి వారు ఆట బొమ్మలే.ప్రతివారు అంధకారంలో మునిగివున్నారు. అదేవలయం లోనే దానికి పరిష్కారం చూస్తున్నారు. ఒకవేళ అందు నుండి ఏదైనా లభించినా, స్వయంగా తానే పవితము కాని ఆ నీడవంటి దానినుండే అది లభ్యమౌతుంది. అయితే ఏది పవిత్రమై నదికి పరమాత్మ మండలం మాత్రమే పవిత్రమై నది. మన మనస్సాక్షిని అనుసరిస్తున్నామని అన్న ప్పుడు మనమా మండలము వైపు పయనించడం లేదు. ఈ మనస్సాక్షి అనేది అన్ని వేళలా దైవిక విషయాలవై పు దారితీయక పోవచ్చు. దాని నిష్కాపట్యతను ఎవరూ అనుమానించనక్కర లేదు. కాని, ఎప్పుడు ? దానికి సరియైన శిక్షణనిచ్చినప్పుడు మనస్సాక్షికి శిక్షణనివ్వడం తమాషా కాదు. అది సులువై వుంటే ప్రతి వారూ ఆ పని చేసియుండేవారే”.

**10-9-1946**:సంస్థ చిహ్నమును గూర్చిన వివరములు తెలుపబడినవి. ఉదయిస్తున్న సూర్యుడు పూజ్య లాలాజీ ప్రారం భించిన నూతన ఆధ్యాత్మిక శకారంభాన్ని సూచిస్తుంది. ప్రారంభం నుండి ఆధ్యాత్మిక సాధనా క్రమము సర్వము పై తనకు గల సంపూర్ణాధిపత్యాన్ని కూడ సూచిస్తుంది.

**21-9-1946**: ప్రస్తుతమున్న కుల, మత భేదాలుండరాదని ప్రకృతి ఆదేశమని పూజ్య లాలాజీ అన్నారు. ప్రారంభంలో ఇది ఒక గృహసంబంధ ఏర్పాటు మాత్రమే. చివరకిది ఒక్కొక్కటి ఒక్కొక్క ప్రత్యేక విషయంగా తయారై నది. తత్ఫలితంగా ఎక్కువ తక్కువల భావన సృష్టింపబడినది.

**24-10-1946**:సంపూర్ణ సమర్పణ, తృప్తి కలిగివుండే స్థితిని అత్యున్నతమైనది అంటారు. అది వ్యక్తమయ్యేచోటనే దాని ఆరంభం, అంతం కూడ వున్నాయి. కొందరు ఋషులు ఈ స్థితినుండే తమ సాధన ప్రారంభించినట్లు కనిపిస్తుంది. ఇది ఆధ్యాత్మిక యాత్ర మధ్యలో కూడ అగుపడడం {అనుభవానికి రావడం) సంభవింప వచ్చును. కొందరి విషయాలలో ఇది కొన్ని స్థాయిలు దాటిన తర్వాత లభించవచ్చును. దీనిని తన భక్తులకు ఎప్పుడు సంభవింప చేయాలో అదంతా భగవదేచ్ఛ. ఈ స్థితి లభించిందా లేదా అనే దానికి గుర్తు వారిలో వినయము, మర్యాద, నిస్సహాయ స్థితి మొద లగునవి ఏర్పడుట.

**27-10-1946**: నాకు వచ్చే ఆలోచనలనన్నింటిని వ్రాసి యుంచమని, తరువాత వాటిని సరిచేసి పుస్తక ములుగా వ్రాయ వచ్చని స్వామి వివేకానంద సలహా యిచ్చినారు.

**9-11-1946**: కొందరకు స్వభావ సిద్ధముగనే సూక్ష్మతర, ఉన్నతతర గతులు లభిస్తుంటాయి. వారికి ఋషులతోను, చివరకు ఆ అనంతత్వంతోను సంబంధం వుంటుంది. ఈ పనికోసం ప్రకృతి పంపిన వారే ఇట్టి వారు. అంటే యితరులు ప్రయత్నించినా కృత కృత్యులు కాలేరని అర్థం కాదు. ఈ రెండు తరగతుల వారి మధ్య తేడా ఇది : ముందుగనే ప్రకృతిచే పరిపూర్ణంగా సిద్ధపరుపబడి వచ్చిన వారికి నేరుగా పని పంపకం జరుగుతుంది. స్వయంకృషివల్ల ఎవరిలో ఈ శక్తి అభివృద్ధిచెందివుంటుందో వారిలో ఈ పంపకం వుండదు. కాని ఈ రెండింటి వల్ల నిర్వహింపబడే పని ఒకటిగానే వుంటుంది. ఇక్కడ (రెండవ రకంలో) గురువుతో సంబంధం వుంటుంది. అక్కడ ( మొదటి రకంలో నేరుగా అనంతత్వంతో సంబంధం వుంటుంది. నిన్ను నీవు మితపర చుకుంటూ పోవుము. వ్య క్తిలో పెరిగే మితత్వ నిష్పత్తిలో (అనంతత్వం నుండి) రావలసి నది వస్తుంది.

**18-11-1946**: అర్జునుడు నాతో అంతర్గతంగా సంభాషించి ఆనాటి విలు విద్యను గూర్చి అనేక విషయాలు తెలియ జేసినాడు. గురిచూచి కొట్టేటప్పుడు వీలు కాని ఇచ్ఛాశక్తి బాణముతో అను సంధింపబడి వుంటుంది..

**28-11-1946**: లంక (సిలోన్) ఋషి: "నా ధ్యేయము సిద్ధించినది. మీకు నా కృతజ్ఞతలు. నాకు అప్పగించే పనులు చేయ డానికి నేను ఎల్లప్పుడు సిద్ధంగా వుంటాను".

**1-12-1946**: స్వామి వివేకానంద: "ఈ ప్రపంచానికి ముక్తి లభింప చేయడానికే నీవు అవతరించినావు. ఊర్ధ్వ లోకాల్లో కూడ ఎందరో విముక్తాత్మలు కాచుకొని వున్నాయి".

**5-12-1946**: హృదయ రంగాన్ని కనుగొన్నాను. దీని పరిధి చాల పెద్దది. దీనిని మించి స్వచ్ఛమైన రూపంలో అనంతత్వం తప్ప మరేది లేదు. ముక్తాత్మలు ఇందులోనే ఈదుతూ వుంటాయి. ఈ రంగాన్నే మొదట గ్రహించి, ప్రారంభం నుండి దీనిని ఎందుకు క్షాళన చేయరాదు అనే భావన కలిగినది. ఈ భావనను ఆచరణలో పెట్టి, దాని ఫలితాలను గమనించాలని నిశ్చయించుకున్నాను. ఈ అభిప్రాయాన్ని పూజ్య లాలాజీ కూడ బలపరుస్తూ ఈ విధముగా అన్నారు. "మానవుల మంచికోసం ప్రకృతి రహస్యాలను నీద్వారా పరమాత్ముడు బహిర్గత మొనర్చుగాక ! ఇప్పటి వరకు పరిపూర్ణత పొందిన వారు అతికష్టం మీద దానిని పొందగలిగినారు. శ్రమతో కూడిన సాధనలు చేసినారు. అలసిపోయేంత శ్రమపడినా తగిన ఫలితం దక్కలేదు. ఇంటింటికీ తిరిగినారు. చివరకు వారికి అతికష్టం మీద దాని సూక్ష్మదర్శనం మాత్రం అయినది. చాల మందికి ఈ అత్యున్నతా  ఆనందం లభించనే లేదు. దీనికి కారణం : సులువైన దానిని కష్ట మైన విధానంలో వారు సాధించదలచినారు. దానికి చిక్కులు కలిగించినారు. చాల సులువైన అతి సన్నిహితమైన దానిని తెలియక అలక్ష్యము  చేసినారు. అనేక సాధన పద్ధతులు కనుగొనబడి ఆచరణలో పెట్టబడినవి. కాని వారికి వెచ్చదనం మాత్రమే అనుభవానికి వచ్చింది. దీనినేవారు చాల గొప్ప విశేషంగా భావించి నారు. తప్పుడు దృష్టితో వారు ఉద్రేక తాపాలను ఆధ్యాత్మికంగా తప్పుగా అర్థం చేసుకున్నారు. ఇదే పొర వారిదృష్టిని అడ్డగిస్తూ పోయింది. వారు ఆ సత్యము వైపు దృష్టిని మళ్ళించ లేదు. ఈ వేడిలోనే వారు తచ్చాడుతున్నారు. వారికసలు సత్యమే తెలియదు. ఇప్పుడు దీనికి కాలం అనుకూలించినది. నీవు సులభంగా నేర్చుకున్న దానిని ఇతరులకు నూరు రెట్లు సులభతరం చేయబడినది

**22-12-1946**: పూజ్య లాలాజీ: "నీవు లేనప్పుడు ఏ సత్సంగి అయినా ఇక్కడకు వచ్చి నా మంచము ప్రక్కన కూర్చొని నా నుండి కృపను పొందవలె ననుకుంటే, నేనాక్షణమే అక్కడ ప్రత్యక్షమై వుంటాను. అతడు తన యిష్టము వచ్చినంత సేపు వుండవచును".

**30-12-1946**: స్వామి వివేకానంద: "అబ్బాయిలూ! తన గురు దేవులపట్ల రామచంద్రకు గల గాఢ భక్తి ప్రేమలు మీ కందరికీ అనుసరణీయములు. ఇది చాల అరుదైన విషయమే. సందేహం లేదు. అయితే యితరులు ఈ స్థాయికి చేరలేరు అని అర్థం కాదు . ' ప్రేమ తన బాధ్యత తాను నెరవేరుస్తుంది' దీని అంతటి సారము".

**3-1-1947**: గయకు సంబంధించిన పని చేపట్టమని, అది చాల అవసరమని శ్రీకృష్ణ పరమాత్మ నన్ను బలవంత పెట్టినారు. గయ, కాశీలలోని పనులు ప్రక్కప్రక్కనగాని, ఒక దాని తర్వాత ఒకటిగా ని నేను చేపట్ట వచ్చును. ఏమి చేయాలో ఎంచుకోవలసిన బాధ్యత నా కే వదలి పెట్టబడినది.

**14-1-1947:**శ్రీకృష్ణ పరమాత్మ: "ప్రపంచం ఒక మలుపు తిరిగింది. నాశనమ య్యే గుర్తు లు బాగా వ్యక్తమౌ తున్నా యి. ఇప్పటి పద్ధతి వేరుగా వున్న ది. పగుళ్ళు ఏర్పడు చున్న వి. జరగవలసినంత సర్వనాశనము జరిగిన తరు వాత మంచి రోజులు వస్తాయి"..

నాకు విశ్రాంతి యివ్వకుండ అవసరాన్ని బట్టి పని అప్పగింప బడుతూ వుంటుందని, నేను దానిని తగిన వ్యక్తులకు తిరిగి అప్పగింప వచ్చునని తెలియ జేయబడినది. నాకు చాల గొప్పశక్తి దత్తం చేయ బడినదని, దానిని భగవత్కార్యానికే వుపయోగించవలెననీ, అత్యవసర పరిస్థితిలో ప్రత్యేక ఆదేశాలుం టే తప్ప ఇతర అవసరాలకు ఉపయోగిపరాదని కూడ నాకు తెలియ జెప్పబడినది.

**26-1-1947**: శ్రీమతి ... మన సంస్థలో ప్రశిక్షకురాలిగా పని చేయడానికి తాత్కాలిక అనుమతి యివ్వబడినది. రేపటి నుండి అంటే 27 నుండే, ఆ దినం పూజ్య లాలాజీ జన్మదినం కాబట్టి, తన పని ప్రారంభింపవలసినదిగా ఆమెకు సలహా యివ్వబడినది.

**27-1-1947**: సంస్థ తరఫున పూజ్య లాలాజీ మహరాజ్ జన్మదినోత్సవము జరుపబడింది.

**31-1-1947**: సృష్టి క్రమాన్ని పూజ్య లాలాజీ ఈ విధంగా వివరించినారు: "కారణము మొదట ఏర్పడినది. దానికి తగినట్లుగా వ్యక్తీకరణకు అవసరమైన పరిస్థితులు ఏర్పడినవి. ఇందులో చేయబడిన పని కారణము మీద తన ముద్ర వేసినది. కాలం ఆసన్నమైనది. శరీరం వెలికి తేబడినది. ఈ శరీరాన్ని సృష్టించినది ఈ శరీరమున్నంత వరకు దానికి కారణమైనది. సంస్కారములు ఏర్పడుతూనేపోయినవి. ఈ కార్య కారణక్రమం ఒక దాని వెంట ఒకటిగా కదలిపోయినది. మన మెన్ని కారణశరీరాలు ఉత్పత్తి చేసినామో మనకే తెలియదు. ఈ కార్య కారణక్రమం ఏర్పడడానికి భౌతిక కారణం కూడ వుంది. ఆ విధంగా, ఆ మౌలిక భావన ఈ సృష్టికి, ఈ భౌతిక రూపాలు ఏర్పడడానికి కారణభూతమై నది. ఈ శక్తి చేసే పనికి అపజయమంటూ లేదు. వివిధ శరీరాల ఏర్పాటులో వుండే మూలక ములన్నీ అందులో వుండేవే. ఈ మూలకాలను అయిదు భాగాలుచేస్తే వాటిలో ప్రతిభాగం తనవంతుగా సృష్ట్యారంభ కారణమైన ఆ శక్తి నే తనలో కలిగి వుంటుంది. ప్రతి భాగానికి దాని ప్రత్యేకత వున్న ది. అయినప్పటికి ప్రతి భాగంలోను అన్ని శక్తులు యిమిడే వున్నాయి".

"ఒకానొక శక్తి కి ప్రత్యేకించబడిన ఆ విభాగము, ఇతర నాలుగు భాగాలలోని శక్తులతో కలిసే పని చేస్తుంది. అయితే దాని ప్రత్యేక లక్షణం ఇతర వాటికన్న మిన్నగా వుంటుంది. ఈ అయిదు భాగాల్లో, ఒక్కొక్కదానిలో అయిదు విభాగాలున్నాయి. ఇవన్నింటినీ కలిపితే ఇరువది అయిదు అవుతాయి. ఇదే వ్యక్తి గత శరీరం లేక పిండ ప్రదేశపు మొత్తం సారం అవుతుంది. దీని సారం విశ్వ శరీరంలోను, దాని సారం అంతకంటే పెద్దదానిలోను కనిపిస్తుంది. సూక్ష్మం గా చెప్పాలంటే, ఇది పోను పోను - సూక్ష్మతరముగా మారుచూ చివరకు సూక్ష్మతమమై మూలముతో ఏక మౌతుంది"..

**13-2-1947**: హనుమంతులవారు నా అంతరంగంతో సంప్రదించి తనను గురించి, లంకను గురించి కొన్ని విశేషాలను తెలియజేసినారు: “నాకు తోక వుండేది కాదు, అందువలన దానికి ఏదో చుట్టడం అనేది అసలే జరుగ లేదు. నా ఇచ్ఛాశక్తి చాల బలిష్టంగా వుండేది. నేను లంక ను సముద్రంలోని ఒకానొక మండే వాయువుతో దహనంచేసినాను, దీనికి విరుగుడు రావణుని దగ్గర లేదు. లంకకు చుట్టుపట్ల ఈ వాయువు కావలసినంత వున్నది. నా ఇచ్ఛాశక్తి తో దానిని సముద్రంనుండి వెలికితీసి లంక వైపు మళ్ళించి నాను. లంక స్వర్ణ నగరం అనడం ఎంత తెలివితక్కువ విషయం! దీనికి అర్థ మేమంటే దానంతటి అందమైన నగరం మరొకటి లేదని”.

**14-2-1947**: యోగీశ్వరులైన శంకరులు ఈ క్రింది ఉక్త లేఖనమిచ్చినారు: "యోగశ క్తి ద్వారా నేను నా శరీరాన్ని అనేక మార్లు పునర్యవ్వనవంతం చేసుకున్నా ను. నేను చాల కాలం జీవించి నాను. నేను కావాలనుకున్నప్పుడు నా యోగశక్తి తో యువకుడుగా మారేవాడిని. కైలాసము నా నివాసము. నేను అక్కడే వుంటూ యోగసాధన చేసినాను. సాధనను గూర్చి ఎందరో యోగులు నానుండి వివరణలు పొందినారు. రావణుడు నా శిష్యుడు. అతడు శ క్తులు సంపాదించి తప్పుడుగా ఉపయోగించినాడు. అతని తెలివి చెడుత్రోవ పట్టినది. 'పంచాగ్ని విద్య' అనబడే శక్తులు అతనికి వుండేవి. అంతకుమించి అతనికి శక్తులు లేవు'.

“కాని నేను పార్వతి భర్తగా పూజింపబడుచున్నాను. ఇది తప్పు. నేను ఎప్పుడూ బహ్మచారినే, వివాహము చేసుకో లేదు. ప్రజల బుద్ధులు పెడత్రోవ పట్టినవి. ఎంత జుగుప్సాకరమైన రూపంలో నేను పూజింపబడుచున్నానో ! ఎవడో బుద్ధి లేనివాడు ఈ రూపంలో నన్ను పూజించడం ప్రారంభించినాడు".

**16-2-1947**: 14-2-1947 నాటి శంకరుల ఉక్త లేఖనకు అనుబంధంగా పార్వతీమాత ఈ క్రింది విషయం తెల్పినారు:

“నేనోక రాకుమార్తెను. నాకు యోగీశ్వరుడైన శంకరునితో వివాహమైనదన్న కథ తప్పు. నేను పవిత్రమైన కన్యను. నా స్వభావానికి తగిన భర్తకై నా హృదయాంతరాళాలలోనే వెదకినాను. నా కాబోయే భర్త స్వరూపం నా కళ్ళకు గోచరమై నది. దక్షిణ భారతానికి చెందిన రాకుమారుడతడు. అతడు నన్ను వివాహమాడదలచలేదు. అతని గుణ గణాలను గురించి విన్నాను. అతడు భూస్వామి కూడ. అతన్ని నేను గాఢంగా ప్రేమించినాను. అతడే నా భర్త కావాలని తపస్సు చేసినాను. భగవంతుడిని ప్రార్థించినాను. చివరకు అతని హృదయం కరిగింది, మా వివాహం జరిగింది. ఎన్నో సంవత్సరాలు హాయిగా గడపినాము. ఆయన ఈ లోకాన్ని వదలినప్పుడు, ఆయన చితిపై ననే నేను సహగమనము చేసినాను. నేను స్వయంగా అగ్నికి ఆహుతి అయినానని చెప్పే కథ (దక్ష యజ్ఞం కథ) తప్పుల తడక. దక్షుడు చాల గొప్పరాజే. ఆయన చేసిన యాగంధ్వంసమైన మాట వాస్తవమే. కాని ఈ విధముగా కాదు (కథలోవలె కాదు). అటువంటివి ఆ కాలపు రాజులకు, ఆనాటి సంస్కృతి ననుసరించి, స్వధర్మాలు కావు".

**10-3-1947:**నేను కాశీకి ఎంత త్వరగా వీలుంటే అంత త్వర గా వెళ్ళి అక్కడి పరిస్థితులను చక్కదిద్దాలని మహాత్మ కబీర్ పట్టుపట్టినారు. వారి శిష్యులతో వారికి గల బంధాన్ని తెంచివేయ వలసినదిగా ఆదేశమిచ్చినారు. ఇదే విధంగా చైతన్య మహాప్రభువు, ఇతర సాధన పద్ధతులను కనుగొన్న మహాత్ములుకూడ ఆదేశించినారు. ఇక్కడ బంధం తెంచి వేయడమంటే ఆ సంస్థలు (ఆ సాధనా పద్ధ తులు) పనిచేయడం మానివేసినాయని అర్థంకాదని పూజ్య లాలాజీ అన్నారు. వారి తరఫున నేను పని ప్రారంభించాలని మాత్రమే దాని అర్థం.

**31-3-1947**: గత చెలరోజులుగా ఏదోఒక అస్పష్ట దృశ్యం నాకు గోచరమౌతూవున్నది. అది కేంద్రము', 'కేంద్రమండలము' లకు చెందినదని పూజ్య లాలాజీ వివరించినారు. 23 ఏక కేంద్ర వృతాలు కనిపించినవి. పూజ్య లాలాజీ : "మొదటి వృత్తము సామాన్యులకు ప్రత్యేకించబడినది. అంటే, శిక్షణ ఇక్కడినుండే ప్రారంభింపవలెను. ఈ వృత్తములోనే చాల స్థాయిలు దాటబడతాయి. చాల కొద్దిమంది మాత్రమే రెండవ వృత్తాన్ని చేరినారు. మూడవ వృత్తాన్ని ఎవరూ చేర లేదు. ఇక మిగిలినవాటి మాట చెప్పేదేమి? మొదటి వృతంలోనే ఇంద్రియలోలత అంతమౌతుంది. దీనికి అనేక సంవత్సరాల సాధన అవసర మౌతుంది. ఈ వృత్తంలో పిండప్రదేశం ఒక చిన్న గింజ. అర్జునునకు శ్రీకృష్ణ భగవానుడు చూపిన విరాట్ స్వరూపం ఈ మొదటి వృత్తంలోనిదే".

**2-4-1947**; 'B' బిందువు కనుగొనబడినది. అధమస్థితిలో మనస్సుయొక్క స్థానమిది. దీనిపై ధ్యానంచేస్తే, ఇంద్రియ లోలత నుండి బయటపడతారు. ఈ నూతన విశేషాన్ని పూజ్య లాలాజీ అభినందించినారు. ఆయన ఇలా అన్నారు. "ఇది చాల మంచి విషయం. అనేక సంవత్సరాల శ్రమను ఎందుకు తగ్గించుకోరాదు? హృదయ కేంద్రంనుండి ప్రారంభించడమనేది కొత్త ఆధ్యాత్మిక సాధనాపద్ధతి. హృదయ కేంద్రానికే ప్రాణాహుతినిస్తూ పోతే, దాని ద్వారానే యితర కేంద్రాలన్నీ కాంతివంతము లౌతాయి. లేదా హృదయాన్ని ఒక స్థితికి తెచ్చిన తర్వాత ఇతర కేంద్రాలను ఒక దాని తర్వాత ఒకటిగా తీసుకోవలెను".

**21-4-1947**: మహా ప్రళయ సందర్భంలో సమస్త పదార్థ ములు వాటి వాటి పోలికలతో సహా సర్వనాశనమై నప్పుడు, మరల సృష్టికి కావలసిన పదార్థ ములు ఎక్కడనుండి వస్తాయి? ఆ ఒకటి ("ఏకం సత్')లోని "బహుష్యామః" అనే భావనా కదలికే పదార్థ సృష్టికి కారణమౌతుంది. పరమాత్మునికంటే భిన్నము అనే ఆలోచనే పదార్థాన్ని సృష్టిస్తుంది.

**27-4-1947**: మిత్రులు...యొక్క మూలాధార కేంద్రాన్ని మేల్కొల్పడానికి వారికి ప్రాణాహుతి ఇవ్వబడినది. మన సంస్థలో ఆవిష్కరింపబడే చివరి బిందువు ఇదే. ఈ బిందువులను ఆవిష్కరించ డానికి మూడురోజులు పట్టవచ్చును. ఈ విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు: ఆహారము కొద్దిగా తీసుకోవలెను. నన్ను తరచుగా కలుస్తుండవలెను.

**30-4-1947**: (సాయంత్రము గం॥8-15 ని॥లు) మిత్రులు ...యొక్క మూలాధార చక్రం పూర్తి గా ఆవిష్కరింపబడినది.

చాల సంతోషము. ఇప్పుడు నేను తరు వాతి స్వాధిష్ఠాన చక్రాన్ని తీసుకున్నాను. రేపటికి ఇదికూడ తన పూర్వస్థితికి వస్తుంది.

**1-5-1947**: (సాయంత్రము 8 గంటలు) మిత్రులు ...... స్వాధిష్టానం కూడ మేల్కొన్నది. శక్తి లోపం లేదు కాని మరిన్ని సార్లు ప్రాణాహుతి అవసరం. ఆయనకు పూజ (ధ్యానము) తప్పని సరి అని నేను అనుకోవడం లేదు. తనకు కావాలనుకున్నప్పుడు ఆయన ధ్యానం చేయవచ్చును. నిజానికి భగవదాజ్ఞ లను పాటించడమే ఆయన చేయవలసిన పూజ. నా సహచరులలో ఏ కొద్ది మందైనా ఆ విధంగా తయారై , ఐక్యతతో పనిచేస్తే మన సంస్థ తప్పక అభివృద్ధి చెందుతుంది. ఆయన వెన్నెముక లోని కొంత శక్తిని మేల్కొల్పవలసి వున్నది.

సహజమర్గ సాధన పద్ధతిలో అధో కేంద్రాలను పట్టించుకునే ప్రసక్తే లేదు. ఊర్ధ్వ కేంద్రాలే వీటి బాధ్యతను తీసుకుంటాయి. ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే ఇవి ఆవిష్కరింపబడతాయి.

**26-5-1947**: సాధారణ ప్రజలకు, లేదా కపటపు గురువులకు ఒక అభిప్రాయమున్నది. గ్రాహకుల శక్తి సామర్థ్యాలు లెక్కలోనికి తీసుకోకుండా వీరు ఆధ్యాత్మికతను బోధిస్తారు. శిష్యుడు అంధకారంలో వున్నా, వారిలోనికి దివ్య ప్రకాశాన్ని చొప్పించడానికి

మొదలు పెడతారు. వారి బోధనా బలంవల్ల శిష్యుడు వృద్ధి చెందడంలో అనుమానం లేదు, కాని వారిలో ముందే వున్న అంధకారం కూడ దానితోబాటు వృద్ధి చెందుతుంది. ఒక వస్తువుకు నీవు ఈ శక్తినిస్తే, అందలి మిశ్రిత పదార్థాలు కూడ వృద్ధి చెందుతాయి. ఈ విధానాన్ని ఇట్లే కొనసాగిస్తే, ఈ అంధకారం పెల్లుబికి మరింత స్థూలంగా తయారౌతుంది. దీనికి మారుగా సరియైన విధానాన్ని అనుసరిస్తే, అంధకారాన్ని ముందు తొలగిస్తే, మంచి ఫలితాలు పొందవచ్చును.

**30-6-1947**: భవిష్యత్తుకోసం ఈ క్రింది ఉపదేశాన్ని పూజ్య లాలాజీ అందించినారు: "ఒక వ్యక్తిని అతడు దానికి తగిన వాడుగా చేయబడనిదే ఉన్నతతర స్థితులు యివ్వరాదు. ఎవరికైనా ఉన్నతతర స్థితులివ్వాలనుకుంటే ముందుగనే వారిపై కృషి చేసి వారినుండి కూడ పని గ్రహించవలేను"..

"దీనికి రెండు విధానాలు మాత్రం వుంటాయి: గాయాలకు కట్టు కట్టే వాని చేతిలో శవంవలె వ్యక్తి తన్ను తాను శిక్షకునికి పూర్తిగా అంకితమై నా కావలెను. లేదా శిక్షకునికి పూర్తి విధేయుడై, తనకుతాను అర్హతగల వ్యక్తిగా రూపొందుటకు తగిన కృషి చేయ వలెను. రెండవ తరహా వ్యక్తులు లభిస్తారు కాని, మొదటి రకము వారు చాల అరుదు . మొదట చెప్పిన పద్ధతిని అనుసరించే వారు నిజానికి ఏపని చేయనక్కర లేదు. అయితే వారు తమ శిక్షకుని ఆదేశా లకు విధేయులై వుండాలనే విషయంలో సడలింపు లేదు. ఇది అన్ని వేళలా అవసరము. పని, ముఖ్యంగా ఆధ్యాత్మిక విషయంలో, నిరంకుశత్వం ద్వారానే సాధింపబడుతుంది. ప్రత్యక్షంగా దివ్యాదేశాలు పొందిన వ్యక్తి వాటిని తు, చ తప్పక విధేయతతో పాటించ వలెననే, నేను ఈ విధంగా అనడంలో ఉద్దేశము".

**27-7-1947**: పూజ్య లాలాజీ ఈ క్రింది సలహాలు యిచ్చినారు: "జరుగనున్నది జరుగక మానదు. నీవు తగినంతగా ఔదార్యంతో ప్రవర్తించినావు . ఫలితంగా అపకీర్తిపాలైనావు. నీ ముక్కు సూటి వ్యవహారం నన్ను చాల సంకట స్థితిలో పెట్టినది. అందువలన నీ రక్షణ బాధ్యతను నేను మోయవలసి వచ్చినది. నీ నిగ్రహము, ఓర్పు నా పై ముద్ర వేసినవి. ఫలితంగానే నేను నిన్ను గురించి మాట్లాడిన ఆ మాటలు. అప్పుడేమి జరిగింది ? అదంతా నేను తీసుకున్నాను. దాని ఫలితాన్ని నీవు గమనించినావా ? నీ నిగ్రహాన్ని కొనసాగించుము. చివరకు ఎవరో ఒకరు దురదృష్టాన్ని ఎదుర్కొంటారు. ఇప్పుడు ఇది సంభవించినది. కాని నీవేమో వారిపట్ల మంచి అభిప్రాయం కలిగి వున్నావు ! ఒక సంస్థ అధిపతి ఒక హద్దును మించి మృదు స్వభావము కలిగి యుండ రాదు. కొన్ని విషయాల్లో కఠి నంగా వుండవలెను. అప్పుడే విజయం లభిస్తుంది. ఇంత మంది మహాత్ములు తమకు తాముగా లయమై పోయిన వ్యక్తి ఎవరూ అద్యతన భవిష్యత్తులో రారు. కాని నేనేమి చెప్పేది ? నీవు ఈ స్థితికి రాక ముందే ఇతర ములైన వాటినన్నింటిని అంతం చేసినావు. దీనిని సాధించడంలో నీ శారీరక బలహీనత కూడ మరింతగా నీకు సహాయ పడినది. కోప తాపములు - ఇవి రెండు అధికారికి అత్యవసరములు . దీనికి నేను సూర్య తాపము అని పేరు పెట్టి నాను. నీవు దీనిని కూడ చల్ల బరచినావు. ఇటువంటి శక్తిగల మ రెవరైనా భూమిని తల క్రిందులు చేసివుండే వారే. సరే, గతాన్ని గురించి బాధపడడం నిరుపయోగం. భవిష్యత్తులోనైనా జాగ్రత్త వహించుము. ఇప్పుడు చేయవలసిన పని ఏమిటంటే : ఈ సంస్థ పనిలో శ్రద్ధవుండే వారంతా అది తమ ప్రథమ కర్తవ్యమని దాని కే అంటి పెట్టుకుని వుండవలెను . అటువంటి వ్యక్తులను తయారు చేయడానికి కొంత కాలం పడు తుంది. చక్రాలు కదలడానికి మొదలు పెడితే రథం దానికదే ముందుకు సాగుతుంది, చక్రాలకు కందెన వేయ వలెను. సందేహం లేదు. ఈ పనికి కొందరు తప్పక లభిస్తారు".

**18-8-1947**: స్వామి వివేకానంద : "ఇప్పటి నుండి ఈ పనిని నీ చేతులలోనికి తీసుకొని, వినాశన కార్యాన్ని పూర్తి చేయ మని నీకు సలహా యిస్తున్నాను. కొన్ని మూలపదార్థాలు నాశనము కానిది ప్రపంచం మార్చబడదు. మొత్తం విశ్వ సమస్యే

నీముందుంది. రాబోయే కాలంలో వినాశనానికి నీవు ఎంత కృషి చేయాలో ఊహించ లేవు. దాని తర్వాత ఐరోపా పని నీకు అప్పగింప బడుతుంది. భవిష్యత్తు చివరలో ఐరోపా పొందే స్థితినే ముందు భారతదేశం పొందనీ. పునాది అనేది, నిజమైన అర్థంలో ఎప్పుడైనా ఎముకల మీదనే వేయబడుతుంది. ఈ నాశన కార్యాన్ని పూర్తి చేసే విషయంలో నీకిచ్చిన ప్రత్యేక శక్తులను ప్రత్యేక సందర్భాల్లో నీవు ఉపయోగించవలెను. కాని ముందు ఆదేశము లేనిదే ఆ శక్త్యాత్మక ఆయుధాన్ని ఉపయోగించకుము. కరాచీకి నీ ప్రయాణం ప్రస్తుతానికి నిలిపి వేయబడినది. పయనింపచేసే నీసాధనము (Driving Rod) ప్రతి ప్రదేశంలోను పనిచేయవలెను.భారతదేశములో రాజకీయ మార్పు అత్యవసరము. అల్లరులను మనము ఎదుర్కొవలసినదే. ఈ మార్పులకై అగస్త్యముని అప్పుడే పని ప్రారంభించి యున్నారు. రాబోయే కాలంలో ఎక్కువ శ్రద్ధ వహించవలసి వున్నది. ఆదేశాలు ఆలస్యం కాకూడదు. దక్కన్ లోని హైదరాబాద్ పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరము". (సూచన: 28-8-1947 నుండి పంజాబ్ పని నిలిపి వేయబడినది.)..

**23-8-1947**: స్వామి వివేకానంద: "ఈ సంస్థ ఒడుదుడుకులు లేకుండ సాఫీగా నడవాలని నా అభిమతము. విరోధాలు ఉండరాదని నా కోరిక. అందరి పనికై మీరందరూ కలసి పనిచేయవలెను. ఒకే తాటిలోని పోగులవలె మీరంతా తయారుకావలేను. భవిష్యత్తు మీపై ఆధారపడివున్నది".

**24-8-1947**: స్వామి వివేకానంద : - "అగ్ని పర్వతం బద్దలై లావా పై కిపొంగి ప్రవహించడం చేత దక్కన్ పీఠభూమి ఏర్పడినది. జలములో నుండి ప్రపంచంలో మొదట పైకి వచ్చిన భూభాగం ఇదే. తత్వశాస్త్రం మొదట ఇక్కడే ప్రారంభమై నది. ప్రపంచంలో అతిపురాతనమైన రెండవ భూభాగం ఈజిప్టు. యూరప్ దరిదాపుల్లో మరల అగ్నిపర్వతం బద్దలౌతుందని మేము అనుకుంటున్నాము. ఏదో కొంత భూమి సముద్రంలో కలసిపోతుంది".

**22-11-1947**: నారద మహర్షి సాధించిన స్థితిని పూజ్య లాలాజీ బయట పెట్టినారు. ఆయన భక్తి యే రూపం గై కొన్న వాడైనా, ఆధ్యాత్మిక నిచ్చెనలో మొదటి రెండు మెట్లలోనే వున్నాడు. హృదయరంగంలోని అధోభాగం కంటే కొద్దిగా ఉన్నత తర స్థితి అయినది. స్వామి వివేకానంద నేను వ్రాసిన పుస్తకములను మెచ్చు కుంటూ అవి సహజమార్గ పద్ధతిని అత్యుత్తమంగా వివరించినవని అన్నారు.

**8-12-1947**: (నేను రోగగ్రస్తుడనై పడుకొని వున్నప్పుడు) - స్వామి వివేకానంద : "సామాన్యంగా జనులను ఆకర్షించే విషయాలు ప్రపంచంలో చాలవున్నాయి. వాటికోసం వాళ్ళు, కొలనులో లేదా నదిలో తిరిగే చిన్న పడవవలె తాపత్రయ పడుతుంటారు. ఆ వస్తువులు వారిని అమితంగా ఆకర్షించడం చేత వారు వాటి వెంటబడి 'సత్ పదము' వైపు పయనించడాని కూడ విశ్రాంతి లేక వున్నారు. ఎందుకంటే ఆ "సత్ పదము' మిగిలిన దానివలే ఆకర్షణీయము గాదు. తమ హృదయాలలో తాము సృష్టించుకున్న యిష్టాయిష్టాల ఫలితంగా ఏర్పడిన వారి చర్యలు వివిధ రకాల బాధలకు దారితీస్తాయి. పొరలపై పొరలను చేర్చి, తాము బాగుగా నడవడానికి వీలు పడేంత బలమైన పెద్ద కొండను వారు తయారు చేసుకుంటారు. ఈ అసంఖ్యాకములై న పొరలన్నీ, సృష్ట్యాది నుండి వారు పొందిన అనేక జన్మల ఫలితం. ఇంత అధ్వాన్న స్థితిలో వున్నా, దాని నుండి బయటపడి తమను గొప్పగా బాగు పరచు వాతావరణములోనికి ప్రవేశించడానికి యిష్టపడరు. ఈ బాధలు, కష్టాలే వారికి పాఠం నేర్పుతాయి. కష్టాలు, బాధల రూపంలో భోగము ద్వారా ఈ పొరలన్నీ తొలగిపోతే, అప్పుడు మనిషి పరమాత్మను గూర్చి ఆలోచించడం మొదలు పెడతాడు. ఈ పర్వతపు

పొరలలో చాల భాగం కరిగిపోతే, ఉన్నతతర స్థితులపట్ల అతనికి శ్రద్ధ యేర్పడుతుంది. పూజ్య లాలాజీ వంటి సమర్థ గురువు లభించినపుడే ఇది సాధ్యపడుతుంది. అప్పుడు ఫలితాలు త్వరత్వరగా లభిస్తాయి. స్థూలపు పొరలు కరగడం మొదలౌతుంది. సరియైన ప్రగతి ప్రారంభమౌతుంది. కొన్ని సూక్ష్మపొరలు ముక్తి స్థితివరకు వుంటాయి. ఈ స్థితి తరువాత పోరాటంలో కష్టం ఎక్కువౌతుంది. భోగ రూపంలో వచ్చే ఇతరుల పొరలను కూడ తాను ఆకర్షిస్తాడు. ఈ స్థితిలో ఇతరుల పొరలు తనలో ప్రవేశించకుండా గురు దేవుల కాంతి అనేక మార్లు రక్షిస్తుంది. అయినప్పటికి, అటువంటి వ్యక్తి నుండి ప్రకృతి ఈ విధమైన పనిని తీసుకుంటుంది. ఎందుకంటే ప్రకృతి సూత్రాలు పట్టిన పట్టు విడువనివి. అనుభవిస్తే తప్ప ఈస్థితి అర్థం కాదు".

**24-12-1947**: పూజ్య లాలాజీ: "నేను చాల దయార్ద్ర హృదయుడనని ప్రజలు అనుకుంటారు. కానిన్యాయం చేయవలసిన చోట దయా దాక్షిణ్యాలు నన్ను కదలించలేవు. నీ అనారోగ్య స్థితి కూడ న్యాయ రీత్యా నీకివ్వబడిన శిక్షయే. కాని, ఆదే సమయంలో ఆ స్థితిలో నీకు నేను చికిత్స చేస్తుండే వాడిని. నీకు నేను చికిత్స చేయడం దయకు చిహ్నం. నాలో ప్రేమ లేదని దీని అర్థం కాదు. నీ ఇచ్ఛా ఫలితంగా నీలో పేరుకొనిపోయిన దుమ్ము, ధూళి అసహ్య కరములైన యితరములు తొలగించడానికి ఈ శిక్షఅవసరమైనది. నీకు అందరూ విధేయులుగా వుండాలని నా వాంఛ. ఇతరములు నీపై పెత్తనం చేసేటట్లు నీవు అనుమతిస్తే , నాఉద్దేశమే నెరవేరదు. నీలోని ఈ నమ్ర స్వభావము నీకు నిజంగా సహాయపడిన మాట వాస్తవమే. నీవు ప్రతి వాణ్ణి, ఆధ్యాత్మికంగా అతడు నీకంటే అధమ స్థితిలో వున్నా,గొప్పగా భావించినావు. ఆ సమయంలో అది అవసరం కావచ్చు, కాని ఇప్పుడు కాదు. ఇంతకు మునుపు ఒక సారి చెపుతూ, నా ఆధ్యాత్మిక వారసుల్లో ఏ ఒకరో ఇద్దరో మినహా మిగిలిన వాళ్ళందరూ పనికి రాని వాళ్ళయినారని అన్నాను. నేను నా వానిగా అంగీకరించిన వ్యక్తిపై వాళ్ళు పెత్తనం చెలాయించాలని అనుకుంటున్నారు. వాళ్ళ విశ్వాస పాత్రత ఎట్లాంటిదో, చూడుము ! నీ ఆధ్యాత్మిక సోదరులపట్ల గల ప్రేమ, ఆదరాలే దీని కంతా కారణము. నీ హృదయంలో ఈ ప్రేమానుబంధాలే లేకుంటే, వారు చేసే ఈ అదరింపులు, బెదిరింపులు నాకు కూడ చాల బాధాకరంగా వుండేవి. ఋషికి బంధాలు ఎలా వుంటాయి ! ప్రకృతి ఆదేశాలు, అవి ఏమైనప్పటికి, విధేయతతో అనుసరించడమే అతని పని.

**25-12-1947**: పూజ్య లాలాజీ: "ప్రకృతితో తాదాత్మ్యము చెందిన వ్యక్తి పట్ల ప్రకృతే జాగ్రత్త వహిస్తుంది. మరొక విధంగా చెప్పాలంటే, ఆ మహాశ క్తి దృష్టి అతనిపై కేంద్రీకరించడం ప్రారంభమౌతుంది. ఆ 'స్విచ్' కథ ఇక్కడా పనికివస్తుంది. ఆ గొలుసు కదలింది, తక్షణమే పై నుండి పలుకు వినిపించింది. అటువంటి ప్రేమగల వ్యక్తులు చాల అరుదు, ఇది చాల కష్టమైనది కూడ. అందువలన మనం గురువు తోడ్పాటు తీసుకుంటాము. వెనుకకు మరలుట అనే విధానంవల్ల ఇదే ఫలితము వస్తుంది. కొందరు వ్యక్తులు చివరిదాకా గురుదేవుల తోడ్పాటును వదలరు. వాళ్ళలో నిజంగా దృఢ సంకల్పము లోపించినది. శరీరాలు వదలిన తర్వాత రెండురకాల వారి స్థితి ఒకటే అవు తుంది".

**29-12-1947**: అభ్యాసులలో తీవ్ర ఆకాంక్ష ఎందుకు ఎక్కువ కావడం లేదు అనే సమస్య రాత్రి నన్ను చాల బాధించినది. దాన్ని గురించి పూజ్య లాలాజీ ఇట్లా అన్నారు : "నిజం చెప్పాలంటే శ క్తి స్తోమతలు గల వ్యక్తులు ఈ కాలంలో చాల అరుదుగా కనిపిస్తారు". వారిని,కొంతవరకు వారి అంతర్గత (స్వాభావిక ) శ క్తి ద్వారా, మరికొంత నీ ఇచ్ఛాశక్తి ని ఉపయోగించి సిద్ధం చేయవలెను. అంత ఉన్నత స్థితివరకు శిక్షణ పొందడానికి తగిన శక్తి గల వ్యక్తి లభించడం అరుదు. పైగా నీవు ఇచ్చే ప్రాణాహుతి చాల సూక్ష్మంగా, మృదువుగా వున్నది కాబట్టి ప్రజలు దానిని గుర్తించడం లేదు . సరే, వీలైతే హృదయ కేంద్రంనుండే ప్రాణాహుతి ఇచ్చే పద్ధతిని కొనసాగించుము. కాలక్రమేణ తీవ్ర వాంఛ తనకు తానే వృద్ధి చెందుతుంది".

**2-1-1948**: "కొన్ని సూత్రాలు, నైతిక నియమ నిబంధ నలు అనుసరింపబడితే, సంస్థ ఎప్పుడూ సంఘటితమై వుంటుంది. ఆ నియమ నిబంధనలలో, నిద్రలేచుట, కూర్చొనుట – మొదలైన ప్రతి చర్యకు సంబంధించిన వాటికి స్థానముండవలెను. సోదరా!అసలైన నియమనిబంధనలను క్రమం తప్పక పాటించే వారుఅప్రయత్నంగానే ఈ స్థితిని పొందుతారు. మంచి, మర్యాద అనేవి ఎక్కడైనా అవసరమే .కాబట్టి నీకు నీవే కొన్ని నిబంధనలను నిర్ణయించి, అపసర మొచ్చినపుడు, వీటిని పాటించవలేనని ఇతరులకు సలహాలివ్వడానికి కొందరకు ఈ బాధ్యతను అప్పగించుము .మర్యాదకు సంబంధించినవిషయాలన్నీ ఎక్కువగా గురువు పై ఆధారపడి వుంటాయి".

"సహసాధకుని స్వంత సోదరునిగా భావించి, అట్లే వ్యవహరించడం చాల అవసరము. అతని కష్టాలలో పాలుపంచుకోన ప్రయత్నించి తనకు సాధ్యమున్నంతవరకు దానికి సేవచేయవలెను. సాధ్యమున్నంతవరకు విచారంగా ఉండరాదు. ఒకవేళ బాధతో దుఃఖము కలిగినా అది గురుదేవుల కృప అని భావించి ఓపికతో, కృతజ్ఞతాభావంతో అనుభవించవలెను. ఈ విధంగా అతన్ని ఓదార్చవచ్చును. వికారమైన సంభాషణ వినడం పాపం. వినగూడని అట్టి సంభాషణ ఎక్కడైనా సమావేశంలో జరుగుచున్న యెడల, ఆ స్థలాన్ని వదలి వెళ్ళడం మంచిది".

"గురు దేవులు అందరిని సమానంగా ఆదరించాలి. అందరిపై వారి ప్రేమ సమానంగా, విచక్షణారహితంగా ప్రవహించాలి. ఏ విధంగాను తాను అభ్యాసులకంటె ఉన్నతుణ్ణి అని భావించ రాదు. ప్రేమ సర్వము నిర్వహిస్తుంది. ఇది తనకు తానే, పొందిక పరచుకునే విషయము. మిగిలిన వాటినన్నింటిని ఈ త్రాడుతో కట్టి వేయవచ్చును" అని అన్నారు పూజ్య లాలాజీ.

**13-1-1948**: స్వామి వివేకానంద : "గాంధీగారు నిరశన వ్రతంలో వున్నారుఎందులకు? భారత దేశ స్థితిని సమస్థాయికి తెచ్చేందులకు, ఆయన తనపని చేస్తున్నారు .నీవు నీపని చేయవలెను.

**17-1-1948**: పూజ్య లాలాజీ, శ్రీకృష్ణ పరమాత్మ - ఇరువురు "సహజమార్గము దృష్ట్యా రాజ యోగ ప్రభావము" అనే గ్రంథపు వాతప్రతిలో కొన్ని సవరణలను సూచించినారు.

**30-1-1948**: సాయంత్రం గంII7.15 నిIIల సమయమప్పుడు గాంధీగారి ఆత్మశాంతి కై ధ్యానము చేయవలసినదిగా ఆదేశము లందినవి.

**31-1-1948**: స్వామి వివేకానంద: "భగవదేచ్ఛకు అందరూ విధేయులే; దానిని ఎవరూ కాదనలేరు. ప్రపంచంలో జరుగుచున్న వాటిని నీవు లక్ష్యపెట్టనక్కర లేదు. నీకు అప్పగించబడిన కార్యమును నీవు నెరవేర్చుము. జరుగుతున్న సంఘటనలను గూర్చి చింతించనక్కర లేదు

"అబ్బాయిలూ! గాంధీగారి మరణము మీకు దిగ్భ్రమ కలిగించినదా ? అది సహజమే. ఆయన మహోన్నతవ్యక్తి - ఆయన చేసిన పనికి ప్రపంచమే ఆయనను జ్ఞప్తి యందుంచుకొనవలసిన గొప్ప రాజకీయవేత్త. అట్టి రాజకీయవేత్తను భారత దేశం భవిష్యత్తులో చూడదు. ఆయన హృదయం మంచిది, గౌరవప్రదమైన చరితగలవారు. ఆయన తన పాత్రను తాను సమర్థతతో నిర్వహించినారు. అయన అవసరం తీరిపోయినది. కాబట్టి వెనుకకు పిలువబడినారు. దానికంటే, మీ మధ్యనుండి ఆయనను తటాలున లాగి వేయడం జరిగిందంటే బాగుంటుంది".

"వాతావరణంలో వ్యాపించిన అంధకారాన్ని తొలగించడం అత్యవసరమైనపుడు మహాత్ములు జన్మిస్తూవుంటారు. అట్టి మహాత్ముడు జన్మించినపుడు, ఆయన అవతార హోదాను పొందుతాడు. ఋషులందరి శక్తి ఆతనిలో లీనమై ఆయన శక్తి ని బలపరుస్తుంది".

**2-2-1948**: భారతదేశము స్వతంతమై నది, మంచిది. కాని రానున్నది చాల చెడ్డ కాలం. స్వాతంత్ర్యపు బలిపీఠంవద్ద అర్పణ చేయవలసినది ముందుముందు సంభవింపనున్నది. కొన్ని అదృశ్యమౌతాయి. ప్రభుత్వాలు తమ దృక్పథాలను మార్చుకోవలసి వున్నది.

**8-2-1948**: పూజ్య లాలాజీ: "నేను నిన్ను పొగడడం లేదు. సంఘటనలను ఎవరి యిష్టంవచ్చినట్లు వారు వ్యాఖ్యానించనీ. ఆ విధముగా చేయడానికి వారికి స్వేచ్ఛ వున్నది. అవతారాలను గరించి ప్రజలకు విచిత్రములైన అభిప్రాయాలున్నాయి. ఒక అవతారంవద్ద కూర్చొని ఆయన నుండి ప్రాణాహుతి పొందినంత మాత్రాన పాపాలనుండి విముక్తి లభిస్తుందని వారి భావన. (శ్రీ రాముడు, శ్రీకృష్ణుడు – వీరి అవతారాల కాలంలో ఇది నిజమే. వారిని సమీపించిన వారు పాపాలనుండి విముక్తులైనారు. ఇతర అవతారాల విషయంలో కూడ ఇంతే. కాని, సోదరా! ముక్తి ప్రసాదించడమంటే,తమాషాకాదు. ప్రకృతి ఎవరికి ఈ పనిని అప్ప గించినదో అతడే ఈ పనిని చేయగలడు. కాని గతజన్మల వాసనలు, లేదా సంస్కారాలు భోగము ద్వారా అనుభవించనిదే వ్యక్తినిమోక్షార్హుణ్ణి చేయడం ప్రకృతి సూత్రాలకే విరుద్ధంఇట్టి శక్తి గల వారు లేకపోలేదు.కాని ఆయన చాల నిగర్వి.నాజీవితమంతా నేను కనీసం ఒకరినైనా తయారు చేయగలిగినాను".ఇతరులు ఆయనవలెకావడానికి ప్రయత్నించవలేను

చైతన్య మహా ప్రభువు : "ఎందరో ఋషులు అనంత స్థితిని పొందినారు. ఎందరో మంటల వేడిలో వేయించబడినారు. ఆ మంట వారికి చాల దూరంగా వున్నా, వేడిమాత్రం వారికి తగిలినది. సశరీరంగా వుంటూనే ఈ అనంత స్థితిని తన జీవిత కాలంలో ఇంకొకరిలో కలిగింప చేసిన వ్యక్తి ఇంతవరకు జన్మించ లేదు. పూజ్య లాలాజీ సాధించిన ఈ అద్భుతం నిజంగా పొగడదగినది"..

**31-8-1948**: పుస్తకాల ముద్రణకు సంబంధించిన ఏర్పాట్ల విషయంలో పూజ్య లాలాజీ కొన్ని సూచనలు చేసినారు. విషయము పాతబడిపోయిన తరువాత పుస్తకాలు ముద్రించినా ఉపయోగంలేదని అంటూ ఈ ముద్రణ విషయాన్ని కొందరగా ముగించమని కూడ వారు సలహా యిచ్చినారు.

**2-4-1948**: జ్ఞానమే పవిత్రత. భక్తిని దాని మౌలిక స్థితికి తీసుకొని పోయినచో జ్ఞానాన్ని కలిగి స్తుంది. కాని అసలు మూల స్థితితో పోల్చినప్పుడు భక్తి జ్ఞానములు సత్యములు కావు. అది వీటి కంటే భిన్నమైనది. అయితే మనము భక్తి నుండి ప్రారంభించి జ్ఞాన మును చేరుతాము. జ్ఞానాన్ని మొదటి స్థితికి తీసుకుపోవడంవలన పూర్తి గా సత్యపదాన్ని పొందుతాము. మనం మొదట జ్ఞానాన్ని తీసుకుంటే, భ క్తికి దూరమౌతాము. దానికి బదులుగా మొదట భక్తి నే తీసుకుంటే, జ్ఞానానికి దూరంకాము. భక్తునికి ఈ రెండూ అవసరమే. మొదట్లో భక్తిని గ్రహించడం-అతడు భక్తుడవడానికి నిదర్శనం. అతనికి జ్ఞానం లభించిందంటే దానిపై అతనికి ఆధిపత్యం లభించిందన్న మాట. మనం ఒక దాన్ని ప్రారంభిస్తే మరొకటి దానికదే లభిస్తుంది. ఈ స్థితికి చేరితే, ఇది దేనిసారమో దానికి దగ్గరౌతాము, ఇంకా ముందుకు వెడతాము. అక్కడ సత్పదము తప్ప మరేది లేదు.

3-4-1948: ఈదినం రాత్రి గంll1.30 నిllల తర్వాత పండిత నెహ్రూ ప్రాణాన్ని రక్షించాలనే ఆలోచన యాంత్రికంగా పనిచేయుట మొదలైనది..

**4-4-1948**: నేను ప్రతివారికి అత్యున్నతరకపు ఆధ్యాత్మిక శిక్షణను ఇవ్వాలనుకుంటాను. కాని ప్రజలు వారి ప్రాపంచిక కలనుండి బయటపడరు. కనీసం దానినుండి దూరం కావాలనియైనా అనుకోరు. ఇది ఏ మాత్రం కష్టంకాదు. వారి దృష్టిని ప్రాపంచిక కష్టాలనుండి మరల్చి ఈ మార్గానికి తిప్పడమే చేయవలసిన పని. దీనికంటే సులభతరమైనదేదీ లేదు. కారణం, ఇక్కడ ప్రతిది గురు దేవులపై ఆధారపడి వున్నది. అభ్యాసికి ఉండవలసినదంతా నమ్మకము , ధ్యేయము కొరకై గాఢ ఆకాంక్ష.గురుదేవులపై సంపూర్ణంగా ఆధారపడడానికి ప్రయత్నించవలెను. ప్రజలకు ధనం కావాలన్నప్పుడు వారు ధనవంతులతో మైత్రికి ప్రయత్నిస్తారు. వారు తృప్తిపడడానికి చేయవలసినదంతా చేస్తారు. వారికిష్టమైతే ప్రజలు, వారిమధ్య స్నేహితము మరింత సన్నిహితమయ్యే విధంగా - వారి కోరికలన్నీ తీర్చే విధంగా వారికి సేవ చేస్తారు. మనం భగవంతుని పట్ల కూడ ఇదే విధముగా చేస్తే, ఆయన్ను సంతృప్తిపరిస్తే, ఆయన కరుణ మనపై ప్రసరించడానికి వీలవుతుంది. దీనిని మనం ధనవంతుల నుండి పొందలేము.

**7-4-1948**: పూజ్య లాలాజీ: “ఈజిప్టును కూడ తీసుకోవలసి వున్నది. ఇది చాల పురాతన ప్రదేశం. దానిని కూడ ప్రోత్సహించవలెను”.

**13-4-1948**: లఖింపూర్ చేరినారు. స్త్రీలకు ఉపయోగకరమైన ధ్యాన పద్ధతిని పూజ్య లాలాజీ తెలియబరచి, దీనిని వివా హితులకు, అవివాహితులకు, విధవలకు --- అందరికి ఉమ్మడిగా పనికి వచ్చే విధానంగా చేయమని ఆదేశించినారు. దానివలన వారిలో పాతివ్రత్యము, పవిత్రత వృద్ధి అవుతాయని చెప్పబడినది.

**29-5-1948**: బాధలు, కష్టాలు లేనివారు ఎవరూలేరు. ప్రతి వారు వీటివల్ల కొద్దిగనో గొప్పగనో బాధ పొందినవారే. భక్తుడు కూడ ఈ సూత్రానికి మినహాయింపు కాదు. ప్రత్యేక వ్యక్తుల మనస్సు కష్టాల్లో కూడ చెక్కుచెదరక వుంటుంది, కాగా సామాన్య మానవులది కలతచెందుతుంది. సాధారణ, అసాధారణ మనుష్యుల మధ్య భేదమిదే. ప్రాపంచిక కలతలనుండి దూరమై, పవిత్రంగా వుండుటకు ప్రజలు అరణ్యాలకు వెళ్ళినారు. మన పద్ధతిలో ఈ కష్టాలు బాధలు - ఇవన్నీ కఠినపరీక్షలు, తపస్సులాంటివి.ఇంటిలోనేవుండుము, వీటినన్నింటిని ఓర్చుకొనుము. నా ఇంటిలో నా హృదయాన్ని కొనడానికి ఎవరూ ఉద్యుక్తులు కాలేకపోయినారు. అందరకు నేను అందనివాణ్ణి అవుతున్నాను. ఇందులో జాలిపడవలసినదేమంటే నన్ను పెంచి పెద్దచేసిన వారే ఈనాటికీ నన్ను అర్థంచేసుకోలేదు . ఇట్టి కష్టాలు అందరి అనుభవంలోనూ వున్నాయి. ఏ ఋషి కూడ దీనికి మినహాయింపు కాదు".

**9-6-1948**: బుద్ధ భగవానుడు: “మౌలిక స్థితిని చేరడానికి ఈ విశ్వకారకుడైన ఆ పరమాత్మను ప్రార్థింప పని లేదు. ప్రాపంచిక బంధాల నుండి విడివడి ‘నిర్వాణ'మనే స్థితిని చేరడానికి అనువైన మార్గంలో స్థిర పడితే సరి. నిర్వాణ స్థితి లభించడం చాల సులభమని మీకు హామీ యిస్తున్నాను. మొదటి నుండి చివరిదాకా నేను ఆ అనంతత్వాన్ని తప్పమరిదేన్ని ధ్యేయంగా తీసుకోలేదు . పరమాత్మ పేరు తలచకుండానే దివ్యమైన స్థితిని పొందగలిగినప్పుడు, ఇందులో తప్పేముంది ? చెప్పుము. ప్రజలు నా మార్గాన్ని పొరపాటుగా మతమన్నారు. ఇది శాస్త్రం తప్ప మరేదికాదు. మనం రూపుదిద్దుకున్నది ఈ అనంతం నుండే. మరల ఇందులోనే మనము కలసిపోతాము.మంచిది. సృష్టి జరుగక ముందున్న దానికి ఏమని పేరు యివ్వబడింది ? ఎవరు చెప్పగలరు? అప్పుడు దానికొక పేరుండేదని నీవు చెప్పగలవా ? దానిని ఇప్పుడు కూడ అదే భావనతో తీసుకుంటే అది అది కాక వేరౌతుందా ? అనంతమైన దానికి పేరు పెట్టడం దానికి హద్దులు ఏర్పరచినట్లేకదా”.

పూజ్య లాలాజీ : "తనకు ఇష్టంవున్న వాళ్ళ పై తనకృపను వర్షించే విషయం ఆ పరమాత్మకే వదలి వేయబడినది. మన విధి ఆ స్థితిని చేరడానికి ప్రయత్నించడమే. ఎంతవరకు మనం విజయం సాధించినా అది మనకు మంచిదే”.

**21-6-1948**: హైదరాబాద్ వ్యవహారాలను నేను జాగ్ర త్తగా పరిశీలిస్తుండవలెనని ఆదేశమైనది.

"మాయపైన ఆధిపత్యం సాధించిన వ్యక్తి కంటికి మాయ కనిపిస్తుంది. మనం అనంతత్వంతో సంబంధ మేర్పరచుకుంటే, అప్పుడు మాయ ప్రత్యేక వస్తువుగా అగుపిస్తుంది. నిజం చెప్పాలంటే, ఆ అనంతత్వానికి దిగువ నుండే దంతా మాయ. మనమంతా ఆ పడుగు పేకల్లోనే బతుకుతున్నాము. దాని గుండానే పయనిస్తున్నాము. మనమా సత్పదములోనికి పూర్తిగా చేరిపోతే, మాయ అనుభవించని స్థితికి చేరినట్లు.ఈ స్థితి ఇప్పట్లో మనకు లభించదు. ఎందుకంటే మనదృష్టి దానిపైనే వున్నది కాబట్టి. ఒక స్థితి అనుభూతికిరాలేదంటే, మనం దానిని దాటి పేసినామన్న మాట ఎక్కడి నుండి మాయవ్యక్తమైందో, దానిని సమీపించడానికి మనమిప్పుడుప్రయత్నిస్తున్నాము".

**28-6-1948**: దుఃఖము, బాధలవైపు మనస్సును మళ్ళించే అలవాటువల్ల మనమే కష్టాలను కొని తెచ్చుకుంటున్నాము. ఇవి మన స్వంతానివా, ఇతరులవా అనే విషయము అవసరం లేదు. మనస్సును సరియైన మార్గంలో పెట్టే విధానాలు : (1) తన గురువుల పట్ల ప్రేమ పెంపొందించుకోవడం. ఈ ప్రేమ ప్రభావం వల్ల మనస్సుకు ఊరట కలుగుతుంది. (2) రెండవ విధానం : వ్యక్తి తన తనువు, మనస్సు - అన్నీ గురుదేవులవే అని భావించడం.

**14-7-1948**: (మనో వీధిలో మహా ప్రళయ దృశ్యం). స్వామి వివేకానంద : "ఈ మనోదృశ్యంలో నీవు చూచిన కేంద్రస్థానం సత్యమైనది. దాని చుట్టూ ప్రకాశవంతమైన కాంతివున్నది. వృత్తపరిధి చుట్టూ కణాలు చెల్లాచెదరైవున్నాయి. ఈ విశ్వం పుట్టినప్పుడు యివి తమ స్థితిని కోల్పోయినవి. వీటినన్నింటినీ నీవు ఆ వెనుక వృత్తంలో, అంటే రెండవదానిలో గమనించి వుంటావు. లోపలి అత్యంత చివరి వృత్తం ఒక బిందువు తప్ప మరేమీ కాదు. ప్రకాశవంతమైన కాంతి మొదటిశ క్తి. ఆ మూడు వృత్తాలు చివరకు ఒకటౌతాయి. అంత చిన్న పిడికిలి పరిమాణంలో వున్న శక్తి ఎంత పెద్ద విశ్వాన్ని సృష్టించింది ! ఎంత ఆశ్చర్యకరం !"

**16-9-1948**: పూజ్య లాలాజీ: "బ్రహ్మరంధ్రమనేది ఒక బిందువు. దానిని ప్రవక్తల విషయంలో తేజువవచ్చును. ఇతర మహోజ్వల లోకాలలోనికి ప్రవేశించే అవసర మేర్పడినప్పుడు ఆ వ్యక్తి ఈ కేంద్రాన్ని చేరుతాడు. ఈ కేంద్రము అందరిలోను ఆవిష్కరింపబడదు. అదే సర్వస్వమూ కాదు. ఇంకా చాలావున్నది.ఇతర లోకాలకు వెళ్ళగల శక్తి గల ప్రత్యేక వ్యక్తిత్వము గలవారు ఒక సమయంలో ఒకరే వుంటారు. బ్రహ్మరంధ్రము మార్గము లేక ద్వారము మాత్రమే".

"క పాల-క్రియ తత్త్వాన్ని గూర్చి ఈనాటి వరకూ ఎవరూ ఆలోచించనే లేదు. ఆలోచన లే హద్దు. బ్రహ్మరంధ్రము పగులగ నే, అందులోని ఆకర్షణ శక్తి, సర్వమూ తనతో తీసుకొనిపోయే వ్యక్తి వలె, దానితో సంబంధమేర్పరచు కుంటుంది. శరీరంవదిలే సమ యంలో కపాల మోక్షం (బ్రహ్మరంధ్రం విచ్చుకోవడం) సంభవిస్తే, వారితో పాటే ఇదీ వస్తుంది".

**21-11-1948**: నాస్థితి ఏవిధముగావున్నా, అది నన్ను ప్రేమించే ఆ మహాత్ముని స్థితి చేసిన గారడి మాత్రమే. అదంతా ఆయన వ్యాప్తి, ఆయన ధీశక్తి, ఆయన ఆలోచనా స్రవంతి, ఆయన ప్రణాళిక , ఆయనది కానిది నాలో ఏదీ లేదు, అని నిరూపించడానికి నాలో ఏమీమిగుల లేదు. గారడి అనడంలో మంత్ర విద్య అని నా ఉద్దేశం కాదు. అది మా గురుదేవుల దివ్యశక్తి, తత్ఫలితంగా నాలో కలిగిన రూపాంతరము (సంపూర్ణమైన మార్పు).

**6-11-1948**; ప్రకృతి సంబంధ సూత్రాలు ఏ విధముగా ఏర్పడినవి? ఈ విశ్వానికి ఒక మొదలు వున్నదని అందరకూ తెలుసు. ఆ మొదలే అన్నింటికీ మొదలు. అప్పుడు ఏమి జరిగినది? సూక్ష్మకదలిక కలిగినది. ప్రపంచములు ఏర్పడినవి. జీవులుద్భవించడం మొదలైనది. మొదట వచ్చినవాడు తాను ఎక్కడకు వచ్చినానని ఆశ్చర్యపడినాడు. పరిసరాలవంక చూస్తూ ఆశ్చర్యపడిపోయి నిజంగా నోరు తెరచినాడు. ఆలోచించడం మొదలు పెట్టినాడు. తన అవసరాలను గూర్చి దిగులు చెందడం ప్రారంభమైనది. తాను శుద్ధమైన స్థితిలో వచ్చినాడు. తన వెంట శక్తిని కూడ తెచ్చుకున్నాడు. అతనిలోని భావనల ఎదుగుదలకు, పోషణకు అది ఒక లంకేగా పని చేసినది. తత్ఫరితంగా అతని కార్యావసరాలకు తగినట్లుగా పవిత్ర రూపాలు, ఆకారాలు ఉద్భవించినవి. ఈ రూపాలు అంతకుముందే వుండేవని అంటే తప్పు అవుతుంది. ఎందుకంటే ఆ ఆదిములనుండే ఈ రూపాలు వచ్చి తమ పనిని మొదలు పెట్టినవని చెప్పినట్లు అవుతుంది. ఆది మూలము శుద్ధమైనది (పవిత్రమైనది), దాని అనంతరమే మానవవునికి ఏర్పడింది కాబట్టి, ఆ పవిత్రత తరువాత ఉద్భవించినదంతా మానవ నిర్మితమే. ఈ ఆకారాలనన్నింటినీ ఆ శుద్ధమూలమే సృష్టించినదనడం కూడ తప్పే అవుతుంది. ఆ పవిత్రతతో కలవడానికి మరోకటిలేనపుడు మూడవది ఎట్లా వస్తుంది ? పవిత్రత పవిత్రతను మాత్రమే ఉద్భవింపచేయగలదు. తరువాతి స్థితి, దాని రూపం ఏమై నప్పటికి, తరువాత వచ్చిన దానివల్లనే ఉత్పత్తిచేయబడి వుంటుంది, సరేనా ! ఆశ్చర్యదశలో నీవే వాటిని సృష్టించినావు. వివిధ శక్తులకు, తాము ఈ మాధ్యమికముపైననే పని చేయాలనే సమాచారం వాటికిఅందినది.

మరో విధంగా చెప్పాలంటే, ప్రకృతి శక్తులు పనిచేయడానికి ఆధారములాంటిదానిని నీవే సృష్టించినావు. ప్రకృతికి నీవే, నీకు అవసరమైన పదార్థాల ద్వారా దోహదపడినావు, ఫలితంగా ఆ శక్తి వాటిలోనికి ప్రవహించినది. నీవే ఒక వెల్లువలాంటిదానిని ప్రవహించేటట్లు చేసినావు. అప్పుడు అక్కడ వుండవలసినవన్నీ ఉండవలసిందేకదా ? విశాలార్థంలో, మొత్తం సృష్టినంతా యిది పరివేష్టించి వుంది. దీని ద్వారా ఇట్లాంటివే చాలా లభ్యమైనాయి. శక్తి, బలములు కాలక్రమేణ వీటినన్నింటిని సేకరించడానికి పని చేయడం ప్రారంభించినవి. ఆ విధంగా అవి ఉపరితలాన్ని సృష్టించినవి. దానిగుండా ప్రతీది ప్రకాశించడం ప్రారంభించినది. తరువాతి పని ప్రారంభమైనది. నీవు ఈ శక్తులన్నీ బయటకు పోకుండా ఒక గట్టులాంటి దానిని ఏర్పరచినావు. ఫలితంగా వాటి పనికి ఇదే కేంద్రమైంది. వేరే మాటల్లో చెప్పాలంటే- కాలక్రమేణ దీనిని చేయడానికి అవి సిద్ధపడేంతగా ఇది స్థిరంగా నిలదొక్కుకున్నది. ఒక మాటలో చెప్పాలంటే ఆ పనులు చేయడానికి అవి బలవంత పెట్టబడినవి, లేదా తమంతకు తామే అవి ఆ పనులను చేయడానికి మొదలు పెట్టినవిఅందాం. ఇప్పుడవి ఆ పనిని చేయక వుండలేవు. ఘనత వహించిన నీచేత పంపబడిన దీనిని నీకై నీవు ముక్కలుగా బద్దలుకొట్టేవరకు అవి ఈ పనిని చేస్తూ వుండాల నేది ఒక సూత్రంగా తయారైనది. నీవు నవ్వుతూ ఆట ప్రారంభించినావు. అందులోని ప్రతి పాత్రను నీవే నటించడం మొదలై నది; ప్రతియొక రూపాన్ని నీవే సృష్టించి నావు; ప్రతియొక రంగును పూసుకున్నావు, నీలో ప్రతిదీ వేర్వేరుగా అగుపించడం మొదలైనది. ప్రతిరంగు నీలో వేర్వేరుగా పనిచేయడం ప్రారంభించినది. ప్రతిపని తన దారి తాను ప్రత్యేకంగా నిర్మించుకోవడం ప్రారంభమైనది. ప్రతియొక దారి తనకు తానైకనపడడం మొదలైనది. వృక్షము అందులో వేరూనింది, గడ్డి కూడ మొలవడం ప్రారంభమైనది. ఆకురాలు కాలం వసంతఋతువూ వచ్చినవి. వివిధ ఆకారాలు ఉత్పత్తికావడం మొదలైనది. కాని, చూడు సోదరా! ప్రారంభంలో నీ చేత సృష్టింపబడిన శక్తి, ఆ శక్తే దాని క్రింద దాగివుండి, ఇవి ఈ విధముగా ఏర్పడడం ప్రారంభించాయనేది నిర్వివాదాంశం. మనలోఒకానొకడు అవసరాన్ని బట్టి ఈఏర్పాటుచేసినాడు . ఇక ఇప్పుడు, వివిధ విధాలుగా సంభవిస్తున్న ఈ విషయాలన్నీ కూడ ఒకే చట్రములోనికి రావలెను. దీనికోసం దిగులు ప్రారంభమైనది ఎవరికి ? మీలో ఒకరికి. ఇవే పునరావృతమౌతే, మరొక నవ్వు, మరొక నాటకం ఉంటుందనుకున్నాడు. దీనిని “ఏడుపు" అని పిలువవచ్చు. చూడు సోదరా ! ఇది ఎప్పుడు మొదలయిందో వ్యతిరేకరూపాలు అప్పుడు ఉత్పత్తి కావడం మొదలైనది. నవ్వుతోపాటు ఏడుపు-ఇవి రెండూ ఏర్పడినవి. ప్రతి ఒక రంగులో మరొకరంగు కలవడంచేత

మూడవ రకపు రంగు తయారైనది. అవన్నీ ఒక దానితో ఒకటి కలసి ఒక కుప్పగా తయారైనది. అట్లాంటి కుప్పలు ఎన్ని ఏర్పడినవో ఆ భగవంతునికే ఎరుక. వాటిని చూస్తే ఆశ్చర్యమౌతుంది. బహుశఈ ప్రపంచమంతా వీటితోనే నిండిపోవచ్చును. గడ్డి మొలిచి పొడుగ్గా, వాడిగా మారినది. అది ఇతర రూపాలలో కూడ వ్యక్తమైనది. కొన్నింటిలో, కొందరు సోదరుల దుస్తుల చివరి అంచులు వానికి తగులుకొని చిరిగిపోయేంత వాడి (పదును) ఏర్పడినది. కొందరి వేళ్ళకు అవి గుచ్చుకోవడంవల్ల గాయాలైనాయి. వీటిని ఇలాగే వుంచితే, ఛేదించకపోతే, అవి సందర్శకులకు బాధ కలిగిస్తాయని తోటమాలి దిగులు చెందినాడు. కత్తెర, కొడవలికి పనిచెప్పడం ప్రారంభించినాడు. బాధ కలిగించేవన్నీ తొలగించడం ప్రారంభ మైనది. ఉద్యానవనంలో అడవివలె మొలిచిన పొదలు క్రమంగా తొలగింపబడి వనము శుభ్రపరుపబడినది. అవి మళ్ళీ మొలచినవి. వీటిని సమూలంగా తొలగించాలనే ఆలోచన వచ్చినది. పనిముట్టుతోవాటిని సమూలంగా తొలగించడం మొదలుపెట్టి చాలవాటిని పూర్తిగా తొలగించినాడు. కాని అతడు చూచినదేమి ? ఆకాశం నుండి వర్షం పడింది. భూమిలో ఎక్కడో, ఏ రూపంలోనో మొక్కల వేళ్ళు మిగిలిపోయి వుండవచ్చు. అందువలన అతడు, పాపం భూమినంతా చదును చేసి, కష్టపడి అంతా శుభ్రంచేసినాడు. ప్రతిసారి అవి పెరిగినప్పుడంతా ఇట్లే చేయడం జరిగింది. ఇప్పుడీ రంగులు -పదార్థాలు, అటు నవ్వులు-నాటకాలు, ఆ గుట్టలు- ఇవన్నీవేళ్ళూని స్థిరపడిపోయినవి. ఆశ్చర్యపు ఉపరితలంతో, నీ మహోన్నత పూర్వులు నింపి వేసిన ఖాళీకి నీవు పై విషయాల సమాచారంతో, సంబంధం కలిపినావు. వాటితోపాటు కలసి నీవు కూడ సంబంధం పెట్టుకున్నావు. నీవు నీదానిని కూడ వాటితో కలిపి వేసినావు. శుద్ధమైన దానిలో నీవు ఈ మిశ్రమ కణాలను ఉంచినావు. అవి దానిని సమీపించడం ప్రారంభమైనది. ఇప్పుడు చెప్పుము, తోటమాలి వాటిని నరకి వేయకుండా వుంటే, అవి అందరినీ గాయపరచి వారిని రక్తంతో పులిమి ఉండేవి, అవునా ? కాదా ? అందువలన ఈ విషయాన్ని సందర్శకులు గమనించినారు. పవిత్రత పవిత్రత నే ఉత్పత్తి చేస్తుంది. తోడేలు తోడేలు నేకంటుంది, కాని పులిని కాదు - అనే చట్టాన్ననుసరించి తన యజమాని సేవకుడైన తోటమాలివలె అతడు (సందర్శకుడు) వాటిని తొలగించడం, నరికి వేయడం చేసినాడు. అతని కొడవలి పని ప్రారంభించినది. ఫలితంగా వ్రేళ్ళు వణకడం ప్రారంభమైనది. అతని ఆలోచన అనే కొడవలితో అతని శక్తి పని ప్రారంభించినపుడు, దానిని తొలగించడానికి అతడు వేసే దెబ్బను ఈ విధంగా అనుకోవచ్చును. శరీరము కారణంగా కలిగిన దానిని తొలగించడానికి ఫలానా రోగం ఉద్భవింపబడిందని అతిగా రంగు మీరినవాడు, శృతిమించి నవ్వే వాళ్ళు - వీరి అధికపు చురుకుదనాన్ని దెబ్బకొట్టడానికి తమరు ఆ మార్గానికి కూడ దారితీసి నారు. అతనిశక్తికి ఇప్పుడు ఉపయోగం ఉన్నది. ఆయన మీకోసం అన్ని ఏర్పాట్లు చేసేవున్నాడు. ఇంకా చేస్తూనేవుండే పరిస్థితి ఏర్పడినది. ప్రతి చెడ్డపని ఫలితంగా ఇతరులను నొప్పించడం లేదా గాయపరచడం జరుగకుండ ఆయన కొడవలి అక్కడే సిద్ధంగా వుంచబడినది. ఆ ఉపరితలంపై ఈ రేఖాచిత్రాన్ని కూడ నీవే గీచి, అది శాశ్వత ఏర్పాటుగా నీవే చేసినావు. అంటే ప్రతిది పదునెక్కి అందర్ని బాధించినది. గాయపరచినది. ముళ్ళపొదలు పెరిగాయంటే పై నుండి (దానిని ఛేదించడానికి) కొడవలి దానిపై బడడం మనం చూస్తూనే వున్నాం. భయపడడం ప్రారంభించినాము. కాని కొందరు పెద్దమనుష్యులు సిగ్గువిడచి, వారికి సంతోషాన్నిచ్చే ఆటను వదలలేరు. దీనిలోనే వారి జీవితం గడిచిపోయినది. కాని సోదరా, కొడవలి పడడంగాని, నీ పనికాని రెండూ నిలిచిపోలేదు. ఎవరి ఆట వారు నిలుపలేరు. నీవు ఆ కొడవలి పదును అంతం చేయలేదు".

**16-1-1949:** ప్రియమైన అమ్మాయికి,

దీవెనలు, ఆధ్యాత్మిక ప్రగతిని తెల్పే ఇటువంటి వుత్తరాలు వస్తున్నందులకుచాల సంతోషం, భగవంతునికి నా కృతజ్ఞతలు. ఎవ్వరూ నన్ను లక్ష్య పెట్టరు. బాహ్యంగా నేనేమీ యివ్వ లేనప్పుడు, నన్నెవరైనా ఎందుకు లక్ష్య పెట్టవలెను ? ప్రజలు నా దగ్గరకు వస్తారు. కాని చాల అరుదుగా, అందులోనూ ఏ ఒకరో ఇద్దరో మాత్రం ఉత్తరాల ద్వారా ఈ పేద వాణ్ణి అడుగుతుంటారు. పేదరికంతప్ప

ప్రజలను ఆకర్షించేదేది లేదు నావద్ద. నేను చేయవలసిన ప్రయాణం ఏది లేదు కాబట్టి నావద్ద దారిలో అవసరమయ్యే ఆహారసామగ్రి ఏదీ లేదు. నీవు నీ స్వస్థలానికి పయనించుము, అని నేను ఎవరికైనా అంటే, తాను అక్కడకు చేరితే తనవద్దనున్న ఆహార సామగ్రి కూడపోతుంది కాబట్టి తాను అట్టి ప్రయాణాన్ని మానుకోవడం మంచిది కదా ? అని అతడు ప్రశ్నించడంలో న్యాయం లేదా ? కాబట్టి నాది అంతా పోయినప్పుడు నాతో ఏమి మిగిలి వుంటుంది ? ఇంత ప్రయాణానికీ ఫలితం ఇదేనా ? నా సంభాషణ వలన నాతో సత్సంగము వలన ఇది ఇంతేనని ప్రజలు తెలుసుకుంటే, వారికి శ్రద్ధ తగ్గు ముఖం పడుతుంది. షాజహాన్ పూర్ లో ఒకటి ఇట్లే జరిగినది. కాబట్టి చూడమ్మాయ్! మీకందరకీ ఇవ్వడానికి నాదగ్గర ఏమున్నది ? నా ప్రయాణపు ఖర్చుగా దానిని ఇచ్చివేసినాను కాబట్టి నేను దానిని తిరిగి పొందాలని ప్రయత్నించినా, అది సాధ్యపడదు. నాదగ్గర ఏమి మిగిలినది ? ఏమీ లేదు. ఈ ఏమీ లేనిదానిని తీసుకుపోవడానికి అతి కష్టంమీద ఒకరో, ఇద్దరో సిద్దపడవచ్చు. ఇది సరియైనదనే నీవు అను కుంటావా ? నీవు కోరే, నేను ఇవ్వగలిగే ప్రేమ ఆదరణలు కూడ నావద్ద లేవు. నీవు నేను ఇరువురం కలసి దానిని ఇవ్వవలసినదిగా పరమాత్మను ప్రార్థించడం మాత్రం చేయవచ్చు. ఇందులో కూడ ఒక భయం వున్నది. పాపం ! తన సర్వస్వాన్ని నాకు అర్పణచేసిన యితనికి నేను తిరిగి యిస్తే భరించగలడా ? అని పరమాత్మ ప్రశ్నించ వచ్చును. పరమాత్మ తన ప్రేమను నీకు ఇచ్చే అవకాశం వున్నది. కాని, నేను నన్ను ఆయనకు వెల్లడి చేసుకున్నాను కాబట్టి, నాకు ఆయన ఇస్తారో ఇవ్వరో చెప్పలేను. నీవు వ్రాసిన విధంగా నీ స్థితి ఏదై నా, నీవుకూడ నావలెనే మోసం చేయబడవచ్చును. నీ యత్రకు తగిన ఖరీదు చెల్లించుకోవలసి వుంటుంది. నావలెనే పేద బిచ్చగాడు కావలసి వుంటుందేమోనని నా భయం..

**16-1-1949**: స్వామి వివేకానంద: ఇటువంటి సమయం భవిష్యత్తులో మరొక వేయిసంవత్సరాలకు కాని లభించదని నేనుమరొకసారి ప్రకటిస్తున్నాను. ఇటువంటి అవకాశాన్ని చేజార్చు కుంటే అది మీ తప్పిదమే"..

**2-2-1949**: పూజ్య లాలాజీ/ స్వామి వివేకానంద: పేరు ప్రఖ్యాతులు కావాలనుకునేవారు, వాటికై ప్రయత్నించే వారు (మన సంస్థకు) అవసరం లేదు. ఇంకా విశాలతర కార్యరంగాన్ని నీవు తయారు చేయవలసి వున్నది. ప్రకాశించే ఉదయ నక్షత్రం వలె ప్రపంచం కనిపించే కాలం దగ్గర్లోనే వున్నది. ప్రపంచానికి నీవు కొత్తగా పునాది వేస్తావు".

**5-2-1949**: పూజ్య లాలాజీ) స్వామి వివేకానంద: "అటు వంటి వాగ్దానాలు ఇక మీదట ఇవ్వవద్దు. ఇది భరించరానిది. నీవు ఏమో నీవు అర్థం చేసుకోలేదు, నీ బాధ్యతను తెలుసుకొనుము. నీవేమి అనుకుంటే అదంతా సంభవిస్తుదనేది నిజమని తెలుసు కొనుము. అది భగవ దేచ్ఛ. నీవీ సంస్థకు చేసిన సేవ, త్యాగములు సువర్ణాక్షరాలతో లిఖింపబడతాయి. నీవు నీ శాయశక్తులా కృషి చేస్తున్నా వు. విశ్వ మానవులకు వినమ్రుడైన సేవకుడననే నీ తలంపు నిజంగా పొగడదగింది". "పూజ్య లాలాజీ : " ప్రజలు సామాన్యంగా చిత్త భ్రమ స్థితిలో నున్నట్లు నేను గమనిస్తున్నాను. వాళ్ళు ఇంకా గాఢ నిద్రలోనే వున్నారు. కాలమనే కొడవలి వారికి తగిన పాఠం నేర్పుతుంది. పదునైన కొస గల బల్లెంవారిని సరిదిద్దుతుంది. వాళ్ళకు తెలియకున్నా , అది వాళ్ళతల పైననే వుంది. వాళ్ళ భవిష్య త్తును వారే పాడు చేసుకుంటున్నారు"..

**4-4-1949**: ఉదయం గం॥11-00 ని॥: గయకు వెళ్ళడానికి షాజహాన్ పూర్ వదలినాను.

**5-4-1949** తెల్ల వారు ఝామున గం॥2-00 ని॥: గయ చేరి, మిగిలిన రాత్రంతా దగ్గరలోని సత్రంలో గడిపినాను. మరుసటి దినం ఉదయం గం 7-30 ని॥కు పట్టణములోనికి వెళ్ళి సురజ్ మల్ మార్వాడీ సత్రంలో 8 వ నెంబరు గదిలో చేరినాను. ఈ దినం విశ్రాంతి తీసుకొని రేపటి నుండి పని ప్రారంభింపవలసినదిగా ఆజ్ఞ యివ్వబడినది.

ఈ ప్రదేశంలోని ప్రతి అంగుళం శ్రీకృష్ణ పరమాత్మ నడయాడినందువల్ల చాల పవిత్రమైనది. బాణాసురునితో యుద్ధం జరిగిన విషయం సత్యం. అనిరుద్ధుడు ఎక్కడవున్న విషయం, అక్కడకు చేరే మార్గాన్ని గురించి తెలుసుకున్నది ఇక్కడనే.

పవిత్ర ప్రదేశమనే పిలువబడే ఈ నగరపు వాతావరణం నుండి, చేయబడిన అతిహోర నేరాల చెడు ప్రభావాన్ని తొలగించమని నాకు ఆదేశమైనది. ఇది నిజంగా కష్టమైనపనే. హిందువులలో అమలులో నున్న కొన్ని ఆచారాలు హిందూమతానికే కళంకము తెచ్చినవి. వీటిని తొలగించితీరవలెను. పనికిరాని, ఎవరూ కావాలని కోరని ఇతరములన్నింటినీ కూడ తొలగించవలెను. అక్కడి వాతావరణ మంతా బరువుగా, వికారంగా వున్నది. నా హృదయం ఒత్తిడికి గురియైనది. నగరములోనికి ప్రవేశించగనే నాకు తలతిరిగి నట్లయింది.

వాతావరణము నుండి కాలుష్యాన్ని తొలగించిన తరువాత, గుణగణాల నిర్మాణ కార్యక్రమం చేపట్టవలసిందిగా ఆదేశ మైనది.

తాను తపస్సు చేసినట్లు చెప్పబడుచున్న బోధి వృథాన్ని ఆధ్యాత్మికశక్తి తో నింపవలసినదిగా మహాత్మాబుద్ధుల వారు కోరినారు. సర్వకాలాల్లో ఈ స్థలం కరుణను పెల్లుబుకునట్లుగా నుండవలేనని అన్నారు. ఈ కార్యం సాధించిన మీదట, చైతన్య మహా ప్రభువు, స్వామి వివేకానంద, పని తమకు సంతృప్తికరంగా పూర్తి చేయబడినదని అంటూ నన్ను అభినందించినారు. బుద్ధుడు, పూజ్య లాలాజీలు కూడ సంతసించినారు.

**7-4-1949**: స్వామి వివేకానంద: "మహోన్నతుడు, మనుడైన మహావ్యక్తి ఉద్భవించగనే మేను ఉదయపు నక్షత్రాల వలె ప్రకాశిస్తాము. మా పని ముగిసినది. సూర్యోదయం కాగానే నక్షత్రాలు కాంతిని కోల్పోతాయి. పరమాత్మపట్ల ప్రగాఢ భక్తి చాల గొప్పది. ఎవరినైనా నీ పట్ల గాఢ భక్తిని చూపి ఫలితాన్ని చవిచూడమనుము ! నీవు చేసిన పని శాశ్వతంగా, దృఢంగా ఉండేటట్లు వాతావరణంలో నీవుతగిన ప్రభావాలను ఏర్పరచినావు".'

**8-4-1949**: ఈజిప్ట్, రష్యాతోసహా అన్ని యూరోపియన్ దేశాలపట్ల నా దృష్టిని వుంచవలసినదిగా నాకు ఆదేశమైనది.

**9-4-1949**: బుద్ధ గయకు వెళ్ళి పని పూర్తి చేసుకొని, గయకు తిరిగి వచ్చినాను.

**11-4-1949**: కాశీకి బయలు దేరినాను. ఆధ్యాత్మిక శక్తిని వారికి ప్రసారము చేసి తన శిష్యుల ఉన్నతికి కృషి చేయవలసిందిగా మహాత్మా కబీర్ కోరినారు.

**13-4-1949**: కాశీ చేరి, గంగానది గర్భము మొదలు సమస్త ప్రదేశాలలో వెలుగు నింపడం జరిగింది. నగరం మొత్తం చెడగొట్ట బడి వుండడం శోచనీయం. ప్రాచీన కాలంలో ఈ నగరం విద్యలకు నిలయము. ఇప్పటికే ఇక్కడ విద్య ఉన్నది. అవసరము లేని వాటిని తొలగించవలెను. పండాలు చేసిన అక్రమాలు అనేకములు. అవి ఊహకు కూడ అందనివి.

**15-4-1949**: అలహాబాద్ ద్వారా షాజహాన్ పూర్ కు తిరుగు ప్రయాణం.

**11-9-1949**: కొందరు వ్యక్తుల స్థాయిలు, వారి నిజస్థితులు తెలియ జేయబడినవి. వాటినన్నింటిని బయట పెట్టడం బాగుండదు. హిందూ మతంలోని గొప్ప నాయకులు చేసిన తప్పిదాలు క్షమించరానివి.

హిందూమతం అసలు మత మేకాదు. ప్రస్తుతం అది సర్వ మతాలలోని సూత్రాల సమ్మేళనం.

**29-9-1949**: పూజ్య లాలాజీ నా భార్యకు ముక్తి ప్రసాదించినారు. నా అంత్యకాలం వచ్చేవరకు ఆమె ఆస్థికలు భద్ర పరచమని ఆదేశించినారు . ఆదేశానుసారం ఆమె అస్థికలపై ఒక సమాధి నిర్మింపబడుతుంది.

**10-3-1950**: షాజహాన్ పూర్ లో సంభవించిన మత కలహాన్ని అంతం చేయవలసినదిగా ఆదేశములు అందినవి. అవి అమలు చేయబడినవి. గురుభక్తే చెడుల కన్నింటికి పరిష్కారము. తాము

చేయవలసిన పని పై ఏ మాత్రం శ్రద్ధవున్నా , సోమరితనంగా పనికి రాని విషయాలు మాట్లాడుచు కాలాన్ని దుర్వినియోగ పరచేవారు, ఆ తరు వాత పశ్చాత్తాప పడతారు.

ప్రియమైన స్నేహితుడు...... అవ్యక్త గతిలో స్థిరపడి, తన యాత్రను పూర్తి చేసిన ఈ దినాన్ని పరమాత్మ అపారకృప నాకు ప్రసాదించింది.

**25-6-1950**: ప్రియ స్నేహితుడు...... మొదటి మూడు అహంకార వృత్తాలను దాటినాడు. ఇప్పుడు నాల్గవ వృత్తంలో ఉన్నాడు.

**26-6-1950**: మిత్రులు...... కు ప్రశిక్షకుడుగా పని చేయుటకు తాత్కాలిక అనుమతి ఇవ్వబడినది. ఇది కావాలని ఆయనకు కోరిక వుండేది. దీనికంటే ముందు, అతనిలో తాను గురువు కావాలని వున్న ఉద్దేశము పూర్తిగా తొలగింపబడినది. అయినా, మరలా ఈ అభిప్రాయము తలెత్తకుండ ఆయన జాగ్రత్త వహించవలెను. ఆ పరమాత్మ సర్వానికి శక్తి , అధిపతి కాబట్టి ఈయన తన పని భగవత్కార్యమని భావించి, సర్వాన్ని ఆ పరమాత్మకే అంకితం చేయవలెను. ఈ అనుమతి సహజమార్గ ప్రణాళికకు అనుగుణంగానే ప్రధానం చేయబడినది. ఇతరులకు ధ్యాన పద్ధతిని గూర్చి ఆయన చెప్పవచ్చును. ప్రాణాహుతి ఈయవచ్చును. సంస్థ అధ్యకుల ఆధిపత్యంలోనే ఆయన తనపని చేయవలెను. సంస్థకు సేవ చేయడానికి హృదయపూర్వకంగా తన్ను తాను అంకితము చేసికొనవలెను.

**18-11-1950**: గురుదేవుల ఆదేశాలను పాటించడం పూజకంటే శ్రేష్ఠం. లాలాజీ మహరాజ్ వారి కార్యాన్ని నెరవేర్చే వారిపట్ల నేను ఆకర్షితుడనౌతాను.

**25-5-1951**: వివేకము సర్వదాలోపము లేనట్టిది కాదు. ఒక విషయాన్ని తెలుసుకోవాలంటే ఆ స్థితిలోనికి ప్రవేశించడం సరియైన పద్ధతి. శూన్యం కాలాన్ని సృష్టించింది. శూన్యపు వ్యక్తీకరణే భగవంతుడు. తరువాతి ఉద్భవాలన్నీ కాలానికి లోబడినవే. అయితే ఆ శూన్యం ఎవరి సృష్టి ? భగవంతుని సృష్టికి, విశ్వ సృష్టికి కారణభూతమైన ఆ అవసరమే. అది శాశ్వతమైనది, శాశ్వతంగానే వుంటుంది.

స్వామి వివేకానంద : “లోపలి చిట్టచివరి వృత్తం భగవత్ సృష్టికి కారణము. బయటి పొర విశ్వనిర్మాణానికి కారణం. మధ్య భాగం వ్యవధి. బయటిపొరను, మధ్య భాగాన్ని తొలగిస్తే మిగిలేది శూన్యం. ఇది మహాప్రళయ సమయంలో సంభవిస్తుంది. ఈ అభేదమే తాదాత్మ్యమే) శూన్యమౌతుందని అనవచ్చును. లేదా శూన్యమే అభేదం (ఏకత్వం)”.

పూజ్య లాలాజీ ; "అదంతా వూహే అయినా, భగవగారాధన ఈ కారణంగా అవసరం. ఈ కేంద్రాన్ని చేరితే, భగవంతుని గురించిన భావన వట్టి ఊహే అవుతుంది. అభేదము (ఏకత్వం) లయం కాదు. నా భావనను నీవు వదలినా, ఆ ఏకత్వం ఉంటుంది. నాతో అ భేదము నాకు అవసరము. నా గురువుపై నాకుగల ప్రేమ నీదాని కంటే ఏ విధంగానూ తక్కువది కాకపోయినా, నేను పరమాత్మ నుండి (అనంతం నుండి) ఎప్పుడూ విడిపోలేదు. ఒక స్థితి దాటిన తర్వాత ఈ కేంద్రము, గురుదేవులు కూడ ఈ ప్రత్యక్ష సంబంధానికి దారితీస్తారనే నా భావన. భక్తి యొక్క హద్దులలోనే వుండి తన ధ్యేయం నెరవేరేటట్లు చేసుకోవడమే అది అని అర్థం",

పూజ్య లా లాజీ : "ఎక్కడ ఉంది? అనేది ఉందో, అక్కడే "ఉందా ?" (లేదేమో?) అనే అనుమానం కూడవుంది. అంటే అర్థం: ఈ రెండింటిలో ఏదో ఒక కార్యమే వుందన్న మాట. లేకుంటే "ఉందా ?' అనే అనుమానమే ఏర్పడి వుండేది కాదు సరే. ఈ చర్య దేనికి సంబంధించినది? 'ఉంది', ' లేదేమో' అనే వాటి మధ్య స్థితికి సంబంధించింది. అది ఒక శూన్య దశ . అంటే అర్థం : అది అక్కడ లేని కాలము వున్నదన్న మాట. ఇది ఊహ మాత్రమే. కాలంలో ఒకానొక దశలో అది లేదనుకో. అప్పుడు అది ఏర్పడినదంటే లేని స్థితినుండి ఉన్న స్థితికి వచ్చినదన్న మాట ఇది 'ఖాళీ' కాదు అని నీవు అనినా అది అక్కడ ఒకప్పుడు వుండి ఇప్పుడు అదృశ్యమై నదికదా అనే ప్రశ్న మిగిలే వుంటుంది. అది ఎప్పుడు వుండింది. ఎప్పుడు లేకుండ పోయింది ? దీనికి ఒకే సమాధానం : "ఉన్నప్పుడు ఉన్నది; అది అక్కడ లేనప్పుడు, తరువాత వచ్చింది." దీని సారాంశమేమంటే, ఇప్పుడున్నది ఉండకపోవచ్చు. లేనిది ఉనికి పొందవచ్చు. లేని స్థితిలోనుండి ఉన్న స్థితిలోనికి ప్రవేశించడం అంటే ఆ రెండింటి మధ్య కొంత అదృశ్య చర్య వుంది అని అర్థం".

"ప్రతిదానికీ రెండు స్థితులుంటాయి. ఉన్నస్థితి, లేనిస్థితి. ఉన్న స్థితి వుందంటే అక్కడే లేని స్థితి కూడ ఉందన్న మాట. అట్లే దాని విపర్యయము కూడ. మరొక విషయం కూడ నీకు తెలియ చేస్తున్నాను. శూన్య స్థితియొక్క లేని దశలను నీవు భావిస్తే అది పర మాత్మే (అనంతత్వమే).

**27-12-1953**: స్వామి వివేకానంద: "నీ సంస్థ ఉజ్వలంగా ప్రకాశిస్తుందనడంలో సందేహము లేదు. దానికి కాలము కలసి రానీ. సర్వత్ర నీవు ఆధ్యాత్మిక బీజాలు నాటినావు. విత్తులు మొల కెత్తనీ. నీ జీవిత కాలంలోనే అది వృద్ధి చెందుతుందని నీకు హామీయిస్తున్నాను. నిరాశపడ వద్దు. నీపని నీవు చేసి ఫలితాన్ని ఆ పరమాత్మునికే వదలి వేయుము. భారత దేశానికి ఆధ్యాత్మిక తను నీవు నూత నంగా అందించినావు, కొన్ని విదేశాల్లో కూడ".

**19-6-1955**: ప్రశాంతమైన నీటి ఉపరితలం మీద పాచి, చేత్త చేరనీయకుము. చెడిపోయిన అంగాన్ని ఖండించి తొలగించుము. మంచివారు, శక్తి వంతులను మాత్రమే ఉంచుకొనుము. చదువు కున్న వారిని సంస్థలో ప్రవేశ పెట్టుము. సంస్థలో అభ్యాసిగా చేర డానికి కనీస విద్యార్హత పాఠశాల విద్యా పరిక్ష లో కృతార్థతగా నిర్ణయించుము. అయితే దీనికీ, వ్యక్తి కి ఉండే జ్ఞానానికి సంబంధం లేదు. కొందరి విషయాల్లో (విద్య లేక పోయినా) జ్ఞానం మంచి స్థితిలో ఉండవచ్చును. మన సంస్థలో అభ్యాసులుగా సంస్కారం కల వారుంటే మేలని నా అభిప్రాయం. కొంత పరిక్షానంతరం, గ్రామస్థులను చేర్చుకునే విషయాన్ని నేను అంగీకరిస్తాను. కుల మత భేదాలు యిందులో తలెత్తరాదు. మనమంతా సోదరులం. ప్రతి వారు వారి వారి ప్రత్యేక అలవాట్లను మార్గాలను అనుసరించవచ్చును. కాని ఇక్కడ అంతా సోదరులవలె మెలగవలేను. అవసరమైన సేవ, కుల మత విచక్షణ లేక మనం చేయవలెను. ఇవి మన మౌలిక సూత్రాలు".

**30-6-1955**: "అభ్యాసులలో బ్రహ్మవిద్యపట్ల ఆకాంక్ష "పెరుగుచున్నదో? లేదా? అని, వారిలో క్రమేణ స్థౌల్యత తరుగుచున్నాదా?లేదా? అని గమనించవలసిన బాధ్యత శిక్షకునిది. అభ్యాసిలో దాని పట్ల ఆకాంక్ష ఎంత పెరిగితే అంత వరకు సత్యథాన్ని (రియాలిటీ) అతనికి ప్రాణాహుతి ద్వారా అందివ్వవలెను. అందులో ఏమైన లోపం ప్రాణాహుతి ఈయరాదు. . ఈ విషయమును అందరూ కార్యకర్తలకు విశదము చేయవలెను . కార్యనిర్వహణ భాధ్యతను చదువుకున్న, అనుభవమున్న వారికి మాత్రమే అప్పగించుము. కస్తూరి ఇసుకలోనే లభిస్తుందని జ్ఞాపకముంచుకొనుము . 'విద్యాధికుడు ' అంటే సంస్కారి అని అర్థం. ఆ విధంగా చుస్తే విద్యావంతుల్లో కూడా చాలామంది అవిద్యావంతులుంటారు.

OM SANTHI OM SANTHI OM SANTHI

*****************